

మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ వైద్యకళాశాల ఆవరణలో శుక్రవారం నుంచి గాయత్రీ అశ్వమేథ యాగాన్ని పెద్దఎత్తున నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి హోమగుండాలను ఏర్పాటుచేశారు.

వివరాలు 20లో

ఈనాడు అమరావతి

శుక్రవారం 5 జనవరి 2018 20 పేజీలు

# గౌరవంగా ఉండండి

- పాలకమండలి ప్రకటనలపై సీఎం ఆగ్రహం
- ఛైర్మన్, సభ్యులతో సమావేశమైన శాసనమండలి విప్ బుద్దా వెంకన్న



విజయవాడ కేశినేని భవన్‌లో గురువారం జరిగిన సమీక్షకు హాజరైన దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ గౌరంగబాబు, సభ్యులు

**ఈనాడు, విజయవాడ**

దుర్గగుడిలో అర్ధరాత్రి పూజల వ్యవహారం ఛైర్మన్ గౌరంగబాబుతోపాటు పాలకమండలి బృందం ప్రకటనలతో గందరగోళంగా మారింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలకమండలి తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒకవైపు విచారణ జరుగుతున్న సమయంలో.. ఇలా అసంబద్ధమైన ప్రకటనలు చేయడం ఏంటనే అంశంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విజయవాడలోని కేశినేని భవన్‌లో శాసనమండలి విప్ బుద్దా వెంకన్న పాలకమండలి ఛైర్మన్, సభ్యులతో గురువారం అత్యవసరంగా అంతర్గత సమావేశం నిర్వహించారు. ఒకవైపు ఈవోపై పాలకమండలి చేసిన తీవ్ర ఆరోపణలు, మరోవైపు ఈవో వైఖరి గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఇలా గందరగోళ పరిస్థితులు సృష్టించి, ఆలయ ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా చేస్తే పాలకమండలిని రద్దు చేసేందుకు సైతం వెనుకాడేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేసినట్లు బుద్దా హెచ్చరించినట్లు సమాచారం. మరోవైపు ఈవో సైతం పాలకమండలితో వివాదాలు ఉన్నాయంటూ, ఆలయంలో (మిగతా 19లో)



పుస్తక మహోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం విజయవాడ గవర్నర్‌పేట ప్రెస్‌క్లబ్ నుంచి పీడబ్ల్యూడీ గ్రౌండ్ వరకు విద్యార్థుల పాదయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బొమ్మ ప్రదర్శన – వివరాలు 8లో

# ఏది.. ఎక్కడ.. ఎలా..?

విజయవాడ నగరాన్ని నాలుగు మండలాలుగా విభజిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఏఏ మండలాల పరిధిలో ఏ ప్రాంతాలు వస్తాయి? వాటి స్వరూపం ఎలా ఉండబోతుందనేది చర్చ నడుస్తోంది. వీటన్నింటికీ తెరదించుతూ ప్రభుత్వ మండలాల వారీ స్పష్టమైన విభజనను సూచించింది. వీటిపై అభ్యంతరాలుంటే ఈ నెల 30 వరకు జిల్లా యంత్రాంగానికి తెలియజేయవచ్చు.

## విజయవాడ అర్బన్ మండలాల స్వరూపం ఇదీ..

**ఈనాడు, విజయవాడ**



విజయవాడలో ఈనెలాఖరుకు కొత్త మండలాలు ఏర్పాటుకానున్నాయి. ప్రభుత్వ భవనాల కోసం అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం అర్బన్ మండల కార్యాలయం గాంధీనగర్‌లో ఉంది. ఇక ముందు అది విజయవాడ మధ్య రెవెన్యూ కార్యాలయంగా మారనుంది. భవిష్యత్తులో నియోజక వర్గ పునర్విభజన జరిగితే ఒక మండలం ఒక నియోజకవర్గంగా ఉంటుందని యంత్రాంగం భావిస్తోంది.

**విజయవాడ తూర్పు:** పటమట ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని పరిధిలో పటమట, మొగల్రాజపురం, గుణదల రెవెన్యూ గ్రామాలు ఉంటాయి. నగరపాలక సంస్థ పరిధిలోని 1 నుంచి 14 వరకు డివిజన్లు తూర్పు నియోజకవర్గంలో ఉండగా వీటిలో 5, 13 డివిజన్లను మినహాయించి మిగతా ప్రాంతమంతా కొత్త మండలంలో ఉంటుంది. జనాభా 2,32,000మంది. విస్తీర్ణం 21 చదరపు కిలోమీటర్లు. ఈ మండలం పరిధిలో ఎస్సీలు సుమారు 23వేలు, ఎస్టీలు 2,500 మంది వరకు ఉన్నారు. మిగిలిన వారు బీసీ, ఓసీలు ఉన్నారు. మాచవరం, పటమట పోలీసు స్టేషన్‌లు దీని పరిధిలో ఉంటాయి.

**విజయవాడ ఉత్తరం:** 13.2 చదరపు కిలోమీటర్లు. జనాభా 2.10లక్షలు ముత్యాలంపాడు, పాయకాపురం, మాచవరం, విజయవాడ గ్రామీణంలో కొంతభాగం ఈ మండల పరిధిలో ఉంటాయి. 5, 20, 45, 46, 47, 49, 51, 52, 53నుంచి 59 డివిజన్ల వరకు దీనిపరిధిలో చేర్చారు. ఎస్సీలు 19వేలు, ఎస్టీలు 4వేల మంది వరకు ఉంటారు. ఇతరులు 1.83లక్షలు ఉంటారు. అజిత్‌సింగ్ నగర్‌లో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయాలనేది ప్రతిపాదన. అజిత్‌సింగ్‌నగర్, సత్యనారాయణ పురం, నున్న పోలీసు స్టేషన్‌లు దీని పరిధిలో ఉంటాయి.

**విజయవాడ మధ్య:** విస్తీర్ణం 12.8 చదరపు కిలోమీటర్లు. జనాభా 2.70లక్షలు. అత్యంత ఖరీదైన, వాణిజ్య ప్రాంతం ఈ మండలం పరిధిలోకి వస్తుంది. గాంధీనగర్‌లో ప్రస్తుత కార్యాలయం కొనసాగుతుంది. ఇక్కడ ఉన్న పాత సిబ్బందినే కొనసాగిస్తారు. 13వ డివిజన్ నుంచి 24 డివిజన్ల వరకు 20వ డివిజన్ మినహా చేర్చారు. వాటితో పాటు 36, 40 నుంచి 44 వ డివిజను వరకు, 48, 50 డివిజన్లు ఇందులో ఉంటాయి. ఎస్సీలు 35వేలు, ఎస్టీలు 4వేల వరకు జనాభా ఉంది. గవర్నర్‌పేట, కృష్ణలంక, సూర్యారావుపేట పోలీసు స్టేషన్‌లు ఈ మండలం (మిగతా 19లో)





విజయవాడ పటమటలో శ్రీవారి నిత్యోత్సవాల్లో భాగంగా స్వామివారికి పుష్పాలంకరణ, తిలకిస్తున్న భక్తులు - 3లో

# సాంస్కృతిక విధానాన్ని ప్రకటించాలి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

**గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రభుత్వం స్పష్ట మైన సాంస్కృతిక విధానాన్ని ప్రకటించడమే కాకుండా ప్రత్యేకంగా సాంస్కృతిక శాఖను ఏర్పాటు చేయాలని ఏపీ ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షుడు నల్లూరు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గురువారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమైక్యాంధ్రలో నిర్వహించిన గద్దె న ంది నాటకోత్సవాలను నవ్యాంధ్రలో ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమని గత ఏడాది నిర్వహించిన విధానం సరిగా లేదన్నారు. మారుతున్న కాలానికనుగుణంగా కళలకు ఆదరణ తగ్గడమే కాకుండా ప్రభుత్వం నుంచి కూడా ప్రోత్సాహం కరవైందన్నారు. నాటకోత్సవాల్లో అంతరించిపోతున్న జానపద కళారూపాలను కూడా ఈ సారి పోటీలకు ఆహ్వానించి తగిన పారితోషకాలు అందజేయాలన్నారు. నాటకాలు ప్రదర్శించేందుకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆడిటోరియాలు ఏర్పాటు చేయాలని, అన్ని విశ్వవిద్యాలయాల్లో థియేటర్ ఆర్ట్స్ డిప్లొమా కోర్సులు ప్రవేశపెట్టాలని కోరారు. వృద్ధ కళాకారులకు ఐదు వేల పింఛను ఇవ్వాలని, ప్రదర్శనలకు వెళ్లే కళాకారులకు బస్సు, రైళ్లల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, పేద కళాకారులకు ఇళ్లు మంజూరు చేయాలన్నారు. నటుడు, దర్శకుడు నాయుడు గోపి, అభిరుచి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర సాంస్కృతిక మండలిలో అర్హులైన కళాకారులకు అవకాశం కల్పించాలని త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతి పత్రం సమర్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో రచయిత సుకమంచి కోటేశ్వరరావు, పి.చంద్రానాయక్, కె.వి.అప్పారావు, ఆర్.పిచ్చయ్య, ఎస్.కె.నజీర్, గొల్లపల్లి జాని, కె.వి.భాస్కరరావు, కె.సీతారామయ్య, హృదయరాజ్, పివిఎస్ కృష్ణ, సూర్యానారాయణ, లక్ష్మణరావు, తాతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించండి



సభలో పాల్గొన్న సంజీవరెడ్డి, అధికారులు

**రామవరప్పాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే :** తెలంగాణ రాష్ట్రం తరహాలో ఆంధ్రాలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి కోరారు. గురువారం విజయవాడ శివారు రామవరప్పాడులోని సుభం కల్యాణ మండపంలో 13 జిల్లాలకు చెందిన ఏపీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల ఏపీఈఈఈ యూనియన్-327 సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2018 కాలమానిని ఆవిష్కరించినట్లు ఏపీ ట్రాన్స్‌కో ప్రాంతీయ అధ్యక్షుడు శేఖర్ తెలిపారు. సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పనికితగిన వేతనం ఇవ్వాలని కోరారు. ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాడలని డిమాండ్ చేశారు. జీపీఎఫ్ పింఛన్ విషయమై పోరాడతామని చెప్పారు. 13 జిల్లాల నుంచి వచ్చిన ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాలమానిని ఆవిష్కరించారు. వాటితోపాటు డైరీలను అందరికీ అందజేశారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎడ్వైజర్ కె.రంగనాధం, ఎస్ఈ ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలచంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబజార్ల ఆధునికీకరణకు చర్యలు

## ● రూ.2.38 కోట్ల నిధులు కేటాయింపు
## ● మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఉత్తర్వులు

**గొల్లపూడి, న్యూస్‌టుడే:** కృష్ణా జిల్లాలోని రైతుబజార్ల ఆధునికీకరణలో భాగంగా పలు అభివృద్ధి పనులకు నిధులను కేటాయిస్తూ మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఐ.శ్యామ్యూల్ ఆనంద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్నేళ్లుగా అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు జరగని విషయం తెలిసిందే. జిల్లాలో 21 రైతుబజార్లకు గాను ఇరవైకు మాత్రమే నిధులు ఇచ్చారు. మొత్తం రూ.2,38,65,000లు వెచ్చించనున్నారు. ఇటీవల జిల్లా వ్యాప్తంగా రైతుబజార్ల ఎస్టేట్ అధికారులను బదిలీలు చేసిన సంగతి విదితమే. తాజాగా రైతుబజార్ల ఆధునికీకరణ, అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులను కేటాయించటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆర్వో ప్లాంట్, ఎల్ఈడీ స్క్రీన్‌లు, సీసీ కెమెరాలు, ఫర్నిచర్, ఫ్లోరింగ్, ప్రహరీల నిర్మాణం తదితరాలకు నిధులు వెచ్చించాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయా పనులకు సంబంధించి టెండర్లను పిలిచే పనిలో గొల్లపూడిలోని ఇంజినీరింగ్ విభాగం అధికారులు నిమగ్నమయ్యారు.



రైతుబజారులో కూరగాయల విక్రయాలు

| రైతుబజారు పేరు | కేటాయించిన నిధులు (రూ.లక్షల్లో) |
|---|---|
| స్వరాజ్యమైదానం | రూ.13.40 |
| కేదారేశ్వరపేట | రూ.22.10 |
| పటమట | రూ.15.6 |
| అజిత్‌సింగ్‌నగర్ | రూ.6.8 |
| పాయకాపురం | రూ.3.6 |
| మచిలీపట్నం | రూ.24.6 |
| నూజివీడు | రూ.7.25 |
| నందిగామ | రూ.3.9 |
| కంచికచర్ల | రూ.6.75 |
| కూచిపూడి | రూ.7.8 |
| గుడివాడ | రూ.28.05 |
| జగ్గయ్యపేట | రూ.2.0 |
| ఉయ్యూరు | రూ.9.55 |
| మైలవరం | రూ.9.0 |
| ఇబ్రహీంపట్నం | రూ.15.3 |
| కంకిపాడు | రూ.31.0 |
| భవానీపురం | రూ.6.0 |
| పామర్రు | రూ.4.0 |
| కైకలూరు | రూ.15.0 |
| తిరువూరు | రూ.6.95 |
| మొత్తం | రూ.238.65 |

# గుడిలో పూజలపై ఆరోపణలు అవాస్తవం: వర్ల రామయ్య

**కృష్ణలంక, న్యూస్‌టుడే:** లోకేష్‌ను ముఖ్యమంత్రి చేయడం కోసం కనకదుర్గమ్మ వారి ఆలయంలో తాంత్రిక పూజలు చేయించారంటూ వైకాపా నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గృహనిర్మాణ సంస్థ ఛైర్మన్ వర్ల రామయ్య పేర్కొన్నారు. తెదేపా కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కావాలంటే తగిన సంఖ్యలో ఎమ్మెల్యేలు ఉండాలి గానీ, పూజలు చేస్తే అవుతారా..? అని ప్రశ్నించారు. తెదేపాకు రాష్ట్రంలో తగినంత మంది ఎమ్మెల్యేలు ఉన్న విషయాన్ని వైకాపా నాయకులు తెలుసుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు తరువాత తమ నాయకుడు లోకేష్ అన్నది నిర్వివాదాంశమని పేర్కొన్నారు. దేవాలయంలో నిర్వహించిన పూజలపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. దోషులెవరైనా ఉపేక్షించేది లేదని, ప్రభుత్వం ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లనివ్వదన్నారు. అర్థం లేకుండా పాదయాత్రను చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి తనకు, తనతోటి ముద్దాయిలకు సంబంధించిన రూ.2,524 కోట్ల విలువైన స్థిర,చరాస్తులను ఈడీ జప్తు చేస్తే ఇప్పటి వరకూ వాటి గురించి నోరెత్తకపోవడం విచారకరమన్నారు. చలసాని ఆంజనేయులు, బ్రహ్మం చౌదరి, వాసం మునియ్య తదితరులు పాల్గొన్నారు.

### మనోవేదనతో మాట్లాడుతున్నారు

రానున్న ఎన్నికల్లో పులివెందులలో కూడా గెలిచే పరిస్థితి లేనందునే వైకాపా నాయకులు మనోవేదనకు లోనై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నట్లు తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పంచుమర్తి అనూరాధ విమర్శించారు. తెదేపా కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గండికోట ప్రాజెక్టు, పునరావాసానికి సంబంధించి రైతులకు న్యాయం జరగకపోవడంతో కోర్టు గుమ్మాలెక్కే స్థితి కల్పించింది వారేనన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే పునరావాసం కింద రైతులకు రూ.430 కోట్లు చెల్లింపులు చేపట్టి పులివెందులకు నీళ్లివడాన్ని వైకాపా జీర్ణించుకోలేకపోతోందన్నారు. చంద్రబాబునాయుడు, లోకేష్‌ను విమర్శిస్తుండటం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిందిగా హితవు పలికారు.

# పరిశోధనలతో కూడిన విద్య అవసరం

**వడ్డేశ్వరం(తాడేపల్లి), న్యూస్‌టుడే:** పరిశోధనలతో కూడిన విద్య అభ్యసించాలని పలువురు వక్తలు అన్నారు. కోనేరు లక్ష్మయ్య డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో గురువారం స్పేస్-2018, ఐఈఈఈ అంతర్జాతీయ సదస్సు ఉపకులపతి డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సదస్సులో ఐఈఈఈ యూఎస్ఏ ఆచార్యులు జేమ్స్ ఎమ్ కాన్రాడ్, ఆచార్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ, కౌషిక్ గుహా, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ అపర్ణ తదితరులు సదస్సులో ప్రసంగించారు. 20 రాష్ట్రాలతోపాటు ఐదు దేశాల నుంచి 200 పరిశోధనా పత్రాలను సదస్సులో ఆవిష్కరించారు. ఈసీఈ విభాగ అధిపతి డాక్టర్ వీఎస్‌వీ ప్రభాకర్, ప్రోగ్రాం కన్వీనర్ రాజేష్ ప్రొసీడింగ్స్‌ను ఆచార్యులు జేమ్స్ ఆవిష్కరించారు.





# నేటి నుంచి విజ్ఞాన్ మహోత్సవం

## జాతీయ స్థాయి క్రీడా సంబరాలకు సర్వం సిద్ధం

**పొన్నూరు(వడ్లమూడి), న్యూస్‌టుడే:** విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జాతీయ స్థాయి క్రీడలు ప్రారంభం కానున్నాయి. ఇవి రెండు రోజులపాటు జరుగుతాయి. ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి 4వేల మంది క్రీడాకారులు పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ చెప్పారు. బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్ తదితర అంశాల్లో పోటీలు ఉంటాయని, క్రీడాకారులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులను కల్పించినట్లు చెప్పారు. తొలి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరికపూడి రమణారావు, విజయవాడ ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ ఎం.భూపాల్‌రెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు.

# ఉగాది నుంచి చంద్రన్న పెళ్లికానుక

**వేమూరు:** పెళ్లి చేసుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు ఇచ్చే చంద్రన్న పెళ్లి కానుకను ఉగాది నుంచి అందించనున్నట్లు రాష్ట్ర మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత తెలిపారు. జంపనిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నక్కా ఆనందబాబుతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు పింఛన్లు ఇచ్చినట్లే, రాష్ట్రంలో 26వేల మంది హిజ్రాలకు నెలకు రూ.1500 చొప్పున పింఛన్ అందిస్తూ వారిని ఆదుకుంటుందని వివరించారు. ఎనిమిది, తొమ్మిది నెలల గర్భిణులకు, ప్రసవించిన తరవాత మొదటి నెల బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పనిలేకుండా ఇళ్ల వద్దకే అన్న అమృత హస్తాన్ని చేర్చే వెసులుబాటు కల్పించామన్నారు.




ప్రకృతి సేద్యం శిక్షణ శిబిరంలో వివరాలు రాసుకుంటున్న యువత, నేర్చుకున్న అంశాలపై బృంద చర్చ

# భవిష్యత్తు ప్రకృతి సేద్యానిదే..

**ముక్తకంఠంతో చెబుతున్న యువత**

**ఈనాడు డిజిటల్, గుంటూరు:** ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు రావాలన్నా..రైతులు ఆర్థికంగా ఎదగాలన్నా..కాలుష్యం తగ్గుముఖం పట్టి ప్రజల జీవన నాణ్యత పెరగాలంటే ప్రకృతి సేద్యమే ప్రస్తుత ప్రత్యామ్నాయం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార ధాన్యాల దిగుబడిని రెట్టింపు చేయాలంటే ఈ సాగు విధానమే మేలు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలసలు ఆపాలన్నా ఈ ప్రత్యేక వ్యవసాయ పద్ధతులను ప్రతి రైతుకు పరిచయం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వద్ద పద్మశ్రీ సుభాష్ పాలేకర్ తెలియజేస్తున్న విషయాలను ఆకళింపు చేసుకుంటున్న రైతులు, విద్యార్థులు సైతం ప్రకృతి సాగుదే భవిష్యత్తు అని గట్టిగా విశ్వసిస్తున్నారు. ప్రకృతి సేద్యం ఫెలోషిప్‌లో(ఎన్ఎఫ్ఎఫ్) భాగంగా శిక్షణ తీసుకుంటున్న వారు తమ అభిప్రాయాలను 'ఈనాడు'తో పంచుకున్నారు. ఆ విషయాలు వారి మాటల్లోనే...

### ప్రకృతి వ్యవసాయం ఆసక్తికరం



తెలంగాణలో గతంలో ఓ రసాయన ఎరువుల కంపెనీకి ఫీల్డ్ ఆఫీసరుగా పని చేశాను. సేంద్రియ వ్యవసాయం మీద మక్కువ ఉండేది. ప్రకృతి సాగును రైతుల్లోకి తీసుకెళ్లేందుకు ఇక్కడ ఇస్తున్న శిక్షణకు హాజరయ్యాను. ప్రయోగాత్మకంగా ప్రకృతి వ్యవసాయం వివరిస్తూ...స్వానుభవాలతో తెలుపుతున్నారు. రైతులకు చేరడానికి కొంత సమయం పట్టినప్పటికీ ఈ విధానాలను అనుసరిస్తారనే నమ్మకం కలిగింది. ప్రస్తుతం వందలో 90శాతం మందికి ఆహారం మీద శ్రద్ధ పెరిగింది. ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఉత్పత్తులను తప్పక కొనుగోలు చేస్తారు. **- నాగఫణీంద్ర, కడప**

### పౌష్టికాహారం లభిస్తుంది



ప్రకృతి వ్యవసాయం వల్ల రసాయనాల వినియోగం లేని పంటలు పండించవచ్చని నిరూపిస్తున్నారు. శిక్షణ శిబిరంలో చాలా విలువైన విషయాలను చెబుతున్నారు. రైతులకు వ్యవసాయం మీద అవగాహన కల్పించడమే కాకుండా భూమి, మనుషుల జీవనంపై రసాయనిక ఎరువులు ఏవిధంగా ప్రభావం చూపుతున్నాయో తలియజేస్తున్నారు. పాలేకర్ విధానం ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదం చేస్తుందనటంలో సందేహం లేదు. ప్రతి రైతు ప్రకృతి సాగు గురించి తెలుసుకొని ఆచరించాల్సి ఉంది. **- రజిత, విశాఖపట్నం**

### భవిష్యత్తులో ఇదే విధానం ఉంటుంది



రసాయనిక ఎరువుల వినియోగం లేని పంటలపై దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయి. ప్రకృతి సేద్యం వల్ల లాభాలు వివరిస్తుంటే భవిష్యత్తులో ఈ విధానంలోనే వ్యవసాయం ఉంటుందని అనిపిస్తోంది. కళాశాలలో మేం చదివిన దానికి, శిక్షణలో చెప్పే దానికి చాలా వ్యత్యాసం ఉన్నప్పటికీ ప్రయోగాత్మకంగా వివరిస్తుండటంతో మా సందేహాలన్నీ నివృత్తి అవుతున్నాయి. ప్రతి విషయాన్ని పుస్తకంలో రాసుకుంటూ సందేహాలుంటే బృంద చర్చల్లో నివృత్తి చేసుకుంటున్నాం. ప్రకృతి సాగు చేయడం వల్ల వాతావరణం, భూమి, నీటి కాలుష్యాలు తగ్గుతాయి. **- నిఖిత, అనంతపురము**

### రైతులు ఆచరిస్తారనే నమ్మకముంది



ప్రకృతి వ్యవసాయాన్ని రైతులకు చేరవేయగలమనే నమ్మకం కలుగుతోంది. శిక్షణలో పాల్గొంటున్న రైతులు ప్రయోగాత్మకంగానైనా తమ పొలాల్లో ఈ విధానంలో సాగు ప్రారంభించాలనే నిర్ణయానికి వచ్చారు. ఈ విధానంలో కలిగే లాభాలను క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా చూపించినట్టయితే తప్పకుండా చేస్తారు. జీవామృతం తయారీ, పంటలకు అది ఏవిధంగా ఉపయోగమో సవివరంగా తెలియజేస్తున్నారు. కళాశాల రోజుల్లో తూర్పు గోదావరి జిల్లాలోని ఓ గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాం. అక్కడి వారు ప్రస్తుతం ఆచరిస్తున్నారు. **- శ్రీప్రియ, విజయనగరం**

### ఎంతో మేలైనది



రసాయనిక ఎరువుల వినియోగం లేకుండా పంటలను పండిస్తే ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తారు. ప్రకృతి సాగు మేలైందే అయినప్పటికీ ఈ విధానాన్ని విస్తృతం చేసేందుకు శాస్త్రవేత్తలు ముందుకురావాలి. శిక్షణ తీసుకుంటున్న రైతులు క్షేత్రస్థాయిలో ఇతరులకు అవగాహన కల్పిస్తే రానున్న రోజుల్లో ప్రకృతి సాగు విస్తీర్ణం పెరగటం ఖాయం. పెట్టుబడి లేని ప్రక్రియ కావటంతో సన్నకారు రైతులు కూడా ఆసక్తి చూపుతారు. భవిష్యత్తులో వ్యవసాయానికి కొత్త ఊపు వస్తుందనటంలో సందేహం లేదు.

**- మణిమాలిక, కర్నూలు**

## ఒక గోవుతో 30 ఎకరాల్లో సాగు

ఒక దేశవాళీ ఆవు గోమయం, గోమూత్రంతో జీవామృతం తయారు చేసుకుని 30 ఎకరాల్లో ప్రకృతి సాగు చేయొచ్చని ప్రకృతి సేద్యం పితామహుడు సుభాష్ పాలేకర్ చెప్పారు. శిక్షణ శిబిరాల్లో గురువారం ఆయన వానపాములు, దేశవాళీ ఆవులు భూసారాన్ని ఏవిధంగా పెంచుతాయో రైతులకు వివరించారు. భూమి లోపలి పొరల్లోకి వెళ్లే కొద్ది పోషకాల మోతాదు పెరుగుతుందని కానీ ఆరంగుళాల భూసార పరీక్షతో రసాయనిక ఎరువులను వినియోగించమని రైతులకు సిఫారసు చేయడం అశాస్త్రీయమన్నారు. భూసారాన్ని పెంచేందుకు వానపాములు, సూక్ష్మజీవులు ప్రముఖ పాత్ర పోషిస్తాయని వివరించారు. వానపాములు నిరంతరం దాదాపు 15 అడుగులు భూమిలోపలి పొరల్లోకి వెళుతూ, బయటికి వస్తూ ఉండటం వల్ల భూమిపైపొర స్వభావాన్ని మార్చుకుంటూ భూసారాన్ని పెంచుకుంటుందని చెప్పారు. వర్షం పడినపుడు భూమిలోనికి నీరు ఇంకేందుకు సైతం వానపాములు ఉపకరిస్తాయని, వాటి విసర్జితాలు మొక్కలకు పోషకాలను అందిస్తాయని తెలిపారు. అనంతరం జీవామృతం తయారీని రైతులకు వివరించారు.



శిబిరానికి వస్తున్న విద్యార్థినులు

# గజవాహనంపై ఊరేగిన శ్రీవారు




గజవాహనంపై ఊరేగుతున్న స్వామి వారు, మహిళల కోలాట ప్రదర్శన

**పటమట (విజయవాడ), న్యూస్‌టుడే:** పటమట రైతుబజార్ వద్ద శ్రీలక్ష్మీ శ్రీనివాసా వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాల్లో స్వామివారు గజవాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగుతు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి తిరుమాడ వీధి ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. భక్తుల గోవింద నామస్మరణతో ప్రాంగణం మార్మోగింది. స్వామివారికి సడలింపు, పూలంగిసేవ, తిరుప్పావడ, డోలోత్సవం, సహస్రదీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. స్వామివారికి బంగారు వర్ణపాదాలు, హస్తాలు, శంఖుచక్రాలు, కర్ణాభరణాలు, బంగారు వర్ణ మహాహారాలు అలంకరించి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించి, పంచహారతులు ఇచ్చారు. ఆపాదమస్తకం స్వామివారిని పుష్పమాలలతో అలంకరించారు. పూలతో అలంకరించిన శ్రీవారి దివ్యమనోహర రూపాన్ని భక్తులు తిలకించి పరవశించారు. తిరుప్పావడగా మంగళవాయిద్యాల నడుమ స్వామివారికి అన్నకూటోత్సవాన్ని నిర్వహించారు. 450 కిలోల అన్న ప్రసాదాన్ని, లడ్డూ, వడ, దోసె పాయసం, జిలేబీ తదితర పిండి వంటలను శ్రీవారికి నైవేద్యంగా అర్పించారు. స్వామివారి కల్యాణోత్సవంలో 500 మంది దంపతులు పాల్గొన్నారు. భక్తులందరికీ అన్నసంతర్పణ చేశారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ అనంతరం, ఊంజల్ సేవను నిర్వహించారు. కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు, మహిళా బృందాల కోలాటాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం స్వామివారిని దర్శించుకున్నారు. పూజలు నిర్వహించి అర్చకులు స్వామివారి శేషవస్త్రాలను ఆయనకు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యంను సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గరిమెళ్లనాని, దూపుగుంట్ల శ్రీనివాసకుమార్, గొల్ల శ్రీధర్, ఉదయగిరి, మామిడి కృష్ణ, రెడ్డి, గుప్తా పాల్గొన్నారు.

### ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 3, 2018 విజేతలు

1. పి. పద్మజ, బెంగళూరు; 2. ఇ. నాగకుమారి, నందికొట్కూరు; 3 ఏ. జ్యోత్స్న, శ్రీరాంనగర్ కాలనీ; 4. వకుళా దేవి, గుంటూరు; 5. కె. దుర్గామీనా, కాకినాడ; 6. జి. విజిత, యర్రగుంట్ల, కడప; 7. టి. కళ్యాణి, ప్రొద్దుటూరు; 8. టి. వల్లీసాయి, ఉయ్యూరు; 9. టి. అనురాధ, గుంటూరు; 10. టి. విజయలక్ష్మి, చిలకలూరిపేట. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్ చూడవచ్చు.

# జూట్‌మిల్లు మూసివేతతో గోతాలకు కటకట

## ప్లాస్టిక్ వాడకం పెరగడంపై ఆందోళన • తాజా పరిస్థితులపై ఇంటెలిజెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ఆరా

**పట్టాభిపురం(గుంటూరు), న్యూస్‌టుడే**

రెండున్నరేళ్ల కిందట అక్రమ లాకౌట్‌కు గురైన గుంటూరులోని భజరంగ్ జూట్‌మిల్లు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తోంది. ఎంతో చరిత్ర ఉన్న జూట్‌మిల్లు మూతపడటం వల్ల కార్మికులు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారు. మిల్లు మూసివేతకు గురవడంతో గోతాల కొరత ఏర్పడింది. పర్యావరణానికి హాని కలుగకుండా ఉండేందుకు ప్లాస్టిక్ కంటే జూట్ వాడకం ఎంతో ఉత్తమం. ఈనేపథ్యంలో అటు కార్మికుల ఉపాధికి, ఇటు పర్యావరణ పరిరక్షణకు మిల్లు తెరిపించాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు సమీక్షలు, సమావేశాలతో కాలం వెళ్లబుచ్చుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### రోజుకు 70,000 గోతాల ఉత్పత్తి

జూట్‌మిల్లు లాకౌట్ కారణంగా ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోవడంతో గోతాల తయారీ కూడా ఆగిపోయింది. ఫలితంగా ప్రభుత్వ పథకాలకు గోతాల వినియోగం జూట్‌మిల్లు నుంచి జరగడం లేదు. రెండున్నరేళ్ల క్రితం మిల్లు మూతపడక ముందు రోజుకు 70,000లకు పైగా గోతాలు తయారయ్యేవి. ఇక్కడి నుంచి ప్రభుత్వ చౌక ధరల దుకాణాల పథకాలకు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు జూట్ గోతాలు సరఫరా అయ్యేవి. వీటినే రొటేషన్ కింద ఆ రంగంలో ఉన్న వ్యాపారులు వాటిని సరిచేసి మిర్చి, పత్తి, పొగాకు వ్యాపారులకు విక్రయిస్తుంటారు. మిల్లు మూతపడటం వల్ల ప్రభుత్వం, వ్యాపారులు గత్యంతరం లేని పరిస్థితుల్లో వేరే ప్రాంతాల నుంచి దిగుమతి చేయించుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఫలితంగా వారితో పాటు రైతులకు ఇది భారంగా పరిణమిస్తుందంటున్నారు. మార్కెట్‌లో భజరంగ్ జూట్ గోతాలకు మంచి డిమాండ్ ఉంది. ప్రభుత్వం నుంచి ఉత్తమ పారిశ్రామికవేత్త పురస్కారాలు కూడా యాజమాన్యం అందుకుంది. ఎంతో మంది కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రభుత్వానికి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతున్న



మూతపడ్డ జూట్‌మిల్లు

మిల్లును యాజమాన్యం స్వార్థం కోసం అక్రమంగా లాకౌట్ ప్రకటించి మూతవేసిందని కార్మికులు ఆరోపిస్తున్నారు. మూతపడ్డ మిల్లును తెరిపించేందుకు కార్మికులతో పాటు కార్మిక సంఘాలు ప్రయత్నిస్తున్నా కార్యరూపం దాల్చడం లేదు. అన్ని కార్మిక సంఘాలు కలిసి రాకపోవడమే ఇందుకు కారణం. కార్మికుల ఒత్తిడి మేరకే ఉన్న రెండు, మూడు కార్మిక సంఘాలు అరకొరగా ప్రయత్నాలు చేస్తున్నాయే తప్ప మిల్లును పునఃప్రారంభించేందుకు చొరవ చూపడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి. గతేడాది ఆగస్టులో మిల్లును పునఃప్రారంభించిన సమయంలోనే ప్రభుత్వం, యాజమాన్యంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకువస్తే మళ్లీ మిల్లు మూతపడేది కాదని కార్మికులు పేర్కొంటున్నారు.

### నేటి చర్చలైనా ఫలప్రదమయ్యేనా?

కార్మిక శాఖా మంత్రి పితాని సత్యనారాయణ సమక్షంలో శుక్రవారం చర్చలు జరుగనున్నాయి. మంత్రి స్వగ్రామమైన పశ్చిమ గోదావరి జిల్లాలోని కొమ్ముచిక్కాలలో సమీక్షా సమావేశం జరుగనుంది. కార్మిక సంఘాలు, మిల్లు ప్రస్తుత యాజమాన్యం, అధికారులతో ఆయన జూట్ మిల్లు వ్యవహారంపై సమీక్షించనున్నారు. ఈ చర్చలైనా ఫలప్రదమై మిల్లు పునఃప్రారంభమవ్వాలని కార్మికులు కోరుకుంటున్నారు.

**ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా..** సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు రెండేళ్ల క్రితం గాంధీ జయంతి రోజున మిల్లు కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన హామీని నెరవేర్చడంలో కూడా జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు విఫలమయ్యారని కార్మికులు వాపోతున్నారు. నెల రోజుల సమయంలో అధికారులు కార్మిక సంఘాల నేతలతో సమావేశమై చర్చలు జరిపారు. ఆ శాఖ అదనపు కమిషనర్ చేసిన సమీక్షలు ఫలప్రదం కాలేదు. అరకొరగానే చర్చలు ముగిశాయి. కార్మికులకు మిల్లులో 40 శాతం భాగస్వామ్యం పైనే అటు కార్మిక శాఖ, ఇటు జిల్లా పరిశ్రమల శాఖ అధికారుల్లో స్పష్టత లేదు. అసలు భాగస్వామ్యం ఉందో, లేదో కూడా వారికి అంతుపట్టడం లేదు. ఏడాది క్రితం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఈ వ్యవహారంపై తేల్చాలని ఇరు శాఖల అధికారులను ఆదేశించినా ఇప్పటికీ అతీగతీ లేదు. ఇలాగైతే ఇక లాభంలేదనుకుని నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయమే రంగంలోకి దిగింది. మిల్లులో కార్మికులకు భాగస్వామ్యంపై ఇంటెలిజెన్స్ ద్వారా ఆరా తీయిస్తోంది. రాజధాని జిల్లా అయిన గుంటూరు నగరం నడిబొడ్డున 3000 మందికి ఉపాధి కల్పిస్తున్న అతిపెద్ద పరిశ్రమ మూత పడటం వల్ల ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఏడాదిన్నరలో ఎన్నికలు వస్తున్నందున మిల్లు తెరిపించకపోతే ప్రతిపక్షాలకు అవకాశం ఇచ్చినట్లు అవుతుందని భావించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సీఎం కార్యాలయం రంగంలోకి దిగింది. ఇంటెలిజెన్స్ ద్వారా మిల్లు పూర్వ, తాజా పరిస్థితులపై పూర్తి స్థాయిలో ఆరా తీయిస్తుంది. అసలు మిల్లు పరిస్థితి ఏమిటి? ఎందుకు మూత పడింది. మిల్లులో కార్మికుల భాగస్వామ్యంతో పాటు ప్రభుత్వమే నడిపితే ఎలా ఉంటుంది. లేదంటే వేరే యాజమాన్యాన్ని రంగంలోకి దించాలా.. తదితర అంశాలపై ప్రభుత్వం ఇంటెలిజెన్స్ అధికారుల ద్వారా ఆరా తీయించే పనిలో నిమగ్నమైంది. కొందరు ఇంటెలిజెన్స్ అధికారులు మిల్లుకు సంబంధించిన శాఖ అధికారుల నుంచి పూర్తి స్థాయిలో సమాచారాన్ని రాబట్టే పనిలో ఉన్నారు.

# విద్యారంగం సాహిత్య రంగానికి వేదిక కావాలి

## వీవీఐటీ విద్యాసంస్థల అధినేత వాసిరెడ్డి విద్యాసాగర్





ప్రతిభావైజయంతి విశేష సంచిక ఆవిష్కరణ, రంగస్థల సేవా మూర్తి జీవిత కాల సాధన పురస్కారం అందుకుంటున్న డీఎస్ఎన్ మూర్తి

**గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే:** పాఠశాల స్థాయి నుంచి విద్యారంగం సాహిత్య రంగానికి వేదికగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందని వీవీఐటీ విద్యాసంస్థల అధినేత వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. గుంటూరు శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అజో-విభొ-కందాళం ఫౌండేషన్ రజతోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి నిర్వహించారు. ప్రారంభోత్సవ సభకు సంస్కృతి అధ్యక్షుడు పిన్నమనేని మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి విద్యాసాగర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు సాహిత్య సభలను తరచూ పరిచయం చేస్తే తెలుగు సాహిత్య రంగంతో వారి జీవితాలు ముడిపడి ఉంటాయన్నారు. ఆ ప్రభావంతో భవిష్యత్తులో తెలుగు భాష మీద మమకారం పెరగటం, కవిత్వాన్ని రాయటం, తెలుగును ఆదరించటం లాంటి మంచి లక్షణాలు అలవాటవుతాయన్నారు. దీనికోసం ప్రతి విద్యాలయం, కళాశాల ప్రత్యేక కార్యక్రమాలను తరచూ ఏర్పాటు చేస్తుండటం మేలని సూచించారు. సభలో అజో-విభొ- కందాళం ఫౌండేషన్ ఆహ్వాన సంఘం సమన్వయకర్త డాక్టర్ డి. ఎస్. ఎన్. మూర్తి(హైదరాబాద్), బాపట్ల వివేకా సర్వీస్ సొసైటీ నిర్వాహకుడు అంబటి మురళీకృష్ణ, ప్రత్యేక సంచిక సంపాదకుడు మోదుగుల రవికృష్ణ, సంస్కృతి సంస్థ వ్యవస్థాపకుడు సర్రాజు బాలచందర్, తదితరులు ప్రసంగించారు. సాహితీవేత్త దాసరి చంద్రశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఇదే వేదికపై పోటీ నాటికల పరిచయాన్ని కరణం సురేష్ చేశారు. అనంతరం తెలుగు నాటక రంగంలో విశిష్ట వ్యక్తి సత్కారాన్ని శనివారపు నరసింహారెడ్డి(జోత్స్న)కు, రంగస్థల సేవామూర్తి జీవితకాల సాధన పురస్కారాన్ని డీఎస్ఎన్ మూర్తికి నిర్వాహకులు అందించి ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత హైదరాబాద్ కళాంజలి సంస్థ వారు బాలగంగాధర్ తిలక్ రచించిన 'ఊరి చివర ఇల్లు' మూలకథకు ఎ. భాస్కరచంద్ర నాటకీకరించిన 'అనంతానంతం' నాటికను ప్రదర్శించారు. కొల్లా రాధాకృష్ణ నాటికకు దర్శకత్వం వహించారు. దీని తర్వాత శ్రీరామచంద్రమౌళీ మూలకథకు బి.వి. ఆర్. శర్మ, నాటకీకరణ అందించిన 'భూమి దుఃఖం' నాటికను ప్రదర్శించారు. యేపూరి హరిబాబు దర్శకత్వంలో నాటిక సాగింది.

# అత్తను హతమార్చిన అల్లుడు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

**ఆగిరిపల్లి, న్యూస్‌టుడే :** అత్తను హతమార్చిన అల్లుడిని పోలీసులు అరెస్టు చేశారు. హనుమాన్‌జంక్షన్ సీఐ వై.వి.వి.ఎల్.నాయుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయా వివరాలు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. ఆగిరిపల్లి మండలం ఎం.సూరవరం గ్రామానికి చెందిన జక్కుల ఏసుబాబు(28)కు ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన చాటరాతి మనీషాతో మూడున్నర సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావటంతో.. మనీష తన పుట్టింట్లో ఉంటోంది. ఈ క్రమంలో జనవరి 1వ తేదీన బండారుగూడెం చర్చిలో ప్రార్థనలు నిర్వహించే మొక్కు ఉందంటూ ఏసుబాబు తన భార్య మనీషాను పిలిచాడు. దీంతో ఆమె తల్లి చాటరాతి లక్ష్మి(40), బాబాయి శెట్టి రంగారావుతో కలిసి ద్విచక్రవాహనంపై ఎం.సూరవరం వచ్చింది. ప్రార్థనలు అనంతరం అదే రోజు సాయంత్రం తిరిగి మనీషా, కుమారుడు, తల్లి లక్ష్మి, బాబాయి రంగారావుతో కలిసి ద్విచక్రవాహనంపై గోపవరం బయలుదేరింది. కుమారుడిని తనతో ఉంచాలని ఏసుబాబు కోరినా.. వారు తీసుకెళ్లిపోయారు. భార్యను తనతో కాపురం చేయనివ్వకుండా అత్త లక్ష్మి అడ్డుపడుతోందని ఎప్పటి నుంచో ఆయన కక్ష పెంచుకున్నాడు. దీంతో మరో ద్విచక్ర వాహనంపై వారిని వెంబడించాడు. కొమ్మూరు చెరువు కట్ట వద్దకు రాగానే బాబుని చూడాలి బండి ఆపమని కోరారు. వారు బండి ఆపేలోపు తనతో తెచ్చుకున్న కత్తితో అత్త లక్ష్మిపై విచక్షణారహితంగా దాడిచేశాడు. తీవ్ర గాయాలతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి మరిది శెట్టి రంగారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 11 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు. నిందితుడు ఏసుబాబును అరెస్టుచేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్సై ఎం.లక్ష్మణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ఒకరికి ఏడేళ్ల జైలు

**విజయవాడ న్యాయవిభాగం, న్యూస్‌టుడే:** హత్యాయత్నం కేసులో నిందితునికి ఏడేళ్ల జైలు, రూ.వెయ్యి జరిమానాను విధిస్తూ మహిళా సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి బబిత గురువారం తీర్పు చెప్పారు. భవానీపురం ప్రాంతానికి చెందిన బాధితురాలు వై.కృష్ణవేణి స్థానికంగా టిఫిన్ బండి నడుపుకుంటూ జీవనాన్ని సాగించేవారు. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన బాధితురాలి తమ్ముని ద్వారా పరిచయమైన ఏసుపోగు డానియల్(37)కు ఆమె రూ. 15 వేలు అప్పుగా ఇచ్చారు. డబ్బు తిరిగి ఇవ్వాలని పలుమార్లు కోరినా చెల్లించలేదు. 2015 జూన్ 27న బాధితురాలు మార్కెట్‌కు ఆటోలో వెళుతుండగా డానియల్ వచ్చి తనకు ఇబ్రహీంపట్నంలో ఉండే ఓ వ్యక్తి సొమ్ము ఇవ్వాలని ఆ డబ్బులు వస్తే నీకు ఇస్తానని నమ్మబలికాడు. ఆమెతో పాటు ఆటోలో వెళుతున్న సమయంలో నల్లకుంట సమీపంలో బ్లేడుతో బాధితురాలి మెడ మీద కోసి అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో బాధితురాలు భవానీపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు డానియల్‌ను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో 10 మంది సాక్ష్యాన్ని ఆ న్యాయస్థాన ఏపీపీ గరిమెళ్ళ దైవప్రసాద్ న్యాయస్థానంలో నమోదు చేయించారు. అనంతరం కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితునిపై నేరారోపణ రుజువు కావడంతో ఏడేళ్ల జైలు, జరిమానాను విధించారు.

# మలేషియా సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం



పత్తి పంటను పరిశీలిస్తున్న మలేషియా విశ్వవిద్యాలయం వీసీ ఇబ్రహీం

**జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే:** రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు మలేషియా దేశానికి చెందిన విశ్వవిద్యాలయం రూపొందించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నామని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టరు దామోదరనాయుడు తెలిపారు. మలేషియా విశ్వవిద్యాలయం డిప్యూటీ ఉప కులపతి డాక్టరు డాటో ఇబ్రహీం బిన్‌చొఉమర్ గురువారం గుంటూరుకు సమీపంలోని లాం విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. మలేషియా విశ్వవిద్యాలయం రూపొందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని సృజనాత్మక శక్తిని, నైపుణ్యాన్ని పెంచటానికి గల అవకాశాలను దామోదరనాయుడు, శాస్త్రవేత్తలతో చర్చించారు. అనంతరం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాంలోని పత్తి, కంది, అపరాల పంటలను ఇబ్రహీం పరిశీలించారు. ప్రయోగశాలల్లో చేస్తున్న పరిశోధనలను అధికారులు వివరించారు. సమావేశంలో వర్శిటీ పరిశోధన సంచాలకులు ఎన్.వి.నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

# కొంచెం ఊరట..!

❖ త్వరలో కొత్తగా 3 స్టేషన్లు
❖ తగ్గనున్న కేసుల భారం
❖ మిగిలిన వాటిపైనా దృష్టి అవసరం

**ఈనాడు, విజయవాడ**



విజయవాడ నగరం శరవేగంగా విస్తరిస్తోంది. ఏటా జనాభా పెరుగుతోంది. మరోవైపు రాష్ట్ర పరిపాలన కేంద్రంగా సాగుతోంది. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో జనసాంద్రత పెరుగుతోంది. దీంతో పాటు నేరాలు కూడా అదే తరహాలో పెరుగుతున్నాయి. ఈ స్థాయిలో పోలీసు స్టేషన్లు పెరగకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ఉన్న వాటిపై కేసుల భారం అధికమవుతోంది. ఫలితంగా విచారణలో జాప్యం చోటుచేసుకుంటోంది. పర్యవేక్షణ కూడా కొరవడుతోంది. ఈ నేపథ్యంలో కొత్తగా మూడు స్టేషన్లు అవసరమని గుర్తించారు. నగర పోలీస్ కమిషనర్ సవాంగ్ ఈ మేరకు ప్రతిపాదనలు కూడా పంపారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ వద్ద ఈ దస్త్రాలు ఉన్నాయి. వాటికి సంబంధించి త్వరలో ఉత్తర్వులు రానున్నాయి. వాటికి తగ్గట్లుగా సిబ్బంది సంఖ్య కూడా పెరగనుంది. జక్కంపూడి, ఆత్కూరు లేదా గన్నవరం, సైబర్ సేషన్లు రానున్నాయి. విజయవాడలో ప్రత్యేకంగా సైబర్ పోలీస్ స్టేషన్ లేకపోవడం కేసుల దర్యాప్తునకు ప్రతిబంధకంగా మారింది. నగరంలో రోజుకు సగటున 5 వరకు నేరాలు చోటుచేసుకుంటున్నాయి. వాటిలో కేసుల వరకు వస్తోంది కేవలం పది శాతమే. దీని నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడమే కాకుండా, నిధులు కూడా మంజూరు చేసింది. దీన్ని త్వరగా పూర్తిచేస్తే బాధితులకు సత్వర న్యాయం జరిగే అవకాశం ఉంది. జక్కంపూడి, పరిసర ప్రాంతాల్లో నేరాలు పెరుగుతుండడంతో పర్యవేక్షణ గతి తప్పుతోంది. ఈ పరిస్థితుల్లో జక్కంపూడి స్టేషను రాకతో ఉపశమనం కలగనుంది. మిగిలిన ప్రతిపాదనలపై కూడా అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాకారం అయ్యేలా చూడాల్సిన అవసరం ఉంది.

### ఎట్టకేలకు వస్తున్నాయ్

❖ రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి బాగా పెరిగింది. దీంతో పర్యవేక్షణ కష్టమవుతోంది. శివారు ప్రాంతాల్లో ఏదైనా ఘటన జరిగితే అక్కడికి వెళ్లడం ఆలస్యమవుతోంది. నగరంలోని కాలువల వెంబడి ఉన్న వారి నివాసాలు తొలగించి జక్కంపూడిలో ప్రత్యేకంగా కాలనీ నిర్మించారు. వారితో పాటు బెజవాడలో గూడు లేని చాలా మందికి ఇక్కడే ఆశ్రయం కల్పించింది ప్రభుత్వం. వారిలో నేరస్వభావం ఉన్న వారు ఎక్కువగా ఇక్కడ ఉండడంతో ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు పెరిగాయి. వాటిని సమర్థంగా అరికట్టేందుకు రెండో పట్టణ స్టేషన్‌ను విభజించనున్నారు. జక్కంపూడి, షాబాద, కొత్తూరు తాడేపల్లి, కొత్తూరు, అంబాపూడి, తదితర ప్రాంతాలతో కొత్త స్టేషన్ ఏర్పాటు కానుంది. తొలుత.. జక్కంపూడిలో పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేద్దామని అనుకున్నారు. కానీ శాంతిభద్రతల దృష్ట్యా చివరికి పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకే మొగ్గుచూపారు.

❖ చెన్నై - కోల్‌కతా జాతీయరహదారిపై గన్నవరం, ఉంగుటూరు మధ్య కొత్తగా ఓ పోలీస్‌స్టేషన్ రాబోతోంది. విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా వచ్చేసింది. త్వరలో ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ కూడా పూర్తి కానుంది. ఇప్పటికే వీఐపీల రాకపోకలు పెరిగాయి. సర్వీసులు కూడా పెరగనున్నాయి. వీరపనేనిగూడెంలో పారిశ్రామిక వాడ వచ్చింది. ఇక్కడ భారీగా పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. మేథ టవర్స్‌లో ఐటీ పరిశ్రమలు వచ్చాయి. ఇటీవల ఐటీ పరిశ్రమల కోసం రెండో టవర్‌కు కూడా శంకుస్థాపన చేశారు. ఈ నేపథ్యంలో గన్నవరం స్టేషన్‌పై తీవ్ర భారం పడనుంది. దీంతో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కొత్త స్టేషన్‌కు ప్రతిపాదనలు పంపించారు. దీని పరిధిలోకి గన్నవరం మండలంలోని చిన్నఆవుటుపల్లి, వీరపనేనిగూడెం, కెంపల్లి, మెట్లపల్లెతో పాటు ఉంగుటూరు మండలంలోని పెద్దఆవుటుపల్లి, పొట్టిపాడు, ఆత్కూరు, నారాఅప్పారావు పేట, తేలప్రోలు పంచాయతీలు వస్తాయి. అయితే దీన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలనేది ఇంకా తేలలేదు. ఇప్పటికే ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్టులో అవుట్‌పోస్ట్‌ను నిర్మించారు. స్టేషన్ కోసం ఇటీవల రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించారు.

❖ 2017, జనవరిలో సైబర్ సెల్ పేరిట కొద్ది మంది సిబ్బందితో ఈ విభాగం ఏర్పాటైంది. సైబర్ నేరాల దర్యాప్తునకు పూర్తి స్థాయిలో సిబ్బంది ఉంటేనే సాధ్యం. అది కూడా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్న వారితోనే కేసులను పరిష్కరించవచ్చు. సాంకేతిక విద్యార్హతలు ఉన్న కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుల్, ఎస్.ఐ, సీఐ, తదితరులతో ప్రస్తుతం ఏడుగురు సభ్యులతో బృందాన్ని ఏర్పాటు చేశారు. వారికి నేరుగా కేసులను దర్యాప్తు చేసే అధికారం లేదు. బాధితులు నేరుగా ఇక్కడికి వచ్చి కేసులు నమోదు చేసే అవకాశం లేదు. సంబంధిత స్టేషనులో ఫిర్యాదు చేస్తే.. అక్కడి నుంచి సైబర్‌సెల్‌కు రావాలి. అప్పుడే దర్యాప్తు మొదలవుతుంది. సాధారణ కేసుల కంటే సైబర్ నేరాల దర్యాప్తు చాలా క్లిష్టంగా ఉంటుంది. సాంకేతికంగా అన్ని వనరులు అవసరం. ఈ నేపథ్యంలో సిబ్బందిని అన్ని విధాలా సుశిక్షితులుగా మార్చేందుకు నగర పోలీసులు ఇప్పటికే ఈఎస్ఎఫ్ ల్యాబ్స్ అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. త్వరలో ఏర్పాటు కానున్న సైబర్ స్టేషన్‌కు పలు ఉద్యోగాలు మంజూరయ్యాయి. ఓ ఏసీపీ, ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్సైలు, ఆరుగురు హెడ్ కానిస్టేబుళ్లు, 24 మంది కానిస్టేబుళ్లు రానున్నారు. నెల రోజుల్లో సైబర్ సెల్‌ను పోలీస్‌స్టేషన్ స్థాయికి ఉన్నతీకరించబోతున్నారు. దీని వల్ల నేరుగా కేసులు నమోదు చేసే అధికారం దఖలుపడుతుంది.



### పటమట స్టేషన్ విభజన అవసరం

నగరంలో ఎంతో కీలకమైన పటమట పోలీస్‌స్టేషన్ పరిధి కూడా చాలా పెద్దది. బెంజిసర్కిల్ నుంచి ఎనికేపాడు వరకు ఉంది. బందరు రోడ్డులో అశోక్‌నగర్ వరకు విస్తరించింది. పరిధి ఎక్కువ కావడంతో పర్యవేక్షణ కష్టమవుతోంది. ఈ ప్రాంతంలో ఆవాస ప్రాంతాలు, కాలనీలు ఎక్కువగా ఉన్నాయి. ఎక్కువ వైట్‌కాలర్, ఆర్థిక నేరాలు ఈ పరిధిలోనే జరుగుతున్నాయి. దీన్ని విభజించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. గుణదల, రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు తదితర ప్రాంతాలతో ఏర్పాటు చేయాలని గతంలో భావించారు. ఇది ప్రతిపాదనల దశ దాటలేదు. దీనిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

### మంజూరైనా ఏర్పాటుకాని ట్రాఫిక్ పీఎస్‌లు

నగరంలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. ఇప్పటికే నగరంలో నాలుగు ట్రాఫిక్ స్టేషన్లు ఉన్నాయి. వాటికి అదనంగా గన్నవరం, మాచవరంలో కూడా కొత్తవి మంజూరయ్యాయి. కానీ ఇంతవరకూ ఏర్పాటు కాలేదు. సీఐలు మాత్రమే ఉన్నారు. ఎస్.ఐ. ఉద్యోగాలు లేవు. ఉన్న వారు పటమటలోని ట్రాఫిక్ మూడో స్టేషన్‌లో ఉంటూ విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఇక్కడి నుంచి ఉంగుటూరు వరకు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు. దీని వల్ల మంజూరైనా పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేసుకోలేని పరిస్థితి. ఎన్‌హెచ్16పై వాహనాల సంఖ్య బాగా పెరిగింది. ఇదే స్థాయిలో రహదారి ప్రమాదాలు కూడా పెరిగాయి. వాటిని అరికట్టడం కష్టంగా మారుతోంది. పైగా విమానాశ్రయం నుంచి ప్రముఖుల కాన్వాయ్ రాకపోకలను పర్యవేక్షించడం ఇబ్బందిగా మారింది.

## పోలీస్ కమిషనరేట్‌కు నలుగురు కొత్త ఏసీపీలు

**విజయవాడ నేరవార్తలు:** రాష్ట్రవ్యాప్త బదిలీల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమిషనరేట్‌కు నలుగురు కొత్త ఏసీపీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ సిటీ ట్రైనింగ్ సెంటరు ఏసీపీగా ఎస్.వెంకటరావును నియమించారు. ఈయనతో పాటు మరో ముగ్గురు ఏసీపీలు జి.ఉదయ్‌కుమార్, షేక్ మక్బూల్, లాల్ అహ్మద్ షేక్‌లను విజయవాడ కమిషనరేట్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన కొత్త ఏసీపీ పోస్టుల్లో నియమించారు.

### క్రైం ఏడీసీపీగా షేక్ ష్రీన్‌బేగం బాధ్యతల స్వీకరణ

విజయవాడ క్రైం ఏడీసీపీగా షేక్ ష్రీన్‌బేగం గురువారం బాధ్యతలు స్వీకరించారు. క్రైం ఏడీసీపీ రామకోటేశ్వరరావు పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో ఎవరినీ నియమించలేదు. గత నెలలో జరిగిన బదిలీల్లో క్రైం ఏడీసీపీ పోస్టులో షేక్ ష్రీన్‌బేగంను నియమించారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన ఆమె డీసీపీలు ఇతర అధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## 'గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి'

**గాంధీనగర్ (విజయవాడ):** మహిళలను లైంగిక వేధింపులకు గురి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించి బ్రాండ్ అంబాసిడర్ పదవి నుంచి వెంటనే తొలగించాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించిన అనంతరం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వ్యక్తులకు పదవులు ఇచ్చే ముందు విచారణ జరపకుండా ప్రభుత్వం ఇష్టానుసారంగా కట్టబెట్టడం సమంజసం కాదన్నారు. కొందరు నాయకులు ఆయనకు అనుకూలంగా బాధితురాలికి వ్యతిరేకంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వెంటనే గజల్ శ్రీనివాస్‌ని పదవి నుంచి తప్పించి రాష్ట్ర ప్రతిష్ఠను కాపాడాలని పద్మ కోరారు.

## చీరలు దొంగిలించే మహిళల అరెస్టు



పోలీసులు అరెస్టు చేసిన చీరల దొంగలు

**విజయవాడ నేరవార్తలు:** చీరలు కొనుగోలు చేసేవారిలా దుకాణాల్లో ప్రవేశించి సిబ్బందిని మాటల్లో పెట్టి ఖరీదైన చీరలను దొంగలిస్తున్న తొమ్మిది మంది మహిళలను సీసీఎస్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రూ.20వేల విలువైన ఏడు ఖరీదైన చీరలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు.. యనమలకుదురుకు చెందిన కంపా రత్నాలు ప్రధాన సూత్రధారిగా రామలింగేశ్వరనగర్‌కు చెందిన దేవరకొండ సుభాషిణి, దేవరకొండ శారద, కట్టా యశోద, సాదుపాటి వెంకటేశ్వరమ్మ, సాదుపాటి తిరుపతమ్మ, కృష్ణాజిల్లా జీ కొండూరు మండలం చెవుటూరుకు చెందిన పొన్నూరు మల్లి, చిలుకూరి నాగమణి అలియాస్ బుజ్జి, గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన చదల కనకదుర్గ ముఠా ఏర్పడ్డారు. చీరలు విక్రయ దుకాణాల్లోకి కొనుగోలుదారుల్లా వెళ్లి సిబ్బంది ఆదమరిచి ఉండగా చీరలను దొంగిలించి అక్కడ నుంచి వెళ్లిపోతారు. ఇలా గత నెల 2న తాడిగడప సెంటర్‌లోని ఒక చీరల దుకాణంలోకి వెళ్లి అక్కడ ఏడు ఖరీదైన చీరలను దొంగిలించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ముఠాపై నిఘా ఉంచారు. యనమలకుదురులోని ప్రధాన సూత్రధారి ఇంట్లో ముఠా సభ్యులంతా ఉన్నట్లు సమాచారం రావటంతో పోలీసులు దాడులు చేసి నిందితులను అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.20వేల విలువైన 7 చీరలను స్వాధీనం చేసుకున్నారు.

# రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

**రైల్వేస్టేషన్ (విజయవాడ), న్యూస్‌టుడే:** విజయవాడ రైల్వే ఎస్పీ కె.వి.మోహనరావు ఆదేశాలతో సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం విజయవాడ రైల్వేస్టేషన్లలో జీఆర్పీ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. అన్ని ప్లాట్‌ఫారాలతో పాటు రైళ్లల్లో ప్రయాణికుల లగేజీని తనిఖీ చేశారు. స్టేషన్‌లోని క్యాంటీన్లు, స్టాళ్లు, విశ్రాంతి మందిరాలు, బుకింగ్ కౌంటర్లు, సర్క్యులేటింగ్ ఏరియాతో పాటు తారాపేట టర్మినల్, పశ్చిమ బుకింగ్, పార్సిల్ కార్యాలయం వద్ద తనిఖీలు నిర్వహించి అనుమానితులను ఆదుపులోకి తీసుకున్నారు. ప్రధాన ముఖద్వారం వద్ద డోర్‌ఫ్రేమ్‌లు, సీసీ కెమేరాల పనితీరును పరిశీలించారు. ప్లాట్‌ఫాం టికెట్లు లేకుండా స్టేషన్‌లోకి ప్రవేశిస్తే కేసులు నమోదు చేస్తామని సి.ఐ రత్నరాజు హెచ్చరించారు. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురైనా నేరుగా తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో జీఆర్పీ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఒకటో నెంబరు ప్లాట్‌ఫాంపై తనిఖీలు చేస్తున్న సీఐ రత్నరాజు, సిబ్బంది

### బ్రాయిలర్ ధరలు

**వెన్‌కాబ్:** బ్రాయిలర్ ఫారం ధర 86 రిటైల్ ధర - 108, చికెన్ విత్ స్కిన్ - 157, చికెన్ స్కిన్‌లెస్ - 178 **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం ధర - 89, 96, 106 చికెన్ విత్ స్కిన్- 172, చికెన్ స్కిన్‌లెస్- 182

### నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.88 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

# గన్నవరం

## సినిమాలు

శ్రీవెంకటేశ్వర - **ఎంసీఏ**
శాంతి - **హలో**
జంక్షన్‌లో కృష్ణా : **2 కంట్రీస్**
కె.యస్. టాకీస్ : **ఎంసీఏ**

## గ్యాస్ సమాచారం

గన్నవరం హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 4న నమోదు చేసుకున్న వారికి 5న సరఫరా చేస్తారు. ఆన్‌లైన్ విధానంలో నమోదు చేసుకునే వారు 96660 23456కు ఫోన్ చేయాలి.

## రైతు రథం ట్రాక్టరు పంపిణీ

**రేమల్లె(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే :** ప్రభుత్వం రైతు రథం పథకం ద్వారా రేమల్లె గ్రామానికి చెందిన తుమ్మల చంద్రశేఖరరావుకు రాయితీపై ట్రాక్టరు మంజూరు చేశారు. గురువారం కోడూరుపాడులో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చేతుల మీదుగా ట్రాక్టర్ అందజేశారు. ఎంపీపీ తుమ్మల కోమలి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన శివవయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంచుల్లో బరం నింపరేం?

జాతీయ ఉపాధి హామీ పథకం భాగస్వామ్యంతో అంతర్గత రహదారుల్ని అభివృద్ధి చేసుకునేందుకు అవకాశమేర్పడింది. గ్రామాల్లో అత్యంత అధ్వానంగా ఉన్న రహదారులు సిమెంట్ దారులుగా రూపుదిద్దుకుంటున్నాయి. ఇన్నాళ్లు మట్టి, బురదతో నానా ఇబ్బందులు పడిన పల్లెవాసులకు ఉపశమనం లభిస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నా, సిమెంట్ రహదారుల నిర్మాణం అనంతరం చేపట్టాల్సిన పనులపై ఇటు అధికారులు, అటు గుత్తేదారు తగిన శ్రద్ధ వహించకపోవడం సమస్యలకు దారితీస్తోంది. ముఖ్యంగా ఇరువైపులా అంచులు మెరక పోసి పటిష్టం చేయడం, నీటితో తడపడం(క్యూరింగ్)లో లోపాలు పరిపాటిగా మారాయనే ఆరోపణలున్నాయి.



వైకుంఠలక్ష్మీపురంలో అంచులు పోయని దృశ్యం

**హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే**

గన్నవరం నియోజకవర్గంలో గత రెండున్నరేళ్ల కాలంలో రహదారుల అభివృద్ధి గణనీయంగా జరిగింది. వాడవాడలా చంద్రన్న బాట, ప్రత్యేక అభివృద్ధి నిధులు, ఎమ్మెల్యే తన సొంత నిధుల్నుంచీ 40 గ్రామాలకు పది శాతం భాగస్వామ్యం నిధులు చెల్లించడంతో వంద శాతం సిమెంట్ రహదారుల నిర్మాణానికి వీలుగా కార్యాచరణ మొదలైంది. మొత్తంగా దాదాపు రూ.60 కోట్ల వ్యయంతో 100 కి.మీ వరకు సిమెంట్ రహదారులుగా రూపాంతరం చెందుతున్నాయి.



అంచు దిగితే అంతే సంగతులు

**నిబంధనల పాటింపేదీ?:** రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాల పాటింపు ఒక భాగమైతే, నిర్మాణం పూర్తయిన తర్వాత రహదారి దెబ్బతినకుండా ఉండేందుకు 21 రోజుల పాటు నీటితో తడపడం, ఇరువైపులా అంచులు మెరక(బరం) పోసి పటిష్టపర్చడం, రహదారి నిర్మాణ వివరాలు, నిధుల కేటాయింపు తెలుపుతూ సూచికలు ఏర్పాటు చేయాలి. కానీ చాలా చోట్ల వీటిని పాటించడం లేదు. ఎక్కడికక్కడ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులే నిర్మాణ పనులు చేపట్టడంతో, అధికారులు గట్టిగా వీరికి సూచనలు చేయలేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో నివాసాలకంటే రహదారులు ఎత్తుగా ఉండటం అనివార్యంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా ఆయాచోట్ల రహదారిని ఉద్దేశపూర్వకంగా లోతట్టులో నిర్మిస్తున్న ఉదంతాలు ఉన్నాయి.

> జోరుగా సిమెంట్ రహదారుల నిర్మాణం
>
> దారి వెంబడి మెరక గాలికి
>
> రాకపోకలకు ఇబ్బందులు

**కేంద్ర బృందం రాకతో..:** ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనుల్ని పరిశీలించేందుకు ఇటీవల కేంద్ర బృందం జిల్లాకు వచ్చింది. ఈ క్రమంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన పనుల వివరాలు పక్కాగా ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే సిమెంట్ రహదారులకు సంబంధించి ఎక్కడికక్కడ సూచికలు ఏర్పాటు చేశారు.

**అగచాట్లు :** సిమెంట్ రహదారులు నిర్మించారనే ఆనందం ఉన్నా, గ్రామాల్లో భారీ ఎత్తులో ఇవి నిర్మితమవ్వడం, ఏమాత్రం అంచుల్లో బరం పోయకపోవడంతో రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయి. మూడు నుంచి అయిదు అడుగుల వెడల్పు మాత్రమే ఉన్న ఈ రహదారులపైకి కారుగానీ, ఆటోగానీ వచ్చినప్పుడు ద్విచక్ర వాహనదార్లు, సైకిల్‌పై వెళ్లే వాళ్లు తప్పుకోవడం కష్టతరమవుతుంది. సిమెంట్ రహదారి అంచులు బాగా లోతుగా ఉండటంతో జారిపడి ప్రమాదాలకు గురయ్యేలా పరిస్థితులు నెలకొంటున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రహదారుల్లో చాలా వాటికి ఇప్పటికీ బరం పోయకపోవడం, ప్రస్తుతం నిర్మించిన రహదారులకు ఎప్పటికోగానీ పోయకపోవడం రివాజుగా కన్పిస్తోంది. పైగా గతంలో మాదిరి నాణ్యమైన రబ్బీసే పోయాలన్న నిబంధనను సవరించి ఎంపిక చేసిన మట్టి(సెలెక్టెడ్ ఎర్త్) పోసుకునే వెసులుబాటు కల్పించినా ఈ ధోరణి మారడంలేదు. కొన్నిచోట్ల ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు కలిసే చోట మెరక పోయకపోవడం రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతోంది.



బాపులపాడులో ఐటీఐ రోడ్డుతో, ఓ సిమెంట్ రోడ్డు అనుసంధానమయ్యే చోట అగాథంలా..

**కచ్చితంగా చర్యలు తీసుకుంటాం**

సిమెంట్ రహదారుల నిర్మాణంలో బరంలు పోయడం ఓ భాగం. ఇది కచ్చితంగా చేయాల్సిందే. దీనిపై మాకూ ఫిర్యాదులు అందుతున్నాయి. దీనిని పక్కాగా అమలు చేయాలని నిర్ణయించాం. బరంలు పోసిన తర్వాతే తుది బిల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటాం. నీటితో తడపడాన్ని నిర్ణీత రోజుల వరకు జరిపేలా దృష్టి పెడతాం.

**- ఎ.వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ డీఈ**

## ప్రజల్లో చైతన్యం తేవాలి

**ఎనికేపాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే :** అపరిశుభ్ర వాతావరణం, తాగునీటి కలుషితం వల్లే 90 శాతం రోగాలు వస్తాయని ఎనికేపాడు గ్రామ తెదేపా అధ్యక్షుడు కోనేరు సుబ్బారావు అన్నారు. గురువారం ఎస్ఆర్ ఆర్ అండ్ సివిఆర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-2 ఆధ్వర్యంలో ఎనికేపాడు పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక సేవా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుద్ధ్యం, బహిరంగ మలవిసర్జన నిర్మూలన వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వారం రోజుల పాటు కరపత్రాలు, ప్రదర్శనలు ద్వారా పర్యావరణ పరిరక్షణపై చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఓడీఎఫ్, ఆరోగ్యం, స్వచ్ఛభారత్, బుష్ కటింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి ఎం.హరిప్రసాద్ తెలిపారు. గ్రామ కార్యదర్శి బి.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



రేమల్లె పంచాయతీ కార్యాలయం వద్ద మానవహారం

**రేమల్లె, దంటగుంట్ల(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే :** స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం రేమల్లె, దంటగుంట్ల గ్రామాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. పెరికీడు శ్రీచింతా సీతయ్య జూనియర్ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) విద్యార్థులు, జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మూడో రోజూ దంటగుంట్లలో అవగాహన కార్యక్రమాలు కొనసాగించారు. రేమల్లెలో హనుమాన్‌జంక్షన్ సాయి గీతాంజలి కళాశాల విద్యార్థులు స్వచ్ఛభారత్ ఆవశ్యకతను వివరిస్తూ ప్రదర్శన నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించారు. సర్పంచి తొమ్మండ్రు శేఖర్, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, తెదేపా గ్రామ అధ్యక్షుడు దోనవల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్



స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

**రేమల్లె(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే :** రేమల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 60 మంది పదో తరగతి విద్యార్థుల తుది పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఉపాధ్యాయురాలు సరిత, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వెలమర్తి రవిబాబు వీటిని సమకూర్చారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విద్యార్థులకు అందజేశారు.

★ విద్యార్థులకు అభినందన : ఇటీవల వీరవల్లిలో నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీల్లో ప్రతిభకనబర్చిన రేమల్లె జడ్పీ విద్యార్థుల్ని, పాఠశాల ఉపాధ్యాయ బృందం గురువారం అభినందించింది. మొత్తం ఆరు విభాగాల్లో పాఠశాలకు చెందిన జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. ప్రధానోపాధ్యాయని ఝాన్సీరాణి వారిని అభినందించారు.

## పరీక్షలపై అవగాహన సదస్సు

**హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే :** పదో తరగతి పరీక్షలకు సిద్ధం కావడానికి సంబంధించిన అనుభవాలు, ఇప్పుడు నేర్చుకున్న పాఠాలు జీవితంలో ఉపయోగపడతాయని మానవత స్వచ్ఛంద సంస్థ జిల్లా నాయకులు మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. ఆ స్వచ్ఛంద సంస్థ తరఫున గురువారం బాపులపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సూచనలతు పరీక్షలను సులువుగా ఎదుర్కోవచ్చని చెప్పారు. ఇతర ఇతర పరీక్షలను సైతం ఎదుర్కోవడానికి దోహదపడతాయని తెలిపారు. నేర్చుకోవాలనే పట్టుదల, తప్పులను దిద్దుకునే గుణం, ఉన్నతమైన సంకల్పం, నిరంతర అధ్యయనం ఉండాలని పేర్కొన్నారు. సదస్సులో మానవత స్థానిక శాఖ అధ్యక్షుడు పొట్లూరి శేషాచలం, ఘంటా సత్యనారాయణ, నారగాని కొండలరావు, వడ్డి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇరుముడుల కార్యక్రమం

**గొల్ల నపల్లి (గన్నవరం), న్యూస్‌టుడే :** మండల పరిధి గొల్లనపల్లి గ్రామంలో గురువారం అయ్యప్ప స్వామి ఇరుముడుల కార్యక్రమం నిర్వహించారు. వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో 30 మంది దీక్షాపరులు ఇరుముడులను కట్టుకుని శబరిమలైకు బయలుదేరారు. అనంతరం అన్నదానం ఏర్పాటుచేశారు. తెదేపా మండల అధ్యక్షులు పడమట సురేష్, ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామెళ్ల శివరాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ఇరుముడులు కట్టుకుంటున్న అయ్యప్ప స్వాములు

## పల్లె కబుర్లు

**పురుషోత్తపట్నం (గన్నవరం), న్యూస్‌టుడే :** మండలంలోని పురుషోత్తపట్నంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండవ వెంకట ప్రభాకరావుకు చెందిన పుల్ల శనగ పంటను అధికారులు పరిశీలించి పలు సూచనలు చేశారు.

**గన్నవరం:** బాపులపాడు మండలం పెరికీడు గ్రామానికి చెందిన తాడి హరిప్రియ, ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామానికి చెందిన మంచాల సురేష్ చదువు నిమిత్తం ఒక్కొక్కరి రూ.5 వేలు చొప్పున వల్లభనేని అరుణ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు సాయం చేసింది. గురువారం చెరకు అభివృద్ధి మండలి మాజీ ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. పలువురికి సీయం సహాయ నిధి అందజేశారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

**నున్న, పాతపాడు(విజయవాడ గ్రామీణ):** కోడిపందేలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సాహేరాబేగం హెచ్చరించారు. గురువారం నున్న, పాతపాడులో కోడి పందేలు నిర్వహించే బరిలను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడారు. పందేలు నిర్వహిస్తే దాడులు చేస్తామన్నారు. తహసీల్దారు మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం

## నేటి జన్మభూమి సభలు

**హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే :** బాపులపాడు మండల పరిధిలో శుక్రవారం నాలుగు గ్రామాల్లో జన్మభూమి సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కేశవరెడ్డి తెలిపారు. తన ఆధ్వర్యంలోని అధికారుల బృందం ఉదయం కానుమోలులో, మధ్యాహ్నం పెరికీడులో, తహసీల్దార్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలోని మరో బృందం ఓగింలలో, రంగయ్యప్పారావుపేటలో గ్రామసభలు నిర్వహిస్తారు.




# సంక్షేమానికి పెద్దపీట

### ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

**కోడూరుపాడు, అంపాపురం, బండారుగూడెం, ఎ.సీతారాంపురం(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే :** తెదేపా హయాంలో అభివృద్ధికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో, సంక్షేమానికి అంతకుమించి ఉంటుందని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పేర్కొన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కా ఇళ్లు ప్రస్తుత భారీగా మంజూరు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో భాగంగా గురువారం కోడూరుపాడు, అంపాపురం, బండారుగూడెం, ఎ.సీతారాంపురం గ్రామాల్లో సభలు నిర్వహించారు. కోడూరుపాడులో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. చెత్త సంపద కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. మిగతా మూడు గ్రామాల్లోనూ ప్రశాంతంగా సభలు సాగాయి. అన్ని చోట్ల కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఎంపీపీ తుమ్మల కోమలి, సర్పంచులు వేమూరి అగస్తీయమ్మ, కాకాని సంజయ్, అబ్బూరి హేమలత, కడగల శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో కేశవరెడ్డి, తెదేపా నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమానికి అభివృద్ధి పథకాలు

**మానికొండ, నందమూరు, లంకపల్లి (ఉంగుటూరు), న్యూస్‌టుడే :** ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టినట్లు ఎంపీపీ గుదె ఇందిర తెలిపారు. గురువారం మండలంలో మానికొండ, నందమూరు, లంకపల్లి గ్రామాల్లో జన్మభూమి మా ఊరు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఇంటి యజమాని మరణిస్తే ఆ కుటుంబానికి చంద్రన్న బీమా ద్వారా రూ.2లక్షల బీమా వస్తుందన్నారు. 9, 10వ తరగతుల విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో విద్యార్థులు, రైతులు, పేదల కోసం ప్రభుత్వం మరిన్ని పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. మానికొండ ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. మానికొండలో తాగునీరు అందటంలేదని పలువురు ఫిర్యాదు చేశారు. నందమూరు, ఇందుపల్లి గ్రామాల్లో రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు కోసం దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆర్నేపల్లి సంహాచలం, మండల ప్రత్యేకాధికారి ఆర్. యుగంధర్, మానికొండలో ఎంపీడీవో శివప్రసాద్, సర్పంచి గోగినేని కృష్ణబాబు, తెదేపా గ్రామ అధ్యక్షుడు వెలమర్తి రాజు పాల్గొన్నారు. నందమూరు సభకు తహసీల్దార్ ముత్యాల శ్రీనివాస్, సర్పంచి వగలగాని లక్ష్మి, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు పొట్లూరి గోపీచంద్, తెదేపా మండల ఉపాధ్యక్షుడు టీవీడీఎన్ ప్రసాద్, గ్రామపార్టీ అధ్యక్షుడు సుంకర సురేష్ పాల్గొన్నారు. లంకపల్లిలో సరంచి కోంద్రు రత్నమాల, జన్మభూమి కమిటీ సభ్యులు, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


కోడూరుపాడులో రేషన్‌కార్డులు పంపిణీ చేయిస్తున్న ఎమ్మెల్యే వంశీ


మానికొండలో సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు


లంకపల్లిలో ఉపకార వేతనాలు అందిస్తున్న దృశ్యం

## రక్షణ కల్పించాలని విన్నపం

**గన్నవరం, న్యూస్‌టుడే :** తనపై కొందరు హత్యాయత్నానికి పాల్పడుతున్నారని, రక్షణ కల్పించాలని ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు.. బుద్దవరం ధాన్యం కొనుగోలు కేంద్రంలో అక్రమాలు జరిగాయని అల్లాపురం గ్రామానికి చెందిన సత్తు శాంతికిరణ్ ఆరోపించారు. వాటిని వెలికితీస్తుంటే కొందరు కక్షగట్టి దాడికి పాల్పడుతున్నారని చెబుతున్నారు. హైకోర్టును ఆశ్రయించటంతోపాటు నిందితులపై కేసు నమోదు చేశారు. గురువారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీని కలిశాడు. తన వద్ద ఉన్న కొన్ని ఆధారాలు ఎమ్మెల్యేకి అందజేశానని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఎమ్మెల్యే స్వగృహం నుంచి కిందకు దిగుతుండగా పాలకేంద్రం అధ్యక్షులు గొంది నరేంద్ర, అతని తండ్రి మృత్యుంజయుడు తనను దూషించారని, చంపేస్తామని కత్తితో దాడి చేయానికి యత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన వెంట వచ్చిన సహాయకులు అడ్డుకుని బయటకు తీసుకువచ్చారని, తనకు ప్రాణరక్షణ కల్పించాలని శాంతికిరణ్ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పరిశీలన చేస్తున్నారు.



# సభలను సద్వినియోగం చేసుకోండి

**వీరపనేనిగూడెం (గన్నవరం), న్యూస్‌టుడే :** ప్రజలు తమ అవసరాలు తీర్చుకునేందుకు జన్మభూమి గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎ.సుధాకర్ సూచించారు. మండల పరిధి వీరపనేనిగూడెం గ్రామంలో గురువారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. సభలో ఆయన ప్రసంగిస్తూ.. నివేశ స్థలాలు, పింఛన్లు, గృహనిర్మాణ పథకాల కోసం అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వాటిని పరిశీలించి మంజూరుకు కృషి చేస్తారని చెప్పారు. ఎంపీపీ పత్రా కవిత, జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ, ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, ఈవోపీఆర్డీ వి.ఎస్.జాన్‌సన్, ఎంఈవో బి.బి.మార్గరేట్, సర్పంచి బూక్యా ఉమాదేవి, గ్రామకార్యదర్శి మౌనిక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలుగు, గురుకుల పాఠశాల విద్యార్థులతో అధికారులంతా ప్రదర్శన చేపట్టారు. ఆత్మగౌరవయాత్రలో భాగంగా విద్యార్థులు స్వచ్ఛత అవసరాన్ని వివరిస్తూ నినాదాలు చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన జన్మభూమి సభకు సర్పంచి కోంద్రు ఝాన్సీ అధ్యక్షత వహించారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, తెదేపా గ్రామ నాయకులు పాల్గొన్నారు.


వీరపనేనిగూడెంలో ప్రదర్శన



వీరపనేనిగూడెం గ్రామంలో సభ

# ఉత్సాహంగా టెక్నో ఫెస్ట

**ఎనికేపాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే :** ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజిలో గురువారం నిర్వహించిన 2018 టెక్నో కల్చరల్ యూత్ ఫెస్టివల్ ఎక్స్‌ప్లోరర్స్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.ఏకాంబరం, నోవోటెల్ సీఈవో కె.చక్రధర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏకాంబరం మాట్లాడుతూ. . ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలికితీయవచ్చని చెప్పారు. నూతన సాంకేతికతను అభివృద్ధి చేసుకోవచ్చని చెప్పారు. వివిధ కోర్సుల విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాలు ఆకర్షణగా నిలిచాయి. బ్రిడ్జ్ మేకింగ్, ఆటో కేడ్, మోడల్ ఎక్స్‌పో, స్టార్టప్ ఐడియాలు, ఇన్‌వెంటర్ ఎక్స్‌ప్లో, కోడ్ హంట్, రోబోటిక్స్, గ్రాఫిక్ డిజైన్, కోడ్ టెస్ట్ ప్రదర్శనలు, ఆటల పోటీలు నిర్వహించారు. ప్రాంగణంలో టాటూ డిజైనింగ్, తినుబండారాల స్టాల్స్, చిలకజోస్యం వంటివి ఆకట్టుకున్నాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. బెంగళూరుకు చెందిన సువేధ ఎడ్యుకేషనల్ ఎండీ పి.హేమంత్, ఎ.పి. ఐ.టి.ఎ ప్రెసిడెంట్ శివ మకుతం, తెలంగాణ ట్రాన్స్‌కో వరంగల్ చీఫ్ ఇంజనీర్ బి.రామయ్య, ఏపీ జెన్కో ఎడిషనల్ డివిజనల్ ఇంజినీర్ శ్యాముల్ జాన్‌సన్, మేనేజ్‌మేంట్ కన్సల్టెంట్ డా.దాస్, కళాశాల సెక్రటరీ బి.ఎస్.కృష్ణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సభలో పాల్గొన్న అతిథులు, అధ్యాపకులు


విద్యార్థులు చేసిన నమూనాలు తిలకిస్తున్న అధికారులు




# పుస్తకం పిలుస్తోంది..!

నాలుగో రోజు ముగిసిన మహోత్సవం

తరలివస్తున్న పుస్తక ప్రియులు

**ఈనాడు, అమరావతి**

విజయవాడ పుస్తక మహోత్సవం గురువారంతో నాలుగు రోజులు పూర్తి చేసుకుంది. పుస్తక ప్రియుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఎటు చూసినా పుస్తక ప్రియులే. ఏ నోట విన్నా పుస్తకం గురించి చర్చలే. ప్రతి అడుగూ పుస్తక కేంద్రం వైపే. ప్రతి చూపూ పుస్తకం పైనే. పుస్తకాలే ప్రపంచంగా సాగుతున్న అక్షరప్రియుల ఆనందం మిన్నంటుతోంది. తమకు నచ్చిన పుస్తకాలు కొనుగోలు చేస్తూ, ఫలానా పుస్తకం బాగుంది తీసుకోండంటూ మిత్రులను ప్రోత్సహిస్తూ అక్షరానికి దివిటీలు పడుతున్నారు పుస్తక ప్రియులు. స్వరాజ్యమైదానంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ నిర్వహిస్తున్న పుస్తక మహోత్సవం నగరంతో పాటు పలు ప్రాంతాలవాసులకు సరికొత్త ఆనందానుభూతి పంచుతోంది. జనవరి ఒకటి నుంచి ప్రారంభమైన వేడుకలు ఈనెల 11 వరకూ కొనసాగుతాయి.

## కథ చెబుతాను.. ఊ కొడతారా?

### శ్రోతలను కట్టిపడేస్తున్న 'కథల రేడియో'

**సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే** తెనాలి రామకృష్ణుడు, పరమానందయ్య శిష్యుల కథ, కాశీ మజిలీ కథలు.... ఈ పేర్లు, ఈ కథలు నేటి తరం పిల్లలకు తెలియదు. ఇవన్నీ కొత్తగా ఉంటాయి. హాస్యం, తెలివితేటలు, సమయస్ఫూర్తి... కలగలిసిన ఇలాంటి కథలను మామ్మ, తాతయ్యలు పిల్లలకు చెప్పేవారు. అయితే ఇప్పటి చిన్న కుటుంబాల్లో ఈ కథలు పిల్లలకు దూరమవుతున్నాయి. పుస్తక పఠనానికి దూరమవుతున్న పిల్లలను పుస్తక పఠనం వైపు మళ్లించేందుకు ఇలాంటి కథలను సాధనంగా చేసుకుంది జిల్లా పౌర గ్రంథాలయశాఖ. విజయవాడ పుస్తక మహోత్సవానికి వచ్చే పుస్తకప్రియులకు కథలు చెప్పేందుకు ప్రత్యేకంగా ఒక వేదికను ఏర్పాటు చేసింది. 'కథల రేడియో' పేరిట సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పిల్లలు, పెద్దలకు కథలు చెబుతున్నారు.

**72 రకాల కథలు సిద్ధం:** పుస్తక మహోత్సవంలోని పౌర గ్రంథాలయశాఖ స్టాల్‌లో చెప్పేందుకు 9 విభాగాల్లో 72 రకాల కథలను సిద్ధం చేశారు. పిల్లలు, పెద్దలకు ఆసక్తిగా ఉండే ఈ కథల్లో ఎంపిక చేసుకున్న దానిని అక్కడే ఉన్న ఉండి రవిశంకర్ అనే యువకుడు ఆసక్తికరంగా వివరిస్తారు. కథలు చెప్పటంలో నిపుణుడైన రవిశంకర్ విజయవాడ వాసి. ఎంబీఏ చదివి హైదరాబాద్‌లో కథలు చెబుతుండేవారు. తన స్వంత ఊరు విజయవాడలో పుస్తక మహోత్సవంలో కథలు చెప్పేందుకు పౌర గ్రంథాలయ శాఖ తరపున వస్తున్నారు. రోజూ సాయంత్రం 4 గంటల నుంచి నిరంతరాయంగా కథలు చెబుతుంటే పిల్లలు, పెద్దలు ఆసక్తిగా వింటున్నారు. చివరలో కొసమెరుపుగా ఇలాంటి కథలు ఇంకా బోలెడన్నీ ఉన్నాయని గ్రంథాలయాలకు వస్తే వాటిని చదువుకోవచ్చుని పిల్లలకు చెబుతున్నారు రవిశంకర్. పిల్లలను పుస్తకపఠనం వైపు మళ్లించేందుకు ఇదొక చిరుప్రయత్నమంటున్నారు. పిల్లలకు కథల రేడియో వద్దకు పంపుదామా..



పిల్లలు, పెద్దలకు కథలు చెబుతున్న ఉండి రవిశంకర్



**పుస్తక హుండీ:** ఇంట్లో మిగిలిపోయిన పుస్తకాలను వృథాగా పారేయకుండా వాటిని సేకరించేందుకు గ్రంథాలయశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పౌర గ్రంథాలయ స్టాల్‌లో ప్రత్యేకంగా ఒక డబ్బాను ఏర్పాటు చేశారు. ఇందులో ఇంట్లో ఉన్న పుస్తకాలు వేస్తే వాటిని గ్రంథాలయాలకు పంపిస్తారు. పుస్తకాలను ప్రజలకు చేరువచేయటమే తమ లక్ష్యమని చెబుతున్నారు.

## పుస్తకమహోత్సవంలో ఈనాడు

స్వరాజ్యమైదానంలో జరుగుతున్న పుస్తకమహోత్సవంలోని సి. వి. సాహిత్యవేదికపై

- మధ్యాహ్నం గం. 3లకు 'కథ' అనే అంశంపై ప్రసంగ సదస్సు. మధురాంతకం నరేంద్ర కీలకోపన్యాసం.
- సాయంత్రం గం. 6లకు 'రసాయన మూలకాల రహస్యాలు', కుప్పిలి పద్మ కథలు, అభయారణ్యం, ప్రేమ్‌చంద్ కథలు పుస్తకావిష్కరణ
- రాత్రి గం. 7లకు 'ఇంటిపేరు ఇంద్రగంటి' పుస్తకావిష్కరణ
- రాత్రి గం. 8లకు 'లాకర్ నెంబరు 369' పుస్తకావిష్కరణ
- అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై సాయంత్రం గం. 6లకు విద్యార్థులకు క్విజ్ పోటీలు

### విద్యార్థులకు చేరువ కావాలి — యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

పుస్తకాలు అందరి నేస్తాలే అయినప్పటికీ వాటి అవసరం విద్యార్థులకు ఎంతో ఉంది. ఇతర కళాసాంస్కృతిక కార్యక్రమాలకు పంపించిన తీరులోనే జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలల విద్యార్థులను ప్రత్యే బస్సు సౌకర్యం కల్పించి, ఒక ప్రణాళిక ప్రకారం అందరినీ పుస్తకమహోత్సవానికి తీసుకురావాలి. దీనివల్ల వారిలో పుస్తకాల పట్ల అభిరుచి, చైతన్యం కలుగుతాయి. పుస్తకాలు ఎందుకు చదవాలో తెలుస్తుంది. రచయితలతో విద్యార్థుల ముఖాముఖి వంటి కార్యక్రమాలు ఏర్పాటుచేస్తే, వారికి మరింత స్ఫూర్తి అందుతుంది.

### క్రమం తప్పకుండా వస్తా — పెద్దిభొట్ల సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, కూచిపూడి

ఏటా జనవరి 1 నుంచి క్రమం తప్పకుండా పుస్తకమహోత్సవం విజయవాడలో ఎలా జరుగుతుందో నేను కూడా అలాగే పుస్తకమహోత్సవానికి ఏటా క్రమం తప్పకుండా వస్తాను. తొలి నుంచి నాకు ఆధ్యాత్మిక సాహిత్యం అంటే ఎంతో ఇష్టం. ఏటా కొత్తగా వచ్చే ఆధ్యాత్మిక పుస్తకాలు కొనుగోలు చేస్తుంటా. అలాగే, జ్యోతిష్యం, వాస్తు అంశాలు కూడా నాకు ఎంతో ఆసక్తికలిగించే విషయాలు. అనేకరకాలైన పుస్తకాలు కొనుగోలు చేశాను. నా మనుమలకు, బంధువులకు ఇక్కడ కొన్న పుస్తకాలు బహుమతిగా ఇస్తుంటాను. విజయవాడ పుస్తక మహోత్సవం ఇక్కడి ప్రజలకు ఒకవిధమైన క్రమశిక్షణ నేర్పించింది. నేటి తరానికి ఇది ఎంతో అవసరం.

## చరిత్రతో జాతి పురోగతి సాధ్యం



'సోర్స్ ఆఫ్ హిస్టరీ ఆఫ్ తెలుగూస్' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ చిత్రంలో వకుళాభరణం రామకృష్ణ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

**విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే:** చరిత్ర మాత్రమే సమాజాన్ని పురోగమనం దిశగా పయనింపజేస్తుందని, చరిత్రపై అందరూ దృష్టి సారించాలని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ ప్రచురించిన 'సోర్సెస్ ఆఫ హిస్టరీ ఆఫ్ తెలుగూస్' పుస్తకాన్ని గురువారం సి. వి. సాహిత్యవేదికపై జరిగిన కార్యక్రమంలో బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కూడా చరిత్రపై దృష్టి సారించాలి. పురాతనదేవాలయాల్లో చరిత్రకు సంబంధించిన ఎన్నో అంశాలు దాగి ఉన్నాయని, వాటన్నిటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎల్. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తాను తితిదే కార్యనిర్వహణాధికారిగా పనిచేసిన సమయంలో దేవస్థానానికి హుండీ ద్వారా వందల సంఖ్యలో వచ్చిన విదేశీ నాణేలను విభాగలుగా చేసి జాగ్రత్త చేసినట్లు చెప్పారు. వాటిపై మరిన్ని పరిశోధనలు జరగాలన్నారు. రచయితలు వకుళాభరణం రామకృష్ణ, కె. రామచంద్రమూర్తి, కె. శ్రీనివాస్, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

### బౌద్ధ బోధనలు... జాతక కథలు

పుస్తకమహోత్సవ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బుద్ధభూమి కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రముఖ రచయిత బొర్రా గోవర్ధన్ రచించిన 'నానమ్మ చెప్పిన జాతక కథలు' పుస్తకాన్ని ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు ఆవిష్కరించారు. సాహితీవేత్తలు కొత్తపల్లి రవిబాబు, దివికుమార్, లియాకత్ అలీ బోధి, కృష్ణార్జునబోధి తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలు సృష్టించుకోవాలి

– బి.వి.పట్టాభిరామ్



పుస్తక ప్రదర్శనలో మాట్లాడుతున్న బి.వి.పట్టాభిరామ్

**విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే:** ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ బి. వి. పట్టాభిరామ్ రాసిన 'చాణక్య తంత్రం' పుస్తకాన్ని విశ్రాంత ఐ. ఎ. ఎస్. అధికారి కె. ప్రభాకరరెడ్డి ఇదే వేదికపై ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ బాంధవుడిగా వ్యక్తి ఎలా మెలగాలో, ఎదగాలో చాణక్యుడు వివరించాడన్నారు. రాజ్యతంత్రాన్ని నడిపే వ్యక్తికి ఉండాల్సిన లక్షణాలు, అవకాశాల్ని అందిపుచ్చుకుంటూ మనిషి ఎదగాల్సిన తీరు ఇందులో ఉన్నాయన్నారు. టుబాకో బోర్డు అధికారి శ్రీధర్ మాట్లాడుతూ పట్టుదల, సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే అవకాశాలు మన సొంతం అవుతాయంటూ, తన జీవితంలో జరిగిన అనేక సంఘటనలను ఉదాహరణలుగా చెప్పారు. బి. వి. పట్టాభిరామ్ మాట్లాడుతూ అవకాశాలు మనవద్దకు రావని, అవకాశాల్ని సృష్టించుకున్నప్పుడే మనిషి విజయాన్ని సాధిస్తాడన్నారు. ఇంద్రానూయీ, సత్య నాదెళ్ల వంటి విజేతల జీవితగాథలే యువతకు ప్రేరణ ఇస్తాయన్నారు. ప్రచురణకర్త విజయ్‌కుమార్ కూడా సభలో పాల్గొన్నారు.

## సందడిగా పుస్తకప్రియుల పాదయాత్ర




గవర్నరుపేట ప్రెస్‌క్లబ్ నుంచి స్వరాజ్యమైదానం వరకు పుస్తక ప్రియుల పాదయాత్ర

**విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే:** పుస్తకమహోత్సవంలో భాగంగా ఏటా క్రమం తప్పకుండా నిర్వహించే పుస్తకప్రియుల పాదయాత్ర గురువారం కూడా వైభవంగా జరిగింది. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ నుంచి ప్రారంభమైన పాదయాత్రను ఆంధ్రజ్యోతి పత్రిక సంపాదకుడు కె. శ్రీనివాస, విఖ్యాత పత్రికా రచయిత ఎస్. వెంకట నారాయణ ప్రారంభించారు. లెనిన్ సెంటర్, విజయాటాకీస్ సెంటర్ మీదుగా పాదయాత్ర పుస్తకమహోత్సవ ప్రాంగణానికి చేరుకుంది. నవజీవన్ బాలభవన్, ఆంధ్ర లొయోలా కళాశాల, గాంధీజీ మహిళా కళాశాలతో పాటు పలు విద్యాసంస్థల నుంచి విద్యార్థులు వందల సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు. కేంద్రీయ హిందీ సమితి సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు, బి. బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

**వ్యక్తినిర్మాణానికి పుస్తకమే పునాది..** పాదయాత్ర పుస్తకమహోత్సవానికి చేరుకున్న అనంతరం సి. వి. సాహిత్యవేదికపై జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పురోభివృద్ధికి, వ్యక్తిత్వ నిర్మాణానికి పుస్తకాలే పునాదులుగా నిలుస్తాయన్నారు. తాను రాజకీయవేత్తగా ఎదగటానికి, సాహిత్యం పట్ల కొద్దిగా అయినా అభినివేశం కలగటానికి పుస్తకాలే ప్రేరణ ఇచ్చాయన్నారు. ప్రవాసభారతీయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని అన్ని గ్రంథాలయాల్లో ఉన్న తెలుగు పుస్తకాల కేటలాగును తమ సంస్థ ఆధ్వర్యంలో తయారుచేసినట్లు చెప్పారు. ఆంధ్రజ్యోతి సంపాదకుడు కె. శ్రీనివాస్ మాట్లాడుతూ పుస్తకాలు మిత్రుడితో సమానంగా మేలు చేస్తాయన్నారు. మితవాద ధోరణి, సంయమనం వ్యక్తిని ఉన్నతశిఖరాలకు చేరుస్తాయన్నారు. ఎమ్మెస్కో ప్రచురణ సంస్థ అధినేత దూపాటి విజయ్‌కుమార్ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.



**గతం :** కిట్టీ పార్టీ అంటే ఎగువ తరగతి కుటుంబాలకు చెందిన కొందరు మహిళలు ఒకచోటకు చేరి విందు.. వినోదాలతో డబ్బు దుబారా చేస్తారనే ప్రచారం ఉంది. ఇప్పటికీ చాలాచోట్ల ఈ అపోహ తొలగిపోలేదు.

**అమరావతిలో ప్రస్తుతం :** కిట్టీ పార్టీ తీరు మారింది. పొదుపు చీటీగా అది రూపుదిద్దుకుంటోంది. ప్రతినెలా మహిళలు నగదు పొదుపు చేసుకోవడం లాటరీ ద్వారా నగదు ఒకరికి అందేలా చేయడం, అందులోనే కొంత వినోదానికి వెచ్చించడం చేస్తున్నారు. వినోదం.. వ్యాపారం.. సమష్టితత్వం మిళితంగా కిట్టీ పార్టీలు మారుతున్నాయి.

## కిట్టీ పార్టీ...

# పొదుపు చీటీ..

- పరస్పర సహకారం దిశగా అతివలు
- నగరాలు, పట్టణాల్లో నయా ట్రెండ్
- వినోదం.. వ్యాపారం.. సమష్టితత్వం

న్యూస్‌టుడే, అమరావతి ఫీచర్స్

సత్తెనపల్లి - గుంటూరు రోడ్డులోని బహుళ అంతస్తుల్లో(అపార్ట్‌మెంట్స్) నివసిస్తున్న లక్ష్మికి కుటుంబ అవసరాల కోసం అత్యవసరంగా డబ్బులు కావాల్సి వచ్చింది. ఇరుగుపొరుగు.. స్నేహితుల్ని అడగాలంటే నామోషీగా భావించింది. కిట్టీ పార్టీలో సభ్యురాలిగా ఉన్న ఆమె ప్రతినెలా రూ.వెయ్యి నగదు పొదుపు చేస్తోంది. ఈ నెల లాటరీలో తన పేరు వస్తే బాగుండని ఆమె అనుకుంది. అదృష్టవశాత్తు ఆమెకే ఒక్కసారిగా రూ.20వేల నగదు అందడంతో పిల్లల ఫీజులు పోను కుటుంబ అవసరాలకు మరికొంత డబ్బులు మిగిలాయి.

**పొదుపు ఇలా...:** 20 నుంచి 30 మందిని ఒక బృందంగా చేర్చి వారి నుంచి నెలకు రూ.వెయ్యి కిట్టీ పార్టీకి తీసుకుంటారు. ప్రతినెలా ఒక రోజు మహిళలందరూ సమావేశమై లాటరీ నిర్వహిస్తారు. అందులో ఎవరి పేరు వస్తే వారికి ఒకేసారి రూ.20వేలు లేదా రూ.30వేలు సభ్యుల సంఖ్య ఆధారంగా అందిస్తారు. ఇందులో ఆ రోజు మంచి భోజనం.. చిన్నపాటి వినోద కార్యక్రమానికి 10 నుంచి 20 శాతం నగదు వెచ్చిస్తారు. మిగతా మొత్తాన్ని లాటరీ వచ్చిన మహిళ గృహ అవసరాలకు వినియోగించుకుంటారు.

**వ్యాపారాలతో ఆదాయం.. :** మహిళల్లోనే కొందరు సౌందర్య సాధనాలు.. ఆకట్టుకునే చీరలు, చుడీదార్లు, అలంకరణ దండలు అమ్ముతూ స్వయం ఉపాధి పొందుతున్నారు. కిట్టీ పార్టీలో లాటరీ తగిలినవారు తమకు కావాల్సిన వాటిని అక్కడే కొనుగోలు చేస్తున్నారు. దీంతో వారికి ఆదాయం వస్తోంది. డబ్బులు వేరెవరికో చెల్లించకుండా అక్కడక్కడే తిరుగుతున్నాయి. దీంతో పరస్పర సహకారం.. నగదు ఆర్జనకు అతివలకు అవకాశం ఉంటుంది.

**సమష్టితత్వం.. సేవాభావం :** కిట్టీ పార్టీలతో మహిళలందరూ ఒకచోటకు చేరి తమ కష్టసుఖాలను పంచుకుంటున్నారు. ఇదే సందర్భంలో ఎవరికైనా అనుకోని ఆపద వస్తే మిగిలినవారు అండగా నిలిచి సమష్టి తత్వాన్ని చాటుతున్నారు. సందర్భానికి అనుగుణంగా ఆ నెల మొత్తం వారికే ఇస్తున్నారు. చేతికందిన నగదులో కొంత వృద్ధాశ్రమాలు.. అనాథ శరణాలయాలకు కుటుంబ సభ్యుల ద్వారా వితరణ చేస్తున్నారు. తమ బృందం తరపున పండగలు.. ముఖ్య కార్యక్రమాల సమయంలో పేదలను ఆదుకునే చర్యలు చేపడుతున్నారు. దీంతో సేవాభావం వారిలో పెంపొందుతోంది.



### సందడే.. సందడి..

నెలలో ఒకరోజు.. రెండు, మూడు గంటలు.. కిట్టీ పార్టీ అంటే అపార్ట్‌మెంట్ అంతటా సందడిగా ఉంటుంది. అదృష్టవంతుల నుంచి నగదు తీసుకుని కావాల్సిన అన్నపానీయాలు తెచ్చుకున్న తర్వాత చిన్నారులకు తమ పార్టీలో చోటు కల్పిస్తున్నారు. నృత్యాలు.. గీతాలాపన.. ఆటపాటలతో సరదాగా సమయం గడిచిపోతుంది.

### అవసరాలు తీరే.. అనుబంధాలు పెరిగే...



పెద్దమొత్తంలో నగదు చీటీలు కాకపోవడంతో మోసానికి అవకాశం లేని పరిస్థితి ఉంటుంది. ఎంత మంది సభ్యులుంటే అన్ని నెలలే కడతారు. దీనికి తోడు ఒకేసారి లాటరీ తలుపు తట్టిన కొన్ని నిమిషాలకే చేతికి డబ్బు అందడంతో చిన్నపాటి అవసరాల్ని అతివలు తీర్చుకుంటున్నారు. కుటుంబ అవసరాలకు వాడటంతో పాటు బంగారు ఆభరణాలు సమకూర్చుకోవడానికి పొదుపు మొత్తం ఉపయోగపడుతోందని మహిళలు చెబుతున్నారు. అత్యవసర ఖర్చులు వస్తే ఇంటి పెద్దపై ఒకేసారి భారం వేయకుండా ఈ నగదు వారికిచ్చి ఆసరాగా నిలబడుతున్నారు. ఎవరివారే అన్నట్లుగా ఉండే పరిస్థితి నుంచి తమ మధ్య అనుబంధాలు పెరుగుతున్నాయని మహిళలు పేర్కొంటున్నారు.

# విజయీభవ..!

- ప్రతి అంశమూ కీలకమే
- ఐబీపీఎస్ మెయిన్స్ వెళ్లే అభ్యర్థులకు నిపుణుల సూచనలు

**ఇ**న్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్(ఐబీపీఎస్) క్లర్కు పోస్టులకు మెయిన్స్ జనవరి 21న జరగనుంది. ప్రిలిమ్స్ దాటిన అభ్యర్థులు తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. అమరావతి జిల్లాల నుంచి దాదాపు 30 వేలకు మందికిపైగా అభ్యర్థులు డిసెంబరులో జరిగిన ప్రిలిమినరీ రాశారు. అందులో సుమారు 10 వేల మందికి పైగా మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఈ పోస్టులకు ఇంటర్వ్యూలు ఉండవు. ఆన్‌లైన్ పరీక్షలో సత్తా చాటితే కొలువు సాధించినట్టే. ఈ నేపథ్యంలో మెయిన్స్‌లో ఎలా విజయం సాధించాలి? దీనిపై నిపుణులు, గతంలో విజయం సాధించిన వారు ఏమంటున్నారో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం. – న్యూస్‌టుడే, కానూరు





| |
|---|
| ఐబీపీఎస్ మెయిన్స్ పరీక్ష తేదీ |
| జనవరి 21 |
| 19 బ్యాంకుల పరిధిలో క్లరికల్ పోస్టులు |
| రాష్ట్రంలో 7,883 |
| అమరావతి రాజధాని జిల్లాల నుంచి ప్రిలిమినరీ పరీక్ష రాసినవారు |
| సుమారు 30 వేల మంది |
| మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులు |
| 10 వేల మందికిపైగా |
| పరీక్షల జరిగే విధానం |
| అంతా ఆన్‌లైన్‌లో |
| పరీక్ష కేంద్రాలు |
| గుంటూరు 15 |
| విజయవాడ 15 |

బీటెక్ చేసిన ఎక్కువ శాతం మంది ప్రాంగణ ఎంపికల్లో సత్తాచాట లేకపోతున్నారు. ఇతర డిగ్రీలకు మంచి ఉద్యోగాలు ఉండడం లేదు. ఇటువంటి సమయంలో ఏటా అన్ని బ్యాంకులు కలిపి ఐబీపీఎస్ ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించి వేలాది పోస్టులు భర్తీ చేస్తున్నాయి. మంచి వేతనం, ఉద్యోగ భద్రత ఉండడంతో రెండు జిల్లాల్లో అభ్యర్థులు ఎక్కువగా బ్యాంకు కొలువులపై మక్కువ చూపుతున్నారు. ఏటా రెండు జిల్లాల నుంచి లక్ష మంది వరకు బ్యాంకు పరీక్షలవైపు దృష్టి సారిస్తున్నారు. అలాగే ఏటా 1500 పోస్టులు ఈ జిల్లాలకు చెందినవారే సాధించడం విశేషం.

### పెంచిన పరీక్షా సమయం



ఐబీపీఎస్ మెయిన్స్ పరీక్ష రెండు వందల మార్కులకు ఉంటుంది. 190 ప్రశ్నలు ఉంటాయి. సమయం 160 నిమిషాలు ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్‌కు 50 మార్కులు, జనరల్ ఇంగ్లిష్‌కు 40, రీజనింగ్ ఎలిజిబులిటీకి, కంప్యూటర్ ఆప్టిట్యూడ్‌కు కలిపి 60 మార్కులు, క్వాంటేటివ్ ఆప్టిట్యూడ్‌కు 50 మార్కులు కేటాయించారు. గత పరీక్షకు 135 నిమిషాల సమయం కేటాయించగా.. ప్రస్తుతం దానిని 160 నిమిషాలకు పెంచారు. అభ్యర్థులకు ఇది కలిసివచ్చే అంశం.



### న్యూమరికల్ ఎబిలిటీ కీలకం




ఈ విభాగంలో కఠిన తరమైన ప్రశ్నలు అడుగుతున్నారు. ఇందులో అర్థమెటిక్, పర్సంటేజస్, యావరేజస్, రేషియో ప్రపోర్షన్స్, ప్రాఫిట్, లాస్, సింపుల్ కాంపౌండ్ ఇంట్రస్టు టైమ్ వర్కు, టైమ్ డిస్టన్స్, పర్ముటేషన్స్ అండ్ కాంబినేషన్స్, ప్రాబబులిటీ అంశాలపై మెయిన్స్ రాసే విద్యార్థులు ఎక్కువ దృష్టిసారించాలి. ప్రాథమిక అంశాలపై పట్టు సాధించడానికి బీఓడీఎంఏఎస్ రూల్‌కు సంబంధించి ఎక్కువ సాధన చేయాలి. సంఖ్యల వర్గాలు, ఘనాలు, గుర్తుంచుకోవాలి. డేటా ఇంటర్‌ప్రిటేషన్, డేటా అనాలసిస్ అంశాలకూ ప్రాధాన్యం ఇవ్వాలి. సింప్లిఫికేషన్స్ అండ్ అప్రాక్సిమేషన్స్ బేసిక్ ఆల్‌జీబ్రా, మిస్సింగ్ నంబర్స్ అంశాలపై ప్రశ్నలు ఎక్కువగా అడుగుతున్నారు.

### ఆంగ్లాన్ని నిర్లక్ష్యం చేయొద్దు



ఈ విభాగంలో పట్టు సాధించాలంటే రీడింగ్ కాంప్రహెన్షన్, పారాజంబుల్స్, క్లోజ్‌టెస్టు, సెంటెన్స్ ఇంప్రూవ్‌మెంటు, ఫిల్ ఇన్ ది బ్యాంక్సు, స్పాటింగ్ ఎర్రర్స్ నుంచి ఎక్కువ ప్రశ్నలు అడుతున్నారు. వీటితోపాటు ఇంగ్లిష్ గ్రామర్, వకాబులరీపై పట్టుసాధించాలి. ఆంగ్ల దినపత్రికలు, ప్రామాణిక పుస్తకాలను ఉపయోగించి పరిజ్ఞానం పెంచుకోవాలి.

### రీజనింగ్‌పై దృష్టి




రీజనింగ్ చాలా కీలకమయింది. ఇందులో సీటింగ్ అరెంజ్‌మెంటు, కోడింగ్ డీకోడింగ్, బ్లడ్ రిలేషన్స్, సిలాయిజమ్స్, ఇన్ ఈక్వాలిటీస్, పజిల్స్ వంటి వాటిని ఎక్కువ సాధన చేయాలి. ఇందులో సాధ్యమైనన్ని ప్రశ్నలు సాధన చేయాలి. మాక్ టెస్టులు రాయడం ద్వారా విజయం సాధించవచ్చు. వీటితోపాటు జనరల్ అవేర్‌నెస్, కంప్యూటర్ ఆప్టిట్యూడ్ అంశాలను కూడా అధ్యయనం చేయాలి.

### అబ్రివేషన్లు, పదజాలంపై అవగాహన



జనరల్ అవేర్‌నెస్ విభాగంలో బ్యాంకింగ్ రంగ పరిణామాలు, విధానాలపై పట్టు ఉండాలి. బ్యాంకింగ్ రంగంలోని అబ్రివేషన్లు, పదజాలం, బ్యాంకుల విధులు, కొత్త విధానాలు, రిజర్వు బ్యాంకు వంటి వాటిపై అవగాహన ఉంటే ఈ రెండు టాపిక్స్‌పై పట్టు సాధించవచ్చు. కరెంట్ అఫైర్స్, స్టాక్ జనరల్ నాలెడ్జి, కోణంలోను ఆర్థిక వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. కంప్యూటర్ నాలెడ్జికి సంబంధించి ఆపరేటింగ్ సిస్టమ్స్, కంప్యూటర్ స్ట్రక్చర్స్, ఇంటర్నెట్ సంబంధిత విషయాలు, పదజాలంపై పట్టు అవసరం. కీబోర్డు షార్టుకట్స్, హార్డ్‌వేర్ సంబంధిత అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన అవసరం.





### బేసిక్స్‌పై పూర్తి స్థాయిలో పట్టు



మెయిన్స్‌కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు బేసిక్స్‌పై పూర్తి స్థాయిలో పట్టు ఉండాలి. సబ్జెక్టులకు ఉన్న వెయిటేజీ అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా సన్నద్ధం కావాలి. బేసిక్స్‌పై పట్టు వచ్చాక గ్రాండ్ టెస్టులు రాయాలి. ఈ సమయంలో సమాధానాలు తప్పు కాకుండా చూసుకోవాలి. ఎక్కువగా ఆన్‌లైన్ పరీక్షలు రాసి ఎప్పటికప్పుడు సమీక్ష జరుపుకోవాలి. బలాలు, బలహీనతలు బేరీజు చేసుకుంటూ ప్రిపరేషన్ చేయాలి. ఎక్కువ ప్రశ్నలను సాధన చేయాలి. ఆన్‌లైన్ పరీక్ష రాయడంలో నైపుణ్యం అవసరం.

**- కొమ్మూరి శ్రీధర్, అర్థమెటిక్ నిపుణులు, సీసీఈ**

### మాక్ టెస్టులతో మేలు



ప్రతి సబ్జెక్టు నుంచి ప్రశ్నలు ఉంటాయి. వాటిని గుర్తించి సాధన చేయడంతోనే సగం విజయం సాధించవచ్చు. మాదిరి ప్రశ్నలను సాధన చేయడానికి ఎక్కువ సమయం కేటాయించాలి. మాక్ టెస్టులు రోజూ రాయాలి. తప్పులను సరిద్దుకోవాలి. తెలియని ప్రశ్నలను పరీక్షలో వదిలివేయాలి. ఊహించి సమాధానాలు గుర్తించవద్దు. విభాగాల వారీగా టైం ప్రకారం టెస్టు రాయడం మెయిన్స్‌లో చాలా అవసరం. ఎక్కువ కాలిక్యులేషన్స్ ఆధారిత ప్రశ్నలు సాధన చేయాలి.

**- ఆర్.శ్రీనివాసరావు, ఆంగ్ల నిపుణులు**

### సమయం కీలకం



వేగం, కచ్చితత్వం ద్వారా బ్యాంకు పరీక్షల్లో విజయం సాధించవచ్చు. న్యూమరికల్ ఎబిలిటీ, క్వాంటేటివ్ ఆప్టిట్యూడ్ రీజనింగ్ సెక్షన్లు ఎక్కువగా సాధన చేయాలి. జనరల్ అవేర్‌నెస్‌కు కొంత సమయం కేటాయించడం వల్ల మంచి మార్కులు సాధించవచ్చు. మెయిన్స్‌లో వచ్చే మార్కుల ఆధారంగా ఉద్యోగం వస్తుందన్న విషయం గుర్తుంచుకోవాలి. అన్ని ప్రశ్నలు రాయడానికి కృషి చేయాలి. సమాధానాలు తెలియని ప్రశ్నలతో సమయం వృథా చేసుకోవద్దు. సమయం చాలా కీలకం.

**- పేరం సుజాత, 2017 విజేత, ఇండియన్ బ్యాంకు**

### నెగిటివ్ మార్కులు ఉన్నాయి జాగ్రత్త



ఈ ఏడాది పరీక్ష సమయం 160 నిమిషాలు కేటాయించారు. లక్ష్యంతో చదివితే సులువగా కొలువు సాధించవచ్చు. ఆన్‌లైన్‌లో వీలైనన్ని ఎక్కువ ప్రశ్నలు సాధన చేయాలి. కాంపిటేషన్ ఎక్కువగా ఉంటుంది. 200 మార్కులకు 150 మార్కులకుపైగా వచ్చేలా సాధన చేయాలి. చేసే తప్పులను ఈ మిగిలిన సమయంలో సరిదిద్దుకోవాలి. ఒక్కో తప్పునకు నెగిటివ్ మార్కులు ఉంటాయి. వచ్చిన మార్కుల్లో నాలుగో వంతు కోత విధిస్తారు. మెయిన్‌లో కటాఫ్ మార్కులు చాలా కీలకం.

**- కె.శిరీష, విజేత 2017, సిండికేట్ బ్యాంకు**

## అచ్చంగా మన..

# నాణెం



### రూ.లక్షల్లో విలువ ❖ చిన్నారి అక్షర సేకరణ

ఈనాడు డిజిటల్, విజయవాడ

ఒకరికి పురాతన నాణేలు.. మరొకరికి విదేశాల కరెన్సీ... ఇంకొకరికి స్టాంపుల సేకరణ అలవాటు ఉంటుంది. ఈ కోవలోకే వస్తుంది ఆరో తరగతి చదువుతున్న అక్షర. విజయవాడకు చెందిన వి.అక్షర పోరంకిలోని వికాస్ విద్యావనంలో ఆరో తరగతి చదువుతోంది. ఇప్పటివరకు సుమారు వంద రకాల నాణేలు, కరెన్సీ నోట్లను సేకరించింది. వాటిలో మన దేశంలో ప్రత్యేక సందర్భాల్లో ముద్రించిన ప్రత్యేక నాణేలతో పాటు అమెరికా సంయుక్త రాష్ట్రాలు, సింగపూర్, నేపాల్, కెనడా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్ ఇలా పలు దేశాలకు చెందినవి ఉన్నాయి. భవిష్యత్తులో వీటిని ప్రదర్శించాలన్నది తన అభిలాష.




అక్షర పేరుతో ముద్రించిన పోస్టల్ స్టాంపులు

**ప్రత్యేక సందర్భాల్లో ముద్రితం :** మన దేశంలో బయటి మార్కెట్‌లో చలామణిలో లేకపోయినా, ప్రత్యేక సందర్భాల్లో కొన్ని నాణేలు ముద్రిస్తుంటారు. ముంబయి, కోల్‌కతాలోని మింట్‌లలో వీటి ముద్రణ జరుగుతుంది. అలాంటి వాటిని సేకరించడంపై అక్షర ఆసక్తి చూపుతోంది. ఇండియన్ రైల్వే, ఇండియన్ పోస్టల్ 150 ఏళ్ల సందర్భంగా రూ.100ల నాణేన్ని ప్రత్యేకంగా ముద్రించారు. అప్పటి నంచి పాపకు వాటిపై మక్కువ ఏర్పడింది. ఇలా ఇప్పటివరకు 10, 20, 50, 60, 75, 125, 150, 500, 1000 రూపాయల నాణేలను సేకరించింది. అంతేగాదండోయ్ 'మై పోస్టల్ స్టాంప్' పేరుతో తన ఫొటోతో కూడిన పోస్టల్ స్టాంప్‌ను తీసుకొని తన అభిరుచిని ఇలా చాటుకుంటోంది.

**ప్రత్యేక నాణేలను ఇలా తీసుకోవాలి :** దేశంలో వివిధ ప్రత్యేక సందర్భాల్లో ముద్రించే నాణేలను బయట మార్కెట్‌లోకి విడుదల చేయరు. వాటిని అచ్చు వేయడానికి ముందు అంతర్జాలంలో పెట్టడంతో పాటు, పేపరు ప్రకటనలు ఇస్తారు. అది చూసి బుక్ చేసుకోవాలి. నాణేలు మన దగ్గరకు వచ్చేసరికి 6 నుంచి 18 నెలలు అవుతుంది. స్పీడ్ పోస్టులో పంపుతారు. వాటి విలువ కంటే ఎక్కువ ధర చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం దగ్గర కాకుండా బయట కొనాలంటే ఇంకా ఎక్కువ ఖరీదు ఉంటుంది.



50, 5 రూపాయల నాణేలు



60, 10...



75 ...



125, 150...

### చరిత్రకు గుర్తుగా సేకరిస్తున్నా

నాణేల సేకరణతో మన, ఇతర దేశాల పూర్వ చరిత్ర తెలుస్తుంది. బయట దేశాల కరెన్సీ విధానం, ధరల తేడా తదితర అంశాలపై అవగాహన పెరుగుతుంది. ఈ ఉద్దేశంతోనే నేను ఈ అభిరుచిని ఎంచుకున్నా. వీటి గురించి మా అమ్మానాన్నలు శివకుమారి, సత్యనారయణకు చెప్పగానే ఒప్పుకున్నారు.

**– అక్షర, ఆరో తరగతి**

# ఆదర్శ బడి

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల

ఆ పాఠశాల పచ్చదనంతో మెరుస్తూ ఆహ్లాదకర వాతావరణాన్ని తలపిస్తూ ఆదర్శంగా నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో స్వచ్ఛభారత్ పురస్కారం కింద స్వచ్ఛ పాఠశాలగా ప్రథమ ర్యాంకు కైవసం చేసుకుంది. సంపాదనలో కొంత భాగాన్ని తాను పని చేస్తున్న పాఠశాల అభివృద్ధికే ఖర్చు చేస్తూ దాతల సహకారంతో విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యనందిస్తూ, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ దాతలు, ఉపాధ్యాయుల సహకారంతో ప్రధానోపాధ్యాయుడు చేస్తున్న కృషి మంచి ఫలితాలను ఇస్తోంది.

న్యూస్‌టుడే, బాపట్ల

బాపట్ల పట్టణంలో ఆజాద్ పురపాలక ప్రాథమిక పాఠశాలను కార్పొరేట్ పాఠశాలను తలపించేలా ప్రధానోపాధ్యాయుడు ముప్పాళ్ల భాస్కరరావు అభివృద్ధి చేశారు. తరగతి గదిలోకి అడుగు పెడితే అంతరిక్షంలో ఉన్న అనుభూతి కలుగుతుంది. స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయులు, జాతీయ నాయకులు, కవులు, శాస్త్రవేత్తల చిత్రాలతో తరగతి గదులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనంతో తీర్చిదిద్దారు. విద్యార్థులు మొక్కలను దత్తత తీసుకుని ప్రతి రోజూ నీరు పోసి సంరక్షణ బాధ్యతలు చూస్తున్నారు. బడితో పాటు తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచుతున్నారు.



ఆజాద్ పురపాలక ప్రాథమిక పాఠశాల

### గోడలూ బోధించేలా..

ఒకటో తరగతి గదిలో అడుగు పెట్టిన విద్యార్థి వర్ణమాలను సులభంగా అర్థం చేసుకునేలా అక్షరాల క్రమంలో బొమ్మలు తీర్చిదిద్దారు. తెలుగు సాహిత్యాభివృద్ధికి కృషి చేసిన కవుల చిత్రాలను గోడలపై చిత్రించారు. పాఠశాల ప్రహరీ గోడపై నెహ్రూ, సర్వేపల్లి రాధాకృష్ణన్, బీఆర్ అంబేడ్కర్, స్వామి వివేకానంద, ఝాన్సీ లక్ష్మీబాయి తదితర చిత్రాలను గోడలపై వేయించారు. గోడలపై ర్యాకెట్లు, అంతరిక్ష కేంద్రం, గ్రహాలు, అంతరక్షి యాత్రికుడు, ఉపగ్రహాల చిత్రాలు, వన్యప్రాణులు, చెట్లు, కొండలు, ప్రకృతి రమణీయ దృశ్యాలతో బొమ్మలు వేయించారు. గణితంలో గుర్తులు, విలువైన సమాచారం తెలియజేస్తూ గోడలపై వర్ణమాల చిత్రాలు వేశారు. ఉపాధ్యాయులు సైతం అంకితభావంతో పనిచేస్తున్నారు. నూతన తరహా బోధన పద్ధతుల్లో పాఠాలు చెబుతున్నారు.



అంతరిక్షాన్ని తలపించేలా తరగతి గది



# తెల్లమేక.. నల్లకోడి..!

జన్మభూమి ప్రదర్శనల్లో ఆకట్టుకుంటున్న కోళ్లు, మేకలివి. తెల్లని మేకకు మూడు మేక పిల్లలు పుట్టగా.. అవీ తెల్లగా ఉన్నాయి. నల్లని కోడి పుంజుకు పింఛం కూడా నల్లగా ఉండటం విశేషం. పోరంకి జన్మభూమి పశుసంవర్ధక శాఖ ప్రదర్శనలో ఇవి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి.

**– ఈనాడు, విజయవాడ**



# EENADU CLASSIFIEDS

## BIRTHDAY GREETINGS

మా ముద్దుల బంగారం
మా చిన్నారి అనిన్వకు
మొదటి పుట్టినరోజు
శుభాకాంక్షలు



ఆశీర్వదిస్తూ...
తాతయ్య: B. రాధాకృష్ణమూర్తి
నాయనమ్మ: B. వరలక్ష్మీగీత
తండ్రి: B. నాగ మణికంఠ శ్రీకాంత్
తల్లి: B. నాగదివ్య
మేనత్త: A. సంయుక్త
వదిన: A. సహస్ర
తాతయ్య: S. ప్రకాశరావు
అమ్మమ్మ: S. లక్ష్మి
మేనమామ: S. కార్తీక్

## AUTOMOTIVE

### VEHICLES FOR SALE

ప్రకాశం జిల్లాలోని ఒక ప్రముఖ స్కూలు నందు 2014 మోడల్ రన్నింగ్ కండీషన్ గల 36 సీట్ల టాటా మార్కోపోలో స్కూలు బస్సు అమ్మబడును. Cont: 9642164119, 9666042243.

AP 28 CD 1899 Innova 2010 Model ఏ కండీషన్‌లో వున్నది ఆ కండీషన్‌లో అనే పద్ధతిపై అమ్మకానికి కలదు. కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్. ✆ 98854 44616.

## BUSINESS SERVICES

ఉత్పత్తి, బిజినెస్, ఫైనాన్స్, కన్‌స్ట్రక్షన్, అన్ని సర్వీస్ సంస్థలు, సమాజముతో పరిచయాలు పెంపొందించుకొంటున్నాము. A to Z సర్వీసెస్. ✆ 88855 22150.

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచి మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

## BUSINESS OFFER

ప్రముఖ ఆధార్ ఏజన్సీ కు3 ITలో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ చేయుటకు ఆధార్‌కెట్ & సర్టిఫికెట్ కలిగిన ఆపరేటర్స్ జిల్లాలవారీగా కావలెను. ✆ 08654 - 226690, 93988 40690.

## WANTED DEALERS/AGENTS

WANTED DISTRIBUTORS
Alphabets
Re-defining Technology
(A NASSCOM Registered Co.)
Introducing
3D TECHNOLOGY TEXTBOOKS & NOTE BOOKS AUGMENTED REALITY FOR SCHOOLS
A REVOLUTIONARY CHANGE IN TEACHING METHODOLOGY
99489 33369
87904 39969

## BUILDING & CONSTRUCTION

బిల్డింగ్స్‌కి, అపార్టుమెంట్స్‌కి ఎలివేషన్‌కి సంబంధించిన టైల్స్ మెటీరియల్ అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్రదించగలరు. ✆ 80747 84162.

## EDUCATION

### HOME TUITIONS

హ్యపిహోమ్ ట్యూషన్స్ LKG to PG, B.Tech, EAMCET, NEET, JEE, IIT, CA, CPT, GRE, E&H కంప్యూటర్స్ ఆల్ హోంట్యూటర్స్‌కు. ✆ 78938 63481.

ప్రత్యూష హోం ట్యూషన్స్ LKG To P.G, B.Tech, Eamcet, NEET, JEE, IIT, CA, CPT, GRE, E & H కంప్యూటర్స్ ఆల్ హోంట్యూటర్స్‌కు. ✆ 0866-6535749, 92900 05677.

### DISTANCE EDUCATION

ప్రభాస్ కాలేజ్ VJA: Distanceలో B.A., B.Com, B.Sc, BBA, BHM, MA, M.Com, M.Sc, MHRM, MBA, MCA, BLIS, MLIS. యూనివర్శిటీ ఫీజు Exams : May-2018, Ph: 2532525, 94418 02525.

### JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/ Diploma/ B.Tech. All Sreams Eligible. ✆ 73964 94115, 91339 57644.

## HOME NEEDS

### PEST CONTROL

చెదల నివారణ భారతదేశం పెస్ట్ కంట్రోల్ చెదలకు 5 సం.లు, బల్లులు బొద్దింకలకు 6 నెలలు. వాసనలేని మరకలుపడని ఇస్తు సంస్థ. VIJ. ✆ 94411 06194, 98669 30889.

## PROFESSIONAL SERVICES

### ASTROLOGY

ఓంకార్ జ్యోతిష్యాలయం: వ్యాపారం, ఉద్యోగం, వ్యవసాయం, ప్రేమ, పెళ్లి సమస్యలు, సంతానం లేనివారికి మన్యాంత్రి, లక్ష్మీశాంతి వాస్తుదోషం, నాగదోషం ఏ చెడు ప్రయోగాలైన పరిష్కారం ✆ 9848455863.

## PEOPLE CARE

### OLD AGE HOME

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

### HEALTH CARE

కేరళ ఆయుర్వేదిక్ చికిత్స: నరాల బలహీనత, కీళ్ళనొప్పులు, పెరాలసిస్, వెయిట్‌లాస్ కొరకు సంప్రదించ ఇన్ పేషంట్ సౌకర్యం కలదు. ✆ 98489 98896, 98485 51230.

క్లినిక్‌లు, హాస్పిటల్‌ల సందర్శన సంతానం లేని దంపతులకు
15వ ఉచిత మెగా క్యాంప్
ది.25-12-2017 నుండి ది.15-01-2018 వరకు
O.P., స్కానింగ్ ఉచితం
అతుల్య IVF
37 Years Trusted Infertility Center
IVF లో మొదటి ISO 9001 : 2008
98485 90244, 0863-2225105

## REAL ESTATE

### HOUSE FOR SALE

పోరంకి ప్రభునగర్ బందరురోడ్‌కు దగ్గరలో మధురమ్స్ 'A' బ్లాక్‌లో 2 B/R సూపర్‌డీలక్స్ ఫ్లాట్ కారు పార్కింగ్‌తో అమ్మకం. సంప్రదించ ✆ 94419 58229.

*42 లక్షలకే Benz Circle కు 12 KM పరిధిలో 183 చ॥గ॥లలో నిర్మిస్తున్న ఇండిపెండెంట్ & Duplex హౌస్‌లు 80% Loan సౌకర్యంతో అమ్మకం. ✆ 80961 23123.*

99 హౌసెస్ గల హౌసింగ్ కాలనీలో 200/ 254 చ॥గ॥లలో మీ ప్లాన్ ప్రకారం హౌసెస్ నిర్మించబడును. ఎయిర్‌పోర్ట్, HCL, L&T, IT పార్క్‌లకు సమీపమున కేసరపల్లిలో బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. ✆ 92489 31111.

### LAND FOR SALE

పెణుకూరు, పెనమలూరు మండలం, R.N.B. రోడ్డు ప్రక్కన, బందరురోడ్డుకి దగ్గరలో 1 ఎకరం, 60 సెంట్లు పొలం అమ్మబడును. సంప్రదించ ✆ 99893 60614.

కృష్ణాజిల్లా జి.కొండూరు (మం) తెల్లదేవరపాడు (గ్రా). 1 ఎ॥ కానీ 2 ఎ॥ 65 సెంట్లుగాని మామిడితోట అమ్మబడును. బోరు, మోటారు కలవు. ✆ 79974 37146, 94903 07146.

### PLOT FOR SALE

*మధ్యతరగతి వారు కోటీశ్వరులయ్యే మంచి అవకాశం. తక్కువ పెట్టుబడి ఎక్కువ భూమి 22 సెంట్లు 100 ఎర్రచందనం చెట్లు (పట్టాదారు పాస్‌బుక్‌తో) స్పాట్ రేజి॥ 8వ సం నుండి ఆదాయం 15 గ్రా॥ గోల్డ్. ✆ 88018 03689.*

350 sq yards Residential plot for sale at Gulabi Thota, Vijayawada. ✆ 89858 22714.

విజయవాడ బందరురోడ్డు, కంకిపాడు నందు CRDA ఫ్లాట్స్ ఇల్లుకట్టుకొనుటకు అనుకూలంగా బ్యాంక్‌లోన్ సౌకర్యంతో కలవు. ✆ 98481 83304.

రాజధానిలో 200 అ॥ సీడ్ యాక్సెస్ రోడ్‌కు ఆనుకొని పెద్ద మద్దూరు నందు CRDA అప్రూవల్‌తో అతి తక్కువ ధరలో సులభ వాయిదాలలో ప్లాట్లు. మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ✆ 93976 00348.

మంగళగిరి నుండి రాజధాని వైపు గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ప్లాట్లు, విల్లాలు, LEPL వారి సౌజన్యంతో శ్రీసిటీ ఫేజ్ -1,2,3, లోన్ సౌకర్యం. శ్రీసాయిప్రగతి ఇన్‌ఫ్రా & డెవలపర్స్. ✆ 99661 49858.

1000 S.Ft అపార్ట్‌మెంట్ 40-45 లక్షలు పలుకుతున్న కుంచనపల్లిలో 100 గజ॥ స్థలం కేవలం 16 లక్షలకే 1000 గజాలు మాత్రమే త్వరపడండి. ✆ 77994 39999.

7 లక్షలు కంచి 6.10 లక్షలు మాత్రమే. అమరావతి కొత్త రైల్వే లైన్‌కు 2 KM, ఔటర్‌కి 100 మీ, ఐకాన్ బ్రిడ్జి 2 KMలో సొంత ఇంటి స్థలం. (నో బ్రోకర్స్). ✆ 95507 63551.

పరిటాల, కంచికచర్ల, నందిగామలలో హైవే పేసింగ్‌తో ఓపెన్ ప్లాట్లు బ్యాంకు లోన్‌తో CREDAI ప్రాపర్టీషో, స్టాల్ నెం.38, A1 కన్వెన్షన్ సెంటర్ ✆ 63000 92131, 63000 80561, లైఫ్ స్టైల్ హౌసింగ్, విజయవాడ.

మంగళగిరి - హాయ్‌ల్యాండ్ & ఎయిమ్స్ సిటీకి 1 KM, NRI & Int. స్టేడియంకు 5 KM, రాజధానికి 2 KMలలో 70% లోన్‌తో CRDA Plots. ✆ 93948 92988, 88856 63889

### FLAT FOR SALE

*రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.*

*పటమట 2500 S.Ft. 3 B/R ఫ్లాట్ (100 చ.గ. రిజిస్ట్రేషన్) & పటమట 500 చ.గ. స్థలం & గాంధీనగర్ 103 చ.గ. కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం. ✆ 99121 21899.*

A.P.Govt అమరావతి రాజధాని నిర్మాణములకు రైతులనుండి తీసుకొన్న భూములకు ప్రతిగా సచివాలయం/VIT ప్రాంతంలో రైతులకిచ్చిన స్థలము అమ్మకము. J.P.వారు. ✆ 84640 37777.

రాజధాని అమరావతి రాయపూడి మండలం, ఉద్దండరాయునిపాలెం వెలగపూడికి అతి దగ్గరలో గ॥ 7500/- అపార్ట్‌మెంట్ ఫ్లాట్ 15 లక్షలు, బ్యాంక్‌లోన్ కలదు. 92464 70909.

3BHK Flat in Nagarjuna Nagar, Vijayawada, 1340 Sq.ft, 7 Years Old, 3 Bathrooms, East Facing. Contact: 8008111063. No Brokers

6 BHK Premium Flats for Sale 3400 S.Ft 140 Sq.Yds UDS RO - Solar Lift Gen-Set C.C Cams Thulasi Nagar, Kanuru. ✆ 98484 19818, 98497 67777.

Enikepadu 0.2KM to NH5, 2&3 BHK Deluxe Flats For Sale, Opp. Delhi Public School, 80 Ft Road Face. ✆ 90300 45445.

గన్నవరంలో Sft Rs.2,500/-, 2 BHK & 3 BHK అమ్మకం. గేటెడ్ కమ్యూనిటీ, 80% బ్యాంక్ లోన్, ఎయిర్‌పోర్ట్‌కి 1.5 Km. కోటేశ్వరరావు. ✆ 93949 99945.

విజయవాడ, యనమలకుదురుకి 3 కి.మీ దూరంలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్రదించ ✆ 99493 73454.

రాజధానికి అత్యంత దగ్గరలో ఉత్తరవాహినిగా ప్రవహిస్తున్న కృష్ణా నదికి, వైకుంఠపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి అత్యంత సమీపంలో అమరావతి నుండి విజయవాడ వెళ్ళు మెయిన్ రోడ్‌ను ఆనుకొని పెద్ద మద్దూరులో అత్యంత విలువైన ఓపెన్ ప్లాట్స్ చ.గ. కేవలం రూ 4500/- మాత్రమే. సంప్రదించ: 99599 53069.

బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు చ॥గ॥ రూ. 4,900/-, 7,900/- మీ సొంతం. సంప్రదించ: 93906 65999.

నూతన రాజధానికి దగ్గరలో... NH-9, బి.టి.రోడ్ ప్రక్కన AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్ చ॥గ॥ రూ. 1,900/-, 2,900/-, 4,500/-, 6,500/- సంప్రదించ: 96403 08635.

### LEASE

1700 Sq.Ft Office Space/ 3 Bed Room House For Rent, 2nd Floor, Opp Siddhartha Academy, Mogalrajapuram, Vijayawada-10 Contact: 0866-2470789.

### TO-LET

అన్ని వసతులు గల 2BHK అపార్ట్‌మెంట్ అయోధ్యనగర్‌లో అద్దెకు కలదు. ప్రభుత్వ ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు అయితే మంచిది. కాంటాక్ట్: ✆ 9394292383.

### COMMERCIAL

కృష్ణలంక సబ్‌వే దగ్గర గుండు కోటయ్య వీధిలో SFలో 2 BHK 2 AC పూర్తి ఫర్నిచర్‌తో FFలో 1000 అ, BRHAC ఫర్నిచర్‌తో, కారు పార్కింగ్‌తో ఉద్యోగులు, ఆఫీసులు, గెస్ట్‌హౌస్‌కు అద్దెకు. ✆ 92908 05154.

### WANTED

విజయవాడ టౌన్ మరియు పరిసర ప్రాంతాలలో ప్రముఖ చాయ్ బాబు చాయ్ 'టీ' అవుట్‌లెట్స్‌కి మంచి కమర్షియల్‌లో షాపులు అద్దెకు కావలెను. ✆ 93935 25252, 93930 40404.

VJA లో సూర్యారావు / కస్తూరిబాయి పేట, మొఘల్‌రాజ్‌పురం పున్న ఏరియాలో 2000 to 2500 Sq.Yards కల్గిన ఫ్లోర్ మొత్తం జిమ్ పర్పస్‌కి & కావలెను. ✆ 92477 89351.

## JOBS

*Gold & Diamond Jewellery Experienced Sales Executives Wanted. Walk-in Interview with Biodata & Photo. Bombay Jewels Paradise, Next to Sweetmagic, M.G. Road, Vijayawada. ✆ 2473412/ 2483412.*

*Wanted Marketing Persons with 2-3 Y. Exp. in Plastic Products (P.P. Ropes, Tarpalines etc) Qul: Any Degree, A: 30-35 ✆ 99128 07966. sales.vedavja@gmail.com*

*Ignis Careers Pvt Ltd., An English Training Frim is Recruiting Sales/ Marketing: 3 Years Exp. in School Related Business, Banking, Insurance Etc., Salary: 20K to 30K. Locations: Krishna, Guntur. Apply with CV/ Resume to hr@ignisca-reers.com, ✆ 9100778563/ 9989027755. (Call Between Mon-Sat 9.30 AM- 6 PM)*

*ఇండిపెండెంట్ హౌసెస్, ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్ లేడీ DTP ఆపరేటర్, రిటైర్డ్ ఎంప్లాయీస్ శాలరీ 20 వేలు + కమీషన్ పద్ధతిపై కావలెను. ✆ 80965 56789.*

*స్వగృహపుడ్స్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్ బాయ్స్ కావలెను. Contact: స్వగృహపుడ్స్, బందరురోడ్, విజయవాడ-10 ✆ 99498 45000.*

*స్వగృహపుడ్స్‌లో పనిచేయుటకు కంప్యూటర్ బిల్లింగ్ ఆపరేటర్స్ కావలెను. అర్హత డిగ్రీ. ★ స్వగృహపుడ్స్, M.G. రోడ్డు, VJA-10 ✆ 99498 45000.*

Opening for Fresher/ Exp. Digital Marketer Req Skills Power Point, Excel, MS Office, Word, Internet skills. etc. ✆ 87906 79998.

Home Based Offline from Filling Projects Available Monthly Payments Q: Any Degree Only Females. ✆ 81064 28630, 95538 91525.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

Work from Home are you looking for PartTime Job. bbcpro.com ✆ 70957 80343, 72880 52346.

Sudarsan Plylam, MG Road, VJA. Require Exp. Marketing Executives & Salesman. Attractive Salary. ✆ 98481 61112.

Wanted Hotel Receptionist, Restaurant Captain & Marketing Executives @ Moghalrajpuram, VJA. ✆ 92474 58906.

Wanted Female for Table Work in Whole Sale Footwear Shop. Q: Inter/ Degree Deepak Footwear, Hanumanpet, VJA. ✆ 92472 72321.

Dollar Mart Required CCTV Technicians. ITI or Diploma Electrical Dept., Female Office Admin & Telecaller. ✆ 88852 45677.

Work From Home/Internet Part Time/Full Time. Interested People call back. ✆ 91338 42074, 95058 68193.

Wanted ★ Lady Teachers 6th-10th Telugu & N.S ★ Office Assistant. Ideal English Medium School, Kasturibaipet, VJA ✆ 6615151

Wanted Lady Accountant with B.Com & Tally 3 Years Experience Needed mail@fortunefeeds.com ✆ 88866 69436.

A Reputed Company Dealing in Industrial Aircompressors Requires Sales Engineers/ Executives, Computer Operators. ✆ 98481 13083.

English Speaking Telecaller (F) & Sales Executives (M) for a MNC Company. Fixed Salary + Incentive. ✆ 93943 93299.

Staff (Girls/ Boys) Required for Food & Beverage Outlet at Life Style Building Attractive Payterms. ✆ 83284 05404, 86397 47404.

Wanted Area Managers, Managers, BDM's, Agents, PRO's for Co-Operative Society Bank. Adv: Bank's, NBFC, Chits, Real Estates, LIC. hr8498876999@gmail.com

Real Estate నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన Telecallers కావలెను. ఫిక్స్‌డ్ జీతం + ఇన్సెంటివ్స్ కలవు. ✆ 90147 51555.

కొటక్ సంస్థలో మేనేజర్స్, టీంలీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 30 వేలు వరకు + ఇన్సెంటివ్స్ 30 వేలు. వ: 30-65 Yrs. రిటైర్డ్, వ్యాపారస్తులు, గృహిణులకు అవకాశం. Ph: 80745 64287.

విజయవాడలో ప్రముఖ యాడ్ ఏజన్సీలో కొరల్‌డ్రా, అడోబ్ఇల్లస్ట్రేటర్, ఫోటోషాప్‌లలో 2 సం.ల అనుభవం కలిగిన గ్రాఫిక్ డిజైనర్ కావలెను. సం॥ ✆ 94914 14477.

ప్రముఖ MNC కన్‌స్ట్రక్షన్ కంపెనీకి VJA, GNT, Hyd కొరకు సివిల్/ టెక్నికల్ స్టాఫ్ కా॥. Q: ITI, Dip., B.Tech. Exp/ ఫ్రెషర్స్. జీ: 14-18 వేలు. ✆ 9700487797.

వాటర్‌ప్లాంట్ నందు పనిచేయుటకు హౌస్‌కీపింగ్ (F), ఆఫీస్‌బాయ్, మార్కెటింగ్ (M) కావలెను. ఆటోనగర్ 100 అడుగులరోడ్, హిందూపతిస్ ప్రక్కన. ✆ 0866-2551955.

విజయవాడలోని ప్రైవేటు బ్యాంకులలో ఉద్యోగాలకు M/F కావలెను. ఖాళీలు: 18, జీతం: 18K - 22K, Q: ఇంటర్ - PG. ✆ 90590 23542, 90529 40550.

పటమట పంటకాలువ రోడ్డులో టెలికాం ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ మరియు పికప్‌బాయ్స్ కావలెను. Q: ఇంటర్. ★ జీతం + ఇన్సెంటివ్స్. ✆ 92980 56789.

Airtel సంస్థ నందు పనిచేయుటకు టెలికాలర్స్ కావలెను. Opp. SBI, గాంధీనగర్, విజయవాడ. ✆ 99084 42541, 80997 77577.

రెడిమేడ్ మెన్స్‌వేర్ నందు మార్కెటింగ్ అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కర్నూలు జిల్లాలో పనిచేయుటకు కావలెను. సిద్ధ రెడిమేడ్స్ నంద్యాల, కర్నూలు జిల్లా. Cell: 93922 14856.

సెక్యూరిటీ మార్కెటింగ్‌లో 2సం॥ల అనుభవం, విజయవాడలో పనిచేయాలి. ఏదైనా డిగ్రీ, స్వంత వాహనం, మంచి జీతం, అలవెన్సులు, మొబైల్ సౌకర్యం, ఇన్సెంటివ్స్ పొందవచ్చు. సురభి సెక్యూరిటీ సర్వీసెస్, విజయవాడ ✆ 7995599940

నాగార్జున సిమెంట్స్ కొండపల్లి నందు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం, 8 గం. డ్యూటీ + OT. ఫ్రీ రూం. క్యాంటీన్ సదుపాయం, నో ఫీజు ✆ 70754 36284, 97035 02634.

నర్సింగ్ స్టాఫ్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. అహల్యా IVF సెంటర్. శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. ✆ 98485 90244, 73374 97288.

విజేత ఉన్న Champions Solutions నందు B.Tech, MBA, Degree, నర్సింగ్, M.Tech, ఫార్మసీ వారికి నూతన అవకాశం. P/T(2) F/T (6hr). ✆ 93477 33464.

ఆర్‌హెడ్స్‌లో ఫోరం కో-ఆర్డినేటర్‌గా పనిచేయుటకు అభ్యర్థి కావలెను. అర్హత: PG (సోషల్ వర్క్స్) & 10 సం॥ NGOలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హరిజన, గిరిజనులకు భూమి పంపిణీ మరియు భూమి అభివృద్ధి కార్యక్రమాలలో పనిచేయవలెను. ఇంగ్లీషులో రిపోర్ట్ రైటింగ్ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి. గ్రామాలలో రెగ్యులర్ ఫీల్డ్ విజిట్స్ చేయవలెను. పై అర్హత ఉన్న అభ్యర్థులు తమ బయోడేటాను మాకు 7-1-2018 లోపల పంపించవలెను. జీతం: నెలకు 30,000 మరియు 5,000/- ట్రావెల్ ఇవ్వబడును. aprlr2018@gmail.comకు ✆ 98850 12240, 94401 84545.

సుజన ఏజన్సీ నందు పనిచేయుటకు హెల్పర్స్, అప్సీ గూడ్స్ ఆటో డ్రైవర్లు కావలెను. S.N. పురం, VJA. ✆ 98483 61888.

Airtel కాల్‌సెంటర్‌నందు పనిచేయుటకు Female టెలికాలర్స్ కావలెను. Sal: 8000/- 9.30 AM - 6 PM. ✆ 99855 68871/ 96522 68298.

విజయ బజాజ్, సింగ్‌నగర్ షోరూమ్‌లో పనిచేయుటకు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 99632 58358, 70973 93963.

ప్రింటింగ్ ప్రెస్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ప్రింట్‌హౌస్, అశోక్‌నగర్, విజయవాడ. ✆ 83743 95577.

గొల్లపూడిలో నూతనంగా ప్రారంభిస్తున్న ఐస్‌క్రీం పార్లర్‌నందు పనిచేయుటకు స్టాఫ్ కావలెను. అర్హత: 10+2. Contact: 70132 35960.

సుందరం ఫైనాన్స్ ఏ డివిజన్ ఆఫ్ సుందరం ఫైనాన్స్ లి॥, విజయవాడ బ్రాంచినందు పనిచేయుటకు "సేల్స్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను. Q: డిగ్రీ. Sal + TA + Inc. ✆ 94409 09885, 94409 09890.

పనిమనిషి (ఫ్రీ)- కావలెను విజయవాడ ఇంటిలోనే ఉంటూ 60సం॥ల ఆడ పేషంటు పనులు & ఇంటి పనులు చేయడానికి మహిళ కావలెను. భోజనం, వసతి, మంచి జీతం: 7330834552.

25 మంది కావలెను ప్రముఖ కంపెనీ కొరకు ★ కేవలం '3' గం॥ మాత్రమే. కాల్‌చేసిన అందరికి అవకాశం. Q:డిగ్రీ, 22+ ✆ 96525 78824, 99098 68912.

1500/-లకే కంప్యూటర్ శిక్షణ. డి.టి.పి., ఫొటోషాప్, పేజ్‌మేకర్, టైపింగ్ నేర్చిన వెంటనే రూ. 10,000/-ల ఉద్యోగం ఇప్పించబడును. ✆ 91338 87238.

### MARKETING / SALES

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpopcorn.com) for Vizag Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

## TOURS & TRAVELS

గోవా, కర్ణాటక 20 క్షేత్రాలు యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడీ+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ పిబ్రవరి 8న. ✆ 98662 46466.

రామేశ్వరం, కన్యాకుమారి, మదురై, పళని, 9 రో॥ ఫిబ్రా॥ 6300/- 13-18 22-1 ★ కాశీ, గయ, ప్రయాగ, నైమిశారణ్యం, అయోధ్య ఫిబ్రా॥ 6600/- 9 రో॥ 5-3 (ఏసీరైల్ అదనం) సత్యసాయి టూరిజం 7674806567.

# కళాతపస్వి విశ్వనాథ్‌కు ఘన సన్మానం


సినీ దర్శకుడు విశ్వనాథ్‌ను సన్మానిస్తున్న మంగనాథాచార్యులు తదితరులు

**నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే:** స్థానిక ముక్కోటి మండపంలో గురువారం రాత్రి కళాతపస్వి కాశీనాథుని విశ్వనాథ్‌ను వైకుంఠ ఏకాదశి మహోత్సవాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ డాక్టర్ దీవి మంగనాథాచార్యులు ఆధ్వర్యంలో మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, బళ్లారి రాఘవ కళాసమితి వ్యవస్థాపకుడు బబ్బెళ్లపాటి గోపాలకృష్ణసాయి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వై.పద్మావతి, డీఎస్పీ రాధేష్‌మురళి, తిరుప్పావై ప్రవచకురాలు కోవెల మంజుశ్రీ తదితరులు ఘనంగా సన్మానించారు. హరికథా చక్రవర్తి కోట సచ్చిదానంద శాస్త్రిని కూడా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర ఉన్న ముక్కోటి మండపంలో తనను సన్మానంచడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యాన్ని సినిమాల ద్వారా విశ్వనాథ్ బతికించారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని సంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. ప్రస్తుతం సినిమాల్లో ద్వంద్వార్థ సంభాషణలు, ఆంగ్ల పదాలతో చాలా ఇబ్బందికరంగా ఉన్నాయన్నారు. తెలుగు సినిమాను ప్రపంచం గుర్తించే స్థాయికి తీసుకెళ్లిన ఘనత విశ్వనాథ్‌కే దక్కిందన్నారు. తొలుత ఆయన చెన్నకేశవ స్వామిని, సీతారాములను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య మండలి అధ్యక్షుడు ఎన్.విశ్వేశ్వరరావు, కేవీఆర్ కళాశాల అధ్యాపకుడు వాసుదేవరావు, పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీధర్, కోటిలింగాల క్షేత్రం ఈవో ధూళిపాళ్ల సుబ్రహ్మణ్యం, కంచికచర్ల సర్పంచి గద్దే ప్రసాద్, కేవీఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ తుర్లపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## 107 మంది ఈవ్ టీజర్లకు కౌన్సెలింగ్


మాట్లాడుతున్న డీసీపీ గజరావు భూపాల్

**పటమట, న్యూస్‌టుడే:** నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతూ పోలీసులకు పట్టుబడిన 107 మంది ఈవ్‌టీజర్లకు బెంజిసర్కిల్ సమీపంలోని వాసవ్య మహిళా మండలి ప్రాంగణంలో గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. విజయవాడ శాంతి భద్రతల విభాగం డీసీపీ డాక్టర్ గజరావు భూపాల్ కౌన్సెలింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఈవ్‌టీజింగ్‌ను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు, రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్దేశంతో మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలు, యువతులపై ఈవ్‌టీజింగ్ పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆకతాయిల్లో మార్పు తీసుకొచ్చేందుకు, చట్ట పరంగా విధించే శిక్షల గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. మహిళలను వేధించే వారి వివరాలు డయల్ 100కు, ఫోర్త్ లయన్ యాప్ ద్వారా తెలపాలని చెప్పారు. వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు చెన్నుపాటి విద్య మహిళల ఔన్నత్యం గురించి వివరించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీ నాయుడు, వాసవ్య మహిళా మండలి, మహిళా మిత్ర సభ్యులు, మహిళా రక్షక్ బృందాల సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త పింఛను పథకం రద్దు చేసే వరకు పోరాటం


మాట్లాడుతున్న విద్యాసాగర్

**గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే:** ఉద్యోగులకు నష్టాన్ని కలిగించే కొత్త పింఛను పథకం రద్దు చేసే వరకు పోరాడతామని ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, పింఛను సాధన సమితి కన్వీనర్ ఎ.విద్యాసాగర్ అన్నారు. గురువారం గాంధీనగర్ ఎన్జీవో హోమ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త పింఛను స్కీం అమలు వల్ల లక్షా 66వేల మంది ఉద్యోగుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందన్నారు. 2004 నుంచి కొత్త పింఛను విధానాన్ని అమల్లోకి తేవడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఆందోళనలకు లోనవుతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగుల జీతాల నుంచి 10శాతం వాటాతో ప్రభుత్వ వాటా 10శాతం జతచేసి స్టాక్ మార్కెట్‌లో పెడుతున్నారని దీని వల్ల ఉద్యోగికి ఆర్థిక భద్రత ఉండదన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయాలని ఛలో పార్లమెంటు, సమ్మెలు, బహిరంగ సభలు నిర్వహించామని అయినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. సీపీఎస్ రద్దు చేసే వరకు ఆందోళనలు విరమించమన్నారు. ఈ విధానం రద్దు కోరుతూ ఈ నెల 9న అన్ని తాలూకా కేంద్రాల్లో నిర్వహించే మహాధర్నాలకు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఫిబ్రవరి 10న అన్ని ట్రేడ్ యూనియన్లతో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని విద్యాసాగర్ తెలిపారు. పింఛను సాధన సమితి జిల్లా కన్వీనర్‌గా ఎ.విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులుగా ఎస్పీ మనోహర్‌కుమార్, డి.శ్రీను, ఎం.డి.ఇక్బాల్, టి.పూర్ణచంద్రరావు, నాగరామారావు, బి.లంకేష్, ఎం.శ్రీనివాస్‌లు నియమితులయ్యారు. సమావేశంలో ఐకాస నాయకులు ఎ.సాంబశివరావు, బి.ప్రదీప్, కె.పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మండలాల ఏర్పాటుపై అభ్యంతరాలకు ఆహ్వానం

**కలెక్టరేట్:** జిల్లాలో నూతనంగా ప్రతిపాదించిన నాలుగు కొత్త మండలాల ఏర్పాటుపై అభ్యంతరాలు, సూచనలను ఈనెల 30వ తేదీలోపు తెలియచేయవచ్చని కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు. పరిపాలనా సౌలభ్యం, అభివృద్ధి వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని విజయవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న విజయవాడ పట్టణాన్ని నాలుగు మండలాలుగా పునర్ వ్యవస్థీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. మొగలరాజపురం, గుణదల, పటమటలతో విజయవాడ తూర్పు మండలం, ముత్యాలంపాడు, పాయకాపురం, మాచవరం, పట్టణంలోని కొంత భాగంతో విజయవాడ ఉత్తర మండలం, భవానీపురం, విద్యాధరపురంతో విజయవాడ పడమర మండలం, పట్టణంలోని మిగిలిన భాగంతో విజయవాడ మధ్య మండలాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. వీటిపై ఎటువంటి అభ్యంతరాలు, సూచనలు ఉన్నా వాటిని ప్రకటిత గడువులోగా తెలియచేయాలని కలెక్టర్ కోరారు.

## కాంగ్రెస్ నాయకుల నిరసన


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వి.గురునాథం, మీసాల రాజేశ్వరరావు తదితరులు

**గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే:** దళితులను లక్ష్యంగా చేసుకుని దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులు సంఘ్‌పరివార్ బరితెగింపునకు నిదర్శనమని ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల రాజేశ్వరరావు, అధికార ప్రతినిధి వి.గురునాథం మండిపడ్డారు. మహారాష్ట్రలోని కొరెగావ్ గ్రామంలో దళితులపై జరిగిన దాడులకు నిరసనగా ఏపీసీసీ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ దాడులపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ మౌనం వీడి దళితులపై జరుగుతున్న దాడులపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెన్నా రమేష్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, కుర్షీదా, శ్రీలక్ష్మీ, ప్రమీలగాంధీ, దుర్గాప్రసాద్ తదితరులున్నారు.




దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్‌యార్డులో పసుపు ధరలు

| | | |
|---|---|---|
| కొమ్ములు | 2400 | 6950 |
| కాయ | 2000 | 6950 |

(252 బస్తాల అమ్మకం జరిగింది)

## గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



| ప్రాంతం | సమయం | ఏ రోజుల్లో |
|---|---|---|
| హైదరాబాద్ | 08:05 | ప్రతి రోజు |
| హైదరాబాద్ | 8:25 | ప్రతి రోజు |
| హైదరాబాద్ | 15:35 | బుధవారం మినహా |
| హైదరాబాద్ | 16:30 | బుధవారం మాత్రమే |
| హైదరాబాద్ | 17:35 | శనివారం మినహా |
| హైదరాబాద్ | 18:35 | శనివారం మాత్రమే |
| విశాఖపట్నం | 12:30 | ప్రతి రోజు |
| విశాఖపట్నం | 18:40 | బుధవారం మినహా |
| విశాఖపట్నం | 20:05 | బుధవారం మాత్రమే |
| తిరుపతి | 15:30 | బుధవారం మినహా |
| చెన్నై | 12:35 | ప్రతి రోజు |
| చెన్నై | 15:25 | ప్రతి రోజు |
| బెంగళూరు | 7:55 | ప్రతిరోజు |
| బెంగళూరు | 8:20 | ప్రతి రోజు |
| బెంగళూరు | 20:10 | ప్రతి రోజు |
| ఢిల్లీ | 09:05 | ప్రతి రోజు |
| ఢిల్లీ | 17:20 | ప్రతి రోజు |
| ఢిల్లీ | 20:40 | ప్రతి రోజు |

**- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)**

# విజయవాడలో నేడు

❖ ఉదయం 8.30 గంటలకు బృందావన్‌కాలనీలోని ఎ కన్వెన్షన్ సెంటరులో క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభం.

❖ ఉదయం 9 గంటలకు మహాత్మాగాంధీ రోడ్డులోని సమానా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ స్టడీస్‌లో ఫ్యాషన్ షో.

❖ ఉదయం 10 గంటలకు గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో దళిత క్రైస్తవుల సదస్సు

❖ ఉదయం 10.30 గంటలకు గాంధీనగర్‌లోని ఏలూరులాకులు సెంటరులో మోటారు వాహనాల చట్ట సవరణను వ్యతిరేకిస్తూ ఆటో వర్కర్స్ ధర్నా

❖ ఉదయం 11 గంటలకు గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో మోహిత్ బ్రదర్స్ పబ్లికేషన్స్ వారి 'పెళ్లైతే పి...పి...పి...!డుం....డుం...డుం! (పేరంట్స్ అవుతారు)' పుస్తకావిష్కరణ.

❖ ఉదయం 11 గంటలకు గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో కొత్త పార్టీ తెలుగు రాష్ట్రీయ ప్రజాసమితి ఆవిర్భావ సభ

❖ మధ్యాహ్నం 12 గంటలకు గవర్నర్‌పేట ఆంధ్రరత్నభవన్‌లో యువజన కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు ప్రారంభోత్సవం.

❖ సాయంత్రం 5 గంటలకు ప్రజాశక్తినగర్‌లోని చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయంలో ఆయేషా మీరా న్యాయపోరాట కమిటీ, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, హక్కుల సంఘాల సమావేశం.

❖ సాయంత్రం 6 గంటలకు నిడమానూరులోని ఇన్‌కాప్ లిమిటెడ్ ఫ్యాక్టరీ ఆవరణలో ఇన్‌కాప్ లిమిటెడ్ రజతోత్సవం.

❖ సాయంత్రం 6.30 గంటలకు గాంధీనగర్‌లోని శ్రీకౌతా పూర్ణానంద కళావేదికపై శ్రీ సోమనాథ్ కల్చరల్ ఆర్ట్స్, శ్రీ కళాభారతి, శ్రీమాగంటి జనార్ధనరావు కళాసేవాసంఘం, ప్రభల రాధాకృష్ణమూర్తి సాంస్కృతిక సేవాట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సినీ సంగీత దర్శకులు సాలూరి రాజేశ్వరరావు దర్శకత్వం వహించిన చిత్రాల సినీ సంగీత విభావరి.

**- న్యూస్‌టుడే, గవర్నర్‌పేట.**

# అమరావతి సమాచారం


## దుర్గగుడి విశేషాలు



**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో వేకువ జామున 4 గంటల నుంచి 5గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

✪ మల్లికార్జున మహామండపం ఒకటో అంతస్తులో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్ల కల్యాణం చేస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు లక్షకుంకుమార్చన, అష్టోత్తరం, సహస్రనామార్చన పూజలు నిర్వహిస్తారు.

✪ దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 102 బంగారు పుష్పాలతో పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.2,500 చెలించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.




**రూ.300 దర్శనం టికెట్లు :** జనవరి 22 నుంచి మార్చి 31వ తేదీ వరకు అందుబాటులో ఉన్న మేరకు జారీ చేస్తారు.

**కాటేజీలు:** ఫిబ్రవరి 27వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు అందుబాటులో ఉన్న మేరకు కేటాయిస్తారు.

**అర్జిత సేవలు :** మార్చి 6వ తేదీకి శుక్రవారం జారీ చేస్తారు.

**ఈ దర్శనం కేంద్రాల్లో లభ్యమయ్యే సేవలు:** కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేష పూజలు

**గమనిక :** దర్శనం, సేవ టికెట్లు పొందాలనుకునే భక్తులు ఆధార్, పాస్‌పోర్టు, పాన్‌కార్డుల్లో ఒకటి తమ వెంట తీసుకురావాలి.

✪ రూ.300 టికెట్లు పొందాలనుకునే భక్తులు ఎంత మందైనా వారికి సంబంధించిన ఆధార్ పత్రాలు తీసుకుని ఒక వ్యక్తి వచ్చి తీసుకోవచ్చు. ✪ సేవ టికెట్లు కావాల్సిన భక్తులు ప్రతి ఇద్దరికి ఒకరు విధిగా కేంద్రానికి రావాలి. ✪ వాట్సాప్, చరవాణిలో ఉన్న గుర్తింపు పత్రాలు అంగీకరించరు.

✪ **కేంద్రం తెరిచి ఉండే వేళలు :** సోమవారం నుంచి శనివారం వరకు, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు. ప్రతి మంగళవారం సెలవు.

**- న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)**

## స్వరాజ్యమైదాన్ రైతుబజారులో నిన్నటి ధరలు

**విజయవాడ సబ్‌కలెక్టరేట్:** వంకాయలు రూ.15/17, టమాట రూ.10, బెండ రూ.20, పచ్చిమిర్చి రూ.20, కాకర రూ.22, బీర రూ.28, కాలీఫ్లవర్ 8/10/12/14, క్యాబేజి రూ.14, క్యారెట్ రూ.43, దొండ రూ.18, బంగాళ దుంప రూ.12, ఉల్లిపాయలు రూ.40, గోరుచిక్కుళ్లు రూ.20, దోస రూ. 18, సొర రూ.7/8, పొట్ల రూ.10/8, అరటికాయ రూ.4/5, చామదుంప రూ.34, ములక్కాయ రూ.7/8, ఆకు కూరలు 3 కట్టలు రూ.5, కంద రూ.24, బీట్‌రూట్ రూ.22, కీరదోస రూ.12, బీన్స్ రూ.26, క్యాప్సికమ్ రూ.42, చింతకాయలు రూ.24, నిమ్మ (డజను) రూ.10/12, కొత్తిమీర కట్ట రూ.3/5, పుదీనా రూ.3/5, ముల్లంగి రూ.5, పచ్చిమామిడి రూ.22/20, అల్లం రూ.32. **గమనిక:** పటమట, కేదారేశ్వరపేట రైతుబజార్లలో కూడా ఇవే ధరలు వర్తిస్తాయి.

జన్మభూమి నిర్వహణకు..

# తొలి విడతగా రూ.60 లక్షల విడుదల

❖ రాష్ట్ర స్థాయి ఉత్తమ మండలాలుగా గంపలగూడెం, కంచికచర్ల, రెడ్డిగూడెం

❖ నగరంలో 7న 10కె పరుగు.. హాజరు కానున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే:** జిల్లాలో జన్మభూమి-మా ఊరు గ్రామ సభల నిర్వహణకు తొలివిడతగా రూ.60 లక్షలను విడుదల చేసినట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. జన్మభూమి సభల నిర్వహణలో ఇప్పటి వరకూ ఉత్తమ మండలాలుగా గంపలగూడెం, రెడ్డిగూడెం, కంచికచర్ల మండలాలు ఎంపికైనట్లు ప్రకటించారు. రాష్ట్ర స్థాయిలో ఈ మూడు మండలాలు మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. ఆరోగ్య విషయాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఈనెల ఏడో తేదీన విజయవాడలో 10 కె పరుగును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ రోజు



టెలీకాన్ఫరెన్సు నిర్వహిస్తున్న కలెక్టరు లక్ష్మీకాంతం

నగరంలోని ఇందిర గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి ప్రారంభమయ్యే పరుగులో సీఎం చంద్రబాబు పాల్గొంటారని వెల్లడించారు. అదే రోజు మున్సిపాల్టీలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో 5 కె పరుగు ఉంటుందన్నారు. నగరంలోని తమ విడిది కార్యాలయం నుంచి నోడల్ అధికారులతో కలెక్టరు గురువారం టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. పౌష్టికాహారం, ఆరోగ్యం విషయంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా 'ఎ' గ్రేడు సాధించినట్లు తెలిపారు. గ్రామసభల్లో అర్హులైన వారికి పింఛన్లు, రేషను కార్డులను మంజూరు చేయాలన్నారు. సామాజిక పింఛన్లు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్న క్రమంలో, వీటిని ప్రజలకు అందించడం ద్వారా ప్రజా సంతృప్తి స్థాయి శాతం పెరుగుతుందన్నారు. ఈ నెల 11వ తేదీన జన్మభూమి సభలు ముగుస్తున్న క్రమంలో మెగా గ్రౌండింగు మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. జన్మభూమిని సమర్థంగా నిర్వహించిన జిల్లా అధికారులకు, ఉత్తమ నోడల్, మండల అధికారులకు, గ్రామ స్థాయి అధికారులకు ఈనెల 12 వ తేదీన అవార్డులు అందించనున్నట్లు తెలిపారు.

జడ్పీ సీఈఓ, డీపీఓ, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ, ఆర్డీఓలు మరింత సమర్థంగా పనిచేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ పనితీరును మెరుగు పరచుకోవాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. జన్మభూమి సభల నిర్వహణకు మొదటి విడతగా రూ.60 లక్షలు విడుదలైన క్రమంలో ప్రతి మండలానికి రూ.లక్ష చొప్పున కేటాయించినట్లు కలెక్టరు వివరించారు.

# ఇంటింటికీ మరుగుదొడ్డి తప్పనిసరి: కలెక్టర్ లక్ష్మీకాంతం

**పామర్రు, న్యూస్‌టుడే:** జిల్లాలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకుని వాడుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం పేర్కొన్నారు. గురువారం స్థానిక కంచర్ల రామారావు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది ₹ 900 కోట్లు స్వయం సహాయక సంఘాలకు లింకేజీ రుణాలుగా అందించామన్నారు. జిల్లాకు 45వేల మందికి పింఛన్లు, 20వేల మందికి రేషన్‌కార్డులు మంజూరయ్యాయన్నారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలను పరిశీలించారు. జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి.రాజ్యలక్ష్మి, గుడివాడ డీవైఈవో కమలకుమారి, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.పద్మజ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ టి.శ్రీనివాసరావు, వల్లూరుపల్లి గణేష్, పి.శారద, వి.వి.ఎస్.ప్రసాద్, మల్లెల బాబూరావు, ఎంఈఓ పి.విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ లాజరస్, వార్డు సభ్యురాలు పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీల్లో విద్యార్థి సమాధాన పత్రంపై సంతకం చేస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

# కొత్త జిల్లాల కోసం ఆత్మగౌరవ చైతన్య యాత్రలు

**గాంధీనగర్, న్యూస్‌టుడే:** రాష్ట్రంలోని 13జిల్లాలను 26 జిల్లాలుగా చేసి 225 నియోజకవర్గాలకు పెంచాలని కోరుతూ త్వరలోనే ఆత్మగౌరవ చైతన్య యాత్రను నిర్వహించనున్నట్లు ముస్లీం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జలీల్ తెలిపారు. గురువారం గాంధీనగర్‌లోని సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో పేద ముస్లింలకు ప్రాధాన్యమిచ్చి వారికి పింఛన్లు, ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లతో పాటు రూ.వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో సంఘం నాయకులు ఆరిఫ్‌పాషా, షేక్ షాజీ తదితరులు పాల్గొన్నారు.

# 8 మండలాల్లో 41 సీజనల్ వసతి గృహాలు

## అవనిగడ్డ మండలం పాతయడ్లంకలో నేడు ప్రారంభం

**అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే:** ఉపాధి కోసం వలస వెళ్లే కూలీల పిల్లల సంరక్షణకోసం, వారికి విద్యాబుద్ధులు నేర్పడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా జిల్లాలోని 8 మండలాల్లో 41 సీజనల్ విద్యార్థుల వసతి గృహాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మండల విద్యాశాఖాధికారి ఎన్.శివశంకరరావు గురువారం తెలిపారు. ఇందులో భాగంగా అవనిగడ్డ మండలం పాతయడ్లంకలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఓ వసతిగృహం ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలోని కృత్తివెన్ను, మచిలీపట్నం, కోడూరు, చాట్రాయి, జగ్గయ్యపేట, కంచికచర్ల, అవనిగడ్డ, నాగాయలంక మండలాల్లో 41 సీజనల్ విద్యార్థి వసతి గృహాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు. వసతి గృహాల నిర్వహణ బాధ్యతను ప్రైవేటు సంస్థలకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. పాతయడ్లంక వసతిగృహాన్ని రత్నజ్యోతి ఆర్గనైజేషన్‌కు అప్పగించినట్లుగా ఎమ్మీవో తెలిపారు. అవనిగడ్డ మండలంలోని పాతయడ్లంకతోపాటు నాగాయలంక మండలంలోని ఎదుమొండి, నాచుగుంట, ఈలచెట్ల దిబ్బ, సొర్లగొంది, భావదేవర పల్లి, నాలి, గుల్లల మోద, గణపేశ్వరం, ఎటిమోగ గ్రామాల్లో, కోడూరు మండలంలోని లింగారెడ్డిపాలెంలో రెండు, ఇసుకవాని మాలపల్లె, సాలెం పాలెం, విశ్వనాథపల్లి, ఉల్లిపాలెం, కోడూరు(ప్రధాన), వడ్డెరకాలనీ, రామకృష్ణాపురం, ఇరాలి, హంసలదీవి గ్రామాల్లో సీజనల్ విద్యార్థి వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నట్లుగా ఎమ్మీవో తెలిపారు. ఒక్కో వసతి గృహంలో 50మంది విద్యార్థులు (1 నుంచి 7వ తరగతులు) చదివేవారికి ప్రవేశం కల్పిస్తామని చెప్పారు. వసతిగృహంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం బిస్కట్లు, రాత్రికి భోజనంతోపాటు విద్యను అందించడానికి ఒక ట్యూటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.



మాట్లాడుతున్న ఎమ్మీవో ఎన్.శివశంకరరావు

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

**మధ్యాహ్నం**

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

## ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 కిర్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

## ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ.6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్‌డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్‌డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్‌డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యానీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్టు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

## ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

**ఉదయం:** 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

**ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

**ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

**ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

**ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

**ఉదయం:** 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

# డిజిటల్ విధానంలో కోర్టు పరిపాలన అంశాలు

## ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామసుబ్రమణియన్ వెల్లడి

**తిరువూరు, న్యూస్‌టుడే:** దేశంలోనే రెండోదిగా డిజిటల్ విధానంలో ప్రారంభించిన కోర్టు భవనంగా తిరువూరు కోర్టు హాలు నిలవటం ద్వారా రాష్ట్రంలో అమలు చేస్తున్న డిజిటల్ విధానంలో కోర్టు పరిపాలన అంశాలు చేరినట్లు అయిందని ఉమ్మడి హైకోర్టు, కృష్ణా జిల్లా పోర్టుపోలియో న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్ తెలిపారు. స్థానిక ఏజేఎఫ్‌సీఎం కోర్టు హాలును గురువారం ఆయన హైదరాబాద్ హైకోర్టు నుంచి చరవాణి సంక్షిప్త సందేశం పంపించటం ద్వారా ప్రారంభోత్సవం చేశారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభోత్సవాన్ని వీక్షించారు. మచిలీపట్నం నుంచి వీక్షించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన ఈ కోర్టు హాలు రాష్ట్రంలోనే మొదటిదని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఇలాంటివి చేపట్టడం వల్ల ముఖ్యుల భద్రతాపరమైన కారణాలు, వ్యయప్రయాసలు, సమయం వృథాను అధిగమించటానికి అవకాశం ఉందని తెలిపారు. ఇది చిరస్థాయిగా నిలిచిపోనుందని, బార్ అసోసియేషన్, రెవెన్యూ, పోలీసు, బీఎస్ఎన్ఎల్, శ్రీవాహినీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల బృందం అందించిన సహకారంతో జయప్రదమైందని పేర్కొన్నారు.



ప్రారంభోత్సవంలో జిల్లా అదనపు న్యాయమూర్తులు వెంకటేశ్వరప్రసాద్, వేణుగోపాలరావు, పక్కన న్యాయమూర్తులు రాజు, అమరరంగేశ్వరరావు

అనంతరం జిల్లా అదనపు న్యాయమూర్తులు వెంకటేశ్వరప్రసాద్, టి.వేణుగోపాలరావు, తిరువూరు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి పి.రాజు, అవనిగడ్డ న్యాయమూర్తి అమరరంగేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజవరపు శ్రీనివాసరావులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఏపీపీ రాధిక, ఏజీపీ కె.అబ్రహం, సూపరింటెండెంట్లు శాంతివాణి, సీహెచ్ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు అత్తునూరు ప్రభాకరరెడ్డి, సంకురాత్రి జనార్దనరావు, మోదుగుమూడి శ్రీనివాసరావు, నాళ్లా సత్యనారాయణ, రేగళ్ల మోహనరెడ్డి, దారా మాధవరావు, రామసీత, మేకల నాగేంద్రప్రసాద్, నాగుబండి రామకృష్ణ, బి.లక్ష్మణగణేశ్ సింగ్, చింతల వెంకటరెడ్డి, ఐ.మురహరిరావు, మర్సకట్ల కుమార్, అత్తులూరు శ్రీనివాసరావు, ఎస్సైలు పి.లోవరాజు, ఎం.మోహనరావు, శ్రీవాహినీ కళాశాల ఛైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ నాగేంద్రబాబు, న్యాయస్థానం, పోలీస్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు హాలు ప్రారంభోత్సవానికి స్థానిక శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపక, విద్యార్థుల బృందం సాంకేతిక పరిజ్ఞానం అందించింది.

# ఉత్సాహంగా టెక్నో ఫెస్ట్



విద్యార్థులు చేసిన నమూనాలు తిలకిస్తున్న అధికారులు

**ఎనికేపాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే :** ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గురువారం నిర్వహించిన 2018 టెక్నో కల్చరల్ యూత్ ఫెస్టివల్ ఎక్స్‌ప్లోరర్స్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.ఏకాంబరం, నోవోటెల్ సీఈవో కె.చక్రధర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ కోర్సుల విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాలు ఆకర్షణగా నిలిచాయి. బ్రిడ్జ్ మేకింగ్, ఆటో కేడ్, మోడల్ ఎక్స్‌పో, స్టార్టప్ ఐడియాలు, ఇన్‌వెంటర్ ఎక్స్‌ఫ్లో, కోడ్ హంట్, రోబోటిక్స్, గ్రాఫిక్ డిజైన్, కోడ్ టెస్ట్ ప్రదర్శనలు, ఆటల పోటీలు నిర్వహించారు. ప్రాంగణంలో టాటూ డిజైనింగ్, తినుబండారాల స్టాల్స్, చిలకజోస్యం వంటివి ఆకట్టుకున్నాయి. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తరలివచ్చారు. బెంగళూరుకు చెందిన సువేధ ఎడ్యుకేషనల్ ఎండీ పి.హేమంత్, ఎ.పి.ఐ.టి.ఎ ప్రెసిడెంట్ శివ మకుతం, తెలంగాణ ట్రాన్స్‌కో వరంగల్ చీఫ్ ఇంజనీర్ బి.రామయ్య, ఏపీ జెన్కో ఎడిషనల్ డివిజనల్ ఇంజినీర్ శ్యాముల్ జాన్‌సన్, మేనేజ్‌మేంట్ కన్సల్టెంట్ డా.దాస్, కళాశాల సెక్రటరీ బి.ఎస్.కృష్ణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 7న 'పరుగు' కార్యక్రమ విజయవంతానికి ఏర్పాట్లు

**విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే:** ఈనెల ఏడో తేదీన విజయవాడలో నిర్వహించే 5, 10, 21 కిలోమీటర్ల పరుగును విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ 7న ఉదయం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి ప్రారంభమయ్యే ఈ పరుగులో సీఎం చంద్రబాబునాయుడు పాల్గొననున్నట్లు చెప్పారు. ఔత్సాహికులైన క్రీడాకారులు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. స్టేడియం వద్ద ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డీసీపీలు టీకే రాణా, జి.భూపాల్, టీవీ నాగరాజు, ఏసీపీలు సత్యానందం, కె.శ్రీనివాసరావు, ఎం.రమేష్, డి.శ్రావణకుమార్, టి.మురళీకృష్ణ, జి.రామకృష్ణ, విజయవాడ ఆర్డీవో ఎస్.హరీష్ తదితరులున్నారు.

# నగరంలో నేటి జన్మభూమి

**విజయవాడ నగరపాలక సంస్థ:** జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలోని పలు డివిజన్లలో శుక్రవారం జరుగుతాయి. నిర్దేశిత గ్రామ సభలను సంబంధిత నోడల్ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ల అధ్యక్షతన నిర్వహిస్తారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 30వ డివిజన్ పరిధిలోని ఏకేఎల్‌రావు పార్కురోడ్డు వెంట ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుంది. ఇక అదే నియోజకవర్గం పరిధిలోని 31వ డివిజన్లోని కర్మెల్ చర్చి రోడ్డు కోళ్లఫారం సెంటరులో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు జరుగుతుంది.

☛ మధ్య నియోజకవర్గ పరిధిలోని 56వ డివిజన్ వాంబేకాలనీ సి బ్లాక్ అపార్టుమెంట్ కింద ఉదయం 9 నుంచి 11 గంటల వరకు జన్మభూమి గ్రామసభ జరుగుతుంది. 58వ డివిజన్ రాజీవ్‌నగర్‌లోని కమ్యూనిటీహాలు వద్ద ఉదయం 11.15 గంటల నుంచి మధ్యాహ్నం 1.15 గంటల వరకు గ్రామసభ జరుగుతంది. ఇక 19వ డివిజన్ పరిధిలోని కర్నాటి రామ్మోహనరావు మున్సిపల్ పాఠశాల ప్రాంగణంలో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు గ్రామ సభ ఉంటుంది.

☛ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 12వ డివిజన్లోని దర్శిపేట రాజరాజేశ్వరీ కల్యాణ మండపంనందు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు జన్మభూమి గ్రామసభ జరుగుతుంది. 23వ డివిజన్ కృష్ణలంకలోని ఏపిఎస్ఆర్ఎంసి పాఠశాల ప్రాంగణంలో ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రామసభ జరగనుంది. ఆయా జన్మభూమి గ్రామసభలను మూడు సర్కిళ్ల పరిధిలోని నోడల్ అధికారులు పర్యవేక్షించనున్నారు. గ్రామ సభల సందర్భంగా స్థానిక ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులు స్వీకరించడంతో పాటు పలు ప్రభుత్వ పథకాలను అందించనున్నారు.

## సీఎం నైతిక బాధ్యత వహించాలి :వెలంపల్లి

**లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే:** కనకదుర్గమ్మ ఆలయంలో ఆగమశాస్త్ర ధర్మాలకు విరుద్ధంగా తాంత్రిక పూజలు జరిగాయని, దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నైతిక బాధ్యత వహించాలని, లేదంటే అమ్మవారి ఆగ్రహానికి ప్రభుత్వం కూలిపోతుందని వైకాపా నగర పార్టీ అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాస్, నగర కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఎంజీ రోడ్డులోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం వెలంపల్లి మీడియాతో మాట్లాడుతూ లోకేష్ తనకు విప్ పదవి ఇచ్చారనే ఉద్దేశంతో ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న తాంత్రిక పూజలు జరిపించారనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. అమ్మవారి పాదాల చెంతన నివాసం ఉండే వెంకన్న పూనుకోవడంతోనే ఈ వ్యవహారం నడిచిందని ఆరోపించారు. దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లాది విష్ణు మాట్లాడుతూ కడప జన్మభూమి సభలో ఎంపీ అవినాష్‌రెడ్డి చేతిలోని మైక్‌ను రౌడీషీటర్ విజయ్‌కుమార్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి లాక్కోవడం దారుణమైన విషయమని పేర్కొన్నారు. పులివెందులకు నీరు ఇచ్చామని చెబుతున్న ముఖ్యమంత్రి తాను ప్రాతినిధ్యం వహించే కుప్పంకు గతంలో తొమ్మిదేళ్లు అధికారంలో ఉండి కూడా నీరు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని కోరారు.



మంత్రి గంటా చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న ఉపాధ్యాయని వెంకటసుధ

## ప్రత్యేక ఉపాధ్యాయనికి సావిత్రీబాయిపూలే పురస్కారం

**పెదన గ్రామీణం, న్యూస్‌టుడే:** విజయవాడ నగరంలోని భవిత కేంద్రంలో సహిత విద్య ప్రత్యేక ఉపాధ్యాయనిగా పనిచేస్తున్న కావేటి వెంకటసుధకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయని పురస్కారం లభించింది. విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని స్నాతకోత్సవం మందిరంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆమె పురస్కారం అందుకున్నారు. ఆమెను ఈ అవార్డుకు సర్వశిక్షా అభియాన్ ఎంపిక చేసింది. పురస్కారం పొందిన ఉపాధ్యాయని వెంకటసుధను ఐఈఆర్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.శ్రీనివాస్, ఐఈడీఎస్ఎస్ సాధన సమితి కన్వీనర్ ఎం.వీరయ్యనాయక్. జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఇక్బాల్ అభినందించారు. ఆమె 2003 నుంచి ఐఈఆర్టీగా దివ్యాంగ పిల్లలకు సేవలు అందిస్తున్నారు.

## గుర్తుతెలియని మృతదేహం

**ఆటోనగర్, న్యూస్‌టుడే:** ఆటోనగర్ వంద అడుగుల రోడ్డులో పంటకాల్వ సెంటర్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 55 ఏళ్లు కలిగిన వ్యక్తి పంటకాల్వ రోడ్డు సెంటర్ సమీపంలో చనిపోయి ఉన్నాడు. వివరాలు తెలిసిన వారు పటమట పోలీస్‌స్టేషన్ వారికి కాని, కంట్రోల్ రూమ్‌కు కాని తెలియజేయాలని పోలీసులు కోరారు.

## కారుణ్య నియామకాలు

### 57 మందికి ఉత్తుర్వులు అందజేసిన కలెక్టర్

**కలెక్టరేట్, న్యూస్‌టుడే:** జిల్లాలో ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున కారుణ్య నియామకాలు చేపట్టారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీకాంతం 57 మందికి కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. వీరిలో 45 మంది జూనియర్ అసిస్టెంట్లు, 9 మంది ఆఫీస్ సబార్డినేట్‌లుగా, ఇద్దరు తోటి పోస్టులకు, ఒకరు షరాఫ్ పోస్టుకు నియమితులయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన వారికి జిల్లా శిక్షణ కేంద్రంలో వారం రోజుల పాటు శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇటీవలే 47 ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేశామని, త్వరలో ఇతర విభాగాలకు చెందిన ఖాళీలను కూడా నూరు శాతం భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జేసీ విజయకృష్ణన్, డీఆర్వో బీఆర్ అంబేడ్కర్, ఆర్డీవో ఉదయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో యువకుడు

## పోలీసులు కొట్టారని ఆరోపణ

**గుణదల,న్యూస్‌టుడే:** బధిర యువతిని మోసగించిన కేసులో నిందితుడిని విచారించే క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సేకరించిన సమాచారం మేరకు.. క్రీస్తురాజుపురానికి చెందిన చెన్నకేశవులు ఆటో డ్రైవర్. ఈ యువకుడు అదే ప్రాంతానికి చెందిన యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసినట్లు మాచవరం పోలీసులకు ఫిర్యాదు అందింది. వారు ఈ విషయమై కేసు నమోదు చేశారు. ఇతడు గురువారం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న సందర్భంలో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. పోలీసులు తమ బిడ్డను పిలిపించి విచారణ పేరుతో కొట్టినట్లు, అస్వస్థతకు గురికాగా ఆసుపత్రిలో చేర్చినట్లు అతడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమ బిడ్డను చితగొట్టి చంపినంత పని చేశారని ఆందోళనకు దిగారు. రెండు రోజులుగా రక్తసంబంధీకులను సైతం స్టేషనుకు పిలిపించి కొడుతున్నారని వారు చెప్పారు. పోలీసుల అనుమతి లేనిదే ఎవరిని ఆసుపత్రిలోకి అనుమతించబోమని ఆసుపత్రి సిబ్బంది తెలపడంతో కొంత గందరగోళం చోటుచేసుకుంది. ఏసీపీ సత్యానందం పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. మాచవరం సీఐ ఉమామహేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ.. తాము చెన్నకేశవులుని పోలీస్‌స్టేషన్‌కు తీసుకురాలేదన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని ఇక్కడకి చేరుకున్నామని చెప్పారు. కేసు నమోదైందని, విచారణలో అన్ని విషయాలు తెలుస్తాయన్నారు.



చెన్నకేశవులు

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**గాంధీనగర్:** మారుతున్న కాలానికి అనుగుణంగా ఫొటోగ్రాఫర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం గాంధీనగర్‌లోని ఆకృతి ప్రిన్‌టెక్స్ ఇండియా సంస్థలో ఏర్పాటు చేసిన కానన్ డ్రీమ్‌లాబో-500ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు, తెదేపా నాయకుడు దేవినేని అవినాష్, సంస్థ నిర్వాహకులు పి.సాంబశివరావు, పి.మధుసూదనరెడ్డి, పునీత్ పాల్గొన్నారు.

## గుడివాడ మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనరు సస్పెన్షన్

**గుడివాడ:** గుడివాడ పురపాలక సంఘం తాత్కాలిక కమిషనరు ఎం.గోపాలరావును సస్పెండ్ చేస్తూ రాష్ట్రపురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి కరికాలవలవన్ జీవో నంబరు 15 జారీ చేశారు. గోపాలరావు పెడనలో కమిషనరుగా విధులు నిర్వహిస్తున్న సమయంలో అనధికార లేఅవుట్ల విషయమై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు తనిఖీలు నిర్వహించి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. అనధికార లేఅవుట్ల విషయంలో అభివృద్ధి రుసుం వసూలు చేయలేదని, 10శాతం ఖాళీ జాగా ఉంచేలా చర్యలు తీసుకోకుండా స్థిరాస్తి వ్యాపారులతో కుమ్మక్కయ్యారని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు ధ్రువీకరించారు. దీంతో గోపాలరావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.




One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithams & square root based calculations for excellent score.

ప్రతిభ

# What is 'Compressibility factor'?

## States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

### 2 Marks Questions

**Q:** Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

**A:** $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

**Q:** Calculate Kinetic energy of 5 moles of $N_2$ at 27°C.

**A:** $K.E. = \frac{3}{2} nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

**Q:** Which of the gases diffuses faster among $N_2$, $O_2$ and $CH_4$? Why?

**A:** At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. $CH_4$ diffuses faster as it has least molecular mass (16 g/ mole).

**Q:** Calculate RMS speed, most probable speed of $CO_2$ gas at 27°C.

**A:** $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

**Q:** State Dalton's law of partial pressures.

**A:** At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases ($P_1$, $P_2$)

$P_{total} = P_1 + P_2$

**Q:** What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

**A:** 298.15 K temperature & 1 bar Pressure.

**Q:** Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

**A:** $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

**Q:** What is critical temperature? Give its value for $CO_2$.

**A:** The temperature above which any gas can not be liquified by applying any pressure.

$T_C$ of $CO_2$ = 30.98°C

**Q:** What is Surface tension? Give its units in SI System.

**A:** The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : $Nm^{-1}$

**Q:** What is coefficient of viscosity? Give its units in SI system.

**A:** The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS $m^{-2}$

$F = n.A.\ \frac{du}{dz}$

**Q:** What is "Compressibility factor"?

**A:** The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

$Z = 1.$ $\qquad Z = \frac{PV}{nTR}$

**Q:** What is "Boyle's temperature"?

**A:** The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

**Q:** Give Vander Waals equation of state.

**A:** $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume, T = absolute temp., R = Universal gas constant

**Q:** What is "disproportionation reaction"? Give 1 example.

**A:** The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

**Q:** State the "Law of multiple proportions".

**A:** When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & $CO_2$

**Q:** Give 2 redox reactions related to environment.

**A:** ★ Use of liquid $H_2$ as fuel

★ Development of OZONE hole by CFCs.

**Q:** What do you mean by "Significant figures"?

**A:** Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

**Q:** Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

**A:** (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

**Q:** The empirical formula (E.F.) of a compound is $CH_2O$. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

**A:** E.F. = $CH_2O$

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

**Q:** Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

**A:** a) $\underline{Cr}_2O_7^{-2}$

$2x + 7\ (-2) = -2$

$\therefore x = 6$

b) $Ca\underline{O_2}$

$+2 + 2x = 0$

$\therefore x = -1$

(c) $\underline{O}F_2$

$x + 2\ (-1) = 0$

$x = +2$

d) $K_2\underline{Mn}O_4$

$2\ (+1) + x$

$+ 4\ (-2) = 0$

$\therefore\ x = +6$

**Q:** Calculate normality of $H_2SO_4$ solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

**A:** $V_1N_1 = V_2\ N_2$

$N_1 = \frac{V_2\ N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

= 0.5 N





**Q:** Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of $H_2SO_4$?

**A:** 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

**Q:** What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

**A:** a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

**Q:** What are "intensive" and "extensive" properties?

**A:** **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

**Extensive property:** The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

**Q:** The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of $\Delta$ G°?

**A:** $\Delta$ G° = –2.303 RTlog $K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

**Q:** State 3rd law of thermodynamics.

**A:** The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

**Q:** Define "Enthalpy".

**A:** The total heat content of a system at constant pressure & temperature.

**Q:** Define "Entropy", "Standard molar entropy".

**A:** **Entropy:** The degree of disorderness of molecules of the system.

**Standard molar entropy:** The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

**Q:** What is "Gibbs energy"?

**A:** The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

**Q:** Enthalpies of formation of CO, $CO_2$, $N_2O$ and $N_2O_4$ are –110, –393, 81 and 9.7 K.J $mol^{-1}$ respectively. Find the value of $\Delta_rH$ for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

**A:** $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

**Q:** What is "homogeneous equilibrium"?

**A:** The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\ (g) + 3\ H_2\ (g) \rightleftharpoons 2\ NH_3\ (g)$



Writer:
ANS Sankara Rao
Subject Expert

**Q:** What is "heterogeneous equilibrium"?

**A:** The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\ (s) \rightleftharpoons CaO\ (s) + CO_2\ (g)$

**Q:** What is meant by "dynamic equilibrium"?

**A:** The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

**Q:** Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

**A:** $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H+]

$pH = -\log [5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

$= -[0.6990 - 2] = 1.3010$

**Q:** Calculate pH of $10^{-8}$ M NaOH.

**A:** $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\ (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

$pOH = -\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

$\therefore$ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

**Q:** Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

**A:** $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

$pOH = -\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

pH = 14 – pOH = 14 – 1 = 13

**Q:** Define pH.

**A:** Negative logarithm of $H^+$ ion concentration

pH = –log [H+]

**Q:** What is "Solubility Product"?

**A:** The product of concentration of Cations & Anions present in saturated salt solution.

**Units:** $(moles/lit)^n$

**Q:** 50 ml of $NH_4OH$ & 25 ml of 2M $NH_4Cl$ were mixed to make a buffer. What is its pH if its $Pk_b$ is 4.8

**A:** $pOH = pk_b + \log \frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log \frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

$\therefore$ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

**Q:** All the bronsted bases are Lewis bases. Explain.

**A:** Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where $NH_3$ can accept a proton ($H^+$) and donates lone pair of electrons to $H^+$ ion. So $NH_3$ is Bronsted base as well as Lewis base.

**Q:** Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, $Na_2CO_3$, $CuSO_4$, $CH_3COONa$.

**A:** **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

**Basic:** $CH_3COONa$ & $Na_2CO_3$

**Q:** What are 'London Forces'?

**A:** Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net

# అవనిగడ్డ

## ఎస్వీఎల్ విద్యార్థుల రక్తదానం

**అవనిగడ్డ, న్యూస్‌టుడే:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలనే లక్ష్యంతో ఎస్వీఎల్ క్రాంతి డిగ్రీ కళాశాల కరస్పాండెంటు దుట్టా ఉమామహేశ్వరరావు స్పందించి, విజయవాడలోని హార్టుకేర్ సెంటర్‌లో గుండె శస్త్ర చికిత్స చేయాల్సిన సమయంలో బాధితునికి రక్తం అందించి సహాయం చేశారు. మచిలీపట్నంకు చెందిన బి.రవికుమార్ శస్త్రచికిత్సకు రక్తం అవసరమని తెలుసుకుని కళాశాలలో డిగ్రీ చదువుతున్న ఎం.మనోజ్, బి.నవీన్, డి.రామంజనేయులు, ఎల్.రవివర్మను విజయవాడలోని ఆసుపత్రికి పంపించారు. సకాలంలో వారు రక్తదానం చేసి రవికుమార్‌కు ప్రాణదానం చేశారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ అభినందించారు.

## ఆరోగ్యవంతుడై ఇంటికి చేరిన ప్రవీణ్

**అవనిగడ్డ, న్యూస్‌టుడే:** జడ్పీ ఉన్నత పాఠశాలలో గత నెల 29న ఖో ఖో ఆడుతూ గాయపడిన దామెర్ల రామ్ నవ్య ప్రవీణ్ (13) అధికారుల చొరవతో శస్త్ర చిక్తిత్స విజయవంతగా జరిగి, సంపూర్ణ ఆరోగ్యంతో గురువారం ఇంటికి చేరాడు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో రూ.3 లక్షలతో శస్త్ర చికిత్స చేయాల్సిన పరిస్థితి తెలుసుకుని దిల్లీలోని ఏపీ భవన్ కమిషనర్ డాక్టర్ అర్జా శ్రీకాంత్ చొరవతో ముఖ్యమంత్రి పేషీ, కలెక్టర్ స్పందించి, రూ.3 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇస్తామని హామీ ఇవ్వడంతో 24 గంటల్లోగా శస్త్రచికిత్స చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొంది, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రవీణ్ ఇంటికి చేరాడు. గురువారం ప్రధానోపాధ్యాయుడు బి.శివనాగేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**అవనిగడ్డ, న్యూస్‌టుడే:** తిప్పపాలెం పాఠశాలలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విద్యార్థులు ఇళ్లకు వెళ్లి బాధితులను శిబిరానికి తీసుకువచ్చారు. వృద్ధులకు చేయూతనందించారు. ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ బోగాది హర్ష వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.నాగమునీశ్వరరావు, ఎన్ఎస్ఎస్.ప్రోగ్రామ్ అధికారి కె.నాగరాజు, అధ్యాపకులు ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


15 రోజులుగా తాగు నీరు వృథా


కొత్త పైపులైను ఏర్పాటుకు మరమ్మతులు

## తాగునీటి సరఫరాలో అంతరాయంతో అవస్థలు

**అవనిగడ్డ, న్యూస్‌టుడే:** పంచాయతీ పరిధిలోని 4, 5, 6, 7 వార్డులకు గురువారం తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమస్య తెలియక తిరిగి తాగునీటిని ఎప్పుడు పునరుద్ధరిస్తారోనని ఆందోళన చెందుతున్నారు. దీంతో పలువురు ఆర్వో ప్లాంట్ల వద్దకు వెళ్లి డబ్బా నీళ్లు కొనుగోలు చేశారు. ఇదిలా ఉండగా స్టేట్ బ్యాంక్ సమీపంలో 15 రోజుల క్రితం పైపులైను మరమ్మతులకోసం తవ్విన గొయ్యి పూడ్చకపోవడంతో అక్కడ తాగునీటిని విడుదల చేయగానే గొయ్యి నిండిపోయి తాగునీరు కాలువలోకి పారుతోంది. మరుసటి రోజు గుంటలోని నీరు తిరిగి పైపులలోకి ప్రవేశించి తాగునీరు కలుషితమవుతోందని పలువురు తాగడానికి భయపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి రత్నారావు వద్ద దీనిపై ప్రస్తావించగా పెద్ద ట్యాంకు మరమ్మతుల కారణంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో చిన్న ట్యాంక్ ద్వారా నీటి సరఫరా చేయడానికి పైపులైనుకు కొత్తగా కనెక్షన్లు ఇస్తున్నందున గురువారం నీటిని సరఫరా చేయలేదని చెప్పారు. శుక్రవారం సరఫరా పునరుద్ధరిస్తామన్నారు. బ్యాంకు సమీపంలోని పైపులైన మరమ్మతులు కూడా రెండురోజుల్లో పూర్తిచేయిస్తామన్నారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

**పర్రచివర (నాగాయలంక),న్యూస్‌టుడే:** మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో ప్రసాద్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టీలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. మరుగుదొడ్లకు తలుపులు ఏర్పాటు చేయాలని సూచించారు.


మానవహారంగా ఏర్పడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు


చెంబుతో ప్రదర్శనలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అధికారులు

మరుగుదొడ్డి నిర్మించుకుందాం..

# ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం

**అవనిగడ్డ, న్యూస్‌టుడే:** ఆత్మగౌరవ దీక్షలో భాగంగా గురువారం మధ్యాహ్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. అంతకు ముందు కళాశాలలో మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగించుకుంటామని, సమీప గృహాల వారికి అవగాహన కల్పిస్తామని సంతకాలు సేకరించారు. ప్రిన్సిపల్ సనకా నాగామునీశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మారాణి, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

❖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో మరుగుదొడ్ల వినియోగం, ప్రయోజనాలను వివరిస్తూ అవగాహన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వంతెన కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.

**మోపిదేవి, పెదకళ్లేపల్లి, ఉత్తరచిరువోల్లంక(మోపిదేవి), న్యూస్‌టుడే:** వ్యక్తిగత మరుగుదొడ్లు వాడటం వల్ల కలిగే లాభాలపై గురువారం పాఠశాల విద్యార్థులు, మహిళలు, యువతకు వేర్వేరుగా వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, గాలిపటాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. పెదకళ్లేపల్లిలో సర్పంచి అరజా వెంకటసుబ్బారావు, ఉత్తరచిరువోల్లంకలో వీఆర్వో నాగమల్లేశ్వరి, సర్పంచి బొంతు లెనిన్, పీహెచ్‌సీ వైద్యాధికారి విజయ్‌బాబు, ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

### చెంబుతో విద్యార్థుల ప్రదర్శన

**పాతయడ్లంక(అవనిగడ్డగ్రామీణం),న్యూస్‌టుడే:** పాఠశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల బృందం అలంకరించిన చెంబులను పట్టుకుని డప్పు కళాకారుల విన్యాసాలతో గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. 'చెంబు చచ్చింది...ఆత్మగౌరవం బతికింది' అంటూ నినాదాలు చేశారు. అనంతరం బాలకోటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో మానవహారంగా ఏర్పడ్డారు. ఎంపీడీవో సునీతాశర్మ, మండల ప్రత్యేకాధికారి మోహనరావు, ఎమ్మీవో ఎన్.శివశంకరావు, ఈవో శేషగిరిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇష్టకామేశ్వరి, వెలుగు ఏపీఎం చంద్రశేఖర్, ఎంపీపీ బండే కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కొల్లూరి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు వ్యాసరచన పోటీ

పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురుకులం ప్రధానాచార్యుడు బండే వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. అంగన్‌వాడీ, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని బహిరంగ మల విసర్జన వలన కలిగే అనర్థాలను వివరించారు.

### బహిరంగ మలవిసర్జన మానుకోవాలి

**లంకపల్లి(ఘంటసాల),న్యూస్‌టుడే:** బహిరంగ మల విసర్జనను మానుకోవాలని అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేకాధికారి రామకృష్ణ ప్రసాద్ తెలిపారు. గురువారం లంకపల్లి పంచాయతీ వద్ద గ్రామసభ నిర్వహించారు. ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కోరుతూ లంకపల్లి పురవీధుల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు అవగాహన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జన్మభూమి కార్యక్రమంలో మొవ్వ ఏఎంసీ ఛైర్మన్ తుమ్మల చౌదరిబాబు మాట్లాడూ లంకపల్లి-పూషడం రహదారి అభివృద్ధికి మార్కెటింగు శాఖ నిధులు ₹5లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, సర్పంచి మాడెం నాగరాజు, ఎంపీడీవో వీటీ రామకుమార్, తెదేపా గ్రామ అధ్యక్షుడు కొమ్మారెడ్డి లీలాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ప్లకార్డులతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది

### మరుగుదొడ్ల వినియోగంతో ఆరోగ్యకర జీవనం

**వక్కలగడ్డ(చల్లపల్లి), న్యూస్‌టుడే:** సమాజంలో ప్రతిఒక్కరూ పరిశుభ్ర జీవనవిధానం, అలవాట్లు అలవర్చుకోవాలని పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు పేర్కొన్నారు. వక్కలగడ్డ ఎట్టివాని గూడెంలో ఆత్మగౌరవదీక్షల్లో భాగంగా మహిళలకు మరుగుదొడ్ల వినియోగంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలైన బూసి వెంకటేశ్వరమ్మ, సమత, కర్రా అరుణలకు బహుమతులు అందించారు.

### ఆరోగ్యం ఉన్నచోటే ఆనందం

**చల్లపల్లి, న్యూస్‌టుడే:** ఆరోగ్యం ఉన్నచోటే ఆనందం ఉంటుందని, అందుకు ప్రతిఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సర్పంచి కట్టా పద్మావతి తెలిపారు. పంచాయతీ కార్యాలయంవద్ద పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల వినియోగించాల్సిన ఆవశ్యకత, మొక్కలు నాటడం, సంరక్షణపై ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొక్కల సంరక్షణ, మరుగుదొడ్ల వినియోగంపై ప్లకార్డులు చేతబట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచి కట్టా పద్మావతి, ఈవో బొల్లినేని ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.


లంకపల్లిలో ప్రదర్శనలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు


పెదకళ్లేపల్లిలో మానవహారంగా ఏర్పడిన ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

## విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు

**చల్లపల్లి, న్యూస్‌టుడే:** విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు, సేవాభావం అలవర్చుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి తెలిపారు. చల్లపల్లి శ్రీవివేకానంద డిగ్రీ కళాశాల, జాతీయసేవాపథకం యూనిట్ ఆధ్వర్యంలో పాగోలు, మేకావారిపాలెం గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మహాబోధి వద్ద నుంచి పాగోలు అడ్డరోడ్డు వరకు రహదారికి రెండు వైపులా ఉన్న ముళ్లపొదలను తొలగించారు.

# అవనిగడ్డ





గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న మహిళలు



పత్రచివరలో ఉపాధి పథకం వివరాలను వెల్లడిస్తున్న ఏపీవో తాతా ముత్యాలు



పాతయడ్లంకలో రంగవల్లులు తీర్చిదిద్దుతున్న మహిళలు

# నిరసనల వెల్లువ

**విశ్వనాథపల్లి(కోడూరు), న్యూస్‌టుడే:** 'జన్మభూమి-మాఊరు'లో భాగంగా విశ్వనాథపల్లిలో గురువారం నిర్వహించిన గ్రామసభలో వివిధ అంశాలపై గ్రామస్థులు అధికారులను నిలదీశారు. సర్పంచి తోట నాగేశ్వరమ్మ అధ్యక్షతన సభ ప్రారంభం కాగానే రుణమాఫీ డబ్బులు బ్యాంకు ఖాతాలో పడలేదని, ఉపాధి పనుల డబ్బులు రాలేదని, వివిధ కార్పొరేషన్ల రుణాల మంజూరులో అధికార పార్టీవారు పక్షపాతం చూపిస్తూ మిగిలిన వారికి రుణాలను ఇవ్వడంలేదంటూ నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో మంచినీటి చెరువులో నీరు అందడంలేదని.. నిర్వహణ సరిగాలేకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామంటూ గ్రామస్థులు ముక్తకంఠంతో అధికారుల వద్ద తమ సమస్యలను విన్నవించుకుని ఆందోళన చేశారు. కోడూరు ఎస్‌ఐ ప్రియకుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారు. మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో జె.సత్యనారాయణ, ఎంపీపీ మాచర్ల భీమయ్య, జడ్పీటీసీ సభ్యుడు బండే శ్రీనివాసరావు, తహసీల్దార్ కేప నారాయణరెడ్డి, ఎంపీడీవో బి.వెంకటేశ్వరరెడ్డి, ఎంఈవో రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి కూలీ చెల్లించాలి

**నాగాయలంక,న్యూస్‌టుడే:** ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలని కూలీలు జన్మభూమి గ్రామసభలో అధికారులకు విజ్ఞప్తిచేశారు. గురువారం పత్రచివర, పెదపాలెం గ్రామాల్లో జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. పత్రచివరలో గ్రామసభకు సర్పంచి భోగాది రమాదేవి అధ్యక్షత వహించారు. ఉపాధి పథకం ఏపీవో తాతాముత్యాలు ఉపాధిహామీ పథకం పనితీరును వివరిస్తుండగా గ్రామానికి చెందిన కూలీలు పలువురు పనులు చేసి నెలలు గడిచినా తమ బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ కాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఏపీవో ముత్యాలు స్పందిస్తూ గ్రామంలో రూ.8లక్షలు బకాయిలు చెల్లించాల్సి ఉందని, నిధులు మంజూరుకాగానే జమ చేస్తామని చెప్పారు. పీఏసీఎస్ అధ్యక్షుడు భోగాది నరసింహారావు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పనిదినాలు పెంచాలని సూచించారు. సర్పంచి రమాదేవి మాట్లాడుతూ పత్రచివర శివారు గ్రామాల్లోని కుటుంబాలకు చెందిన వారు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకుని వినియోగించాలని సూచించారు. అనంతరం మండలస్థాయి అధికారులు తమ శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఎంపీడీవో ఏఎల్ఆర్కే ప్రసాద్, మండల ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్, ఎంపీపీ సజ్జాగోపాలకృష్ణ, వైస్ ఎంపీపీ మోకా బుచ్చిబాబు, తహసీల్దార్ ఎల్ నరసింహారావు, ఎంపీటీసీ సభ్యుడు కట్టా సీతామహాలక్ష్మి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

☛ పెదపాలెంలో సర్పంచి నంద్యాల సౌమ్య అధ్యక్షత వహించగా మండలస్థాయి అధికారులు పాల్గొని తమ శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్షించారు.

### మగువలకు రంగవల్లుల పోటీ

**పాతయడ్లంక(అవనిగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే:** పాతయడ్లంకలో ప్రధాన రహదారిపై స్వయం సహాయ సంఘాల సభ్యులకు, పాఠశాల, కళాశాలల విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. 12 మంది ఈ పోటీల్లో పాల్గొని ముగ్గులు వేశారు. ఎంపిడీవో సునీతా శర్మ, వెలుగు ఏపీవో చంద్రశేఖర్, సీడీపీవో గుణ పద్మావతి పర్యవేక్షించారు. విజేతలకు మండల ప్రత్యేకాధికారి తాళ్లూరి మోహనరావు బహుమతులు అందజేశారు.

### సంక్షేమ పథకాలను అందరూ వినియోగించుకోవాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరూ వినియోగించుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు కొల్లూరి వెంకటేశ్వరరావు చెప్పారు. పాతయడ్లంక పంచాయతీ కార్యాలయంలో సర్పంచి సైకం బాబూరావు అధ్యక్షతన గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఎంపీపీ బండే కనకదుర్గ మాట్లాడుతూ గ్రామాల్లోసీసీ రహదారులు, ఎన్టీఆర్ ఇళ్లు, చంద్రన్న బీమాసౌకర్యం, ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తదితర కార్యక్రమాలను తెదేపా ప్రభుత్వం అందిస్తున్నట్లుగా చెప్పారు. చల్లపల్లికి చెందిన డప్పుల కళాకారులు గేయాలు ఆలపిస్తూ విన్యాసాలు చేశారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు.

### నేడు రామచంద్రపురంలో..

**రామచంద్రపురం (అవనిగడ్డగ్రామీణం):** రామచంద్రపురం పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 'జన్మభూమి - మా ఊరు' గ్రామసభ ఏర్పాటు చేశామని సర్పంచి జిన్నాబత్తుని అన్నమ్మ గురువారం తెలిపారు. గ్రామస్థులు వివిధ పథకాలకు సంబంధించి లబ్ధిపొందేందుకు దరఖాస్తులు అందజేయాలని ఆమె సూచించారు.

### ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలి : మండలి

**పాపవినాశనం(ఘంటసాల)న్యూస్‌టుడే:** ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం పాపవినాశనంలో జన్మభూమి మావూరు గ్రామసభలో ఆయన మాట్లాడుతూ నివేశన స్థలాల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. జన్మభూమి స్ఫూర్తితో తమ గ్రామంలో ప్రయాణీకుల విశ్రాంతి గృహం నిర్మించడంతోపాటు ఇతర సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న వ్యాయామ ఉపాధ్యాయిని సుంకర లక్ష్మిని బుద్ధప్రసాద్ సత్కరించారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక, రేషన్‌కార్డులు, డ్వాక్రా బృందాలకు రుణార్హత పత్రాలను అందజేశారు. ఎంపీపీ అందే సూర్యభవాని, మొవ్వ ఏఎంసి ఛైర్మన్ తుమ్మల చౌదరిబాబు, జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, సర్పంచులు డొక్కు లక్ష్మి, వేమూరి సాయివెంకటరమణ, రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు కాట్రగడ్డ శ్రీనివాసచక్రవర్తి, సీతారామరాజు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామకృష్ణ, మండల ప్రత్యేక అదికారి నారాయణరావు, తహసిల్దార శివరామకృష్ణారావు, గృహనిర్మాణశాఖ డీఈ భూనాజీ రావు, ఏఈ శంకరరావు, ఏపీఎం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.




పాపవినాశనంలో లబ్ధిదారులకు సంక్రాంతికానుక అందిస్తున్న బుద్ధప్రసాద్

### సమస్యల పరిష్కార వేదిక

**నాగాయతిప్ప(మోపిదేవి),న్యూస్‌టుడే:** జన్మభూమి-మావూరు కార్యక్రమం సమస్యల పరిష్కారవేదికని నియోజకవర్గ పర్యవేక్షకుడు ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. నాగాయతిప్పలో గురువారం సర్పంచి వేముపల్లి రవిచంద్ర అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, లోటుపాట్లు, సలహాలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. పొలాలకు వెళ్లే రహదారులను అభివృద్ధి చేయాలని రైతులు కోరారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులు, డ్వాక్రా సంఘాలకు రూ.18 లక్షల రుణాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. దరఖాస్తులు అత్యధిక సంఖ్యలో వచ్చాయి. గ్రామ ముఖద్వారం నుంచి కృష్ణా కరకట్ట వరకు బీటీ రహదారిగా అభివృద్ధి చేయాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కోరారు. వివిధ శాఖల అధికారులతోపాటు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### జన్మభూమి కమిటీని మార్చడంపై సర్పంచి నిరసన

**పురిటిగడ్డ(చల్లపల్లి), న్యూస్‌టుడే:** పురిటిగడ్డ జన్మభూమి కమిటీని ఎలాంటి సమాచారం లేకుండా ఎలా మార్చారని తెదేపాకి చెందిన సర్పంచి పరుచూరి సురేష్ గురువారం నిరసన తెలిపారు. పురిటిగడ్డలో గురువారం నిర్వహించిన గ్రామసభలో సర్పంచిగా ప్రజలమధ్యనే కూర్చుని తన నిరసన తెలిపారు. పాత కమిటీని కొనసాగించాలన్నారు. కొత్త కమిటీలో బీసీలకు ఏమాత్రం ప్రాధాన్యతలేదన్నారు. పాతకమిటీనే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులకు సర్పంచి వినతిపత్రాలను అందజేశారు. చల్లపల్లి-నడకుదురు రహదారిని డబుల్‌లైన్ రహదారిగా విస్తరించాలని గ్రామస్థుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని జన్మభూమివేదికపై అధికారులకు అందచేశారు. రేషన్‌కార్డులు, చంద్రన్నసంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ప్రత్యేకఅధికారి విజయ్‌కుమార్, ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖరప్రసాద్, ఎంపీడీవో పి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ బి.భిక్షారావు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాన్ని వ్యాపార దృష్టితో చూస్తున్నారు

**మోపిదేవి, న్యూస్‌టుడే:** శ్రీవల్లీదేవసేనాసమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో జరిగే ఆర్జిత సేవలను వ్యాపార దృష్టితో నిర్వహిస్తున్నారంటూ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చిరువోలు బుచ్చిరాజు, అద్దంకి నాగరాజులు ఆరోపించారు. మోపిదేవిలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. స్వామి విగ్రహం ఏర్పాటు చేసి సాధారణ అభిషేకాలు, మూలవిరాట్టుకు మహన్యాస పూర్వక రుద్రాభిషేక పూజల పేరుతో రూ.516 వసూలు చేస్తుండడం ధార్మిక సంప్రదాయానికి విరుద్ధంగా ఉందన్నారు. రెండు రకాల అభిషేకాలు ఒకే దేవాలయంలో చేయటం ఇక్కడే చూస్తున్నామన్నారు. ఎలాంటి ప్రతిష్ఠ చేయని విగ్రహానికి అభిషేకాలు చేయడమేమిటని ప్రశ్నించారు. దీన్ని తక్షణం నిలిపివేసి, మూలవిరాట్టుకే అభిషేకాలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సర్పదోష నివారణ కోసం భక్తులు నిర్వహించే ఆర్జిత నాగశిల ప్రతిష్ఠ దేవాలయంలో కాకుండా తితిదే కల్యాణ మండపంలో నిర్వహించటం ఎంతవరకు సబబన్నారు. దీన్ని కాదని నాగశిల ప్రతిష్ఠ తితిదే కల్యాణ మండపంలో చేయడం శోచనీయమన్నారు.

### భక్తుల నుంచి ఫిర్యాదులు రాలేదు: ఆలయ ఏసీ

భక్తుల రద్దీ బాగా పెరిగింది. దేవాదాయశాఖ ఆమోదం మేరకే కొన్ని మార్పులు, చేర్పులు చేశాం. ఇంతవరకూ ఎటువంటి ఫిర్యాదులు, మార్పులు చేయాలని సూచనలు దాఖలు కాలేదు. నాగశిల ప్రతిష్ఠకు దేవాదాయ శాఖ అధికారులు నిర్ణయించిన రుసుం రూ.25వేలు వసూలు చేస్తూ అన్నింటినీ దేవాలయమే సమకూరుస్తోంది. తితిదే కల్యాణ మండపంలో ప్రతిష్ఠ చేయడంపై వివరణ ఇస్తూ ప్రతిష్ఠించిన శిలలకు నిత్యపూజలు చేయనక్కరలేదు. ఎందుకంటే ఇది వాయు ప్రతిష్ఠ మాత్రమే.

## వైభవంగా లక్ష తులసీ పూజ



స్వామివారికి లక్షతులసిపూజ నిర్వహిస్తున్న రుత్విక్కులు

**శ్రీకాకుళం(ఘంటసాల)న్యూస్‌టుడే:** శ్రీకాకుళంలోని శ్రీ భూసమేత శ్రీకాకుళేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం లక్షతులసి పూజ, కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. ఉదయం పుష్పయాగోత్సవం, విష్వక్సేనపూజ, పూజాద్రవ్యాలతో ఊరేగింపు అనంతరం లక్షతులసి పూజ చేశారు. అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ అధికారి, సహాయ కమిషనర్ శారదాదేవి పర్యవేక్షణలో రుత్విక్కులు ఎ.భాస్కరాచార్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖోఖోలో విద్యార్థినుల ప్రతిభ



విజేతలతో ఉపాధ్యాయులు

**లింగారెడ్డిపాలెం(కోడూరు), న్యూస్‌టుడే:** బందరు డివిజన్ స్థాయిలో 81వ గ్రిగ్ మెమోరియల్ బాలికల ఆటల పోటీల్లో గత నెల 27,28 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో లింగారెడ్డిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల విద్యార్థులు జూనియర్స్ విభాగంలో విన్నర్స్‌గా, సీనియర్స్ విభాగంలో రన్నర్స్‌గా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.అనురాధా గురువారం తెలిపారు. స్పోర్ట్స్ విభాగంలో జూనియర్స్‌లో గంజాల లక్ష్మి 100, 200, 400 మీటర్లలో వెండి పతకాలను సాధించినట్లు చెప్పారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను, వారికి తర్ఫీదునిచ్చిన వ్యాయామోపాధ్యాయుడు బీపీఎల్.ప్రసాద్‌ను ఉపాధ్యాయ బృందం గురువారం ప్రత్యేకంగా అభినందించారు.

# గుడివాడ

## నేడు మూడు గ్రామాల్లో సభలు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని మూడు గ్రామాల్లో శుక్రవారం 5వ విడత జన్మభూమి-మా ఊరు గ్రామసభలను నిర్వహించనున్నారు. ఉదయం చినగొన్నూరు, మధ్యాహ్నం పురిటిపాడు, సాయంత్రం కౌతవరం పంచాయతీ కార్యాలయాల వద్ద సభలను నిర్వహించనున్నారు.

## సినిమాలు

**భాస్కర్ 70ఎంఎం:** ఒక్కక్షణం, **భాస్కర్ 35ఎంఎం:** ఎంసీఏ, **శ్రీబ్రహ్మ:** 2 కంట్రీస్, **శ్రీరామ్:** సారథి, **శ్రీలక్ష్మి:** జ్యూమాంజి, **బాలాజీ:** ఖాకీ, **జి3 సింధూర:** ఎంసీఏ, **బొమ్మరిల్లు:** హలో, **బొమ్మరిల్లు మినీ:** అడ్వంచర్

## బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

**సంతరోడ్డు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** స్థానిక సంతరోడ్డులోని కాపు నాయకుడు మిరియాల ఆంజనేయులు కుటుంబసభ్యులను గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కొడాలి నాని పరామర్శించారు. ఆంజనేయులు తల్లి లక్ష్మమ్మ కొద్ది రోజుల కిందట మృతి చెందడంతో నాని వారిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైకాపా నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, ఎమ్మార్పీ, నరహరిశెట్టి కిశోర్‌నాయుడు, వీరాబత్తిన రవి, కొడాలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలి



మాట్లాడుతున్న ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్మాకరరావు

**గుడివాడ:** ఉన్నత విద్యకు, విద్యార్థి ఉన్నతికి తొలి మెట్టు అయిన పదోతరగతిని సునాయసంగా అధిగమించాలంటే స్టడీ మెటీరియల్ అవసరం చాలా ఉందని ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్మాకరరావు పేర్కొన్నారు. ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జైభీమ్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని మున్సిపల్ ఎయిడెడ్ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న 390 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఆయన స్టడీ మెటీయల్స్‌ను అందచేశారు. కౌన్సిలరు కాటి విశాలి, సంఘ అధ్యక్షుడు అద్భుతరావు, ప్రధాన కార్యదర్శి కాండ్రు జయరాజ్, కోశాధికారి వీరాచారి, సభ్యులు కృష్ణారావు, ఏజీకే పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవై రత్నారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్మాణం పూర్తిచేయాలని కాంగ్రెస్ మహా పాదయాత్ర



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న గానుగుల వీరనేతాజీ, శిష్ట్లా దత్తాత్రేయులు తదితరులు

**గుడివాడ, న్యూస్‌టుడే:** రాష్ట్రానికి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 7, 8, 9 తేదీల్లో ధవళేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు మహాపాదయాత్ర నిర్వహించనున్నట్లు పీసీసీ సభ్యుడు గానుగల వీరనేతాజీ, డీసీసీ ఉపాధ్యక్షుడు శిష్ట్లా దత్తాత్రేయులు తెలిపారు. గురువారం గాంధీ మండపంలో పోలవరం మహాపాదయాత్ర గోడపత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వతేదీన పోలవరం వద్ద సత్యాగ్రహం చేపడతామన్నారు. కాంగ్రెస్ నాయకులు వడ్డాది రాజేష్, కూరెళ్ల శ్యామ్, శొంఠి దామోదరరావు, ఉంగరాల హైమావతి, భాగవతుల కోదండపాణి, ఉమామహేశ్వరి, సాయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబజారులో కూరగాయలు ధరలు

**గుడివాడ:** టమాట 10, వంకాయ 16, బెండ 20, పచ్చిమిర్చి 20, బీర 26, క్యాబేజి 14, క్యారెట్ 44, దొండ 18, కాకర 20, బంగాళదుంప 12, ఉల్లిపాయ 38, గోరుచిక్కుడు 20, చిక్కుడు 28, దోస 18, చేమదుంప 30, కంద 20, బీటురూటు 22, కీరదోస 12, బీన్స్ 32, క్యాప్సికం 42. ఏమైనా సమస్యలుంటే రైతుబజారు ఎస్టేటు అధికారి సెల్ నంబరు 99482 05654, 73311 82249కు కాల్‌చేసి సంప్రదించవచ్చు.

# జన్మభూమి రుణం తీర్చుకుందాం



సామూహిక సీమంతాలు చేస్తున్న అనూరాధ తదితరులు

**విన్నకోట (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** జన్మభూమి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ పేర్కొన్నారు. మండలంలోని విన్నకోట పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఏ దేశంలో ఉన్నా, ఏ పదవిలో ఉన్నా తానుపుట్టిన ఊరు రుణం తీర్చుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా శ్మశానానికి పట్టాభూమి కేటాయించాలని ఎస్సీ నేతలు వారా పాపారావు తదితరులు కోరారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు, జడ్పీఉపాధ్యక్షురాలు పుష్పవతి, ఎంపీపీ విజయభారతి, సర్పంచి నాంచారమ్మ, తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఛైర్మన్ యలవర్తి, రాంబాబు,కమిషనరు ఎం.గోపాలరావు

**గుడివాడ :** గుడివాడ పట్టణాన్ని విజయవాడ, విశాఖపట్నం తరువాత స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ₹ వేలాది కోట్లు మంజూరు చేస్తున్నారని, శరవేగంగా జరుగుతున్న అభివృద్ధిని ప్రోత్సహించి ఆశీర్వదించాలని మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 5, 6, 23, 24 వార్డుల్లో గురువారం నిర్వహించిన వార్డు సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. పట్టణంలో నూతనంగా 1700మందికి రేషన్ కార్డులు మంజూరైనట్లు చెప్పారు. ఆర్డీవో ఎం.చక్రపాణి మాట్లాడుతూ రాజధాని పరిధిలోని గుడివాడ చుట్టూ బాహ్యవలయ రహదారి, పెడన నుంచి హనుమాన్ జంక్షన్ వరకు విస్తరిస్తున్న పీఎన్‌బీరోడ్డు రైల్వే డబ్లింగ్ పనులకు భూసేకరణ పూర్తయిందన్నారు. రైల్వే డబ్లింగ్ పనులు పూర్తయితే విజయవాడ, గుడివాడ మధ్య రాకపోకల సయమం 20 నుంచి 25 నిమిషాలకు తగ్గి, గుడివాడ త్వరలో శాటిలైట్ సిటీగా మారుతుందని తెలిపారు. ఈ సందర్భంగా 23, 5 వార్డుల్లో గర్భిణులకు వార్డు కౌన్సిలర్లు దింట్యాల పద్మావతి, చింతల వరలక్ష్మిలు సీమంతం వేడుకలు నిర్వహించారు. అనంతరం రేషన్ కార్డులు పంపిణీ చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ కన్వీనరు దింట్యాల రాంబాబు, కమిషనరు ఎన్.గోపాలరావు, డీఈ పాత్రుడు, టీపీవో శేషగిరిరావు, అధికారులు పాల్గొన్నారు.

**రామనపూడి, తట్టివర్రు, సీపూడి(గుడివాడరూరల్):** రైతు సంతోషమే ప్రభుత్వ ధ్యేయమని ఎన్ని కష్టాలు పడినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్టిసీమ సకాలంలో పూర్తి చేసి రైతుకు సిరులు కురిపించారని తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) పేర్కొన్నారు. గురువారం రామనపూడి, తట్టివర్రు, సీపూడిలలో ఐదవ విడత జన్మభూమి మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. గుడివాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు, నోడల్ అధికారిణి ఉషాకుమారి, సర్పంచి మసిముక్కు గోపాలకృష్ణ, కాకొల్లు రాజారెడ్డి, ఎంపీడీవో కె.జ్యోతి, తహశీల్దార్ అబ్దుల్ రెహ్మాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

### సమస్యలపై దద్దరిల్లిన కూరాడ గ్రామసభ

**కూరాడ, చిత్రం(గుడ్లవల్లేరు):** మండలంలోని కూరాడలో గురువారం నిర్వహించిన గ్రామసభలో పెద్దఎత్తున సమస్యలను గ్రామస్థులు వివరించారు. జడ్పీ అధ్యక్షురాలు గద్దె అనూరాధ పాల్గొన్న ఈ కార్యక్రమంలో కార్యదర్శి గ్రామాభివృద్ధిపై ఎలాంటి చిత్తశుద్ధి, శ్రద్ధ చూపడం లేదని సమస్యలను పట్టించుకోవడం లేదని, ఎన్ఎంఆర్‌లు నియమించినా టెండర్లు ఖరారు కాకపోవడంతో జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని, ట్యాంక్ వాచర్‌కు జీతాలు ఇవ్వకపోవడంతో నీటి సరఫరాను నిలిపివేశారని కూరాడ సోమేశ్వరరావు, బాసా శ్రీరామచంద్రమూర్తి, కల్యాణపు నవాబు తదితరులు వివరించారు. నీటి కుళాయి కనెక్షన్‌లకు ప్రజల నుంచి వసూలు చేసిన నగదు పంచాయతీకి జమ చేయలేదన్నారు. దీనిపై తక్షణం చర్యలు చేపట్టాలని ఈవోఆర్డీని అనూరాధ ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచి సీతకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

★ సాయంత్రం చిత్రం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన జన్మభూమి సభలో డీఎల్పీవో విక్టర్ పాల్గొని గ్రామస్థులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. సర్పంచి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**పెదవిరివాడ(నందివాడ):** జన్మభూమి-మా ఊరు గ్రామసభల్లో భాగంగా గురువారం మండలంలోని పెదవిరివాడలో ఐసీడీఎస్ అధికారులు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో నాగిరెడ్డి, ఎంఈఓ జీఎస్ బోస్, ఐసీడీఎస్ పర్యావేక్షకురాలు నాగజ్యోతి, సర్పంచి చట్టుమాల రంగమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి శింగరాజు సోమరాజు మాట్లాడుతూ 20 మంది నిరుపేద వృద్ధులకు గత రెండేళ్లుగా వేలిముద్రలు పడకపోవడంతో రేషన్ అందక ఇబ్బంది పడుతున్నారన్నారు. గ్రామంలోని పాఠశాలకు దాతలు ఐదెకరాల భూమిని దానంగా ఇస్తే అందులో ఎకరం చేపల చెరువులో ఉందని దీని విషయంలో ఎందుకు అధికారులు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. విషయాన్ని తహశీల్దార్ శ్రీనివాస నాయక్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఇన్‌ఛార్జీ ఎంపీడీవో పేర్కొన్నారు.

**కుదరవల్లి(నందివాడ), న్యూస్‌టుడే :** కుదరవల్లిలో జన్మభూమి-మా ఊరు గ్రామసభను గురువారం నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు మసిముక్కు వేణుగోపాలరావు, సర్పంచి దుర్గ, ఇతర అధికారుల సమక్షంలో అర్హులైన పేదలకు కొత్తగా తెలుపు రంగు రేషన్ కార్డులను అందజేశారు. గుడివాడ అర్బన్ బ్యాంకు అధ్యక్షుడు పిన్నమనేని బాబ్జీ ఇన్‌ఛార్జీ ఎంపీడీవో నాగిరెడ్డి తదితరులున్నారు.



నందివాడ: గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అధికారులు



మాట్లాడుతున్న తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ

## డైట్‌లో స్వాగత దినోత్సవం



ముకుందా.. ముకుందా గీతానికి విద్యార్థినుల నృత్యం

**అంగలూరు (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని అంగలూరు జిల్లా విద్యా శిక్షణ సంస్థ(డైట్)లో ఫ్రెషర్స్‌డే వేడుకలను గురువారం సందడిగా నిర్వహించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలికి పరస్పరం పరిచయాలు చేసుకొని పూలు అందజేశారు. అనంతరం ప్రిన్సిపల్ ఆర్‌జేడీ.రాజు, ముఖ్య అతిథి, మాజీ ప్రిన్సిపల్ ఎంవీజీ.ఆంజనేయులు మాట్లాడుతూ కళాశాల తరగతి గదులు భవిష్యత్‌కు పునాదులుగానే కాక, ఆనందోత్సాహాలకు వేదికగా మారాలని, దీనికి ఫ్రెషర్స్‌డేలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, మోహినికుమారి, బాబు, ప్రసాద్, ప్రకాశం, నీలాంబరం, శ్రీలక్ష్మిలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపల్ రామాంజనేయులు

**గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే :** స్థానిక పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఈ నెల 3న మచిలీపట్నం డీఎంఎస్ఎస్‌విహెచ్ కళాశాలలో నిర్వహించిన ఫెస్ట్‌లో జాతీయస్థాయి సాంకేతిక సదస్సులో ప్రతిభ చూపి బహుమతులు సాధించారని ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్‌వీ.రామాంజేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్‌డిజైన్‌లో ఈశ్వర్, సుమంత్, కళాధర్‌లకు ప్రథమ, దుర్గాప్రసాద్, రాకేశ్‌లకు తృతీయ స్థానాలు, క్విజ్‌లో పార్వతి, తేజ, కృష్ణ, సుమంత్, నరసింహారావులకు ప్రథమ, జయప్రియ, రంగనాథ్, శైలేష్, హరీష్‌లకు ద్వితీయ స్థానాలు, పోస్టర్ ప్రజెంటేషన్‌లో గణేశ్, కుమార్‌లకు ద్వితీయ, అనూహ్య, జయప్రియలకు తృతీయ, గణేశ్, సాయిరాం లకు ప్రోత్సాహక బహుమతులు లభించాయన్నారు. విజేతలను శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను ఆయన అభినందించారు.

# గుడివాడ

## ఆంగ్లంతో ఉపాధి సులువు

**గుడివాడ :** ఆంగ్ల భాషలో ప్రావీణ్యం సాధిస్తే ప్రపంచంలో ఏమూలకు వెళ్లినా ఉపాధిని పొందవచ్చని రాష్ట్ర రిసోర్స్ పర్సన్ డీవీనరేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఏఎన్నార్ డీఈడీ, బీఈడీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. డీఈడీ కళాశాల ప్రిన్సిపల్ సుధీర్‌బాబు, అధ్యాపకులు ఎంఎంముఖర్జీ, పవన్, బీ ఆనంద్‌బాబు, సీహెచ్ ప్రకాష్, డీఎస్ ప్రత్యూష పాల్గొన్నారు.



## చెంబు ఊరేగింపు.. ఖననం

**గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే :** ఆత్మగౌరవ దీక్షలో బాగంగా గురువారం సాయంత్రం చెంబును ఖననం చేశారు. ఆత్మగౌరవానికి విఘాతంగా ఉండే చెంబును ఖననం చేయాలని కలెక్టర్ ఆత్మగౌరవ దీక్షలో షెడ్యూల్‌లో ఆదేశించారు. దీంతో కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో రిక్షాపై చెంబును ఉంచి ఊరేగించారు. డీఎల్పీవో ఆర్. విక్టర్ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జనతో గాలి, నీరు, ఆహారం, పరిసరాలు కలుషితమవుతాయని, తద్వారా వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. అనంతరం చెంబును గొయ్యి తీసి పాతిపెట్టారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



చెంబును పూడ్చిపెడుతున్న డీఎల్పీవో విక్టర్, కార్యదర్శి రమణ

### సంపూర్ణ పారిశుద్ధ్యంపై ప్రదర్శన

**అంబేడ్కర్‌నగర్(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** స్థానిక అంబేడ్కర్‌నగర్‌లో గురువారం సంపూర్ణ మరుగుదొడ్ల వినియోగమే లక్ష్యంగా స్థానిక వీవీ ఫార్మసీ విద్యార్థులు అవగాహన ప్రదర్శన నిర్వహించారు. మరుగుదొడ్లను వినియోగించడం వలన కలిగే ప్రయోజనాలు, బహిరంగ మలమూత్ర విసర్జన ద్వారా పర్యావరణ కాలుష్యంతో ఏర్పడే వ్యాధుల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ ప్రతినిధి ప్రశాంత్ పాల్గొన్నారు.



నందివాడలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయుల ప్రదర్శన

### ఆత్మగౌరవాన్ని బతికించండి

**శ్రీనివాసపురం(నందివాడ), న్యూస్‌టుడే :** బహిరంగ మల విసర్జనను నిర్మూలించి-ఆత్మ గౌరవాన్ని బతికించాలని కోరుతూ అన్ని గ్రామాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'చెంబు చచ్చింది-ఆత్మగౌరవం నిలిచింది' అంటూ నినదించారు. పెదవిరివాడలో పాఠశాల విద్యార్థులతో కలిసి ఇన్‌ఛార్జి నాగిరెడ్డి, ఎంఈఓ బోస్ పాల్గొని మాట్లాడుతూ మరుగుదొడ్ల వినియోగంతో పరిసరాల శుభ్రతతో పాటు, అనారోగ్యాలు దరిచేరవన్నారు. నందివాడలో సముదాయ ఛైర్మన్ డేవిడ్‌రాజు నేతృత్వంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రదర్శన చేశారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు ప్రదానం



నాగలక్ష్మిని సత్కరిస్తున్న రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు

**గుడివాడ, న్యూస్‌టుడే :** ఏకేటీపీ మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పుట్టి నాగలక్ష్మి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని పురస్కారాన్ని అందుకున్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఈ అవార్డును ఆమెకు ప్రదానం చేశారు. ప్రశంసా పత్రం, బంగారుపతకం, ట్యాబ్, ₹ 10 వేల నగదు బహుకరించి దుశ్శాలువాతో సత్కరించారు.

## భావ వ్యక్తీకరణపై పట్టు సాధిస్తే విజయాలు



శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తు ఇంటెల్ మేనేజరు ఎం.రాఘవ

**గుడివాడ, న్యూస్‌టుడే :** విద్యార్థులు భావవ్యక్తీకరణపై పట్టు, నిర్వహణ మెలకువలు సాధిస్తే విజయాలు సొంతమవుతాయని బెంగళూరు ఇంటెల్ మేనేజరు ఎం. రాఘవ పేర్కొన్నారు. వీకేఆర్, వీఎన్‌బీ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎంబీఏ విభాగాధిపతి హరికిషన్ అధ్యక్షత వహించగా కళాశాల కార్యదర్శి వేములపల్లి వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ కోదండ రామయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ జి. విజయకుమార్, ఏవో అంజనీ పాల్గొన్నారు.

## ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటుకు చేయూత

**రిమ్మనపూడి(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే :** మండలంలోని రిమ్మనపూడి పంచాయతీలో ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటుకు గ్రామప్రవాసాంధ్రుడు సహకారం అందించారని సర్పంచి జె. బాబూరావు గురువారం తెలిపారు. కంచర్ల పూర్ణచంద్రరావు కుమారుడు, ఎన్ఆర్ఐ నందకిశోర్ ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటుకు ₹ 4 లక్షలు అందించారన్నారు. వీటితో 200 ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేశామన్నారు.

## ఎన్టీఆర్ స్టేడియం దైనందిని ఆవిష్కరణ



దైనందిని ఆవిష్కరిస్తున్న క్రీడాశాఖమంత్రి రవీంద్ర

**గుడివాడ, న్యూస్‌టుడే :** ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన ఎన్టీఆర్ స్టేడియం దైనందినిలను రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి కొల్లు రవీంద్ర గురువారం ఆవిష్కరించారు. బందరు ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పిన్నమనేని సాంబశివరావు, సంయుక్త కార్యదర్శి నర్రా రత్నశేఖర్, కార్యవర్గసభ్యులు జీవీరాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సైన్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ

**గుడివాడ, న్యూస్‌టుడే :** జాతీయ స్థాయిలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్(ఐఏపీపీ) గతేడాది నవంబరు 19న విజయవాడలో నిర్వహించిన జూనియర్ సైన్స్ ఒలింపియాడ్‌లో డాక్టర్ కేకేఆర్స్ గౌతమ్ స్కూల్ పదో తరగతి విద్యార్థి జి. భువన్‌రెడ్డి ప్రతిభ చూపాడు.



అతను జనవరి 27న హైదరాబాద్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ జేఎస్‌వో పరీక్షకు హాజరు కానున్నట్లు ఛైర్మన్ డాక్టర్ కొసరాజు కోటేశ్వరరావు తెలిపారు. విద్యార్థిని స్కూల్ డైరెక్టర్లు కె. అవినాశ్, శ్రీతేజ, ప్రిన్సిపల్స్ ఎం. రామిరెడ్డి, ఎం. సత్యారం, ఎస్ఎస్ విజయశేఖర్, జ్యోతి తదితరులు అభినందించారు.

# జగ్గయ్యపేట


## నేడు, రేపు రాష్ట్రస్థాయి పోటీలు

**జగ్గయ్యపేట, న్యూస్‌టుడే:** స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని స్థానిక ఎస్‌జీఎస్ కళాశాలలో శుక్ర, శనివారాల్లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.ఈశ్వరయ్యశెట్టి తెలిపారు. శుక్రవారం 'విద్యార్థులు-ఆత్మహత్యలు' అనే అంశంపై వక్తృత్వ పోటీలు, శనివారం లలిత సంగీత పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

## నేడు సుబాబుల్ రైతుల సమస్యలపై ధర్నా

**నందిగామ:** సుబాబుల్ రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డు వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు ఖాసీమ్, కటారపు గోపాల్ తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. సుబాబుల్ టన్నుకు రూ.4600 ధర ఇవ్వాలని, యార్డు గుర్తించిన వేబ్రిడ్జిల వద్ద షరతులు లేకుండా కర్ర దిగుమతి చేసుకోవాలన్నారు.

## మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే

వాట్సప్ నంబర్లు: జగ్గయ్యపేట : 80085 74714
జగ్గయ్యపేట గ్రామీణం: 80085 74715
పెనుగంచిప్రోలు: 80085 74712



### రహదారిపైకి మురుగు

**సమస్య:** చిల్లకల్లులో ఉన్నత పాఠశాల వెనుక రహదారిపై మురుగు పారడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సిమెంట్ రహదారి వెంట ఉన్న కాలువల్లో ఎరువుకుప్పలు పోయడంతో పూడిపోయాయి. రహదారి పైకి మురుగు వస్తోంది.

**-పీవీ రామకృష్ణ, చిల్లకల్లు**

**సమాధానం:** పంచాయతీ సిబ్బందిని పంపి కాలువలను శుభ్రం చేయిస్తాం. రహదారి వెంట ఎరువుకుప్పలు వేసే వారిపై చర్యలు తీసుకుంటాం.

**-కేవీ సుబ్బారావు, కార్యదర్శి, చిల్లకల్లు**



### దుర్వాసనతో అవస్థలు

**సమస్య:** చిల్లకల్లు నుంచి విజయవాడ వెళ్లే సర్వీసు రహదారి వెంట ఎరువుకుప్పలు వేస్తున్నారు. కాలువలు పూడిపోయి మురుగు ముందుకు కదలడం లేదు. దుర్వాసనతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

**-రామనాథం, చిల్లకల్లు**

**సమాధానం:** గతంలో పలుమార్లు జేసీబీతో తొలగించాం. పరిస్థితిలో మార్పు రాలేదు. మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎరువు కుప్పలు వేయకుండా చర్యలు తీసుకుంటాం.

**-రమేష్, జీఎమ్మార్ సంస్థ ప్రతినిధి**

### విజృంభిస్తున్న దోమలు



**సమస్య:** బలుసుపాడు గ్రామంలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**-అమ్మనబోయిన ప్రభాకర్, బలుసుపాడు**

**సమాధానం:** పంచాయతీ సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం.

**-కె.రవికుమార్, కార్యదర్శి, బలుసుపాడు**



### అపరిశుభ్రంగా కల్యాణకట్ట పరిసరాలు

**సమస్య:** వేదాద్రిలో యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కల్యాణకట్ట వెనుక అపరిశుభ్రంగా ఉంది. భక్తులు సమర్పించిన తలనీలాలను అక్కడే వేస్తున్నారు.

**-రమేష్‌బాబు, చిల్లకల్లు**

**సమాధానం:** దేవాలయ పరిసరాలను నిత్యం శుభ్రం చేయిస్తున్నాము. కల్యాణకట్ట ప్రాంతంలో వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

**-శ్రీరామవరప్రసాద్, ఈవో, వేదాద్రి**



జగ్గయ్యపేటలో ప్రదర్శనగా వెళ్తున్న ఎంసీఎల్ ప్రతినిధులు

## భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**జగ్గయ్యపేట, న్యూస్‌టుడే:** స్థానిక మద్రాస్ సిమెంట్స్ లిమిటెడ్ (రామ్‌కో) కర్మాగారం ఆధ్వర్యంలో గురువారం జగ్గయ్యపేట పట్టణంలో రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. వీటిని ఎంసీఎల్ అధ్యక్షుడు ఎన్.రవిశంకర్ ప్రారంభించారు. పట్టణంలో ఎంసీఎల్ ప్రతినిధులు నినాదాలు చేస్తూ ప్రదర్శనగా వెళ్లారు. ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కూడలిలో వాహనాలకు స్టిక్కర్లు అతికించారు. డ్రైవర్లకు నిబంధనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రామ్‌రాజ్, ఏవీపీ శ్రీధర్‌రెడ్డి, హెచ్‌ఆర్ ఇ.ఆళ్వార్, కార్మికులు పాల్గొన్నారు.

**చిల్లకల్లు(జగ్గయ్యపేటగ్రామీణం),న్యూస్‌టుడే:** రహదారులపై ప్రయాణించేటప్పుడు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలని రామ్‌కో కర్మాగారం అధ్యక్షుడు రవిశంకర్ సూచించారు. మండలంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజ వద్ద గురువారం రామ్‌కో కర్మాగారం ఆధ్వర్యంలో వాహనదారులకు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శ్రీధర్‌రెడ్డి, ఆళ్వార్ తదితరులు పాల్గొన్నారు.



చిల్లకల్లు టోల్‌ప్లాజ వద్ద..

## గోదా రంగనాయకులకు నవనీత సేవ



గోదాదేవికి వెన్నపూసతో అలంకారం



రంగనాథునికి నవనీత సేవ

***జగ్గయ్యపేట, న్యూస్‌టుడే:*** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి రంగనాయక స్వామి, గోదాదేవి మూలవిరాట్ మూర్తులకు నవనీత సేవ చేశారు. విగ్రహాలను పూర్తిగా వెన్నపూసతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

***రంగనాథ స్వామికి విశేష సేవలు:*** స్థానిక రంగనాథ స్వామి ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గరుడ వాహన సేవ చేపట్టారు.



స్థానిక సర్కిల్ కార్యాలయంలో కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ రూపొందించిన కాలమానిని గురువారం రాత్రి సీఐ జయకుమార్, ఎస్సై శ్రీహరిబాబు సమక్షంలో సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు.

**-న్యూస్‌టుడే, జగ్గయ్యపేట**

## చెంబుకు ఖననం



పోచంపల్లిలో చెంబును ఊరేగింపుగా తీసుకెళ్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు




జగ్గయ్యపేటలో ప్రదర్శనగా వెళ్తున్న ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు

***పోచంపల్లి, గండ్రాయి, చిల్లకల్లు(జగ్గయ్యపేటగ్రామీణం),న్యూస్‌టుడే:*** ప్రతీ ఒక్కరు మరుగుదొడ్డి వినియోగించాలని సర్పంచుల సంఘం ప్రధాన కార్యాదర్శి ముల్లంగి రామకృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని పోచంపల్లి గ్రామంలో గురువారం ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా 'చెంబు చచ్చింది..ఆత్మగౌరవం బతికింది' నినాదంతో కార్యక్రమం నిర్వహించారు. చెంబుని అలంకరించి పాడె ఏర్పాటు చేసి మేళాలు, డప్పు వాయిద్యాలతో గ్రామంలో ఊరేగించి అనంతరం బహిర్భూమి వద్ద ఖననం చేశారు. గండ్రాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చిత్రాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చిన్నారులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు. మరుగుదొడ్ల నిర్వహణపై విస్తృతంగా ప్రచారం చేయాలని సర్పంచి కనపర్తి నాగమణి సూచించారు. చిల్లకల్లు, గౌరవరం గ్రామాల్లో కార్యదర్శులు సుబ్బారావు, మాధవి, సంక్రాంత్ ఆధ్వర్యంలో చెంబుని ఊరేగించి ఖననం చేశారు. జయంతిపురంలో మరుగుదొడ్ల నిర్వహణపై నిర్వహించిన ప్రదర్శనలో ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, అధికారులు ప్రసాద్, సత్యనారాయణ, నరసింహారావు, రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

***జగ్గయ్యపేట, న్యూస్‌టుడే:*** ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. మరుగుదొడ్ల వినియోగం, బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధంపై నినాదాలు చేస్తూ ముందుకు సాగారు.

### వేణుగోపాల స్వామి ఆలయంలో
## అయ్యప్ప భజనలు

**పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే:** స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి భజనలు ఘనంగా నిర్వహించారు. వందల మంది అయ్యప్ప దీక్షాధారులు పాల్గొని పూజలు చేశారు. గురుస్వామి వాసిరెడ్డి బెనర్జీ పడిపూజ నిర్వహించారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి సామినేని ఉదయభాను పాల్గొని ఆలయంలో వేప, రాగి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి చింతల సీతారామయ్య, రేగండ్ల రవికుమార్, ఏరువ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

# జగ్గయ్యపేట

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే:** తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ముండ్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర అనే అంశంపై గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఉపాధ్యాయులు ప్రభుదాస్, మురళీకృష్ణ, పుల్లయ్య సౌజన్యంతో రూ.3 వేల విలువైన బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్యాంబాబు పాల్గొన్నారు.





జగ్గయ్యపేట ఏడో వార్డులో చంద్రన్న బీమా బాండు అందజేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య, మున్సిపల్ ఛైర్మన్ చిన్నా



జయంతిపురంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య



నవాబుపేటలో డ్వాక్రా మహిళలకు చెక్కు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ఆళ్లూరుపాడులో గర్భిణులకు సామూహిక సీమంతాలు

**జగ్గయ్యపేట, న్యూస్‌టుడే:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య అన్నారు. పట్టణంలోని ఏడో వార్డులో గురువారం నిర్వహించిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. పట్టణంలో త్వరలోనే పక్కా ఇళ్ల సమస్య పరిష్కారం కానుందని, చంద్రన్న బీమాను మరింత మంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ ఛైర్మన్ చిన్నా, ఫ్లోర్ లీడర్ యలమంచిలి రాఘవ, కౌన్సిలర్ మారిశెట్టి లలిత, ఇతర నాయకులు, అధికారులతో కలిసి పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేశారు. ఏడో వార్డులోని ధనంబోడు కాలనీ వాసులు, దుర్గాపురంలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలువురు మాట్లాడారు.

### నిబంధనల్లో సరళీకరణ అవసరం: చిన్నా

ఎనిమిదో వార్డులో నిర్వహించిన సభలో మున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి చిన్నా మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో నిబంధనల సరళీకరణ అవసరమని అధికారులకు సూచించారు. వయస్సులో తేడా, ధ్రువీకరణ పత్రాల్లో ముద్రణ పొరపాట్ల వంటి చిన్న లోపాలను చూపించి పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు మంజూరు చేయకపోవడంతో పలువురు నష్టపోతున్నారన్నారు. ఏ శాఖకు సంబంధించిన అర్జీలైనా పురపాలక సంఘం ద్వారా స్వీకరించి ఆయా శాఖలకు పంపేలా చూడాలని సూచించారు. కమిషనర్ పి.రమేష్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సహకరిస్తామన్నారు. వార్డు కౌన్సిలర్లు ఇంటూరి హైమావతి, కొరకూటి సైదులు తదితరులతో కలిసి చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారి వైఎస్.బాబు, గ్లోరీ, డీటీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

✦ 11వ వార్డులో కౌన్సిలర్ చారుగుండ్ల కొండ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, 26 వార్డులో కౌన్సిలర్ కటికల అనిల్ ఆధ్వర్యంలో బాలలకు ఆటల పోటీలు నిర్వహించారు.

### ఉల్లాసంగా.. ఉత్సాహంగా

**జయంతిపురం(జగ్గయ్యపేటగ్రామీణం),న్యూస్‌టుడే:** జన్మభూమి సభల్లో భాగంగా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. మండలంలోని జయంతిపురం గ్రామంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జగ్గయ్యపేట గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య కోలాటం చేశారు. రావిరాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల చిన్నారుల రింగ్ ఆట అలరించింది. గంగిరెద్దుల విన్యాసాలు అకట్టుకున్నాయి. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. వీఆర్వో రాటకొండ శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను చూసిన ఎమ్మెల్యే వారిని ప్రత్యేకంగా అభినందించారు.

**జయంతిపురం,బూదవాడ(జగ్గయ్యపేటగ్రామీణం), న్యూస్‌టుడే:** మండలంలోని జయంతిపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి సభలో ఎమ్మెల్యే తాతయ్య పాల్గొన్నారు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. జయంతిపురం శివారు రావిరాల గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. జయంతిపురం గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని మహిళలు ఫిర్యాదు చేశారు. వేదాద్రి దేవాలయం వద్ద తాగునీటి పైలెట్ ప్రాజెక్టు నుంచి జయంతిపురం గ్రామానికి పైపులైను



జయంతిపురంలో చిన్నారులతో కలిసి కోలాటం ఆడుతున్న ఎమ్మెల్యే తాతయ్య

ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. బూదవాడలో నిర్వహించిన సభలో ప్రత్యేక అధికారి సత్యనారాయణ, తహసీల్దారు నరసింహారావు, ఎంపీపీ తాళ్లూరి పార్వతి తదితరులు లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదని ఎంపీటీసీ సభ్యురాలు గడ్డం సైదమ్మ, ఆమె భర్త శ్రీను ఆరోపించారు. దీనిపై ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామం నుంచి అన్నవరం గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసం అవ్వడంతో ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ నుంచి నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేయిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వాడకొప్పుల మల్లికార్జునరావు, పొట్టపొంగు బాబూరావు, ఎంపీటీసీ సభ్యురాలు ఇస్లావతు సుశీల, జన్మభూమి కమిటీ మండల సభ్యుడు కట్టా వెంకట నరసింహారావు, ఎంఈవో రవీంద్రనాయక్, ఏపీవో జనార్దన్, ఏపీఎం మహేష్, ఏఈలు శ్రీనివాస్, భవానీప్రసాద్, రవికుమార్, స్వామినాయక్, ఏవో కాశీం, ఉద్యాన అధికారిణి లక్ష్మి, వైద్యులు శ్రీనునాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**వేమవరం,ఆళ్లూరుపాడు(వత్సవాయి), న్యూస్‌టుడే:** వేమవరం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి సభలో ఎమ్మెల్యే తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో గ్రామంలో రూ.50 లక్షలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాతి కానుకలు అందజే



రావిరాలలో రింగ్ ఆట ఆడుతున్న బాలలు



జగ్గయ్యపేట 11వ వార్డులో ముగ్గుల పోటీలు

శారు. ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని పలువురు వినతి పత్రాలు అందజేశారు. వేమవరం సర్పంచి జొన్నలగడ్డ రాధా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఆళ్ళూరుపాడు గ్రామంలో నిర్వహించిన సభలో సర్పంచి నంబూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ తాగునీరు, విద్యుత్తు, ఈనాం భూమల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సీడీపీవో ఉదయశ్రీ, ప్రజాప్రతినిధులు రెండు గ్రామాల్లో పలువురు గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నలగడ్డ సుచరిత, జడ్పీటీసీ సభ్యురాలు లావుడియ కమల, వేమవరం సహకార సంఘ అధ్యక్షులు నంబూరు శ్రీనివాసరావు, ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో జయచందర్, తహసీల్దారు భోజరాజు తదితరులు పాల్గొన్నారు.

**నవాబుపేట (పెనుగంచిప్రోలు), న్యూస్‌టుడే:** మండలంలోని నవాబుపేటలో గురువారం సర్పంచి గింజుపల్లి శ్రీవాణి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీడీవో వై. శ్రీనివాసరెడ్డి, తహసీల్దారు కె. నాగేశ్వరరావు, పలు శాఖల అధికారులు, ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోడే క్రాంతి, నందిగామ మార్కెట్ యార్డు మాజీ ఉపాధ్యక్షుడు గింజుపల్లి అనంతరాములు పాల్గొన్నారు. అధికారులు శాఖల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలోని 14 డ్వాక్రా సంఘాలకు రూ.1.20 కోట్ల రుణాలు పంపిణీ చేశారు. సర్పంచి శ్రీవాణి మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. గ్రామానికి తాగు, సాగునీరు ఇబ్బందిగా మారిందని తెలిపారు. గింజుపల్లి అనంతరాములు మాట్లాడుతూ గ్రామంలో కొందరికి మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధి ఉండటంతో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యసేవలు పొందుతున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా వైద్యసేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువుకు ఎన్నెస్పీ కాలువల ద్వారా సాగునీరు మళ్లించేందుకు గతంలో రెండు సార్లు ప్రయత్నాలు చేశామని, మరోమారు నీటిని తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. వాణిజ్య బ్యాంకుల మాదిరిగా గ్రామంలోని సహకార సంఘంలో రుణాలు తీసుకున్న డ్వాక్రా సంఘాలకు పావలా వడ్డీ అందడం లేదని సంఘాధ్యక్షుడు గింజుపల్లి రవికుమార్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సీపీఎం మండల నాయకులు సభకు వచ్చి స్థానిక సుబాబుల్ రైతులతో కలిసి వచ్చి ఎస్పీఎం కంపెనీ బకాయిలు వెంటనే ఇప్పించాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఎస్సై అవినాష్, గింజుపల్లి శ్రీనివాస్, రోశయ్య, జామా ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.


## విజేతలకు బహుమతి ప్రదానం



బహుమతులు అందుకుంటున్న విజేతలు

**జగ్గయ్యపేట, న్యూస్‌టుడే:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎన్నెస్పీ కాలనీలో ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ నిర్వహించిన షటిల్ పోటీల్లో విజేతలకు నిర్వాహకులు భూపతి ట్రాన్స్‌పోర్ట్ ఆధ్వర్యంలో బహుమతి ప్రదానం చేశారు. క్లబ్ వ్యవస్థాపకుడు ఆరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ హోమియో వైద్యుడు కనకలింగేశ్వరరావు ప్రథమస్థానంలో నిలిచిన ఎస్ఎం.ప్రసాద్, హనుమంతరావుల జట్టు, ద్వితీయస్థానంలో నిలిచిన సాగర్, రమేష్ జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇమాం, కనకధర్, మహేష్, సీతారాములు, రమేష్, నారాయణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఆలయ ఛైర్మన్ వెంకటనారాయణ, ఈవో రఘునాథ్

**పెనుగంచిప్రోలు:** తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రచురించిన కాలమానిని గురువారం దేవాలయంలో ఛైర్మన్ కర్ల వెంకట నారాయణ, ఈవో ఎం.రఘునాథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈ రమ, ధర్మకర్త ఎం.వనజ, ఏఈవో మేడా గోపాలరావు, ఏఈ రాజు పాల్గొన్నారు.

## తెదేపాకు పలువురి రాజీనామా

**భీమవరం(వత్సవాయి),న్యూస్‌టుడే:** భీమవరంలో పలువురు తెదేపాకు రాజీనామా చేస్తున్నట్లు గురువారం విలేకరులకు తెలిపారు. గ్రామానికి చెందిన నీటి సంఘం అధ్యక్షుడు ఇంజం రామారావు తెదేపాకు రాజీనామా చేయడంతో ఆయనకు మద్దతుగా పార్టీ పదవులకు, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన వారిలో తెదేపా గ్రామ ఉపాధ్యక్షుడు ధనియాల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి సామినేని కృష్ణయ్య, తెలుగు యువత అధ్యక్షుడు తడలపల్లి నరసింహారావు, యాదవ సంఘం అధ్యక్షుడు నన్నెబోయిన వెంకటేశ్వర్లు, చేనేత కార్మిక సంఘం కార్యకర్త ఆంజనేయులు తదితరులు ఉన్నారు. గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు షేక్ ఖాశింబి, సొసైటీ డైరెక్టర్ షేక్ తాజుద్దీన్ పదవులతో పాటు తెదేపా సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే తెదేపా గ్రామ అధ్యక్షుడు షేక్ మజీద్‌తో పాటు పలువురు తెదేపాకు రాజీనామా చేసిన విషయం విదితమే.

# మైలవరం

## వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**గొల్లపూడి:** స్థానిక ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు జన్మభూమిలో భాగంగా వివిధ అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు గురువారం నిర్వహించారు. వ్యాస రచనలో పి.అనురాధ, జి.భవానీ, వక్తృత్వంలో కె.శ్వేత, కె.శంకర్‌లు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. విజేతలకు నోడల్ అధికారి బహుమతులు ఇచ్చారు.

## అయిదు గ్రామాల్లో నాలుగు వేల దరఖాస్తులు

**గొల్లపూడి:** విజయవాడ గ్రామీణ మండలం, మైలవరం నియోజకవర్గంలోని అయిదు గ్రామాల్లో మూడు రోజులుగా జరిగిన జన్మభూమిలో 4,388 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో కె.అనురాధ తెలిపారు. జక్కంపూడిలో 1563, కొత్తూరుతాడేపల్లిలో 691, గొల్లపూడి 1662, పైడూరుపాడు 377, రాయనపాడులో 125 చొప్పున అందినట్లు ఆమె వివరించారు.

# జన్మభూమితోనే సమస్యలు పరిష్కారం

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

**రాష్ట్ర మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

**కొత్తూరుతాడేపల్లి (గొల్లపూడి), న్యూస్‌టుడే:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తోందని రాష్ట్ర మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. కొత్తూరు తాడేపల్లి గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి 30 కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఏర్పాటు చేసిన సాధికార మిత్రలు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కొత్తూరు తాడేపల్లి గ్రామానికి సంక్రాంతి పండుగ నాటికి కృష్ణా జలాలు అందిస్తామని వెల్లడించారు. నిలిచిన పనులను వేగవంతం చేసి నీటిని అందించాలన్నారు. పేదలకు ఇళ్లు, స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆయన వెంట ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, సర్పంచి ఇస్లావత్ జ్యోతి, ఉపసర్పంచి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ రవికుమార్ ఉన్నారు.

✪ జక్కంపూడి గ్రామంలో గురువారం మధ్యాహ్నం జన్మభూమి జరిగింది. ఈ సందర్భంగా జక్కంపూడి కాలనీ వాసులు తమకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచి కొమ్ము రవి, ఎంపీడీవో కె.అనురాధ, తహసీల్దారు రవీంద్రరావు, ఎంపీటీసీ సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధికి సంబంధించిన కరపత్రాన్ని అందిస్తున్న మంత్రి దేవినేని ఉమా

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



డ్వాక్రా మహిళలకు చెక్కు అందజేస్తున్న దృశ్యం

**రంగాపురం (రెడ్డిగూడెం), న్యూస్‌టుడే:** పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోంది, వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సూచించారు. ఆయన గురువారం రంగాపురం గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో పాల్గొని పలు సూచనలు చేశారు. ప్రభుత్వం కులమతాలకతీతంగా అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, నివేశన స్థలాలు, గృహాలు మంజూరు చేస్తోందని చెప్పారు. జలవనరుల శాఖ ద్వారా రూ.47 వేల కోట్లు వివిధ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా సాగర్ కాల్వలకు గోదావరి జలాలను త్వరలోనే సరఫరా చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. ఎవరూ భూములు అమ్ముకోవద్దని చెప్పారు. తమ పిల్లలకు మంచి చదువులు చెప్పించాలని కోరారు. శాసనమండలి సభ్యుడు బి.అర్జునుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా 22 డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.1.12 కోట్లు విలువ చేసే బ్యాంకు రుణాల చెక్కు అందజేశారు. రైతురథం ట్రాక్టర్‌ను లబ్ధిదారుడుకి ఇచ్చారు. అన్నదాతలకు స్ప్రేయర్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు జరిపారు. రంగాపురం బాలికల పాఠశాల విద్యార్థినులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఎంపీపీ నారాయణరావు, జడ్పీటీసీ విజయలక్ష్మి, సర్పంచి జమలమ్మ, ఎంపీటీసీ వెంకటేశ్వరమ్మ, మండల ప్రత్యేక అధికారి డి.ఆంజనేయరెడ్డి, తహసీల్దార్ జి.శివకుమార్, ఎంపీడీవో బి.వి.రామకృష్ణనాయక్ తదితరులు హాజరయ్యారు.

## పథకాలపై అధికారులను నిలదీయండి



మాట్లాడుతున్న మంత్రి ఉమామహేశ్వరరావు

**తుమ్మలపాలెం (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే:** ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందని అర్హులు అధికారులను నిలదీయాలని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సూచించారు. మండలంలోని తుమ్మలపాలెం గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ప్రతి 35 కుటుంబాలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించి, లబ్ధి పొందేలా చూడటమే సాధికార మిత్ర లక్ష్యం కావాలన్నారు. స్వచ్ఛభారత్ స్ఫూర్తితో తెలుగింటి ఆడపడుచులు ఆత్మగౌరవంతో జీవించాలని, నూరు శాతం మరుగుదొడ్లు వినియోగించాలని కోరారు. మండల పరిధిలోని నాగార్జున సాగర్ కాలువలకు ఈ ఏడాది చివరి నాటికి గోదావరి జలాలు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వివిధ పథకాలు, కాపు కార్పొరేషన్ రుణాలతో లబ్ధి పొందిన వారిని మంత్రి వేదికపైకి పిలిచి, వారి అనుభవాలను సభికులకు వినిపించారు. అనంతరం ఆయన అర్హులకు చంద్రన్న కానుకలు, పింఛన్లు, ఉపకార వేతనాలు అందించారు. గ్రామసభకు సర్పంచి కె.రాణి అధ్యక్షత వహించారు. జడ్పీటీసీ రాధ, మండల ఉపాధ్యక్షులు వెంకటకృష్ణ, తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారామయ్య, తెదేపా మండల అధ్యక్షులు రాజశేఖర్, నాయకులు శంకరరావు, అధికారులు వరకుమార్, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్, ప్రసూజ, తదితరులు పాల్గొన్నారు.

## 11న నివేశన స్థలాలకు పట్టాలు



చంద్రగూడెంలో అర్జీలు ఇవ్వడానికి పోటీ పడుతున్న మహిళలు

**చంద్రగూడెం (మైలవరం), న్యూస్‌టుడే:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బి.లక్ష్మి, జడ్పీటీసీ డి.రాము సూచించారు. గురువారం మండలంలోని చంద్రగూడెం ఆర్సీఎం పాఠశాలలో జరిగిన జన్మభూమి గ్రామసభలో వారు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున రేషన్‌కార్డులు మంజూరు చేసినట్లు తహసీల్దార్ కేవీ శివయ్య తెలిపారు. ఈనెల 11న అర్హులందరికీ నివేశన స్థలాలకు పట్టాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అర్హులకు చంద్రన్న కానుకలను అందజేశారు. సర్పంచి పద్మ, మండల ప్రత్యేకాధికారి ప్రభాకరరావు, ఎంపీటీసీ సభ్యులు సురేష్, కృష్ణకుమారి, ఎఫ్ఏసీ ఎంపీడీవో రవిశంకర్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

✪ జన్మభూమి కార్యక్రమంలో ప్రజల నుంచి పెద్ద ఎత్తున అర్జీలు వెల్లువెత్తున్నాయి. చంద్రగూడెంలో జరిగిన సభకు వందల సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. అతిథులు, అధికారుల ప్రసంగాలు ముగిశాక, వారి నుంచి అర్జీలు తీసుకుంటామని అధికారులు ప్రకటించారు. ప్రసంగాలు పూర్తయ్యే సరికి మధ్యాహ్నం 2 గంటలైంది. అప్పటికే చాలా సమయం ఎదురుచూసిన మహిళలు అర్జీలు ఇచ్చేందుకు పోటీలు పడటం కనిపించింది.

## ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు



ప్రసంగిస్తున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి రామారావు

**సున్నంపాడు (జి.కొండూరు), న్యూస్‌టుడే:** బిడ్డ పుట్టినప్పటి నుంచి మరణించేవరకు ప్రతి దశలోనూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఉపయోగపడుతున్నాయని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.రామారావు అన్నారు. సున్నంపాడులో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ వివిధ శాఖల అధికారుల నుంచి పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. దీని వల్ల తాము అర్హులమో కాదో తెలుస్తుందని చెప్పారు. తొలుత ఆయన మండల శాఖ అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి మరుగుదొడ్ల స్థితిగతులను పరిశీలించారు. ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి అక్కడి సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించనున్న పక్కా మురుగు కాల్వల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. ఆత్కూరు గ్రామానికి చెందిన రైతుకు రాయితీపై రోటావేటర్ అందజేశారు. అర్హులకు చంద్రన్న కానుకలు, ఉపకార వేతనాలు అందజేశారు. గ్రామంలో మహిళలు వేసిన ముగ్గులను తిలకించారు. గ్రామస్థుల నుంచి దాదాపు 55 అర్జీలు స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారి కె.శివకుమార్, సర్పంచి వెంకటరమణ, ఎంపీపీ తిరుపతిరావు, జడ్పీటీసీ కాజ బ్రహ్మయ్య, జన్మభూమి సభ్యుడు వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు నరసింహారావు, నాగేశ్వరరావు(వైఎన్నార్), రమేష్, మోహన్‌రావు, ఎంపీడీవో లక్ష్మీకుమారి, తహసీల్దార్ కె.సుధారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

✪ తెల్లదేవరపాడులో జరిగిన జన్మభూమి గ్రామసభలో అధికారులు హాజరైన ప్రజలకు వివిధ పథకాల గురించి వివరించారు. అనంతరం అర్హులకు చంద్రన్న కానుకలు అందజేసి, గ్రామస్థుల నుంచి 22 అర్జీలు స్వీకరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు సర్పంచి పొన్నెకంటి అనిత, తెదేపా నాయకులు పొన్నెకంటి నాగమల్లేశ్వరరావు, నంద్రు దుర్గారావు తదితరులు హాజరయ్యారు.

# మైలవరం

## పాఠశాలకు కుర్చీల వితరణ

చెర్వుమాధవరం (జి.కొండూరు), న్యూస్‌టుడే: మండలంలోని చెర్వుమాధవరం ప్రాథమికోన్నత పాఠశాలకు గురువారం దాత సహకారంతో కుర్చీలు సమకూరాయి. విజయవాడ, ఆంజనేయవిలాస్ అధినేత సింగంశెట్టి చంద్రశేఖర్ సుమారు రూ.14 వేలు విలువ చేసే 20 ప్లాస్టిక్ కుర్చీలు ఇచ్చారని ప్రధానోపాధ్యాయుడు పి.సురేంద్రబాబు తెలిపారు.



# పందెంరాయుళ్లపై కఠినచర్యలు

### బెట్టింగ్‌పై రౌడీషీట్లు తెరుస్తాం

### ఏసీపీ రామకృష్ణ హెచ్చరిక

**ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే:** మండల స్థాయి కమిటీల ద్వారా కోడి పందేలు, పేకాట శిబిరాలను పూర్తిగా నియంత్రించనున్నామని ఏసీపీ రామకృష్ణ పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కోడి పందేల నిర్వహణపై ఉక్కుపాదం మోపేందుకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల స్థాయి కమిటీని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడి పందేలు జరపడం, బెట్టింగులు కాయడం నేరమని, అలా చేసేవారిపై రౌడీషీట్‌ను తెరవడం జరుగుతుందన్నారు. మండలంలో ఇలాంటి వ్యక్తులను గుర్తించి, కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. గతంలో పందెం కాసిన చరిత్ర ఉన్నవారిని బైండోవర్ చేశామన్నారు. నిబంధనలను లెక్కచేయక బెట్టింగ్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వారిపై జంతు హింస చట్టాలు ప్రయోగించి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రామకృష్ణ

☛ తహసీల్దారు, స్థానిక ఎస్సైలు, పశువైద్యాధికారి, మండల అభివృద్ధి అధికారితో పాటు కొందరు గ్రామస్థులు కమిటీలో సభ్యులుగా ఉంటారని చెప్పారు. పందెం సమాచారం లభిస్తే ఈ కమిటీకి దాడులు చేసే అధికారం ఉంటుందని చెప్పారు. గతంలో మాదిరిగా మండల శివారు ప్రాంతాల్లో పందెంరాయుళ్ల రెచ్చిపోకుండా ఉండేందుకు ఈ కమిటీకి పూర్తిస్థాయి అధికారాలు ఇవ్వడం జరిగిందన్నారు.

☛ జి.కొండూరు మండలంలోని కవులూరు, ఇబ్రహీంపట్నం కొండపల్లి పారిశ్రామికవాడ, మూలపాడు మామిడి తోటలు, జూపూడి లంకలు, దొనబండ క్వారీలు, విజయవాడ గ్రామీణ ప్రాంతమైన రాయనపాడు పొలాల్లో నిఘా వ్యవస్థను పటిష్ఠం చేశామన్నారు. గ్రామస్థులు ఇలాంటి శిబిరాల సమాచారాన్ని స్థానిక పోలీసులు, మండల స్థాయి కమిటీకి తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఆయన వెంట సీఐ చవాన్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసీల్దారు వెంకటరావు, పశువైద్యాధికారి హరిహరనాథ్ తదితరులున్నారు.

## అసలైన నిందితులను పట్టుకోవాలి

కొండపల్లి (ఇబ్రహీంపట్నం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని మసీదలో జరిగిన మౌజన్ హత్యకు కారణమైన అసలైన నిందితులను పట్టుకొని ప్రభుత్వం శిక్షించాలని



సమావేశంలో పాల్గొన్న ముస్లిం మత పెద్దలు

ముస్లిం మత పెద్దలు కోరారు. కొండపల్లి షాబుఖారీ మసీదులో ముస్లిం మత పెద్దల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌజన్ హత్య ఉదంతం సామాన్య విషయం కాదన్నారు. దీనిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి నిజమైన హంతకులను పట్టుకోవాలన్నారు. పదేళ్ల క్రితం ఇబ్రహీంపట్నంలో జరిగిన ఆయేషా మీరా హత్యలో అసలైన హంతకుడిని ఇప్పటివరకు పట్టుకోలేకపోవడం విచారకరమన్నారు. ఈ కేసులో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించాలన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ముస్లిం మత పెద్దలు అల్తాఫ్ రజా, హఫీజ్, రజ్జఖ్, నిజామీ తదితరులున్నారు.

## నాయీ బ్రాహ్మణుల సమస్యలు తీర్చాలి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: సామాజిక హోదాలో అట్టడుగుకు వెళ్లిపోతూ, ఆర్థికంగా సతమతమవుతున్న నాయీ బ్రహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సామాజిక వర్గ నాయకులు కోరారు. ఫెర్రిలో గురువారం నాయీ బ్రాహ్మణుల సంఘం క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్‌లో మాత్రమే నాయీ బ్రాహ్మణులకు రుణాలు కేటాయించడం కాకుండా, ప్రత్యేకంగా కొన్ని వృత్తిపర రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం శ్రద్ధ చూపాలన్నారు. స్థానిక బ్యాంకులు ఎటువంటి రుణాలు ఇవ్వకపోవడంతో పాటు సాధారణ సేవింగ్ బ్యాంకు అకౌంట్లలో మినిమం బ్యాలెన్స్ పేరుతో డబ్బులు వసూలు చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ పథకాల్లో రుణాలు వస్తాయని గతంలో ఒకటికి మించి బ్యాంకు ఖాతాలు తెరవడంతో ఇప్పుడు కనిష్ఠ నిల్వ లేదంటూ జరిమానాలు తీసుకుంటున్నారని వాపోయారు. కార్యక్రమంలో రాయపూడి వెంకటరావు, మేడూరు వెంకటరావు, ఆలేటి విఠలరావు, నిడుముక్కల శివశంకకరరావు, శృంగారపు బాబూరావు, సత్యనారాయణ, మేడూరి శ్రీనివాసరావు, తదతరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయీ బ్రాహ్మణుల సంఘం పెద్దలు

## రామినేని వెంకటేశ్వరరావుకు మంత్రి పరామర్శ

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామినేని వెంకటేశ్వరరావు తండ్రి రామినేని నారాయణ స్వామి ఇటీవల చనిపోయారు. ఈ నేపథ్యంలో గురువారం బూరుగగూడెం గ్రామానికి వెళ్లిన రాష్ట్ర రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, శాసనమండలి సభ్యుడు బి.అర్జునుడు రామినేనిని కలిసి ఎలా జరిగిందో తెలుసుకొని పరామర్శించారు. వారి వెంట తెదేపా నాయకులు కె.విజయబాబు, కె.వి.నరసయ్య, ఎ.పూర్ణచంద్రరావు తదితరులున్నారు.



రామినేనిని పరామర్శిస్తున్న మంత్రి దేవినేని ఉమా, అర్జునుడు

# చెంబుకు చరమగీతం

**మైలవరం, న్యూస్‌టుడే:** మండలంలోని గణపవరం ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం వినూత్న ప్రదర్శన నిర్వహించారు. ఒక చెంబుకు పాడె కట్టి మోశారు. ఓ విద్యార్థి తలకొరివి పెట్టడానికి సూచికగా శవయాత్ర చేశారు. గ్రామంలో ప్రదర్శనగా వెళుతూ బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చెంబు చచ్చింది, ఆత్మగౌరవం నెగ్గింది అంటూ నినాదాలు చేశారు. ప్రధానోపాధ్యాయుడు పి.గోపాల్, ఉపాధ్యాయులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు. మైలవరం పంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం నుంచి ప్రధాన రహదారుల మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు ప్రదర్శన జరిగింది. చెంబును కర్రకు వేలాడదీసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రా అంశంపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో సదస్సు నిర్వహించారు. ఉప సర్పంచి షహనబేగం, రేణుక, కళాశాల ప్రిన్సిపల్ ప్రమీల, కార్యదర్శి రఫి, సిబ్బంది, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.



చెంబుకు శవయాత్ర చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

## క్రమశిక్షణతోనే మంచి ఫలితాలు

మైలవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే ఉత్తమ ఫలితాలు వస్తాయని శాసనమండలి సభ్యుడు బొడ్డు నాగేశ్వరరావు సూచించారు. దాతల సహకారంతో యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో విద్య సామగ్రిని గురువారం పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు. ఉపాధ్యాయులు తమ వంతు సహకారాన్ని అందించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. చంద్రాలకు చెందిన పల్లపోతుల వెంకటేశ్వరరావు, పద్మావతి బోర్‌వెల్స్ సత్యనారాయణరెడ్డి, చంద్రగూడెం ప్రతాపరెడ్డిల సహకారంతో పుస్తకాలను అందజేసినట్లు యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీను, టి.శ్రీనివాసరావు తెలిపారు.



విద్య సామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యూటీఎఫ్ నాయకులు

## సంక్షేమ గురుకుల పాఠశాలలో పోటీలు

మైలవరం, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు పలు పోటీలు జరిపారు. బహిరంగ మలవిసర్జన నిర్మూలన, మరుగుదొడ్ల వాడకంతో ప్రయోజనాలు అంశాలపై వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అంతకుముందు ప్లకార్డులతో విద్యార్థులు ఊరేగింపులో పాల్గొన్నారు.

# ముగ్గురమ్మల ఆలయంలో శక్తి ప్రదర్శనలు

**కాచవరం (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే:** మండలంలోని కాచవరం గ్రామంలోని ముగ్గురమ్మల ఆలయ జాతరకు గురువారం భక్తులు పోటెత్తారు. శక్తి భక్తులు ఒళ్లు జలదరించేలా ప్రదర్శనలు చేశారు. తమిళనాడుకు చెంది, కాచవరంలో స్థిరపడిన క్వారీ కుటుంబాలకు చెందిన యువకులు శక్తి ప్రదర్శనతో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. యువతులు వివిధ రకాల పూలతో నాగేంద్రుడి రూపాన్ని తయారు చేసి శిరసుపై ఉంచుకొని, ఆలయానికి ఊరేగింపుగా వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. శక్తి ప్రదర్శనలో భాగంగా అమ్మవారి దీక్ష తీసుకున్న కార్మికులు కారుకు తాళ్లు కట్టి, మరో చివర వీపులకు ఇనుప కొక్కేలు తగిలించి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని అమ్మవారి ఆలయం వరకు లాగుతూ భక్తిని చాటుకున్నారు. మరి కొందరు ఇనుప కడ్డీలను నోటిలో గుచ్చుకొని ప్రదర్శన చేశారు.



నాగేంద్రుడి ప్రతిమతో మొక్కులు తీర్చుకుంటున్న యువతులు

## సీపీఎస్ రద్దుకు వినతి పత్రం సమర్పణ

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: రంగాపురంలో జరిగిన జన్మభూమికి హాజరైన రాష్ట్ర జలవనరుల మంత్రి దేవినేని ఉమాను గురువారం కలిసి సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్లు ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడు జి.అనుగ్రహప్రసాద్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఎస్టీయూ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, పద్మావతి, అనిల్, సీతారెడ్డి ఉన్నట్లు చెప్పారు.

## కుదపలో నేడు జన్మభూమి గ్రామసభ

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని కుదప గ్రామంలో శుక్రవారం ఉదయం 9గంటలకు ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణలో జన్మభూమి-మా ఊరు గ్రామ సభ జరుగుతుందని ఎంపీడీవో బి.వి.రామకృష్ణనాయక్ తెలిపారు. ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మైలవరం, న్యూస్‌టుడే: మైలవరం పంచాయతీలోని పేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని మైలవరం-1 వైకాపా ఎంపీటీసీ సభ్యుడు షేక్ అబ్దుల్ రహీం డిమాండు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థలంలో పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆ ప్రకటనలో డిమాండు చేశారు.

## చంద్రన్న బీమా అందజేత

కుంటముక్కల (జి.కొండూరు), న్యూస్‌టుడే: మండలంలోని కుంటముక్కల గ్రామంలో ఇటీవల మరణించిన బడుగు సాంబశివరావు కుటుంబానికి చంద్రన్న బీమ పథకం కింద రూ.2 లక్షలు వచ్చాయి. ఆ మొత్తాన్ని మృతుడి భార్య బ్యాంకు ఖాతాకు జమ చేశారు. దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను గురువారం తెదేపా నాయకులు, బీమామిత్ర మృతుడి భార్య వెంకాయమ్మకు అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు నల్లమోతు రామారావు, నాయకులు లంకా రామకృష్ణ, గోళ్ల శ్రీనివాసరావు, మన్నం నాగేశ్వరరావు, కొప్పుల కృష్ణ, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నందిగామ



అడవిరావులపాడులో కొత్తరేషన్‌కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య, ఎంపీపీ భద్రకాళి



నందిగామ తొమ్మిదో వార్డులో చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఆర్డీవో హరీష్

## అర్హులందరికీ
# సంక్షేమ పథకాలు

***అడవిరావులపాడు, లింగాలపాడు(నందిగామగ్రామీణం), న్యూస్‌టుడే:*** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మండలంలోని అడవిరావులపాడులో గురువారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏఎంసీ ద్వారా గుర్తింపు పొందిన కాటాల వద్దనే సుబాబుల్ కర్ర విక్రయించుకోవాలని సూచించారు. ఎంపీపీ వల్లంకొండ భద్రకాళి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సక్రమంగా అందజేయాలని కోరారు. లింగాలపాడులో జన్మభూమి గ్రామసభ ఆలస్యంగా ప్రారంభించడంతో సీమంతాల కోసం వచ్చిన గర్భిణులు ఇబ్బంది పడ్డారు. అడవిరావులపాడు, లింగాలపాడు గ్రామాల పరిధిలో మిర్చి పంటకు సాగర్ నీరు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మునగచర్ల పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో విజయవాడ ఆర్డీవో హరీష్ పాల్గొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని, రామన్న పేట పైలట్ ప్రాజెక్టు నుంచి తాగునీటిని గ్రామానికి సరఫరా చేయాలని పులువురు కోరారు. జాతీయ రహదారిపై గ్రామం వద్ద బస్ షెల్టర్ నిర్మించాలని, రోడ్డు దాటేందుకు అండర్ వే నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. లింగాలపాడు, అడవిరావులపాడు, మునగచర్ల గ్రామాల్లో హోమియో వైద్య సేవలు అందించారు. ఒక్కో శిబిరంలో 100 మందికి సేవలు అందిస్తున్నట్లు కేవీఆర్ ప్రభుత్వ హోమియో ఆసుపత్రి వైద్యాధికారి కాపా భానుప్రసాద్ తెలిపారు.



ముక్కపాటినగర్‌లో చెంబును ఖననం చేస్తున్న ఛైర్‌పర్సన్ పద్మావతి, తెదేపా పట్టణ అధ్యక్షుడు వెంకటరమణ



మునగాలపల్లిలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యం

**ప్రజలు సంతోషంగా ఉండటమే లక్ష్యం**

***నందిగామ, న్యూస్‌టుడే:*** ప్రజలు సంతోషంగా ఉండటమే జన్మభూమి- మాఊరు లక్ష్యమని విజయవాడ ఆర్డీవో హరీష్ తెలిపారు. పట్టణంలోని ఐదు, తొమ్మిది వార్డుల్లో గురువారం జన్మభూమి సభలు నిర్వహించారు. తొమ్మిదో వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సౌమ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు అందజేశారు. పాలపొంగళ్లు సిద్ధం చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. ముక్కపాటినగర్‌లో నిర్వహించిన సభలో ఆత్మగౌరవాన్ని కాపాడుదాం అంటూ చెంబుకు బొంద పెట్టారు. సభ ముగింపు సమయంలో గుంత తీసి చెంబుకు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ పద్మావతి, తెదేపా పట్టణ అధ్యక్షుడు కొండూరు వెంకటరమణ, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**చందర్లపాడు, న్యూస్‌టుడే:** ముఖ్యమంత్రి చంద్రబాబు కలలు కన్న స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం చేయడానికి ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మండలంలోని మునగాలపల్లి, చందర్లపాడు గ్రామాల్లో గురువారం జన్మభూమి-మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. చందర్లపాడులో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వాములైతేనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రత్యేకాధికారి రామారావు మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు అందరూ సహకరించాలని కోరారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. చందర్లపాడు, ముప్పాళ్ల గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మునగాలపల్లిలో మండల ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు మాట్లాడారు.

**పెండ్యాల, కీసర(కంచికచర్ల గ్రామీణం)న్యూస్‌టుడే:** పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేక అధికారి బి.రామారావు అన్నారు. మండలంలోని పెండ్యాల, కీసర గ్రామాల్లో గురువారం జన్మభూమి సభలు నిర్వహించారు. ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు మాట్లాడుతూ 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఉత్తమ నిర్వహణలో రాష్ట్రంలోని 5 మండలాల్లో కంచికచర్ల మండలం కూడా ఒకటని ముఖ్యమంత్రి చంద్రబాబు కితాబివ్వడం ఆనందంగా ఉందన్నారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు.

**చౌటపల్లి,చట్టన్నవరం(వీరులపాడు)న్యూస్‌టుడే:** ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం చేపట్టిందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజు తెలిపారు. మండలంలోని చౌటపల్లి, చట్టన్నవరంలో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. నూతనంగా మంజూరైన పింఛన్లు, రేషన్ కార్డులను ఎంపీపీ పాటిబండ్ల జయపాల్‌తో కలిసి పంపిణీ చేశారు.



పెండ్యాల జన్మభూమి సభలో మాట్లాడుతున్న రామారావు



లింగాలపాడులో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ భానుప్రసాద్



చట్టన్నవరంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్ రాజు



ఓడీఎఫ్‌పై అవగాహన కల్పించేందుకు ప్రదర్శనగా వెళ్తున్న గిరిజన గురుకుల పాఠశాల బాలికలు

## స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

**చందర్లపాడు, న్యూస్‌టుడే:** స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు అన్నారు. నందిగామ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చిరుమామిళ్ల అరవింద్ ఛారిటబుల్ ట్రస్ ద్వారా ఉయ్యూరు రోటరీ క్లబ్ సహకారంతో గురువారం ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక అలివేలమ్మ దేవస్థానం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని వీరబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు మేకల సుధాకర్, యార్డు సభ్యుడు కల్లూరి గోవిందరావు, చన్నుమల్లు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబాబు

## వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

***నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే:*** స్థానిక జీడీఎంఎం ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. హైదరాబాద్‌లోని 'ప్రపంచ విజేతల జ్ఞానకేంద్రం'కు చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణుడు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ సమకాలీన అంశాలను వివరించారు. నిత్యం కొత్త అంశాన్ని నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ జీవీ ప్రసాదరావు, పర్యవేక్షణాధికారి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు శ్రీనివాసరావు

## బీఎస్పీని బలోపేతం చేయాలి

***అల్లూరు(వీరులపాడు)న్యూస్‌టుడే:*** బీఎస్పీని బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని దాసరి కృష్ణ సూచించారు. మండలంలోని అల్లూరులో గురువారం ఆ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. పార్టీ వీరులపాడు మండల అధ్యక్షునిగా పి.నాగరాజు, గ్రామ అధ్యక్షునిగా మైల రాధాకృష్ణను ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో శేషం స్వామి, బంకా మహేష్, ఎం.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉపవాస దీక్షలు

**తోటరావులపాడు, పొక్కునూరు(చందర్లపాడు), న్యూస్‌టుడే:** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో సమితి నాయకులు ఉపవాస దీక్షలు చేపట్టారు. తోటరావులపాడు, పొక్కునూరు, చందర్లపాడు గ్రామాల్లో గురువారం దీక్షలు చేశారు. పొక్కునూరులో దీక్షను ఎమ్మార్పీఎస్ నాయకుడు అరిగెల భాగ్యారావు, చందర్లపాడులో పాస్టర్ మత్తయ్య ప్రారంభించారు.

## ఆర్భాటం మినహా ఆచరణ శూన్యం

**చందర్లపాడు, న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటం మినహా ఆచరణ శూన్యమని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త మొండితోక జగన్మోహనరావు ఆరోపించారు. చందర్లపాడులో గురువారం రాత్రి రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. దళితవాడలో పర్యటించి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోట బుచ్చయ్య, వైఎస్ఎన్.ప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ముక్కపాటి నరసింహారావు, ఎంపీపీ కస్తాల రవిబాబు, మండల సమన్వయకర్త వెలగపూడి వెంకటేశ్వరరావు, రైతు విభాగం జిల్లా కార్యదర్శి రాయల జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.



చందర్లపాడులో పర్యటిస్తున్న జగన్మోహనరావు

# నందిగామ

## మరుగుదొడ్లు వినియోగించాలి

**కంచికచర్ల, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు వినియోగించాలని స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బనవపూడి ఆనందకుమార్ అన్నారు. కంచికచర్లలో గురువారం మరుగుదొడ్ల వినియోగంపై జూనియర్, అక్షర జూనియర్ కళాశాలల విద్యార్థులు సంయుక్తంగా జాతీయ రహదారిపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్షర కళాశాల కరస్పాండెంట్ కాసరగడ్డ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కర్షక మిత్ర రుణాల పంపిణీ

**మాగల్లు(నందిగామ):** మాగల్లు సహకార సంఘంలో గురువారం రైతులకు కర్షక మిత్ర రుణాలను కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ పంపిణీ చేశారు. నలుగురు రైతులకు ఈ పథకంలో రూ. 40 లక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం

**నందిగామ(గ్రామీణం), న్యూస్‌టుడే:** లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్‌జోన్స్ జయంతిని పురస్కరించుకుని గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. స్థానిక సాయిబాబా మందిరం వద్ద, గాంధీ సెంటరులో దాత పులిపాటి లక్ష్మీరాజారావు ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య, వెంకటనర్సయ్య, సూర్యప్రకాశరావు, అప్పారావు, ఎం.సీతారామయ్య, డాక్టర్ కె.లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

## కాలువలో పూడికతీత

**నందిగామ, న్యూస్‌టుడే:** పట్టణంలోని పాతబస్టాండ్ ప్రాంతంలోని కాలువలో పూడికతీత పనులు గురువారం చేపట్టారు. 'మళ్లీ అదే పరిస్థితి' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై నగర పంచాయతీ కమిషనర్ మల్లేశ్వరరావు స్పందించారు. జేసీబీతో పూడిక మట్టి తీయించి శుభ్రం చేయించే పనులు ప్రారంభించారు. పూడిక మట్టిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ పనులు పర్యవేక్షిస్తున్నారు.

## వ్యాయామశాల ప్రారంభం

**నందిగామ, నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే:** *స్థానిక డీవీఆర్ స్మారక మినీ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యాయామశాలను గురువారం డీఎస్పీ రాధేష్‌మురళి ప్రారంభించారు. శాప్ నిధులు రూ. 15 లక్షలతో పురుషులు, మహిళలకు వేర్వేరుగా వ్యాయామ శాలలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ బండారు హనుమంతరావు, జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, వ్యాయామ శాల కోచ్ నూర ద్దీన్, తెదేపా నాయకులు శాఖమూరు వంశీధర్, ఉన్నం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.*



వ్యాయామశాలలో కసరత్తు చేస్తున్న డీఎస్పీ రాధేష్‌మురళి

## వానరాలను పట్టుకుంటాం

**కంచికచర్ల:** గ్రామంలో వానరాలను పట్టుకునేందుకు నిపుణులను నియమించనున్నట్లు సర్పంచి గద్దె ప్రసాద్ తెలిపారు. స్థానిక వసంత కాలనీలో బుధవారం వానరాలు దాడి చేయడంతో పలువురు గాయపడిన సంగతి విదితమే. దీనిపై ఆయన స్పందిస్తూ గ్రామంలో సంచరిస్తున్న వానరాలను పట్టుకునేందుకు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

## కళ్లజోళ్లు పంపిణీ

**నందిగామ(గ్రామీణం):** స్థానిక రైతుపేట భగవాన్ సత్యసాయి మందిరంలో ఇటీవల శుక్లాల శస్త్రచికిత్సలు చేయించుకున్న 350 మంది వృద్ధులకు ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వృద్ధులకు సూర్యదేవర చలమయ్య ఆర్థిక సౌజన్యంతో అన్నదానం చేశారు. దాతలను సత్యసాయి సేవా సమితి కన్వీనర్ యు.వాసుదేవరావు, కౌన్సిలర్ సరికొండ రవీంద్రరాజు, నెలకుదిటి తిరుపతయ్య, డాక్టర్ బొందలపాటి నరసింహారావు, మహిళా సేవకులు సుశీల, కనకరత్నమ్మ తదితరులు సన్మానించారు.

## దుప్పట్ల పంపిణీ

**నందిగామ(గ్రామీణం):** స్థానిక బీసీ బాలికల వసతిగృహంలోని విద్యార్థినులకు గురువారం చిరుమామిళ్ల అరవింద్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమాధికారిణి ధనలక్ష్మి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఈవూరి వినోద్, వంశీ, హరి తదితరులు పాల్గొన్నారు.

## 8 నుంచి సీపీఐ జాతీయ సమావేశాలు

**నందిగామ:** ఈనెల ఎనిమిదో తేదీ నుంచి పదో తేదీ వరకు విజయవాడలో సీపీఐ జాతీయ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జరబన నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక సీఆర్ భవనంలో గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తేదీన విజయవాడలోని జింఖానా మైదానంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బండారు వెంకట్రావు పాల్గొన్నారు.



## చంద్రన్న బీమా చెక్కుల అందజేత

**కొణతాలపల్లి(వీరులపాడు):** చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందజేశారు. గ్రామానికి చెందిన చల్లా శిరీష, పొట్టిపోగు ధనలక్ష్మి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు నాగవరపు రాజు, యర్రగుంట కృష్ణారావు, మల్లెల మాధవరావు, కొండ్రగుంట శ్రీనివాసకుమార్, చల్లా శ్రీనివాసరావు, కోడెల కుటుంబరావు పాల్గొన్నారు.

## నేడు సుబాబుల్ రైతుల సమస్యలపై ధర్నా

**నందిగామ, న్యూస్‌టుడే:** సుబాబుల్ రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డు వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు ఖాసీమ్, కటారు గోపాల్ తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. సుబాబుల్ టన్నుకు రూ.4600 ధర ఇవ్వాలని, యార్డు గుర్తించిన వేబ్రిడ్జిల వద్ద షరతులు లేకుండా కర్ర దిగుమతి చేసుకోవాలన్నారు. 143, 493 జీవోలను రద్దు చేయాలని, రైతులకు ఎస్పీఎం కంపెనీ బకాయిలు ఇప్పించాలని కోరారు.

## చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

**కేతవీరునిపాడు(నందిగామ):** మండలంలోని కేతవీరునిపాడు గ్రామంలో గురువారం చంద్రన్న సంక్రాంతి కానుకలను డీసీ ఛైర్మన్ నెలకుదిటి నాగేశ్వరరావు పంపిణీ చేశారు. స్థానిక రేషన్ దుకాణంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు జమ్ముల చలపతిరావు, రాయిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కాలమానిని ఆవిష్కరణ

**నందిగామ, న్యూస్‌టుడే:** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ కాలమానిని గురువారం నందిగామలో ఆవిష్కరించారు. స్థానిక కోర్టు ఆవరణలో కాలమానిని ఆవిష్కరించి, న్యాయవాదులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కన్నెకంటి జీవరత్నం, మాజీ ఏపీపీ మట్టా ప్రసాద్, న్యాయవాదులు మన్నెం నారాయణరావు, బొంతు శ్రీనివాసరెడ్డి, తలమాల డేవిడ్‌రాజు, శ్రీనివాసరావు, పంచుమర్తి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ కథా శిబిరానికి వీరులపాడు విద్యార్థులు

**వీరులపాడు:** ఈనెల ఆరో తేదీ నుంచి గుజరాత్‌లో ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రీయ కథా శిబిరంలో పాల్గొనేందుకు స్థానిక వాసిరెడ్డి హనుమయ్య జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు ఎస్.సతీష్ తెలిపారు. రాజ్‌కోట జిల్లా ద్రస్సల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. ఈ శిబిరంలో పాల్గొనేందుకు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అజిత్, సాయిశ్రీనివాస్ గురువారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారన్నారు. శిబిరంలో భారతీయ సాంస్కృతిక విలువలు, వాటి గొప్పతనం, తోటి మానవులతో సహజీవనం సాగించడం, వసుధైక కుటుంబ భావనను పెంపొందించడం వంటి అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు.

## కోడి పందేలు, జూదం నిర్వహిస్తే చర్యలు

**కంచికచర్ల,న్యూస్‌టుడే:** సంక్రాంతి సందర్భంగా మండలంలో జూదం, కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ గ్రామీణ సీఐ మూర్తి అన్నారు. కంచికచర్లలో దీనికి సంబంధించి రూపొందించిన గోడపత్రాలను, స్టిక్కర్లను గురువారం ఆయన ఆవిష్కరించారు. పలు ఆటోలపై స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## 9న ధర్నా

**కంచికచర్ల, న్యూస్‌టుడే:** పింఛను సాధన సమితి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 9న తహసీల్దారు కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఎన్జీవో కంచికచర్ల తాలూకా యూనిట్ అధ్యక్షుడు ఎ.వి.శివారెడ్డి అన్నారు. స్థానిక ఎన్జీవో కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త పింఛను విధానం వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.రాజబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు అక్బర్ పాషా, బుచ్చిబాబు, పణికుమార్ తదితరులు పాల్గొన్నారు.





చౌటపల్లి ప్రాథమిక పాఠశాలకు గురువారం గ్రామానికి చెందిన కోట శ్రీనివాసరావు, బేబీ కస్తూరి కుమారుడు బాలాజీ (ప్రవాసాంధ్రుడు) ఆర్థిక సహాయంతో రూ. 50 వేల విలువైన రెండు కంప్యూటర్లు బహూకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ రాజు, ఎంపీపీ పోటేబండ్ల జయపాల్, తెదేపా సీనియర్ నాయకుడు గుర్రాజాల అజయ్‌కుమార్, సర్పంచి పడిగెల నాగేంద్రమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పల్లెపోగు సుందరమ్మ, తహసీల్దార్ వి.రాజకుమారి, ఎంపీడీవో కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

-న్యూస్‌టుడే, చౌటపల్లి(వీరులపాడు)

## ఆటలతో మానసిక ఉల్లాసం

**జుజ్జూరు(వీరులపాడు) న్యూస్‌టుడే:** విద్యార్థి దశ నుంచి ఆటల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కాపాడుకునేందుకు వీలుందని నందిగామ గ్రామీణ సీఐ ఎ.వి.ఎన్. మూర్తి సూచించారు. జుజ్జూరులో గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కంచికచర్ల, వీరులపాడు మండలాల స్థాయిలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి. కిషోర్, జడ్పీటీసీ సభ్యురాలు షేక్ షహనాజ్ బేగం, పసుపులేటి సాయిబాబా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సీఐ మూర్తి

# నూజివీడు

### సినిమాలు

**ద్వారక** - జ్యూ మంజి
**తిరుమల** - ఎంసీఏ
**సత్యనారాయణ** - అడ్వెంచర్
**మినీ సత్యనారాయణ** - ఒక్క క్షణం

### గ్యాస్ సమాచారం

లక్ష్మి, వైష్ణవి గ్యాస్ ఏజెన్సీల్లో ఈనెల 3వ తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు ఈ నెల 4న గ్యాస్ అందజేస్తారు.

### ధర వరలు




ఉల్లి-39, వంగ-17, బెండ -22, దొండ -18, టమాటా-10, సొర -10, దోస -20, బంగాళ దుంప-14, మిర్చి -21, కాకర-20, బీర-26, క్యాబేజి -16, క్యారెట్ -45, చిక్కుడు-26, గోరు చిక్కుళ్లు-22, పొట్ల-13, అరటి-6, బీట్ రూట్-22, కంద-26, చామ-36, బీన్స్-26, ములగ 10, క్యాప్సికమ్-42, కీర-14, గుడ్డు-4, కొత్తిమీర-6/3, పుదీనా-6, నిమ్మ-12/10 (నిన్నటివి).

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

**నూజివీడు, న్యూస్‌టుడే :** అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఆర్డీవో చెరుకూరి రంగయ్య తెలిపారు. గురువారం స్థానిక 6,7,8 వార్డుల్లో కౌన్సిలర్లు చెరుకూరి దుర్గాప్రసాద్, నల్లగట్ల నాగమణి, డేరంగుల పద్మావతి ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు గ్రామ సభలు ప్రశాంతగా ముగిశాయి. ఆర్డీవో మాట్లాడుతూ.. అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషను కార్డులు, ఇళ్లు లభిస్తాయని, ప్రభుత్వం దీనిపై కసరత్తు చేసిందని చెప్పారు. డివిజన్‌కు 9 వేల గృహాలు మంజూరు అయ్యాయయని చెప్పారు. గతంలో ఇళ్లస్థలాలకు పట్టాలు ఇచ్చి కోర్టు వివాదం వల్ల నిలిచిన ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో తాము కోర్టుధిక్కారం చేయలేమని, కోర్టులో సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

### మూడోరోజు గ్రామసభలు ప్రశాంతం

**డ్వాక్రా నిధుల మింగివేతపై దుమారం :** వార్డుకు చెందిన డ్వాక్రా గ్రూపు సభ్యుల సొమ్ము పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు కొప్పుల ఆరోగ్యమ్మ, టి.తులశమ్మ సభ్యుల పొదుపు సొమ్ము బ్యాంకుకు డిపాజిట్ చేయకుండా, కొందరికి చెల్లించిన మొత్తాలకు రశీదులు ఇవ్వకుండా రూ.2,93,483 దుర్వినియోగం చేశారని పలువురు ఆరోపించారు. దీనిపై తులశమ్మ మాట్లాడుతూ సొమ్ము చెల్లించడానికి తామిద్దరం ఒప్పంద పత్రంపై సంతకం చేశామని, తాను చెల్లించడానికి సిద్ధంగా ఉన్నానని, ఆరోగ్యమ్మ ముందుకు రావడం లేదని చెప్పారు. సమాఖ్య పొదుపు నుంచి రుణంగా 2015లో రూ.2 లక్షలు తీసుకున్న ఆరోగ్యమ్మ ఇంత వరకూ పైసా చెల్లించలేదని ఫిర్యాదు చేశారు. ఏటా పట్టణ అధ్యక్షురాలిని ఎన్నుకోవాల్సి ఉండగా.. అధికారులు ఆమెనే కొనసాగిస్తున్నారని ఆరోపించారు. యుద్ధప్రాతిపదికన విచారించి నివేదిక అందజేయాలని కమిషనర్ మల్లికార్జునరావుకు, మెప్మా బృందాన్ని ఆర్డీవో ఆదేశించారు. బ్యాంకు రుణాల అందజేతలో బ్యాంకు అధికారులు లొల్లి పెడుతున్నారని రూ.లక్ష రుణం మంజూరు అయితే రూ.50 వేలు జమ చేస్తేనే ఇస్తామంటూ కొర్రీ పెడుతున్నారంటూ పలువురు ఫిర్యాదు చేశారు. బ్యాంకర్లతో మాట్లాడతానని ఆర్డీవో హామీ ఇచ్చారు. తొలి రెండురోజులు ఆందోళనలు, ధర్నాలతో హోరెత్తిన జన్మభూమిలో గురువారం అన్ని కార్యక్రమాలు ప్రశాంతంగా ముగియడం విశేషం. 6,7,8 వార్డుల్లో మొత్తం 28 కొత్త రేషను కార్డులు అందజేశారు. ఎంపీయూపీ పాఠశాల, స్నేహరైడ్స్ బాలల నృత్యాలు ఆకట్టుకున్నాయి. బహిరంగ మల విసర్జనకు వ్యతిరేకంగా చెంబు పాతి పెట్టండి అంటూ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ నరసింహారావు, టీపీవో రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





మహిళకు రేషను కార్డు అందజేస్తున్న ఆర్డీవో రంగయ్య, ప్రతిజ్ఞ చేస్తున్న 7,8 వార్డుల సభ్యులు

## ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

**ఆగిరిపల్లి, న్యూస్‌టుడే :** మండల పరిధిలోని కొమ్మూరు, సూరవరం, క్రిష్ణవరం గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. క్రిష్ణవరంలో ఐఏఎస్ అధికారిణి కె.శారదాదేవి మాట్లాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం సభలను ఏర్పాటు చేసిందని తెలిపారు. కొమ్మూరు సభలో ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ.. అర్హత గల వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూరవరం సభలో మండల ప్రత్యేక అధికారి పీఎస్ఏ.ప్రసాద్ మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కొమ్మూరులో 61, సూరవరంలో 97, క్రిష్ణవరంలో 70 దరఖాస్తులు వచ్చాయి. కొత్తగా మంజూరైన 12 రేషన్ కార్డులను లబ్ధిదారలకు పంపిణీ చేశారు. తహసీల్దారు సి.హెచ్. ఉమామహేశ్వరావు, ఎంపీడీవో గౌసియా బేగం, ఎంఈవో పి.రత్నకుమార్, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, ఎంపీపీ లింగవరపు రామకోటమ్మ, జడ్పీటీసీ కాజా రాంబాబు, వైకాపా మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, వైకాపా నాయకులు లింగవరపు వెంకటేశ్వరరావు, వైకాపా మండల యువజన విభాగ అధ్యక్షుడు రెడ్డి వెంకటనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



రేషన్ కార్డులు పరిశీలిస్తున్న ఐఏఎస్ అధికారిణి కె.శారదాదేవి

## పారదర్శకంగా పథకాల అమలు

**బూరుగుగూడెం (చాట్రాయి), న్యూస్‌టుడే :** ప్రభుత్వం పారదర్శకంగా పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్సీ, తెదేపా జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు అన్నారు. గురువారం బూరుగుగూడెంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభకు ఆయన హాజరై ప్రసంగించారు. సర్పంచి లంకా నిర్మల అధ్యక్షత వహించారు. అర్జునుడు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో గత నాలుగు విడతల సభల దృష్టికి వచ్చిన సమస్యలు, పరిష్కారంపై ఆరా తీయగా అధికారుల నుంచి సరైన సమాధానం రాలేదు. అధికారులు బాధ్యతగా పని చేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. పారదర్శకంగా పని చేయాలని సూచించారు. తెదేపా నియోజకవర్గ నేత ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం భరోసా ఇస్తోందన్నారు. పథకాల అమలుల్లో జవాబుదారీతనం అవసరమని తెలిపారు. ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవలో వైద్యం అందకపోతే సీఎం సహాయ నిధి నుంచి మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ.. అర్హులకు పథకాలు అందించాలని కోరారు. పర్వతాపురంలో సర్పంచి కల్లేపల్లి చెన్నారావు అధ్యక్షతన సభ నిర్వహించారు. ప్రత్యేక అధికారి బి.ప్రసాద్, ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దారు బాలకృష్ణారెడ్డి, ఈవోఆర్డీ ప్రభాకరరావు, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శులు మందపాటి బసవారెడ్డి, మోరంపూడి శ్రీనివాసరావు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు మరిడి వెంకటేశ్వరరావు, తెదేపా మండల అధ్యక్షుడు రామచంద్రరావు ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



బూరుగూడెంలో మాట్లాడుతున్న బచ్చుల అర్జునుడు

## రుణం కోసం వికలాంగుడి దీక్ష

**చాట్రాయి:** స్వయం ఉపాధి రుణం మంజూరు చేయగా మొత్తం నగదు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న తీరుతో వికలాంగుడు చాట్రాయి ఎస్‌బీఐ ఎదుట దీక్ష చేపట్టారు. పోలవరం గ్రామానికి చెందిన బిలిగుడి బాబూరావు ఇంటర్ చదువుతుండగా విద్యుదాఘాతంతో వైకల్యానికి గురయ్యాడు. ల్యాబ్ టెక్నిషియన్‌గా శిక్షణ పొందాడు. రుణం కోసం ప్రయత్నించి గతంలో జిల్లా కేంద్రంలో దీక్ష చేపట్టడంతో రూ.లక్షల రుణం మంజూరు చేశారు. రూ.50 వేలు ఇచ్చి మిగిలిన మొత్తం మంజూరు చేయలేదు. బ్యాంకు చుట్టూ తిరిగినా పని కాలేదు. రుణానికి హామీగా ఉన్న ఉద్యోగి ఖాతాను బ్యాంకు అధికారులు స్తంభింపజేశారు. దీంతో బాబూరావు తనకు రావాల్సిన నగదు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తున్నారని గురువారం బ్యాంకు ఎదుట దీక్షకు దిగారు. మధ్యాహ్నం మేనేజర్ ముల్పూరి బాజీ అతనితో మాట్లాడి త్వరలో రుణం మంజూరు చేస్తామనే హామీ ఇవ్వడంతో బాబూరావు దీక్ష విరమించారు.

## ఆలయ పరిరక్షణకు కృషి

**చిన్నంపేట (చాట్రాయి), న్యూస్‌టుడే :** సంప్రదాయం ప్రకారం ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించేలా పాలక మండలి సభ్యులు చూడాలని దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాసరావు కోరారు. చిన్నంపేటలో శ్రీవీరభద్రస్వామి ఆలయ ధర్మకర్త తల్లాప్రగడ వెంకట పాండు రంగారావు సమక్షంలో గురువారం పాలక మండలి సభ్యులతో ప్రమాణం చేయించారు. సభ్యులుగా చింతా వెంకటేశ్వరరావు, పరసా వెంకటేశ్వరరావు, పొరళ్ళ మారేశ్వరి, కారుమంచి వెంకటేశ్వరరావు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో ఎ.ధర్మయ్య, చింతా చెన్నారావు, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## సమస్యలపై దరఖాస్తుల వెల్లువ



సిద్ధార్థనగర్ సభలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**అన్నవరం, హనుమంతులగూడెం, వెంకటాయపాలెం, సిద్ధార్థనగర్(నూజివీడురూరల్), న్యూస్‌టుడే:** జన్మభూమి మా ఊరు గ్రామ సభలకు సమస్యలపై అర్జీల సంఖ్య పోటెత్తుతున్నాయి. గురువారం అన్నవరం, హనుమంతులగూడెం, వెంకటాయపాలెం, సిద్ధార్థనగర్‌లో సభలు నిర్వహించారు. ప్రత్యేక అధికారి బెనర్జీ, ఎంపీడీవో పానెం అనూరాధ పర్యవేక్షించారు. అన్నవరంలో వెలుగు, పింఛన్లు, రేషన్‌కార్డులు, స్త్రీ శిశు సంక్షేమం గురించి అధికారులు వివరించారు. సర్పంచి వీరమాచినేని సత్యనారాయణ, ఎంపీపీ టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. హనుమంతలుగూడెంలో జన్మభూమి కమిటీ సభ్యులు చల్లగుళ్ల వీరరాఘవులు, సిద్ధార్థనగర్‌లో సర్పంచి మొదుగుల సంజయ్‌కుమార్, తెదేపా నియోజకవర్గ నాయకులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి రమేష్, అట్లూరి రవీంద్ర, బి.బద్రు తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి నిలిచిపోతోంది:** మండలంలోని వెంకటాయపాలెం తదితర గ్రామాల్లో తెదేపాలో విభేధాలు కారణంగా గ్రామాభివృద్ధి నిలిచిపోతుందని వెంకటాయపాలెం సర్పంచి బాణావతు గోపియా తెలిపారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో తన ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన గ్రామంలో ఇప్పటికి రూ.5 కోట్ల విలువైన పనులు చేసినట్లు చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ.20 లక్షల రాయితీ రుణాలు తీసుకొస్తే మండల పరిషత్తులో తీర్మానం చేయకుండా నిలిపేశారని ఆరోపించారు. లబ్ధిదారులకు చేరేలా చూడాలని కోరారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. తహసీల్దారు విక్టర్‌బాబు బాలికలకు రూ.1,116లు బహుమతిగా అందించారు.

## గిరిజన సంక్షేమమే లక్ష్యం

**వెంకటాయపాలెం, (నూజివీడు రూరల్), న్యూస్‌టుడే :** ఎస్సీలతో పాటు గిరిజన సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా తెదేపా కృషి చేస్తోందని ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు కె.నరహరి వర ప్రసాద్ తెలిపారు. గురువారం మండలంలోని వెంకటాయపాలెం శివారు హటియాతండాలో హటియా గిరిజన సేవా సంఘం, సర్పంచి బాణావతు గోపియా ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం వివిధ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయా పథకాల వివరాలను తెలుసుకుని లబ్ధిపొందాలని సూచించారు. చదవుతో పాటు చేతి వృత్తుల్లోను రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి రమేష్, నియోజకవర్గ తెదేపా నాయకుడు నూతక్కి వేణుగోపాలరావు, అట్లూరి రవీంద్ర, సర్పంచి బాణావతు గోపియా, ఎంపీడీవో అనూరాధ, తహసీల్దారు విక్టర్‌బాబు, జడ్పీటీసీ బాణావతు రాజు తదితరులు పాల్గొన్నారు.



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నరహరి వరప్రసాద్ తదితరులు

# నూజివీడు

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

**సీతారామపురం (ఆగిరిపల్లి),:** మండల పరిధిలోని సీతారామపురంలో గత నెల 23 నుంచి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు హాజరయ్యారు. భాజపా బీసీ విభాగ జిల్లా కార్యదర్శి దొడ్డా నాగరాజు, సర్పంచి అత్తి మురళీమోహనరావుతో కలిసి విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. నిర్వాహకులు రాజేంద్రప్రసాద్, శ్రీహరి, రవి, ప్రసాద్, సంతోష్ పాల్గొన్నారు.



## ఓటు దుర్వినియోగం ప్రజాస్వామ్యానికి చేటు



ప్రసంగిస్తున్న ఆర్డీవో హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

**నూజివీడు, న్యూస్‌టుడే :** ఓటును దుర్వినియోగం చేస్తే ప్రజా స్వామ్యానికి చేటు తెస్తుందని, ఆ హక్కును సక్రమంగా వినియోగించుకుని ఇతరుల్లో చైతన్యం తీసుకురావాలని ఆర్డీవో చెరుకూరి రంగయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పీజీ కేంద్రంలో ఓటు హక్కు విషయమై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ.. కుల, మత, డబ్బు, ఇతర ప్రలోభాలతో కొందరు రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. వాటికి తలొగ్గకుండా ఆలోచించి మంచి వ్యక్తికి ఓటు వేస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందన్నారు. బోధనా వృత్తిలో ఉంటున్నవారు సైతం తమ ఓటును బేరానికి పెట్టడం శోచనీయమన్నారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్లు సక్రమంగా నింపలేకపోవడం వారి అవగాహన రాహిత్యమా? వినియోగంపై నిర్లక్ష్య వైఖరా అనేది వారి విజ్ఞతకు సంబంధించిన విషయం అన్నారు. విద్యార్థులే అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తాము ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుంటామని, ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తామంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పీజీ కేంద్ర ప్రత్యేక అధికారి మండవ బసవ వెంకట బసవేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అప్రకటిత విద్యుత్తు కోతలు

### ఆందోళనలో ప్రజలు

**నూజివీడురూరల్, న్యూస్‌టుడే :** విద్యుత్తు కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మెట్ట ప్రాంతమైన నూజివీడులో పరిస్థితి దారుణంగా ఉంది. పట్టణంలో ఎప్పుడు సరఫరా ఉంటుందో పోతుందో తెలియని పరిస్థితి. ఏఈ బదిలీపై వెళ్లి ఆరు నెలలు దాటుతున్నా ఇక్కడ మరొకరిని నియమించకపోవడం గమనార్హం. ఉన్నతాధికారుల సమీక్షల్లో అనేక సార్లు ఈ విషయం ప్రస్తావనకు వచ్చినా చర్యలు లేవు. స్థానిక అధికారులు చేసేది లేక రూరల్ మండలంలోని మీర్జాపురం, అన్నవరం ఏఈలకు అదనపు బాధ్యతలు అప్పగించి నెట్టుకొస్తున్నారు. వారు చుట్టం చూపుగా వచ్చి వెళ్లడం మినహా పూర్తిస్థాయిలో న్యాయం చేయలేక పోతున్నారు. గురువారం సాయంత్రం 3:50 గంటలకు పోయిన విద్యుత్తు సరఫరా సాయంత్రం 6 గంటల వరకు రాలేదు. కార్యాలయానికి ఫోన్ చేస్తే మరో రకంగా సమాధానం ఇస్తున్నారని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. కనీసం ఒక్కో సారి పది సార్లు రింగ్ చేసినా ఫోన్ ఎత్తడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులది ఇదే దారి. ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే విషయాన్ని ఏడీఈ సత్యనారాయణ వద్ద ప్రస్తావిస్తే 132 కేవీ.సబ్ స్టేషన్‌లో చిన్న తేడా వచ్చింది. సిబ్బంది సరి చేస్తున్నారంటూ తెలిపారు. తర్వాత ఏడీఈతో పాటు ఏఈలకు ఫోన్ చేసినా ఎలాంటి స్పందన లేదు.

## పేదలకు సంక్షేమ పథకాలు

**చెక్కపల్లి(ముసునూరు):** పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని ఐఏఎస్ అధికారిణి, నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి శారద అన్నారు. గురువారం మండలంలోని చెక్కపల్లిలో సర్పంచి డి.లక్ష్మీకాంతయ్య అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సమస్యలను సభ దృష్టికి తెస్తే ప్రభుత్వం పరిష్కరిస్తోందన్నారు. మండల ప్రత్యేక అధికారి, వెంకటేష్ కూడా మాట్లాడారు. ఎంపీపీ మల్లిపెద్ది విజయ, జడ్పీటీసీ సభ్యుడు సీహెచ్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో పార్థసారథి, తహసీల్దారు సీతారాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



బ్రెయిలీ చిత్ర పటం వద్ద నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

## అంధుల అక్షర శిల్పి బ్రెయిలీ

**ఆగిరిపల్లి :** ప్రపంచంలో అంధులకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయవాది, మేధావి, అంధుల అక్షర శిల్పి లూయీ బ్రెయిలీ జయంతి నిర్వహించారు. స్థానిక మెయిన్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో జన్మించిన బ్రెయిలీ చూపు పోవడంతో తండ్రి చెక్కపై మేకులు బిగించి తద్వారా చదువుకోవడం ప్రారంభించినట్లు చెప్పారు. తర్వాత బ్రెయిలీ సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నారని వివరించారు. దీనికి బ్రెయిలీ లిపిగా నామకరణం చేశారని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గంపా వెంకట్రావు, గ్రంథాలయాధాకారిణి కె.విజయకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

**ఆగిరిపల్లి :** పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆర్జేడీ డి.దేవానందరెడ్డి అన్నారు. గురువారం ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న రెండు నెలలు ఎంతో కీలకమైనవని, కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజనం, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు చూశారు. జన్మభూమి సభల సందర్భంగా మహిళల ఆటలపోటీలను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు కొవ్వలి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్జేడీ డి.దేవానందరెడ్డి

## వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

**గొల్లపల్లి(నూజివీడురూరల్), న్యూస్‌టుడే :** వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టి స్వచ్ఛభారత్ కల సాకారం అయ్యేందుకు కృషి చేయాలని గొల్లపల్లి గ్రామ జన్మభూమి పర్యవేక్షకుడు వీఎస్ఎన్. మూర్తి తెలిపారు. గురువారం స్వచ్ఛతే సేవ, వ్యక్తిగత మరుగుదొడ్లు, పరిశుభ్రత తదితరాలపైన పంచాయతీ కార్యాలయంలో అవగాహన కల్పించారు. మహిళలు, విద్యార్థులకు ముగ్గులు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వ్యాయామోపాధ్యాయుడు పి.రవీంద్ర, సర్పంచి గోగినేని శ్రీనివాసకుమార అప్పారావు విజేతలను ప్రకటించారు. ఏఎన్ఎం, గ్రామైఖ్య సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే అన్నే రామకృష్ణయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయుడు కె.మోహనరావు పర్యవేక్షించారు. విజేతలకు ఉపాధ్యాయిని వి.పద్మ బహుమతులను అందించారు. ప్రధానోపాధ్యాయిని బి.రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.



గొల్లపల్లిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని



ప్రదర్శనగా వస్తున్న ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు

## కోడి పందేలు వద్దే వద్దు

**నూజివీడు, న్యూస్‌టుడే :** కోడి పందేలు, పేకాట, జూదం వంటివి కుటుంబాల నాశనానికి హేతువలని, వాటి స్థానంలో సంప్రదాయ క్రీడలు ఆడుకోవాలని నూజివీడు ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు పట్టణ ఎస్సై రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం ప్రదర్శన నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

☛ బహహిరంగ మల విసర్జన అనారోగ్య దాయకమని గురువారం ట్రిపుల్‌ఐటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ట్రిపుల్‌ఐటీ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు అవగాహన ప్రదర్శన నిర్వహించారు. మరుగుదొడ్ల వినియోగం వల్ల కలిగే లాభాలను వివరించారు. పీఆర్వో సురేష్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కల సాకారమయ్యేలా

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే :** స్వచ్ఛభారత్ కల సాకారం కావాలంటే ప్రతి మహిళ మరుగుదొడ్డిని వినియోగించాలని దేవరగుంట గ్రామ కార్యదర్శి బాబ్జి అన్నారు. ఆత్మగౌరవదీక్షలో భాగంగా మండలంలోని దేవరుగుంటలో చెంబుకు పూజలు చేసి, భూమిలో పాతిపెట్టే కార్యక్రమం నిర్వహించారు. పలువురు మహిళలు పాల్గొన్నారు. కొత్త రావిచర్ల పాఠశాలలో విద్యార్థులకు వివిధ ఆటలు నిర్వహించి స్వచ్ఛభారత్ లక్ష్యాలను కార్యదర్శి మురహరి వివరించారు. మండలంలోని మోర్సపూడిలో కార్యదర్శి సీహెచ్.వనిత పాల్గొన్నారు. విద్యార్థులకు గ్రామస్థులకు వివిధ అంశాలపైన అవగాహన కల్పించారు.



దేవరగుంటలో చెంబును పాతిపెడుతున్న కార్యదర్శి, మహిళలు

## సంక్షిప్త వార్తలు

**నూజివీడు, న్యూస్‌టుడే :** పోలవరం కోసం ఈ నెల 7,8,9 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా దవళేశ్వరం నుంచి పోలవరం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు పీసీసీ ప్రధానకార్యదర్శి బి.డి.రవికుమార్ అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దీనిని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**నూజివీడు :** స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు చేతుల మీదుగా సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఈ నెల 5న కబడ్డీ, 6న ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని ప్రిన్సిపల్ ఇద్రిస్ పేర్కొన్నారు.

**నూజివీడురూరల్:** దివ్యాంగ బాలలకు ఫిజియోథెరపీ ఎంతగానో ఉపయోపడుతుందని ఫిజియోథెరపిస్టు డా.ఎం.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం నూజివీడులోని భవిత కేంద్రంలో దివ్యాంగబాలలకు ఫిజియోథెరపీ సేవలను అందించారు. తల్లిదండ్రులకు పలు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

**చాట్రాయి, న్యూస్‌టుడే :** బూరుగుగూడెంలో గురువారం జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ప్రాథమికోన్నత పాఠశాలలో బాలికలు వేసిన రంగవల్లిని చూసి అధికారులు ప్రశంసించారు.

**చాట్రాయి :** ఉపాధ్యాయులు తాము పని చేసే పాఠశాలను అభివృద్ధి చేయడం అభినందనీయం అని ఎంపీటీసీ సభ్యురాలు కాలసాని మహాలక్ష్మి అన్నారు. పోతనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు తిరపతయ్య పాఠశాల భవనానికి రూ.10 వేల నిధులు వెచ్చించి రంగులు వేయించారు. రూ.5 వేలతో పంకాలు ఏర్పాటుచేశారు. వీటిని మహాలక్ష్మి సమక్షంలో గురువారం ఉపాధ్యాయులకు అందించారు.

# పామర్రు

**కూరగాయల ధరలు(నిన్నటివి) పామర్రు, న్యూస్‌టుడే:** టమాట 10, వంగ: 18, బెండ: 20, మిర్చి 20, కాకర 20, బీర 26 క్యాలీఫ్లవర్ 13, క్యాబేజి 16, క్యారెట్ 44, దొండ 18, బంగాళదుంప 13, ఉల్లిపాయలు 40, గోరుచిక్కుడు 20, దోస 18, సొర 09, పొట్ల 10, అరటి 06, చామదుంప 34, మునగ 09 ఆకుకూరలు కట్ట రూ.2.00, కంద 24, బీట్‌రూట్ 24, కీరదోస 14, క్యాప్సికం 40, చిలగడదుంప 20, నిమ్మడజను 12, కొత్తిమీర కట్ట 06, పుదీనా కట్ట 06, ముల్లంగి 06, మామిడి 08, గుడ్డు 4.00.

## నేడు జన్మభూమి జరిగే గ్రామాలు

**గ్రామీణ పామర్రు, న్యూస్‌టుడే :** మండలంలోని పెదమద్దాలి, పోలవరం, ఉండ్రపూడి గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో జానకిదేవి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# పేదరికం లేని సమాజానికి కృషి

## ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన


దోసపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన

**అడ్డాడ, ఐనంపూడి(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే :** ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని గ్రామాలకు రప్పించి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిందని, ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పేర్కొన్నారు. గురువారం మండలంలోని కురుమద్దాలి, అడ్డాడ, ఐనంపూడి గ్రామాల్లో జన్మభూమి- మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. కురుమద్దాలిలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలపై ఆరాతీశారు. అనంతరం సర్పంచి కొసరాజు స్వప్నతో కలిసి 122 మంది విద్యార్థులకు ₹ 1,46,400 ఉపకార వేతనాలను అందించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అడ్డాడలో సర్పంచి బలుసు హరికిరణ్ 51 మంది విద్యార్థులకు ₹ 61,200 ఉపకార వేతనాలు అందించగా, ఐనంపూడిలో సర్పంచి బొప్పన భరత్‌కుమార్ 26 మందికి ₹ 31,200 ఉపకార వేతనాల బాండ్లు అందించారు. ఎంపీడీవో జానకీదేవి, తహశీల్దార్ ఎం.పద్మకుమారి, మండల ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, దుర్గగుడి ట్రస్టుబోర్డు సభ్యుడు పామర్తి విజయశేఖర్, తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు కుదురవల్లి ప్రవీణ్‌చంద్ర, పెదపూడి నాగేశ్వరరావు, జోగి శ్రీనివాసరావు, పీఆర్ డీఈ రఘురాం, ఏవో రంగనాథబాబు, ఎక్సైజ్‌శాఖ ఎస్.ఐ. జి.వి.లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు కొలుసు ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

**పమిడిముక్కల, న్యూస్‌టుడే :** మండలంలోని నాలుగు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాల గురువారం జరిగాయి. చెరకు వ్యర్థాలను పొలాల్లో దహనం చేసేందుకు అనుమతి ఇవ్వాలని కృష్ణాపురం ఎంపీటీసీ సభ్యుడు చిరంజీవి మరికొందరు రైతులు అధికారులను కోరారు. కృష్ణాపురంలో జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ఆకు తగులబెట్టి నీరు పెడితే పిలకపైరు ఏపుగా వస్తుందన్నారు. వ్యర్థాలు దహనం చేసేందుకు అనుమతులు ఇవ్వలేమని అధికారులు స్పష్టంచేశారు. జాతీయరహదారి గుత్తేదారుల వాహనాలతో తమ గ్రామ రహదారులన్నీ ధ్వంసమయ్యాయని సర్పంచి మంటాడ వీరరాఘవులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ రమేష్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి పెంటోజీరావు, ఎంపీడీఓ విద్యాధరి ఎంపీపీ ఎమ్.దుర్గమ్మ, జడ్పీటీసీ సభ్యుడు మోటూరు వెంకటసుబ్బయ్య కార్యదర్శి బి.సత్యనారాయణరాజు అధికారులు పాల్గొన్నారు.

**చోరగుడి:** పొలాల్లోని వరిదుబ్బులు, చెరకుఆకు వగైరాలను బయటకు తరలించుకొని ఎరువుగా మార్చుకోవాలని, దానిని పొలాల్లో తగులబెడితే క్రిమినల్ కేసులు బనాయించక తప్పదని తహశీల్దారు రాజకుమారి హెచ్చరించారు. వైద్యాధికారి బబిత ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం జరిగింది. సర్పంచి మర్రి శ్రీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు తమ్మన లక్ష్మీకుమారి, జలసంఘాల అధ్యక్షుడు మైనేని నరేంద్ర, అధికారులు పాల్గొన్నారు.

**అలీనఖీపాలెం:** తమ గ్రామ వీధుల్లోని విద్యుత్తు దీపాలు వెలిగేందుకు మూడో లైన్ ఏర్పాటు చేయాలని అలీనఖీపాలెం వాసులు అధికారులను కోరారు. అలీనఖీపాలెంలో జరిగిన సభలో తమ గ్రామానికి చోరగుడి నుంచి వచ్చే జిల్లాపరిషత్ రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. గ్రామంలో ప్రవహిస్తున్న మురుగు కాలువ సమస్యను పరిష్కరించినందుకు తహశీల్దారు రాజకుమారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కొంతమంది తమకు రేషను కార్డులు అందలేదని, పింఛన్లు మంజూరు చేయాలని ఫిర్యాదు చేశారు. సర్పంచి అలీఅక్బర్, ఎంపీటీసీ సభ్యుడు మీర్జా గులాం అహ్మద్ అధికారులు పాల్గొన్నారు.

**అగినపర్రు:** తమ గ్రామంలో పశువైద్యుడు లేకపోవటంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే పశువైద్యుని నియమించాలని అగినపర్రులోని ప్రజలు అధికారులను కోరారు. తమ పాఠశాలలో గ్రామస్తుల వినతి మేరకు ఆంగ్ల మాధ్యమం ఏర్పాటుచేయాల్సి ఉందని, పాఠశాల మౌలిక వసతుల కల్పనకు దాతలు సహకరించాలని ప్రధానోపాధ్యాయుడు అహ్మద్ హసన్ కోరారు. బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించారు. సర్పంచి ఐలా శారమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కుంపటి రాధామణి, అధికారులు పాల్గొన్నారు.

**దోసపాడు (పెదపారుపూడి), న్యూస్‌టుడే:** నియోజక వర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పేర్కొన్నారు. మండలంలోని దోసపాడు, వింజరం పాడు గ్రామాల్లో జన్మభూమి మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. దోసపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆమె ఎడ్ల బండిపై కార్యక్రమానికి హాజరయ్యారు. ఎంపీపీ కాజా విజయలక్ష్మి, తెదేపా మండల అధ్యక్షుడు సూరపనేని రమణబాబు, జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, ప్రధాన కార్యదర్శి చప్పిడి కిశోర్‌కుమార్, చలసాని రమేష్ చౌదరి, గుండపనేని శ్రీనివాస్, కావూరి జిన్నా, సర్పంచులు గొళ్లపల్లి జ్ఞానసుందరి, మాయా సత్యనారాయణ, అధికారులున్నారు.

**పామర్రు, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని గుడివాడ డీఎల్పీవో ఆర్.విక్టర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఆత్మగౌరవ దీక్షలో భాగంగా జన్మభూమి సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. పోరంబోకు స్థలాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఎలాంటి సొమ్ము ఇవ్వడంలేదన్నారు. సర్పంచి దేవరకొండ రోహిణి, కోఆప్షన్ సభ్యుడు ఎమ్డీ ఇస్మాయేల్, వైస్ ఎంపీపీ లాజరస్, బావుపల్లి పద్మజ, మల్లెల బాబూరావు, సురేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీరంగం పాల్గొన్నారు.


భట్లపెనుమర్రులో రేషన్‌కార్డులు అందిస్తున్న ఎంపీపీ మంగమ్మ, అధికారులు

**పాముల లంక(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే :** 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి పాముల శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని పాములలంక, భద్రిరాజుపాలెం గ్రామాల్లో గురువారం 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలు జరిగాయి. పాములలంకలో జరిగిన సభలో విద్యుత్ సమస్యలపై రైతులు, ప్రజాప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవసాయ విద్యుత్తుకు ఫ్యూజ్ పోతే వేసేందుకు సిబ్బంది సకాలంలో రావడం లేదని ఏఈ సోమేశ్వరరావును ప్రశ్నించారు. నియంత్రికలపై అదనపు లోడు కారణంగా తరుచూ మరమ్మతులకు గురవుతున్నాయని, అదనపు నియంత్రికల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలనీ రవి, నాగరాజు తదితరులు సభలో డిమాండ్ చేశారు. గర్భిణులకు ఎంపీడీవో పద్మసుధ సీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. డీఎస్‌వో నాగేశ్వరరావు, ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, తహశీల్దార్ భద్రు, ఏవో శివప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు సోలే నాగజ్యోతి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.


పాములలంకలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**బార్లపూడి, భట్లపెనుమర్రు(కూచిపూడి), న్యూస్‌టుడే:** మొవ్వ మండలం బార్లపూడి, భట్లపెనుమర్రు గ్రామాల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ సమస్యలపై బార్లపూడిలో 91 భట్లపెనుమర్రులో 24 దరఖాస్తులు అందాయి. అనంతరం భట్లపెనుమర్రులో 28 డ్వాక్రా సంఘాలకు ₹ 55.10 లక్షలు బ్యాంకు లింకేజి రుణాల మంజూరు పత్రాలు, బార్లపూడిలో 14 సంఘాలకు ₹ 21 లక్షలకు పత్రాలు అందించారు. 105మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. ఎంపీపీ కిలారపు మంగమ్మ, సర్పంచులు కొడాలి దయాకర్, శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు చలసాని బేబి సరోజని, నీటి సంఘం అధ్యక్షుడు చలసాని శ్రీనివాసరావు, తహశీల్దార్ రామనాయక్, ఎంపీడీఓ ఆనందరావు, మండల ప్రత్యేక అధికారి ఎం.శ్రీనివాసరావు, పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.శివరామకృష్ణారావు, గృహనిర్మాణశాఖ డీఈ రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్వచ్ఛత కార్యక్రమాలు

**మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే:** విద్యార్థులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మొవ్వ మండల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వరావు పేర్కొన్నారు. మొవ్వ వీఎస్ఆర్.ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం శిబిరం ప్రారంభమైంది. తొలి రోజు మొవ్వ అంబేడ్కర్ నగర్‌లోని పాఠశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.రామాజ్యోష్నకుమారి, సర్పంచి మండవ బాలాత్రిపురసుందరి, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు మండవ కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు కంభం రామలక్ష్మి, పాస్టర్ వి.పరిశుద్ధరాజు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ జగన్మోహనరావు, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ డిసిహెచ్. అప్పారావు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ నగర్ పాఠశాల పరిసరాల్లో విద్యార్థులు రహదారులను శుభ్రం చేసి కాల్వలలో మురుగును తొలగించారు.


శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

## పోలవరం కోసం పాదయాత్ర

**తోట్లవల్లూరు, న్యూస్‌టుడే :** పోలవరం జాతీయ ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజుకొక ప్రకటన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధనేకుల మురళీమోహన్‌రావు విమర్శించారు. తోట్లవల్లూరులో ఆయన నాయకులతో కలిసి గురువారం విలేకరులతో మాట్లాడారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అని, కేంద్రం నిర్మించాలని, నవ్యాంధ్ర నూతన రాజధాని నిర్మాణానికి నిధుల కేటాయింపు తదితర అంశాలను విభజన చట్టంలో ఉంచారన్నారు. పోలవరం కోసం కాంగ్రెస్ మహా పాదయాత్ర ఈ నెల 7న తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద ప్రారంభమై పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం వద్ద 9న ముగుస్తుందన్నారు. 10న పోలవరంలో సామహిక సత్యాగ్రహం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పోలవరం కోసం కాంగ్రెస్ మహా పాదయాత్ర గోడ పత్రికను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. నాయకులు చిన్నబ్బాయి, మోహన్‌రావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, రామారావు, కాశీ పాల్గొన్నారు.


గోడపత్రిక ఆవిష్కరిస్తున్న మురళీమోహన్‌రావు, తదితరులు

## ఎల్‌ఈడీ బల్బుల ఏర్పాటుకు చేయూత

**రిమ్మనపూడి(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే :** మండలంలోని రిమ్మనపూడి పంచాయతీలో ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటుకు గ్రామప్రవాసాంధ్రుడు సహకారం అందించారని సర్పంచి జె.బాబూరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచర్ల పూర్ణచంద్రరావు కుమారుడు, ఎన్ఆర్ఐ నందకిశోర్ ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటుకు ₹ 4 లక్షలు అందించారన్నారు. వీటితో 200 ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం తెదేపా గ్రామ అధ్యక్షుడు కాసరనేని ప్రసాదరావు, గ్రామస్థులు ఉప్పలపాటి సూర్యకుమార్, ఉప్పలపాటి శ్రీనివాస్, ఉప్పలపాటి అంజయ్య చౌదరిల పర్యవేక్షణలో వీధి స్తంభాలకు బల్బులు అమర్చించే పనులు చేపట్టారు.


స్తంభాలకు ఎల్‌ఈడీ దీపాలకు వేస్తున్న సర్పంచి బాబూరావు, గ్రామపెద్దలు


అంకమ్మతల్లికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న భక్తులు

## కరుమారి అమ్మవారి జన్మదిన వేడుకలు

**పామర్రు, న్యూస్‌టుడే:** స్థానిక విజయవాడ రోడ్డులోని కరుమారి అమ్మవారి ఆలయంలో గురువారం అమ్మవారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 లీటర్ల ఆవుపాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అన్నసమారాధన చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి వరదా అప్పారావు, భీమవరపు శ్రీనివాసరెడ్డి, బండారు తారకప్రసాద్, ఊటుకూరి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయం ప్రారంభం

**దోసపాడు (పెదపారుపూడి), న్యూస్‌టుడే:** గ్రామ పంచాయతీల అభివృద్ధికిగాను తెలుగుదేశం ప్రభుతం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పేర్కొన్నారు. గురువారం మండలంలోని దోసపాడు పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. భవనాన్ని రూ.12లక్షల వ్యయంతో నిర్మించినట్లు అధికారులు తెలిపారు. ఎంపీపీ కాజా విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, మండల తెదేపా అధ్యక్షుడు సూరపనేని రమణబాబు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పామర్రు



## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

**పామర్రు, న్యూస్‌టుడే :** సంక్రాంతిని పురస్కరించుకొని స్థానిక ఏఎన్ఎం ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించామని ప్రిన్సిపల్ ఎ.పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. జూనియర్ విభాగాల్లో సి.హెచ్.లోహిత, పల్లవిలు ప్రథమ, పి.ఇంద్రాని ద్వితీయ స్థానం సాధించారన్నారు. సీనియర్ విభాగంలో సి.హెచ్.జోషిక, బి.శ్రీదేవి మొదటి రెండు స్థానాల్లో నిలిచారన్నారు. వైస్ ఎంపీపీ బి.ఎ.ఎం.లాజరస్, వార్డు సభ్యురాలు బావురపల్లి పద్మజలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయుడు శాస్త్రి, సిబ్బంది పాల్గొన్నారు.



పామర్రు: విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

**అయ్యంకి(కూచిపూడి), న్యూస్ టుడే :** మొవ్వ మండలం అయ్యంకి పంచాయతీ పరిధిలోని కారకంపాడులో రంగవల్లుల పోటీలు గురువారం నిర్వహించారు. డి.సుకన్య, విజయశ్రీ, కె.భార్గవిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిర్వహించారు. సర్పంచి చేతులు మీదుగా బహుమతులు అందించారు. బక్కెట్, మగ్గు, సబ్బుపెట్టె, బ్రష్‌లు అందించి మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి పరమాత్మ, సర్పంచి రాజులపాటి అంకమ్మ, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.



కారకంపాడులో విజేతలకు బహుమతులు అందిస్తున్న సర్పంచి అంకమ్మ, కార్యదర్శి పరమాత్మలు

## సహకారంతో ప్రమాదాల నివారణ

### పామర్రు సర్కిల్ సీఐ శివశంకర్



మాట్లాడుతున్న సీఐ శివశంకర్

**కనుమూరు(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే :** నిత్యం ప్రయాణికులు, విద్యార్థులతో రద్దీగా ఉండే పామర్రు పరిసర ప్రాంతాల్లోని రహదారులు, జాతీయ రహదారిపై వాహనాలు నడిపే చోదకులు వాహనాలను కండిషన్‌లో ఉంచుకోవాలని, సక్రమంగా ఉంటేనే వాటిని రోడ్డుపైకి తీసుకురావాలని పామర్రు సర్కిల్ సీఐ శివశంకర్ సూచించారు. మండలంలోని కనుమూరులో దిలీప్ కన్‌స్ట్రక్షన్ క్యాంపులో డ్రైవర్లకు, సిబ్బందికి ప్రమాదాల నివారణపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కంకరు, ఐరన్, తదితర సామగ్రి ఒకచోట నుంచి మరో ప్రాంతానికి తరలించే వాహనాలకు తప్పనిసరిగా సంబంధించిన ధ్రువపత్రాలు ఉండాలన్నారు. ఇదేవిధంగా సదరు వాహనాలు నడిపే డ్రైవర్లకు లైసెన్సులు, వాహన కండీషన్ సక్రమంగా ఉండాలన్నారు. అందరి సహకారంతో ప్రమాదాలను నివారించవచ్చన్నారు. విజయవాడ-మచిలీపట్నం, పామర్రు- గుడివాడ జాతీయ రహదారులు నిత్యం రద్దీగా ఉంటాయని, వాహనాలను వేగంగా నడపొద్దన్నారు. ఎస్.ఐ. పి.రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



## దంతవైద్య శిబిరానికి స్పందన



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న సర్పంచి రాజేంద్ర తదితరులు

**గరికపర్రు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరూ చిన్నతనం నుంచే దంత సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలని సర్పంచి ఎన్.రాజేంద్ర పేర్కొన్నారు. మండలంలోని గరికపర్రు పంచాయతీ కార్యాలయంలో గురువారం చినఅవుటుపల్లి సిద్ధార్థ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి దంత పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గూడపాటి గిరిబాబు, ఉపాధ్యక్షుడు బోలెం శివ నాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, దంత వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

### నిడుమోలులో..

**నిడుమోలు(కూచిపూడి), న్యూస్‌టుడే:** మొవ్వ మండలం నిడుమోలులో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. లంకపల్లి సన్‌ఫ్లవర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, కళాశాల సోషల్ సర్వీసెస్ సొసైటీ, మచిలీపట్నం ఆంధ్రా ఆసుపత్రిల సంయుక్త ఆధ్వర్యంలో శిబిరం జరిగింది. డాక్టర్ కామినేని అచ్యుతబాబు వైద్యపరీక్షలు చేశారు. సర్పంచి చిన్నం రత్నాబాయ్, ఎంపీటీసీ గొంతుపులి రాములు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు గ్రామంలోని విధులను శుభ్రం చేశారు.

## హ్యాండ్‌బాల్ విజేత 'వల్లూరుపాలెం'



వల్లూరుపాలెం జట్టుతో ఉపాధ్యాయులు

**వల్లూరుపాలెం(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే :** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 3న జరిగిన 81వ గ్రిగ్ మెమోరియల్ సెంట్రల్ జోన్ ఆటల పోటీల్లో మండలంలోని వల్లూరుపాలెం జడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్-17 బాలుర విభాగంలో హ్యాండ్‌బాల్ విజేతగా నిలవగా, అండర్-17 బాలికల విభాగంలో రెండో స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు యం.శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జరిగిన స్కూల్స్ గేమ్స్‌లో రాష్ట్ర స్థాయి ఆటలకు 15 మంది, జాతీయ స్థాయి ఆటల పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికై పాఠశాలకు పేరు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా పీఈటీ మిరియాల సాయికుమార్, ప్రతిభ చూపిన విద్యార్థులను హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయుడు పి.వి.ఎస్.ఎ శర్మ, విద్యా కమిటీ ఛైర్మన్ ఈడే వాసు తదితరులు అభినందించారు.

### తాడంకికి ద్వితీయ స్థానం

**తాడంకి(పమిడిముక్కల), న్యూస్‌టుడే :** 81వ గ్రిగ్ మెమోరియల్ ఆటల పోటీల సందర్భంగా మైలవరంలో జరిగిన డివిజనల్ మీట్ కబడ్డీ పోటీల్లో తాడంకి విద్యార్థినులు అండర్-17లో నూజివీడు డివిజన్ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారని ప్రధానోపాధ్యాయిని అన్నే భాగ్యలక్ష్మి తెలిపారు. మండల ప్రత్యేకాధికారి పెంటోజీరావు, ఎంపీడీవో ఎస్ విద్యాధరి విజేతలను, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎ.పి.రాజును అభినందించారు.



తాడంకి: విజేతలతో ప్రత్యేక అధికారి

### టెన్నీకాయిట్‌లో ప్రతిభ

**హనుమంతపురం(పమిడిముక్కల), న్యూస్‌టుడే :** ఇటీవల అవనిగడ్డలో ముగిసిన సెంట్రల్‌జోన్ టెన్నీకాయిట్ జిల్లా స్థాయి పోటీల్లో జూనియర్సు విభాగంలో హనుమంతపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎస్.నవ్య, జి.బిందుమాధవి ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు ఎస్ శ్రీనివాస్ తెలిపారు. విజేతలను, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు వి.సురేష్‌బాబును ఉపాధ్యాయులు అభినందించారు.

## మీ-సేవ కేంద్రం ప్రారంభం

**పెదపారుపూడి, న్యూస్‌టుడే :** ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకే తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేస్తున్న మీ-సేవ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కాజా విజయలక్ష్మి సూచించారు. పెదపారుపూడిలో మీ-సేవ కేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు సూరపనేని రమణబాబు, నిర్వాహకుడు పునుకొల్లు సందీప్, నీటి సంఘం అధ్యక్షుడు పునుకొల్లు శివరామకృష్ణ ప్రసాద్, పునుకొల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రదర్శన




ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

**మొవ్వ(కూచిపూడి):** మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం స్వచ్ఛత ప్రదర్శనను గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలు చేశారు. అంతే కాకుండా మరుగుదొడ్లను వినియోగించి అన్ని గ్రామాలు ఓడీఎఫ్‌గా ప్రకటించుకోవాలన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రిన్సిపల్ బిఎస్ఆర్‌వి. ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అడ్డొచ్చిందని చెట్టును తొలగించారు

**మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే :** మొవ్వ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న పచ్చని చెట్టును సంబంధిత అధికారులు గురువారం తొలగించారు. కాజవైపు వెళ్లే ప్రజలకు గత పదేళ్లుగా ఈ చెట్టు నీడనిస్తోంది. ఈ క్రమంలో అడ్డొచ్చిందంటూ అధికారులు పొక్లెయిన్‌తో తొలగించారు. దీనిపై ఆర్టీసీ ఇంజినీరింగ్ విభాగ అధికారి మాట్లాడుతూ అభివృద్ధిపనుల కోసం చెట్టును తొలగించామన్నారు.



మొవ్వలో భారీ వృక్షాన్ని తొలగిస్తున్న పొక్లెయిన్

## కోడిపందేల నిషేధానికి మండల స్థాయి కమిటీ

**పమిడిముక్కల, న్యూస్‌టుడే :** హైకోర్టు ఉత్తర్వుల మేరకు సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు నిర్వహించకుండా చూసేందుకు కలెక్టరు ఆదేశాలమేరకు మండలస్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ రమేష్‌కుమార్ తెలిపారు. కమిటీలో తహశీల్దారు రాజకుమారి, ఎంపీడీఓ ఎస్.విద్యాధరి, ఎస్ఐ రమేష్‌కుమార్, పశువైద్యాధికారి రామ్‌నరేష్, సంఘసేవకులు డి.బెనర్జీ సభ్యులుగా ఉంటారని తెలిపారు.

## తూతూ మంత్రంగా సభలు నిర్వహిస్తారా?

**కురుమద్దాలి(గ్రామీణ పామర్రు):** 'ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని వేదికగా చేస్తే మీరు ఒక్క బృందంతో మండలంలో రోజుకు మూడు, నాలుగు గ్రామాల్లో కార్యక్రమాలను చేస్తున్నారు.. పథకాల గురించి ప్రజలకు ఏ విధంగా పూర్తిస్థాయిలో వివరిస్తారు'.. అంటూ ఎంపీడీవో జానకీదేవిపై పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా నిర్వహించొద్దని సమయం పట్టినా సరే ప్రభుత్వ పథకాల గురించి వివరంగా ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. తోట్లవల్లూరు, నియోజకవర్గంలోని పలు మండలాల్లో అక్కడి అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి కార్యక్రమాన్ని చక్కగా చేస్తున్నారని ఇక్కడ కూడా రెండు బృందాలుగా ఏర్పడి పూర్తిస్థాయిలో అన్ని పథకాల గురించి వివరంగా ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని ఆదేశించారు. ఎంపీడీవో స్పందిస్తూ శుక్రవారం నుంచి రెండు బృందాలుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.



ఎంపీడీవోని నిలదీస్తున్న ఎమ్మెల్యే కల్పన


## బిహార్ రాష్ట్ర వాసి ఆత్మహత్య

**పమిడిముక్కల, న్యూస్‌టుడే :** బిహారు రాష్ట్రం నుంచి పొట్టకూటికోసం మంటాడకు వచ్చిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ రమేష్‌కుమార్ తెలిపారు. బిహారులోని బ్రహ్మాస్థాన్ గ్రామానికి చెందిన సందీప్ కుమార్ యాదవ్ (27) మంటాడలో పొక్లెయిన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. అతనితోపాటు మరో యువకుడు సహాయకునిగా వచ్చాడు. ఈ క్రమంలో సందీప్‌కుమార్‌యాదవ్ బుధవారం తాను నివాసం ఉంటున్న ప్రాంతంలోని ఒక చెట్టుకు ఉరిపోసుకొని మరణించాడు. అతను ఆత్మహత్య చేసుకోటానికి కారణం ప్రేమ వైఫల్యం అని తెలుస్తోందని ఎస్ఐ తెలిపారు. అనుమానాస్పద కేసుగా నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## 7న ముగ్గుల పోటీలు

**తాడిగడప(కానూరు), న్యూస్‌టుడే :** సంక్రాంతి సందర్భంగా తాడిగడపలో సంక్రాంతి ఈనెల 7న మనోజ్‌నగర్ శ్రీసాయిబాబు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆసక్తిగలవారు 6వ తేదీలోపు ఆలయ కమిటీ సభ్యుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

# పెనమలూరు



**ఉయ్యూరు గ్రామీణం:** వంకాయలు 15, 17, బెండ 20, బీర 28, దొండ 18, టమోటా 11, దోస 18, కాకర 20, పచ్చిమిర్చి 22, సొర 7, 8, అరటి 4, 5, క్యాబేజి 14, పొట్ల 10, 8, బంగాళాదుంపలు 13, క్యారెట్ 44, బీన్స్ 27, బీట్‌రూట్ 23, చామదుంప 34, కంద 24, ఉల్లిపాయలు 41, కీరదోస 13, ములగ 8, 7, అల్లం 32, క్యాప్సికమ్ 43, నిమ్మకాయలు 12, 10, కొత్తిమీరకట్ట 3, 5, వెల్లుల్లి 46, నాటు చిక్కుళ్లు 44, 28, గోరు చిక్కుళ్లు 20, క్యాలీఫ్లవర్ 10, 12.(నిన్నటివి)

# ఎన్నాళ్లీ నరకం?

**స్పందించని పాలకులు, అధికారులు**

**కంకిపాడు, న్యూస్‌టుడే**

మండలంలోని 20 గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి 2017లో ప్రాధాన్యం లభించింది. ఉపాధి హామీ, 14వ ఆర్థిక సంఘం, ఎస్‌డీఎఫ్, ఎంపీ, ఎంపీపీ నిధులతో పాటు దాతల విరాళాలతో 90 శాతం రహదారులు సీసీ రోడ్లుగా అభివృద్ధి చెందాయి. అభివృద్ధికి చిహ్నాలుగా భావించే ప్రధాన రహదారులు, వంతెనల అభివృద్ధి, నిర్మాణం పనులు మాత్రం వెనుకబడి పోయాయి. కొత్త ఏడాదిలోనైనా వీటికి మోక్షం కలుగుతుందో లేదోనని మండల ప్రజలు ఎదురు చూస్తున్నారు.



మంతెన-తెన్నేరు మార్గంలో..



కుందేరు దళితవాడ-ఆకునూరు రహదారి దుస్థితి

### ఇదీ పరిస్థితి

★ మంతెన-తెన్నేరు ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు పెరుగుతున్నాయి. ఈ రహదారి ఆరు గ్రామాలకు అనుసంధానంగా ఉంది. దీనిపై పెద్ద గోతులు ఏర్పడ్డాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీని పూర్తి స్థాయి అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిఉంది.

★ కుందేరు దళితవాడ - ఆకునూరు రహదారిపై వందల సంఖ్యలో గోతులు ఏర్పడ్డాయి. ప్రయాణం ప్రమాదభరితంగా ఉంది. దీని అభివృద్ధికి కొత్త ఏడాదిలో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది.

★ ప్రొద్దుటూరు, మద్దూరు, కాసరనేనివారిపాలెం, కుందేరు-మానికొండ రహదారుల దుస్థితి సమస్యను పరిష్కరించాల్సి ఉంది.

★ గొడవర్రు-రొయ్యూరు మధ్యన ఏనుగులకోడుపై వంతెన ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ వంతెనపై భారీ ఇసుక వాహనాలు ప్రయాణిస్తున్నాయి. దీంతో ప్రమాద తీవ్రత పెరిగింది.

★ కుందేరు పరిధిలో రైవస్ కాల్వలపై రూ.7కోట్ల నిధులతో చేపట్టిన వంతెన నిర్మాణం పనులు గత మూడేళ్లుగా ఆగిపోయాయి. ఈ ఏడాదైనా స్థల సమస్యను పరిష్కరించి వంతెన నిర్మాణం పూర్తి చేయాలని నాలుగు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

★ ప్రొద్దుటూరు-బొడ్డపాడు మధ్యన పుల్లేరుపై 70 ఏళ్ల క్రితం నిర్మించిన కాలిబాట వంతెన కొంత భాగం కూలిపోయింది. దీనిపై రాకపోకలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. తప్పని సరి పరిస్థితుల్లో నాలుగు గ్రామాల ప్రజలు దీన్ని వినియోగిస్తున్నారు. పెనమలూరు, పామర్రు ఎమ్మెల్యేలు సమన్వయంతో వ్యవహరించడం ద్వారా కొత్త వంతెన నిర్మాణానికి అవకాశం ఏర్పడుతుంది.



గొడవర్రు-రొయ్యూరు మధ్య ఏనుగులకోడుపై ప్రమాదకరంగా వంతెన



శిథిలావస్థలో ప్రొద్దుటూరు-బొడ్డపాడు వంతెన

### జనవరి 5వ తేదీన గ్యాస్ సరఫరా వివరాలు

**కంకిపాడు**

| | |
|---|---|
| రత్న (హెచ్‌పీ) | - జనవరి 3 |
| ఉషాకిరణ్ (భారత్) | - జనవరి 3 |
| విజయదీప్ (హెచ్‌పీ) | - జనవరి 3 |

**ఉయ్యూరు**

| | |
|---|---|
| శ్రీమహాలక్ష్మి గ్యాస్ | - జనవరి 3 |
| శివకృష్ణ గ్యాస్ | - జనవరి 2 |
| అరుణ్ గ్యాస్ | - జనవరి 2 |
| వీరమ్మతల్లి గ్యాస్ | - జనవరి 3 |



**సాయిమహల్ :** ఒక్క క్షణం, **శాంతి:** 2 కంట్రీస్, **శ్రీనివాస :** ఎంసీఎ.. మిడిల్ క్లాస్ అబ్బాయ్, **దీపక్ :** హలో

## మురళీనగర్‌లో బాలిక అదృశ్యం

**పెనమలూరు, న్యూస్‌టుడే :** కానూరు మురళీనగర్‌కు చెందిన 13 ఏళ్ల బాలిక అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మురళీనగర్‌కు చెందిన ఓ బాలికకు కొంతకాలంగా మతిస్థిమితం సరిగా ఉండడం లేదు. ఈమె బుధవారం వేకువజామున ఇంటి నుంచి బయటకు వెళ్లింది. తిరిగి ఎంతకూ ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యనమలకుదురులో వివాహిత..

**యనమలకుదురు(పెనమలూరు), న్యూస్‌టుడే :** యనమలకుదురుకు చెందిన వివాహిత అదృశ్యమయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బట్టు రాజారాణి, రాజేష్‌లు భార్యా భర్తలు. వీరిద్దరి నడుమ కొద్ది రోజుల నుంచి కుటుంబ వివాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భర్త రాజేష్ భార్యను మందలించాడు. దీంతో ఈనెల 3న ఈమె ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోడి పందేలు నిర్వహిస్తే సహించేది లేదు

**కందలంపాడు(కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే :** సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో కోడి పందేలు, పేకాట శిబిరాలు, ఇతర జూద క్రీడలు నిర్వహించే అవకాశాలుంటాయని, వాటిపై ప్రత్యేక దృష్టిసారించామని డీసీపీ గజరావ్ భూపాల్ అన్నారు. గురువారం స్థానిక కందలంపాడులోని పర్యటించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే వీటిపై హైకోర్టు గట్టి ఆదేశాలను జారీ చేసిందన్నారు. ప్రతి మండలంలోను గేమింగ్, యానిమల్ యాక్ట్ ప్రకారం నియంత్రణ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. సంప్రదాయం పేరుతో కోళ్లకు కత్తులు కట్టినట్లయితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటి వరకు మండలంలో 14 మందిని బైండోవర్ చేసుకున్నట్లు చెప్పారు. ఆయన వెంట విజయవాడ తూర్పు ఏసీపీ విజయభాస్కర్, ఎంపీడీవో కృష్ణమోహన్, తహసీల్దారు ఎల్లారావు, సీఐ శ్రీధర్ కుమార్, ఎస్సై హనీష్, ఈవోఆర్డీ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



అనుమానాస్పద ప్రదేశాలను పరిశీలిస్తున్న డీసీపీ గజరావ్ భూపాల్, ఏసీపీ విజయభాస్కర్ తదితరులు

## ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

**కానూరు, న్యూస్‌టుడే :** రోజురోజుకు వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ఫొటోగ్రాఫర్లు అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్‌లు అన్నారు. గురువారం కానూరు పరిధిలో ఆకృతి ప్రింటెక్స్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లకు ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ తరగతులు గ్రామీణ ప్రాంత ఫొటోగ్రాఫర్లకు ఎంతాగానో దోహదపడతాయన్నారు. ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామన్నారు. కెమెరా అండ్ లైట్ టెక్నిక్స్‌పై శేఖర్, లైట్‌రూమ్ రా ప్రాసెసింగ్ టెక్నాలజీపై అబ్రహం తారకన్‌లు శిక్షణ ఇచ్చారు. ఆకృతి ఎండీ సాంబశివరావు, మధుసూదన్‌రెడ్డి, వివిధ జిల్లాల నుంచి ఫొటోగ్రాపర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యాపారికి గాయాలు

**గంగూరు(పెనమలూరు):** గంగూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో నగరానికి చెందిన ఓ చీరెల వ్యాపారికి తీవ్రగాయాలయ్యాయి. నగరంలోని భవానీపురం ప్రాంతానికి చెందిన వేపూరి రాజేష్ చీరెల వ్యాపారం చేస్తుంటాడు. ఇతను మరో ఇద్దరు వ్యాపారులతో కలిసి బుధవారం ఆటోలో ఉయ్యూరు సమీపంలోని గ్రామాల్లో చీరెల వ్యాపారం చేసి సాయంత్రం తిరిగి వస్తుండగా ఇతనితో పాటు ఉన్న మరో వ్యాపారి బాలరాజు వాంతులు రావడంతో ఆటోను గంగూరు వద్ద రహదారి పక్కనే నిలిపాడు. వాహనం దిగి బాలరాజుకు సపర్యలు చేస్తుండగా వెనుక నుంచి వేగంగా వస్తున్న ఓ కారు అదుపుతప్పి రాజేష్‌ను ఢీకొట్టింది. దీంతో ఇతను తీవ్రగాయాలపాలయ్యాడు. బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పెనమలూరు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో ఢీకొని యనమలకుదురు వాసికి గాయాలు

**యనమలకుదురు(పెనమలూరు), న్యూస్‌టుడే:** ఆటోఢీ కొట్టిన ఘటనలో యనమలకుదురుకు చెందిన ఓ వ్యక్తి గాయాలపాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్లాని కుమార్ యనమలకుదురు దుర్గానగర్ నివాసి. ఇతను ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తుంటాడు. ఇతను బుధవాం సాయంత్రం ఇంటికి వెళ్తుండగా యనమలకుదురు లాకుల సమీపంలో మితిమీరిన వేగంతో వస్తున్న ఓ ఆటో ఢీకొట్టింది. దీంతో అతను గాయాలపాలయ్యాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం

**మద్దూరు(కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే :** ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నించాలని, బహిరంగ మలవిసర్జనను సామూహికంగా వ్యతిరేకించాలని మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం 'చెంబు చచ్చింది-ఆత్మగౌరవం గెలిచింది' అనే నినాదంతో ర్యాలీలు చేశారు. చెంబుకు పూలమాలవేసి పాడికట్టి శవయాత్ర చేశారు. అనంతరం గ్రామంలో ఊరేగించి దానికి అంతిమసంస్కారాలు నిర్వహించారు. కాల్వ కట్టలపై నివాసించే వారికి అవగాహన కల్పించారు. కంకిపాడు, మద్దూరు, కాసర్నేనివారిపాలెం, ఉప్పలూరు గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు చక్కని స్పందన లభించింది. ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చెంబుకు శవయాత్ర చేస్తున్న అధికారులు, విద్యార్థులు

# పెనమలూరు

## ఇద్దరిపై బైండోవర్

**కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే:** సంక్రాంతికి కోడి పందేలు, పేకాట శిబిరాలు నిర్వహించే అవకాశమున్న ఇద్దరు వ్యక్తులను స్థానిక పోలీసులు గురువారం బైండోవర్ చేశారు. గొడవర్రుకు చెందిన కాగిత నాగనరేష్, మంతెనకు చెందిన వీరంకి వెంకటరమణ గతంలో కోడి పందేలు పలు జూద శిబిరాలను నిర్వహించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు వీరిద్దరిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.



# ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతే లక్ష్యం


భోగి పండ్లతో ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

**ఉయ్యూరు, న్యూస్‌టుడే :** తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకెళుతుందని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు అమలులో చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. గురువారం ఉయ్యూరు ఎస్సీవాడలో ఉయ్యూరు నగర పంచాయతీ 4, 5 వార్డుల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమానికి నగర పంచాయతీ ఛైర్మన్ జె. పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. నగర పంచాయతీ ప్రత్యేకాధికారి శరత్‌బాబు పర్యవేక్షించారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కమిషనరు శేఖరరావు, వైస్ ఛైర్మన్ శ్రీనివాసబాబు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ వల్లభనేని నాని, ఆయా వార్డుల కౌన్సిలర్లు సురేష్‌బాబు, వాణి, సీఐ సత్యనారాయణ, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు.

**ఆకునూరు(ఉయ్యూరు), న్యూస్‌టుడే:** గ్రామాల్లోని ప్రజా సమస్యల్ని పరిష్కరించామని, మౌలిక సదుపాయాల కల్పనలో ముందున్నామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు మండలం ఆకునూరులో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సర్పంచి విజయకుమార్, ప్రత్యేకాధికారిణి అచ్యుతకుమారి, జడ్పీటీసీ సభ్యుడు మోహనరాజు, ఎంపీపీ గంగారత్నం, తహసీల్దారు రోహిణిదేవి, ఎంపీడీవో ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

**గోసాల(పెనమలూరు), న్యూస్‌టుడే:** గోసాలలో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ పాఠశాలల చిన్నారులు కోలాటం, స్వచ్ఛ భారత్, గొబ్బెమ్మ ఆటను ప్రదర్శించారు. గంగిరెద్దులాటలు సంప్రదాయరీతిలో సాగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ బొర్రా కనకదుర్గ మాట్లాడుతూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### వైకాపా, సీపీఎం నేతలపై ఎమ్మెల్యే ఆగ్రహం

వణుకూరు గ్రామ సభలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ మేయర్ పంచుమర్తి అనూరాధలు.. వైకాపా, సీపీఎం నాయకులపై మండిపడ్డారు. సభలో అల్లరి చేయడానికే వచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నాయకుడు నరసింహారావు, సీపీఎం నాయకులు త్రిమూర్తులు మాట్లాడుతూ బియ్యం మినహాయించి నిత్యావసర సరకులు ఏమీ ఇవ్వడం లేదంటూ విమర్శించారు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలు బ్యాంకులు మంజూరు చేయడం లేదంటూ నిరసన తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే ప్రసాద్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. దీనిపై వైకాపా, సీపీఎం నాయకులు అరుపులకు దిగగా ఎమ్మెల్యే ప్రసాద్, మాజీ మేయర్ అనూరాధలు వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గోసాల, వణుకూరు గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ బొర్రా కనకదుర్గ, వైస్ ఎంపీపీ కోయ ఆనంద్, సర్పంచులు కోట జోజి, చోడవరపు సుజాత, రాష్ట్ర ఎంపీటీసీ సభ్యుల సంఘం అధ్యక్షులు కాసర్నేని మురళీ, తహసీల్దారు మురళీకృష్ణ, ఎంపీడీవో రామచంద్రరావు, తెదేపా నాయకులు కోనేరు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, పిడికిటి శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

### స్ఫూర్తిదాయకంగా సభలు

**కుందేరు (కంకిపాడు), న్యూస్‌టుడే:** మండలంలోని కుందేరు, కందలంపాడులో జన్మభూమి గ్రామసభలు స్ఫూర్తిదాయకంగా సాగాయి. వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించారు. వివిధ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులు, ధ్రువపత్రాలు అందజేశారు. కొత్త రేషనుకార్డులు, సామాజిక పింఛన్ల లబ్ధిదారుల జాబితాలను ప్రకటించారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుర్వేద వైద్య శిబిరానికి స్పందన లభించింది. రంగవల్లుల పోటీలు నిర్వహించారు. సభా కార్యక్రమాలు నిర్వహించిన షామియానాను అరటి, కొబ్బరి, మామిడి ఆకులతో పెళ్లి పందిరి తరహాలో తీర్చిదిద్దటం అధికారులను ఆకర్షించింది. వీటికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచి బి. ఉదయకుమారి అధ్యక్షత వహించిన కుందేరు గ్రామ సభకు ఎంపీడీవో కృష్ణమోహన్, మండల ప్రత్యేకాధికారి వెంకటరమణారెడ్డి, తహసీల్దారు ఎల్లారావు, ఆయా శాఖల ఏఈఈలు శ్రీనివాసరావు(పీఆర్), బి. సునిల్‌కుమార్(ట్రాన్స్‌కో), ఇస్రాయేలు (గృహనిర్మాణం), ఎంఈవో కనకమహాలక్ష్మి, వ్యవసాయాధికారి శ్యామల, సాంఘిక సంక్షేమశాఖ అధికారి కాటూరి సురేష్‌బాబు, ఆర్టీసీ ప్రతినిధి ఎస్. రవికుమార్, తెదేపా నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, అన్నే ధనయ్య, కొండవీటి శివయ్య, చలసాని వెంకటేశ్వరరావు, ఆళ్ల నాని, బి. కోటిరెడ్డి, తాతినేని శోభన్‌బాబు, కిషోర్‌బాబు (పండు) తదితరులు పాల్గొన్నారు. రంగవల్లుల పోటీల్లో వృద్ధులు సైతం పాల్గొని ప్రతిభ చూపారు. వృద్ధాప్యం సహకరించకపోయినా పట్టుదలతో పోటీల్లో పాల్గొన్న బొమ్మారెడ్డి సీతామహాలక్ష్మి బహుమతి పొందారు.


వణుకూరు: వైకాపా, సీపీఎం నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే


కుందేరు : లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

## సౌర విద్యుత్తుపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు, నిపుణులు

**ఈడుపుగల్లు(కంకిపాడు), న్యూస్‌టుడే :** బొగ్గు, జలవనరులు తగ్గిపోతున్న సమయంలో దేశ సమగ్రాభివృద్ధి సౌర విద్యుత్తుపైనే ఆధారపడి ఉందని అధ్యాపకులు, నిపుణులు పేర్కొన్నారు. గురువారం ఈడుపుగల్లు పరిధిలో ఏర్పాటు చేసిన భారీ సౌర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఈసీఈ, ఈఈఈ విద్యార్థులు క్షేత్ర సందర్శన చేశారు. వారు మాట్లాడుతూ సౌర విద్యుత్తు ఉత్పత్తికి జిల్లా అన్ని విధాలా అనుకూలంగా ఉందన్నారు. భారీ స్థాయిలోనే కాకుండా గృహ, పరిశ్రమల అవసరాలకు సౌర విద్యుత్తు వినియోగంలోకి రావాల్సి ఉందన్నారు. సౌర ఫలకాలు, ఇన్వర్టర్, నియంత్రిక, విద్యుత్తు ఉత్పత్తి విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెండు మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ కేంద్రం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును ఈడుపుగల్లులోని నియంత్రికకు అనుసంధానం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిశ్రమల పరిశీలనా సమన్వయకర్తల రావి సురేష్‌బాబు, అధ్యాపకులు జె. శ్రీకాంత్, కె. చైతన్య, మహ్మద్ ఆయాషా షహనాజ్, కె. పుష్పావతి, కేంద్రం నిపుణులు ప్రసాద్, జె. మోహన్, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం

**ఉయ్యూరు, న్యూస్‌టుడే:** ఉయ్యూరులో 15వ వార్డులో అక్రమంగా విక్రయిస్తున్న 1386 కిలోల రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. కె. నిరంజన్ బియ్యాన్ని అమ్ముతుండగా అధికారులు అతని ఇంటిని సోదా చేయగా బియ్యం పట్టుబడ్డాయి.





## ఘనంగా పడిపూజ


పడిపూజ నిర్వహిస్తున్న భక్తులు

**పెనమలూరు, న్యూస్‌టుడే :** పెనమలూరు గ్రామం గురువారం రాత్రి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్థానిక శివాలయంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా జరిగింది. పెనమలూరు ఎన్ఆర్ఐ అసోసియేషన్ అధ్యక్షులు మల్లినేని ఠాగూర్ తండ్రి, గ్రామస్థులు మల్లినేని భాస్కరరావుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెనమలూరు పరిసర గ్రామాల నుంచి అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, వైస్ ఎంపీపీ కోయ ఆనంద్, దాతలు మంచినేని పరమేష్, అనుమోలు ప్రభాకరరావు, తోటకూర సుబ్బారావు, పెనమలూరు సర్పంచి బర్మావత్ బాలాజీనాయక్, ప్రముఖులు మారుపూడి ధనకోటేశ్వరరావు, రావి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందేల నియంత్రణకు చర్యలు

**పెనమలూరు, న్యూస్‌టుడే :** కోడి పందేలపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ దామోదర్ తెలిపారు. గురువారం ఆయన పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కోడి పందేల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయంటూ సమాచారం రావడంతో కానూరు, పోరంకి, పెదపులిపాక ప్రాంతాల్లోని బరిలను పరిశీలించారు. కారకులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## ఉయ్యూరు పట్టణ కబుర్లు

✦ ఉయ్యూరులో గురువారం నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ దీక్షలు నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ శేఖరరావు, వైస్ ఛైర్మన్ శ్రీనివాసబాబు, ప్రత్యేకాధికారి శరత్‌బాబు, ట్రాన్స్‌కో ఏఈ సుందరరావు, కౌన్సిలరు సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

✦ మద్యం తాగి వాహనాలు నడిపిన పది మందిని ఉయ్యూరు కోర్టులో పట్టణ పోలీసులు హాజరుపర్చగా.. న్యాయమూర్తి అనితారెడ్డి ఒక్కొక్కరికి రూ. రెండు వేల చొప్పున జరిమానా విధించారు.

✦ గండిగుంట పరిధిలో గ్రామకంఠం, బీఫారం స్థలాల్లోని వారికి కూడా రోడ్డు విస్తరణలో నష్టపరిహారాన్ని అందించే విధంగా సహకరించాలని దళిత నాయకుడు కొండా ప్రవీణ్ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.

✦ కోడి పందేల నియంత్రణ కమిటీ సభ్యులు కోడి పందేలు వేయరాదని కోరుతూ అనుమానస్పద స్థలాల్ని పరిశీలించారు.

## హోమియో వైద్య శిబిరానికి స్పందన


మందులను అందజేస్తున్న దాత మంచినేని పరమేష్, అనుమోలు ప్రభాకరరావు

**పోరంకి (పెనమలూరు), న్యూస్‌టుడే:** మంచినేని వెంకటరత్నం ఛారిటీస్ ఆధ్వర్యాన పోరంకిలో గురువారం నిర్వహించిన ఉచిత హోమియో వైద్యశిబిరంలో 700 మంది పేద రోగులకు వైద్య సేవలు అందాయి. దీనిని మండల తెదేపా అధ్యక్షులు అనుమోలు ప్రభాకరరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ హోమియో వైద్యం అందరి వైద్యమన్నారు. నామమాత్రపు వ్యయంతో దీర్ఘకాలిక, మొండి వ్యాధులను నయం చేయగలిగిన ఈ వైద్యానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. దాత పరమేష్ మాట్లాడుతూ హోమియో వైద్య శిబిరంలో నేత్రవైద్య పరీక్షలు, మధుమేహం, రక్తపోటు వంటి ఇతర సాధారణ వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. గుడివాడ గురురాజు ప్రభుత్వ హోమియో ఆసుపత్రి వైద్యులు, సూపరింటెండెంట్ అన్నే రామకృష్ణలు వైద్య సేవలు అందించారు.

# విజయవాడ మధ్య

## కోడిపందేల నిర్వాహకుల బైండోవరు

**అజిత్‌సింగ్‌నగర్ :** కోడిపందేలు నిర్వహించే వారిని ముందస్తుగా బైండోవర్ చేశారు. నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో భీమవరపు శ్రీనివాసరెడ్డి మరో ఆరుగురిని, అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని బైండోవర్ చేశారు.

## మీరూ స్పందించండి

వాట్సప్ నంబరు: 82970 82977

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే



### డ్రెయిన్ అస్తవ్యస్తం

**సమస్య:** అజిత్‌సింగ్‌నగర్‌లోని పిఅండ్‌టీకాలనీ వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద డ్రెయిన్ అస్తవ్యస్థంగా మారింది. పిల్లలకు జ్వరాలు ప్రబలుతున్నాయి. **- సాయి, అజిత్‌సింగ్‌నగర్**

**సమాధానం:** పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- బాబూశ్రీనివాస్, ప్రధాన వైద్యాధికారి, నగరపాలకసంస్థ**



### రహదారి తీరు ఇది!

**సమస్య:** క్రీస్తురాజపురంలోని క్రైస్ట్ ద కింగ్ ఇంగ్లిషు మీడియం స్కూల్, 3వ డివిజన్ వద్ద డ్రైనేజీ, రహదారి ఇలా ఉంది. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. చెత్త, మట్టికుప్పలు పేరుకుపోయాయి. **- మందుల రాజీవ్, క్రీస్తురాజపురం**

**సమాధానం:** పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **- బాబూశ్రీనివాస్, ప్రధాన వైద్యాధికారి, నగరపాలకసంస్థ**



### పూడుకపోయిన కాలువ

**సమస్య:** అయోధ్యనగర్ పింగళి వారి వీధిలో రమేష్ ఖార్ఖానా వద్ద మురుగు కాలువ పూడుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. దోమలు విజృంభిస్తున్నాయి. వ్యాధులు ప్రబలుతున్నాయి. **- దుర్గాప్రసాద్, అయోధ్యనగర్**

**సమాధానం:** పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- బాబూశ్రీనివాస్, ప్రధాన వైద్యాధికారి, నగరపాలకసంస్థ**



### పొంచిఉన్న ప్రమాదం

**సమస్య:** పాతరాజరాజేశ్వరి పేట సీపీఐ కార్యాలయం వద్ద ఓ చెట్టు పడిపోవడానికి సిద్ధంగా ఉంది. ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలి. **- ఎం.దుర్గాప్రసాద్, సుబ్బరాజునగర్ మెయిన్‌రోడ్డు**

**సమాధానం:** పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- ప్రవీన్‌కుమార్, ఏడీహెచ్, నగరపాలకసంస్థ**

### పొంగి పొర్లుతుంది

**సమస్య:** అయోధ్యనగర్ రామలింగేశ్వరపేటలోని 20-6-110/బి, 3వ వీధిలో భూగర్భడ్రైనేజీ పొంగి పొర్లుతుంది. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. **- ఎ.శ్రీనివాసులు, అయోధ్యనగర్**

**సమాధానం:** పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **- నారాయణమూర్తి, డి.ఈ, నగరపాలకసంస్థ**






**సత్యనారాయణపురంలోని కొమ్మువారి వీధిలో సిమెంటు రోడ్డు వేస్తామని తారు రోడ్డుపై సిమెంటు, ఇసుక వేసి అయిదు నెలలు గడిచినా పట్టించుకోవడం లేదని ఎన్.కృష్ణకిశోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన ఈఈ శ్రీనివాసరావు ఆ రహదారి పనులు పూర్తి చేయించారు.**



## తెదేపా ప్రచార కార్యక్రమాలుగా జన్మభూమి: సీపీఐ

**అజిత్‌సింగ్‌నగర్(విజయవాడ) :** ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ఆర్భాటపు ప్రచారంతో ప్రారంభించిన 5వ విడత జన్మభూమి సభలు అధికార పార్టీ ప్రచార కార్యక్రమాలుగా మారాయని సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ మండిపడ్డారు. హనుమాన్‌పేట సీపీఐ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్జీలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో ప్రస్తుతం నిర్వహిస్తున్న సభలకు ప్రజలు హాజరుకావడం లేదన్నారు. పోలీసుల పహారా మధ్య సభలు నిర్వహించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇళ్ల కోసం 3.16లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా ఇప్పటికీ ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. పింఛన్ల పరిస్థితి కూడా ఇలాగే ఉందన్నారు. విజయవాడ నగర పాలకసంస్థలో కాదేది అవినీతికి అనర్హం అన్నట్లుగా అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్లు కలిసి దందాలు సాగిస్తున్నారని ఆరోపించారు. తననే బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మేయర్ వ్యాఖ్యానించడం ఇందుకు నిదర్శనమన్నారు. తొలి దశలోఏ అవినీతిని మేయర్ అడ్డుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.

### జాతీయ సమితి సమావేశాలు

ఈ నెల 8,9,10 తేదీల్లో సీపీఐ జాతీయ సమితి సమావేశాలు హనుమాన్‌పేట సీపీఐభవన్‌లో జరుగుతాయని దోనేపూడి శంకర్ తెలిపారు. ఈ సమావేశాలకు దేశంలోని ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో పల్లా సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ అభినందనీయం

**విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే:** తమ అభిమాన నటీనటుల స్మృతిగా సేవా కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు పేదలకు, అన్నార్తులకు సేవ చేయడం అభినందనీయమని పత్రికా రచయిత తుర్లపాటి కుటుంబరావు అన్నారు. నివేదిత సంక్షేమ సంఘం ఆధ్వర్యాన గురువారం ప్రెస్‌క్లబ్‌లో సినీ నటుడు చిత్తూరు నాగయ్య 44వ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఐదుగురు పేద మహిళలకు బియ్యం, నిత్యావసర వస్తువులను అందించారు. కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న కుటుంబరావు మాట్లాడుతూ సినీ నటుడు చిత్తూరు నాగయ్య కూడా దానకర్ణుడిగా ప్రసిద్ధి పొందిన వ్యక్తి అని, అటువంటి మహానుభావుడు చూపిన మార్గంలో పేదలకు సేవలు చేస్తున్న 'సంఘం' వ్యవస్థాపకురాలు జ్యోతిని అభినందించారు. అనంతరం సామాజిక సేవకులు ఎం.పాండురంగారావు, కె.వేంకట భుజంగరావులను నిర్వాహకులు సత్కరించారు. కళారంగ ప్రముఖుడు పి.శ్రీనివాస్, పి.విజయలక్ష్మి, ఐ.శ్రీదేవి, డి.కరుణశ్రీ, బి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పాండురంగారావు, భుజంగరావులను సత్కరిస్తున్న కొత్త జ్యోతి. శ్రీదేవి, విజయలక్ష్మి తదితరులు

## ఆత్మగౌరవ దీక్ష స్ఫూర్తిగా విద్యార్థుల ప్రదర్శన



ఆత్మగౌరవ దీక్ష స్ఫూర్తి ర్యాలీలో ఎస్సారార్ విద్యార్థులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు

**మాచవరం (సీతారాంపురం):** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు చేపట్టిన అయిదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆత్మగౌరవ దీక్ష స్ఫూర్తిగా ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మల విసర్జన వలదని, పర్యావరణ పరిక్షణ చేపట్టాలని, స్వచ్ఛ పరిసరాలను ఏర్పాటుచేయాలని, పరిశుభ్రత పాటించాలని నినదిస్తూ ప్ల కార్డులు చేతబూని కళాశాల నుంచి చుట్టుగుంట వరకు తిరిగి కళాశాల వరకు ప్రదర్శన చేపట్టారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

**మధురానగర్, న్యూస్‌టుడే:** విద్యుత్తు 33 కె.వి. ఫీడర్‌లైన్లు కొత్తవి వేస్తున్న దృష్ట్యా చిట్టినగర్ విద్యుత్తు సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ ఎ.మురళీమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు చిట్టినగర్, లంబాడీపేట, కలరా ఆసుపత్రి, టేనర్‌పేట తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని డీఈఈ తెలిపారు.

## శిక్షణ శిబిరానికి ఎంపిక

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** ఆంధ్రా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి మంగళగిరిలోని ఏసీఏ క్రికెట్ స్టేడియంలో నిర్వహించే ఆంధ్రా అండర్-12 క్రికెట్ జట్టు శిక్షణ శిబిరానికి అట్కిన్‌సన్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న కె.తుషార్ ఎంపికయ్యాడని స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ అంతుమేరి తెలిపారు. ఇటీవల ఏసీఏ సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-12 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో, ఏసీఏ ఇంటర్ జోనల్ టోర్నీలో స్పిన్ బౌలర్‌గా రాణించి ఉత్తమ ప్రతిభను ప్రదర్శించాడని పేర్కొన్నారు. తుషార్ అజిత్‌సింగ్‌నగర్ ఎంబీపీ స్టేడియంలోని క్రికెట్ నెట్స్‌లో కోచ్ కె.శ్రీనివాస్ పర్యవేక్షణలో సాధన చేస్తున్నాడని వివరించారు. ఈ సందర్భంగా ఏసీఏ అండర్-12 శిక్షణ శిబిరానికి ఎంపికైన తుషార్‌ను పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారని ఆమె తెలిపారు.

## లఘుచిత్రం చిత్రీకరణ

**అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే :** హిందూ, ముస్లింల ఐక్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మమతానురాగాలు పేరుతో అజిత్‌సింగ్‌నగర్‌లో నివసిస్తున్న రచయిత జొన్నవిత్తుల రామకృష్ణ ఓ షార్ట్‌ఫిలిం చిత్రీకరణకు శ్రీకారం చుట్టారు. ఇందులో ఓ సన్నివేశాన్ని శుక్రవారం చిత్రీకరించారు. ప్రజల్లో హిందూ, ముస్లింల ఐక్యత ఏమిటో తెలిసేలా ఈ నాటికను చిత్రీకరిస్తున్నామని ఆయన తెలిపారు. సీపీఐ నాయకులు కె.వి.భాస్కరరావు, వైకాపా నాయకులు బల్లం కిశోర్ కూడా ఉన్నారు.

## పేద మహిళలకు చీరల పంపిణీ

**గాంధీనగర్, న్యూస్‌టుడే:** మధ్య నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు సతీమణి బొండా సుజాత పుట్టిన రోజు సందర్భంగా ఆయన నివాసం వద్ద చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది. శాసనసభ్యుడు బొండా ఉమా దంపతులు కేక్ కోసిన అనంతరం నియోజకరవ్గంలోని పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పోలవరపు చంద్రబాబు, విజయ కృష్ణా సూపర్‌బజార్ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు, పార్టీ నాయకులు తాళ్లూరి పుల్లయ్య, పి.మస్తాన్, జి.వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్

**భవానీపురం, న్యూస్‌టుడే** : దోమల నివారణకు భవానీపురం ప్రాంతంలో ఫాగింగ్ చేస్తున్నారు. నగరపాలక సంస్థ సిబ్బంది 27, 28 డివిజన్ల పరిధిలో పర్యటిస్తూ ఫాగింగ్ చేశారు.

# విజయవాడ మధ్య



## తెదేపా హయాంలోనే అభివృద్ధి

### జన్మభూమి మా ఊరులో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



54వ డివిజన్‌లో చంద్రన్నబీమా బాండ్లు అందిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, మేయర్ శ్రీధర్, కార్పొరేటర్ కరీమున్నీసా తదితరులు

**అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే** : జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రజల చెంతకే పాలన ఉండాలనే లక్ష్యంతో పెట్టిన కార్యక్రమమని శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని 54వ డివిజన్, న్యూరాజరాజేశ్వరిపేటలోని కేర్‌అండ్‌షేర్ పాఠశాలలో జన్మభూమి కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు తెలుగుదేశం పార్టీ చేస్తుందన్నారు. అడిగిన వారికి రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న భీమా బాండ్లు, ఇలా ప్రభుత్వానికి సంబంధించిన పనులన్నీ ప్రజలకే అందించేలా, అధికారులు అందుబాటులో ఉండేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎవరైనా దరఖాస్తులు పెట్టుకుంటే వారి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. 52, 54వ డివిజన్‌లో పలువురికి తెల్లరేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేశారు. అనంతరం చంద్రన్న బీమా చెల్లించిన వారి పిల్లలకు 15మందికి ఉపకారవేతనాలు అందించారు. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాలను ఏర్పాటు చేసిందే ప్రజల కోసమన్నారు. ప్రతి ఒక్కరికీ పాలకులు, అధికారులు సమాధానంగా ఉండాలని పెట్టినట్టు చెప్పారు. ఆయా కార్యక్రమాలలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నందెపు జగదీష్, కార్పొరేటర్లు ఎరుబోతు శ్రావణి, ఎం.డి.కరీమున్నీసా, ఎరుబోతు రమణారావు, మరకా శ్రీనివాసరావు, గొట్టుముక్కల రఘురామరాజు, తాసీల్దారు శివరావు తదితరులు పాల్గొన్నారు.

### రసాభాసగా మారిన జన్మభూమి కార్యక్రమం

52, 54 డివిజన్లలోని జన్మభూమి కార్యక్రమంలో అధికారులు పేదలకు ఇళ్లు ఇచ్చే విషయం మాట్లాడినప్పుడు సీపీఎం నాయకులు కొందరు లేచి, ఎంతమందికి ఇప్పటి వరకు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు వారిని సముదాయించేందుకు ప్రయత్నించగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు 54వ డివిజన్‌లో ఆరుగురు, న్యూరాజరాజేశ్వరిపేటలో ఇద్దరు సీపీఎం నాయకులను అరెస్టు చేశారు. వీరితో పాటు వైకాపా నాయకుడు రాజారమేష్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా నాయకులు డి.వి.కృష్ణ, కె.శ్రీదేవిలు నున్న పోలీస్‌స్టేషన్ వద్ద, సీఐటీయూ నగర నాయకులు కె.దుర్గారావు అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నాలు నిర్వహించారు. వినతిపత్రాలు ఇవ్వడం నేరంగా భావించి పోలీసులు అరెస్టులు చేయడం దారుణమన్నారు.

### విన్నపాలు.. నిరసనలు.. అరెస్టులు!

**అజిత్‌సింగ్‌నగర్** : అజిత్‌సింగ్‌నగర్‌లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం గురువారం ఉదయం రసాభసాగా మారింది. వైకాపా నాయకులు షేక్ నాగూల్‌మీరా తదితరులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. అనంతరం సీపీఎం నాయకులు కొందరు ప్రజలకు ఇచ్చే ఇళ్లపై సమాధానం చెప్పాలంటూ నిలదీశారు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని నున్న పోలీస్‌స్టేషన్‌లో ఉంచగా సీపీఎం నాయకులు అరెస్టులకు నిరసనగా స్టేషన్ ముందు ధర్నాలు నిర్వహించారు. వినతిపత్రాలు ఇచ్చే అవకాశాలు కూడా జన్మభూమిలో ఇవ్వకపోవడంపై వామపక్షపార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

**జన్మభూమి కార్యక్రమంలో ఉచితవైద్యశిబిరం :** అజిత్‌సింగ్‌నగర్ న్యూరాజరాజేశ్వరిపేటలో గురువారం ఉదయం జరిగిన జన్మభూమి కార్యక్రమంను పురస్కరించుకుని యునైటెడ్ ఎన్జీవోస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. 125మందికి కంటిపరీక్షలను డాక్టర్ రఫీ వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు యు.రాంబాబు, తెదేపా నాయకులు గొట్టిముక్కల రఘురామరాజు కూడా పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ యువతులకు పెళ్లికానుకలు

**మాచవరం (సీతారాంపురం, న్యూస్‌టుడే):** రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ యువతులకు అందిస్తున్న పెళ్లి కానుక మాదిరే బీసీ యువతులకు రూ.30వేలు, ఎస్సీ యువతులకు రూ.50వేలు పెళ్లి కానుకగా ఈ నెల నుంచి అందజేస్తామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. అయిదో డివిజన్ మాచవరం ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు తెదేపా ముందుంటుందన్నారు. రేషన్ దుకాణాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకగా ఆరు వస్తువులను అందజేస్తున్నామన్నారు. అయిదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో కొత్తగా 250 మందికి తెల్ల రేషన్ కార్డులు, 115 మందికి పింఛన్లు, 700 మందికి చంద్రన్న బీమా బాండ్లను పంపిణీ చేశారు. 44 డ్వాక్రా బృందాలకు రూ.1.80కోట్ల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో 20 మంది గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునీత మాట్లాడుతూ తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే వారికి పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అందుకే గర్భిణీ మహిళలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. గర్భిణీగా నిర్ధరించిన తర్వాత అంగన్‌వాడీలో క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకుంటే బిడ్డ పుట్టిన తర్వాత రూ.6వేలు నగదు అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కంచర్ల నాగ వెంకట శేషారాణి, అర్బన్ ప్రధాన కార్యదర్శి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి గన్నె వెంకట నారాయణప్రసాద్, ఈఈ శ్రీనివాస్, డివిజన్ బాధ్యుడు వల్లభనేని సతీష్, అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి యలమంచలి వివేకానంద, కార్యదర్శి తోట పాండు, పలువురు డివిజన్ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తమిరి మల్లికార్జునరావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన పలువురిని విశేషంగా ఆకట్టుకుంది.



5వ డివిజన్‌లో సాంస్కృతిక ప్రదర్శనలో చిన్నారులు

## పోటీ పరీక్షలలో విద్యార్థుల ప్రతిభ

**సత్యనారాయణపురం, న్యూస్‌టుడే:** పోటీ పరీక్షల ఫలితాల్లో చైతన్య పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ చూపించారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదలయిన జాతీయస్థాయిలో నిర్వహించిన క్యాట్ ఒలింపియాడ్ 7, ఐ.ఎన్.టి.ఎస్.ఒలలో 133మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను శ్రీరాం అభినందించారు. పాఠశాల ఇ.జి.ఎం మురళీకృష్ణ, ఎ.ఎ.జి.ఎమ్ నరేంద్ర, డీన్ ఈశ్వర్, రామకృష్ణ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఊతం ఊడింది.. ఉపాధి పోయింది..

### రోడ్డున పడిన రైతుబజారు దివ్యాంగులు



ఉపకలెక్టరు కార్యాలయ ఆవరణలో ఒక చోట చేరి తమ బాధలపై చర్చించుకుంటున్న దివ్యాంగులు

**విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే:** రైతుబజార్లలో అద్దె దుకాణాలను నిర్వహించుకుంటూ ఉపాధి పొందుతున్న దివ్యాంగులు ప్రస్తుతం రోడ్డున పడి అవస్థలు పడుతున్నారు. మూడేళ్ల కాలపరిమితి తీరిన అద్దె దుకాణాలను ఖాళీ చేయించాలంటూ జిల్లా యంత్రాంగం ఆదేశాలివ్వడంతో జిల్లాలోని రైతుబజార్లలో సుమారు 70 మంది దివ్యాంగులు తమ దుకాణాలను ఖాళీ చేసిన పరిస్థితి ఏర్పడింది. తమ దుకాణాలను పునరుద్ధరించాలని కోరుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఆఖరి ప్రయత్నంగా సీఎం చంద్రబాబుకు కూడా విన్నవించారు. ప్రస్తుతం జన్మభూమిలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటూ తీరిక లేకుండా ఉన్నారు, జన్మభూమి ముగిసాక అయినా తమ సమస్యను పరిష్కరిస్తారన్న ఆశతో దివ్యాంగులున్నారు.

## పోలీసుల అదుపులో కోడిపందేల నిర్వాహకుడు

**భవానీపురం, న్యూస్‌టుడే:** కోడిపందేలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాడనే కారణంతో గుర్రం అప్పారావును భవానీపురం స్టేషన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కబేళా ప్రాంతంలో నివాసం ఉండే అతడిపై కోడి పందేలు నిర్వహించిన కేసులున్నాయి. ఈ ఏడాది కూడా పందేలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుండగా ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అతడిపై బైండోవర్ కేసు నమోదు చేశారు.

**కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు :** కోడిపందేలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భవానీపురం సీఐ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. భవానీపురం, గొల్లపూడి ప్రాంతాల్లో కోడిపందేలు నిర్వహించేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీసు, రెవెన్యూ సిబ్బంది గురువారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పందేలను నిర్వహిస్తే జంతువుల చట్టం-1960 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వీటి నియంత్రణకు పోలీసులతో పాటు ప్రభుత్వ శాఖల వారితో కమిటీలను ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. పర్యటనలో ఎస్ఐ స్వామి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు కృషి అవసరం

**సత్యనారాయణపురం (విజయవాడ), న్యూస్‌టుడే:** విద్యార్థులు లక్ష్యం ఏర్పర్చుకొని దానిని సాధించేందుకు కృషి చేస్తే తప్పక విజయం సాధిస్తారని దాదాసాహెబ్ ఫాల్కే పురస్కార గ్రహీత, ప్రముఖ సినీదర్శకులు కె.విశ్వనాధ్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం శారదా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పోటీపడాలన్నారు. సరైన లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకోవాలని, అప్పుడే వారు అనుకున్న స్థాయికి చేరుకొంటారని ఆయన తెలిపారు. అనంతరం ఇటీవల కళాశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఆయన్ని అడిగిన ప్రశ్నలకు చాలా సరదాగా సమాధానాలిచ్చి వారిని ఆనందపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు మీరు దర్శకత్వం వహించిన చిత్రాలలో ఏ చిత్రం అంటే బాగా ఇష్టమని ప్రశ్నించగా అందుకు ఆయన నవ్వుతూ తల్లికి బిడ్డలందరూ సమానమేనని అదే విధంగా తనకి అన్ని సినిమాలు ఇష్టమైనవే అని తెలిపారు. విద్యార్థులు అడిగిన మరొక ప్రశ్న మీరు దర్శకత్వం వహించిన చిత్రాలలో చాలా వరకు 'ఎస్'తో మొదలవుతాయేందుకు అడగగా అందులోనే సమాధానం ఉందని ఎస్ అంటే విజయం(సక్సెస్)ని అదే విజయ రహస్యమన్నారు. విశ్వనాధ్ చిత్రాలలోని కొన్ని పాటలను విద్యార్థిని వైష్ణవి ఆలపించారు. భవ్యశ్రీ నమశివాయ నృత్యంతో, కరుణశ్రీ భరతనాట్యంతో అలరించారు. ఈ సందర్భంగా శారదా కళాశాల పాలకవర్గ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆయన్ని సత్కరించారు.



విశ్వనాధ్‌ను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

## తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** పాత రాజరాజేశ్వరీపేటలోని జయలక్ష్మినగర్ ప్రాంతవాసులకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. బిందెలు పట్టుకొని బయటకు వెళ్లాల్సిన పరిస్థితి. కొందరు మినరల్ వాటర్‌పై ఆధారపడుతున్నారు. అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్నప్పటికీ తమ గోడు ఆలకించడం లేదనే వాదన స్థానికుల నుంచి వినిపిస్తుంది. రోడ్డు నిర్మిస్తేనే పైపులైన్లు వేస్తామన్న అధికారులు రోడ్డు పూర్తి అయినా తాగునీటి పైపులైన్లు వేయకపోవడంతో తాగునీటి వెతలు తప్పడం లేదు. ఆయా ప్రాంతంలోని ప్రజల తాగునీటి కోసం తక్షణమే పైపులైన్లు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# విజయవాడ తూర్పు



అయ్యప్ప పూజలో పాల్గొన్న మేయర్ శ్రీధర్

## ఘనంగా పడిపూజ

**పటమట, న్యూస్‌టుడే:** చేయూత ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షాధారులకు 60 రోజులుగా పటమటలంకలోని అవధూత ఆశ్రమం స్థలంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం గురువారంతో ముగిసింది. చివరి రోజు పడిపూజ, అయ్యప్ప భజన, అన్నదాన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అఖిల విశ్వ గాయత్రి పరివార్ యూత్ కో-ఆర్డినేటర్ ఎంవీఎస్ రాజు, ప్రేమ్‌సరస్వత్ అతిథులుగా విచ్చేశారు. సిటీ కేబుల్ ఎండీ పొట్లూరి సాయిబాబు మాట్లాడుతూ చేయూత ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇంత భారీ వ్యయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నగర మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ చేయూత ఛారిటబుల్ ట్రస్టు సేవలను కొనియాడారు. చేయూత ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ కోనేరు మురళీకృష్ణ, అధ్యక్షుడు త్రిపురనేని నాగేంద్రకుమార్, కార్యదర్శి మైనేని సుబ్బారావు చౌదరి, సభ్యులు గంపా వెంకట్రావు, సగ్గుర్తి రమేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, గొర్రిపాటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల వినియోగంపై పరిశీలన



మరుగుదొడ్లు పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ ప్రతినిధులు

**విజయవాడ నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే:** స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగరంలో కొత్తగా నిర్మించిన పలు మరుగుదొడ్లతో పాటు తాజాగా పునరుద్ధరించిన మరిన్ని సామాజిక మరుగుదొడ్లను క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇంజినీరింగ్ (న్యూదిల్లీ)కి చెందిన ప్రతినిధుల బృందం గురువారం పరిశీలించింది. నగర స్వచ్ఛతలో భాగంగా బహిరంగ మల,మూత్ర విసర్జనను నిర్మూలించేందుకు నగరపాలక సంస్థ అధికారులు అనేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా కొత్తగా అనేక మరుగుదొడ్లను ఆధునిక పద్ధతిలో నిర్మించారు. నగరానికి మంచి ర్యాంకు సాధనకు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు లక్ష్మణరావు నేతృత్వంలోని బృందం మూడు నియోజకవర్గాల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ప్రధానంగా సూర్యారావుపేట, మొగల్రాజపురం, పాతబస్తీ, దుర్గాపురం, బీసెంట్‌రోడ్డు, బెంజిసర్కిల్, బ్రాహ్మణవీధి వంటి అనేక ప్రాంతాల్లో వారు పర్యటించి వాస్తవికతపై ఆధారాలు సేకరించారు. బృందం వెంట ప్రజారోగ్య విభాగం అధికారులు బాబూ శ్రీనివాస్, ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు.

## వృద్ధులకు రగ్గుల పంపిణీ



వృద్ధులకు రగ్గులు అందజేసిన యువజన చైతన్య వేదిక సభ్యులు

**పటమట, న్యూస్‌టుడే:** యువజన చైతన్య వేదిక కార్యదర్శి మద్దిబోయిన ప్రవీణ్ యాదవ్ ఆర్థిక సాయంతో పటమట, బెంజిసర్కిల్ ప్రాంతాల్లో రోడ్ల మీద నిద్రిస్తున్న వారికి బుధవారం రాత్రి రగ్గులు, పండ్లు పంపిణీ చేశారు. వేదిక అధ్యక్షుడు బెజవాడ నజీర్, కార్యవర్గ సభ్యులు షేక్ రబ్బానీ, ముగడ చిరంజీవి, పులిపాక ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబజార్‌లో దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**పటమట:** పటమట రైతుబజార్‌లో పదకొండు దుకాణాల నిర్వహణకు అర్హత గల డ్వాక్రా గ్రూపులు, సీఎంఈవై గ్రూపుల నుంచి జాయింట్ కలెక్టర్ దరఖాస్తులను ఆహ్వానించారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం అర్హులైన వారు తమ దరఖాస్తులను వారం రోజుల్లో పటమట రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్‌కు సమర్పించాలని కోరారు.

# సమస్యల పరిష్కార వేదిక..జన్మభూమి

**కృష్ణలంక, న్యూస్‌టుడే:** జన్మభూమిని రాజకీయ వేదికలా కాకుండా సమస్యల పరిష్కార వేదికలా భావించాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. 16వ డివిజన్ సిమెంటు గోదాము ప్రాంగణంలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత జన్మభూమిలో సంక్షేమ పథకాల కోసం వచ్చిన అర్జీలను ఒక వేదికపై కూర్చొని ఆయా శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కారం చేసుకోవడమే జన్మభూమి లక్ష్యమన్నారు. డివిజన్‌లో పింఛన్ల నిమిత్తం వచ్చిన 160 దరఖాస్తులకు గాను 113 మందికి పింఛన్లు మంజూరైనట్లు చెప్పారు. రేషన్‌కార్డుల నిమిత్తం పెట్టుకున్న 295 దరఖాస్తులకు గాను 275 మందికి కొత్తగా కార్డులు మంజూరైట్లు వివరించారు. డివిజన్‌లో ఇప్పటి వరకూ సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు అపరిష్కృత సమస్యగా ఉన్న భూగర్భడ్రైనేజీ పరిష్కారం నిమిత్తం ట్రంక్‌లైనును ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఖాళీగా ఉన్న మల్లెల తిరుపతమ్మ కూరగాయల మార్కెట్ స్థలంలో కల్యాణ మండపం నిర్మాణానికి రూ.కోటీ 9 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నెల 6న టెండర్లను ఖరారు చేసి త్వరలోనే పనులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. నేతాజీవంతెన సమీపంలో బారికేడ్ల ఏర్పాటు వల్ల రాకపోకల విషయంలో ప్రజలకు ఇబ్బందులు ఎదురైనప్పటికీ రోడ్డు ప్రమాదాలను నివారించగలిగామన్నారు. ఈ ప్రదేశంలో ప్రమాదాల కారణంగా 86 మంది మరణించారని, అందుకే తొలగించేందుకు అధికారులపై ఒత్తిడి తేలేకపోయినట్లు చెప్పారు. సాధ్యమైనంత త్వరలో అక్కడ సబ్‌వే నిర్మాణాన్ని చేపడతామన్నారు. కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ మహిళా సంఘాలను బలోపేతం చేసే లక్ష్యంతో అధిక మొత్తాలను వారికి రుణాలుగా అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలను నిర్వహించి 35 మంది గర్భిణులకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో చీర,సారెలను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. రేషన్‌కార్డుల నిమిత్తం 167, గృహాల కోసం 187, వివిధ రకాల పింఛన్ల నిమిత్తం 28 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వివరించారు. డివిజన్ కార్పొరేటర్ మద్దా శివశంకర్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్లు గొరిపర్తి నరసింహారావు, చెన్నుపాటి గాంధీ, తెదేపా నాయకులు ఆరేపల్లి వెంకటేశ్వరరావు, కొక్కెర తిరుపతయ్య, గల్లా సదాశివరావు, వేముల దుర్గారావు, మైలమూరి పీరుబాబు, నోడల్ అధికారి కోటేశ్వరరావు, ఏఎస్వో ఉదయభాస్కర్, సీడీపీవో సువర్ణ, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే గద్దె, కమిషనర్‌లు

### సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం

డివిజన్‌లోని నేతాజీ వంతెన వద్ద ప్రజల రాకపోకల నిమిత్తం అండర్ పాస్‌ను, సిమెంటు గోదాములో హైమాస్ట్ దీపాలు, పరిసరాల్లో వర్షం నీరు నిలవకుండా ఏర్పాటు చేయాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి పేరయ్య ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లను కేటాయించడంతో పాటు తాడికొండ మల్లికార్జునరావు ప్రాథమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.



స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణం చెక్కును అందజేస్తున్న గద్దె రామ్మోహన్, కోనేరు శ్రీధర్, వీరంకి కృష్ణకుమారి తదితరులు

### తెదేపా ప్రభుత్వ హయాంలోనే నగరాభివృద్ధి

**పటమట, న్యూస్‌టుడే:** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే నగరంలో అభివృద్ధి మొదలైందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ తోట వారి వీధిలో జన్మభూమి కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో తూర్పు నియోజకవర్గంలో 272 మందికి పింఛన్లు ఇచ్చేవారని, చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 250 మందికి నూతనంగా పింఛన్లు అందజేస్తున్నామని అన్నారు. గతంలో బందరు రోడ్డు గతుకుల మయంగా ఉండేదని, చంద్రబాబు హయాంలో ఈ రోడ్డు స్వరూపం పూర్తిగా మారిపోయిందని చెప్పారు. నగర మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ పేదలకు ఇళ్లు కట్టించి అందిస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారు అర్హతలు పూర్తిగా తెలుసుకొని వివరాలు స్పష్టంగా పూర్తి చేయాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లోని కొట్టి వరలక్ష్మికి రూ.25వేలు, తోట వెంకట గోవర్ధనరావుకు రూ.20వేలు, ఉలవలపూడి రామకృష్ణ ప్రసాద్‌కు రూ.25వేలు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. 21 మంది గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పసుపు, కుంకుమలతో ఆశీర్వదించి ఎమ్మెల్యే సొంత ఖర్చులతో చీరలను కొనుగోలు చేసి అందించారు. 48 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.2.20 కోట్ల రుణం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వీరంకి కృష్ణకుమారి, నోడల్ ఆఫీసర్ ఐజక్ ప్రభాకర్, ఏఎస్ఓ ఉదయభాస్కర్, తహసీల్దార్ శివరావు, అదనపు కమిషనర్ చంద్రశేఖర్, కార్పొరేటర్లు చెన్నుపాటి గాంధీ, నజీర్ హుస్సేన్, నాయకులు గద్దె ప్రసాద్, ముమ్మనేని ప్రసాద్, పేరేపి ఈశ్వర్, రామాయణపు శ్రీనివాస్, యల్‌బాబు పాల్గొన్నారు.

## కోడి పందేలు వేస్తే కఠిన చర్యలు

**చిట్టినగర్, న్యూస్‌టుడే :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా కోడి పందేలు వేస్తే చర్యలు తీసుకుంటామని, వీటిని నియంత్రణకు మండస్థాయిలో కమిటీలను వేసినట్లు టూటౌన్ సీఐ దుర్గారావు తెలిపారు. అర్బన్ తహసీల్దార్ రవీంద్ర ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. సీఐతోపాటు ఎస్.ఐ.సుబ్బారావు, రెవెన్యూ అధికారులు కోడి పందేలు వేసే ప్రాంతాలను గురువారం పరిశీలించారు. ముందస్తుగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. కోళ్లకు కత్తులు కట్టే వారికి హెచ్చరికలు జారీ చేశామని తెలిపారు.



పందేలు వేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ రవీంద్ర, సీఐ దుర్గారావు, ఎస్.ఐ.సుబ్బారావు

## పదవీకాలం పొడిగింపుపై స్పష్టత ఇవ్వాలి

**ఆటోనగర్, న్యూస్‌టుడే:** ఆటోనగర్ ఐలా సర్వీస్ సొసైటీ పదవీ కాలం పొడిగింపు విషయంపై ఉన్న సందేహాలను ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, కమిషనర్ నివృత్తి చేసి, ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని ఐలా మాజీ ఛైర్మన్ యడమ వీరయ్య పేర్కొన్నారు. పదవీ కాలం అంశంపై పరస్పరం సవాళ్లు చేసుకోవడం కాకుండా జోనల్ మేనేజర్ సమక్షంలో అందరూ కూర్చొని నిజాలను వెల్లడించాలని కోరారు. ఆటోనగర్‌లోని ఎగ్జిబిషన్ సొసైటీ హాలులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవీ కాలాన్ని ఐదేళ్లు పొడిగిస్తూ ఏపీఐఐసీ ఉత్తర్వులు ఇచ్చి ఉంటే దాన్ని సర్వసభ్య సమావేశంలో తెలియజేసి, సొసైటీస్ రిజిస్ట్రార్‌కు పంపించాలని తెలిపారు. బైలాలో ఏ మార్పు చేయాలన్నా సొసైటీ రిజిస్ట్రార్‌కు తెలియజేయాలని, లేకుంటే చెల్లదన్నారు. మూడేళ్ల పదవీ కాలానికి సొసైటీ కార్యవర్గం ఎన్నికలు జరిగినప్పుడు ఐదేళ్లకు ఎలా పొడిగిస్తారన్నారు. ఒకవేళ అలా చెల్లుబాటు అవ్వాలంటే ఏపీఐఐసీ రాష్ట్రంలోని అన్ని ఐలాలకు వర్తింపజేస్తున్నామని ప్రకటిస్తేనే చెల్లుతుందన్నారు. ఏది అడిగిన తమకు తెలియదంటూ అధికారులు ఆటోనగర్‌లో తలనొప్పి సృష్టిస్తున్నారని విమర్శించారు. ఐలా ఛైర్మన్‌గా పోటీ చేసిన ఎండీ సాధిక్ మాట్లాడుతూ ఎన్నికలకు వెళ్లింది, మూడేళ్లకేనని, వచ్చే ఎన్నికలు ఐదేళ్లకు వెళ్లాలని అన్నారు. తమ ప్యానెల్ ఎన్నికల్లో గెలిచి ఉండి, ఐదేళ్లని చెబితే ప్రస్తుతం ఉన్న ప్యానెల్ ఒప్పుకొనేదా అని ప్రశ్నించారు. ఏటీపీ అధ్యక్షుడు రాజనాల వెంకట రమణారావు మాట్లాడుతూ ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధం అంటున్న ఐలా ఛైర్మన్, సర్వసభ్య సమావేశంలో చర్చ పెడతామంటే వెనకడుగు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. సమావేశంలో ఏటీపీ కార్యదర్శి శగబండి శివకుమార్, కోశాధికారి సయ్యద్ షా హుస్సేనీ సాహెబ్ బాబా, ఉపాధ్యక్షులు రాఘవరావు, అర్జా సత్యానారాయణ, కమిటీ సభ్యులు గోపవరపు రాజా పాల్గొన్నారు.

# విజయవాడ తూర్పు

## ఆత్మగౌరవ దీక్ష స్ఫూర్తిగా విద్యార్థుల ప్రదర్శన



ఆత్మగౌరవ దీక్ష స్ఫూర్తి ర్యాలీలో ఎస్సారార్ విద్యార్థులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు

**మాచవరం (సీతారాంపురం):** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు చేపట్టిన అయిదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆత్మగౌరవ దీక్ష స్ఫూర్తిగా ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన వలదని, పర్యావరణ పరిక్షణ చేపట్టాలని, స్వచ్ఛ పరిసరాలను ఏర్పాటుచేయాలని, పరిశుభ్రత పాటించాలని నినదిస్తూ ప్ల కార్డులు చేతబూని కళాశాల నుంచి చుట్టుగుంట వరకు తిరిగి కళాశాల వరకు ప్రదర్శన చేపట్టారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చాలి: కమిషనర్

**విజయవాడనగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** నగరంలో ఇంటింటి చెత్తసేకరణ ద్వారా ఉత్పత్తి అయ్యే తడి చెత్త సమస్య పరిష్కారానికి వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని నగరపాలక సంస్థ కమిషనర్ జె. నివాస్ అధికారులకు సూచించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం పర్యటించిన ఆయన ప్లాంట్లను పరిశీలించారు. ప్రధానంగా నగరంలోని ఏపీఐఐసీ కాలనీ, ఊర్మిళాసుబ్బారావు నగర్, కేదారేశ్వరీపేట, పటమట, పలు ప్రాంతాల్లోని ఆయా ప్లాంట్లను, అక్కడి సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయా ఆన్‌సైట్ ప్లాంట్ల ద్వారా నిత్యం నిర్దేశిత తడి చెత్తను యంత్రాల సాయంతో ముక్కలు చేసి సేంద్రియ ఎరువుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తడి చెత్తను పూర్తిస్థాయిలో యంత్ర సహాయంతో షెడ్డింగ్ చేయాలని, ఆపై బయోకం మిక్సర్ ప్రక్రియను, బ్యాక్టీరియా కలుపే విధానాన్ని కొనసాగించాలని తెలిపారు. మరోవైపు సంబంధిత యంత్రాలు, యూనిట్ పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యాధరపురం కబేళా, స్వరాజ్య మైదానం, సింగ్ నగర్, కాళేశ్వరరావు మార్కెట్లలో ఏర్పాటు చేసిన ఆన్‌సైట్ ప్లాంట్లను సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా కేదారేశ్వర పేట, పటమట ప్రాంతాల రైతు బజార్లల్లోని ఆన్‌సైట్ యంత్రాలు ఇంకా అందుబాటులోకి తేకపోవడంపై అధికారుల నుంచి తగిన వివరణ తీసుకున్నారు. వెంటనే వాటిని అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఏపీఐఐసీ కాలనీలో కొబ్బరి బొండాలను కత్తిరించే యంత్రాన్ని పరిశీలించి, పూర్తిస్థాయిలో ఆయా యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు అనువుగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.



వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను పరిశీలించి వివరాలు సేకరిస్తున్న కమిషనర్ జె.నివాస్



## అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి

**కృష్ణలంక, న్యూస్‌టుడే:** అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన విజయవాడ బస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సుమారు 30 ఏళ్ల వయసు వ్యక్తి బస్‌స్టేషన్‌లోని 34వ నంబర్ ప్లాట్‌ఫారం వద్ద గురువారం ఉదయం ఆయాసపడుతూ కుప్పకూలిపోవడాన్ని ఆర్టీసీ సిబ్బంది గమనించి 108కు సమాచారం అందించారు. వారు వచ్చి పరిశీలించి అతడు మృతి చెందినట్లుగా నిర్ధరించారు. సిబ్బంది సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు వివరాల నిమిత్తం మృతుడి జేబులను పరిశీలించగా చరవాణి లభించింది. ఫోన్ చేసేందుకు యత్నించగా అది లాక్‌పడి ఉంది. సిమ్‌ను మరో చరవాణిలోనికి మార్చి ఓ నంబరుకు ఫోన్ చేశారు. ఫోన్‌ను స్వీకరించిన వారు మృతుడి పేరును ప్రకాష్‌గా పేర్కొన్నారు. తిరుపతిలోని ఒక హోటల్‌లో తమతో కలసి పనిచేస్తున్నట్లు చెప్పారు. మృతుడు కరీంనగర్‌కు చెందినవాడిగా పేర్కొంటూ బుధవారం కరీంనగర్‌కు వెళ్తున్నట్లు చెప్పి బయలుదేరాడని సమాధానమిచ్చారు. మృతుడి వద్ద నాయుడిపేట నుంచి విజయవాడ వరకూ తీసుకున్న ఆర్టీసీ టిక్కెట్టు లభించినట్లుగా చెప్పిన పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## నత్తనడక..!

### ముసిఫిర్‌ఖానా నిర్మాణంలో జాప్యం

**పంజాసెంటర్ (చిట్టినగర్), న్యూస్‌టుడే**

*పశ్చిమ రైల్వే బుకింగ్ వద్ద ముసాఫిర్‌ఖానా బహుళ అంతస్తుల నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. 2016 జులై 27న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతల మీదుగా రూ. 12 కోట్ల వ్యయంతో దీనికి శంకుస్థాపన చేశారు. నిధులు కొరత లేకుండా చూస్తామని ఏడాదిలో పనులు పూర్తి చేసి తన చేతుల మీదుగానే ప్రారంభిస్తానని, ముస్లిం సోదరులకు అంకితం చేస్తానని సీఎం అప్పట్లో చెప్పారు. శంకుస్థాపన చేసి ఏడాదిన్నర కాలం గడిచింది. ఇప్పటికే ఐదు అంతస్తుల భవనం నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాల్సి ఉండగా కనీసం మూడు అంతస్తుల వరకు శ్లాబుల స్థాయిలో ఉంది. వాస్తవానికి 2017 జులైలో పూర్తి చేయాల్సి ఉండగా మరో 6 నెలలకు పైగానే సమయం పట్టే పరిస్థితి కనిపిస్తోంది. నిర్మాణ జాప్యం వల్ల ముస్లిం మహిళలకు ఉచితంగా ఇచ్చే కుట్టుశిక్షణ, వివిధ సంకేమ పథకాలకు దరఖాస్తులు చేసుకునే అవకాశం లేకుండా, ఇతర కార్యకలాపాలకు ఇబ్బందిగా ఉంది. త్వరిత గతిన భవన నిర్మాణం పూర్తి చేయాలని ముస్లిం పెద్దలు కోరుతున్నారు.*



ముందుకు సాగని నిర్మాణ పనులు

## 7న సిద్ధార్థలో ప్రాంగణ ఎంపికలు

**మొగల్రాజపురం (విజయవాడ సిటీ):** పీబీ సిద్ధార్థ కళాశాల్లో ఈ నెల 7వ తేదీన ఉదయం 9 గంటలకు హెచ్‌సీఎల్‌లోని టెక్నాలజీస్ ఫైనాన్షియల్ ఎనలిస్ట్ ఉద్యోగాల భర్తీ కోసం ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రమేష్ తెలిపారు. 2016, 2017 సంవత్సరాలలో బీకాం, బీబీఎ, బీఎ(ఎకానిమిక్స్), ఎంకామ్, ఎంబీఎ ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. అభ్యర్థులు తమ బయోడేటా, ధ్రువపత్రాలు, ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపుకార్డు, పాసు పోర్టు సైజు ఫొటోలు తీసుకుని హాజరు కావాలని తెలిపారు.

## లక్ష్య సాధనకు కృషి అవసరం

**సత్యనారాయణపురం (విజయవాడ), న్యూస్‌టుడే:** విద్యార్థులు లక్ష్యం ఏర్పర్చుకొని దానిని సాధించేందుకు కృషి చేస్తే తప్పక విజయం సాధిస్తారని దాదాసాహెబ్ ఫాల్కే పురస్కార గ్రహీత, ప్రముఖ సినీదర్శకులు కె.విశ్వనాథ్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం శారదా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పోటీపడాలన్నారు. సరైన లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకోవాలని, అప్పుడే వారు అనుకున్న స్థాయికి చేరుకొంటారని ఆయన తెలిపారు. అనంతరం ఇటీవల కళాశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఆయన్ని అడిగిన ప్రశ్నలకు చాలా సరదాగా సమాధానాలిచ్చి వారిని ఆనందపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు మీరు దర్శకత్వం వహించిన చిత్రాలలో ఏ చిత్రం అంటే బాగా ఇష్టమని ప్రశ్నించగా అందుకు ఆయన నవ్వుతూ తల్లికి బిడ్డలందరూ సమానమేనని అదే విధంగా తనకి అన్ని సినిమాలు ఇష్టమైనవే అని తెలిపారు. విద్యార్థులు అడిగిన మరొక ప్రశ్న మీరు దర్శకత్వం వహించిన చిత్రాలలో చాలా వరకు 'ఎస్'తో మొదలవుతాయేందుకు అడగగా అందులోనే సమాధానం ఉందని ఎస్ అంటే విజయం(సక్సెస్)ని అదే విజయ రహస్యమన్నారు. విశ్వనాథ్ చిత్రాలలోని కొన్ని పాటలను విద్యార్థిని వైష్ణవి ఆలపించారు. భవ్యశ్రీ నమశివాయ నృత్యంతో, కరుణశ్రీ భరతనాట్యంతో అలరించారు. ఈ సందర్భంగా శారదా కళాశాల పాలకవర్గ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆయన్ని సత్కరించారు.



విశ్వనాథ్‌ను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

## ఏపీసీసీ మేధావుల విభాగం నూతన కమిటీ నియామకం

**గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేధావుల విభాగం ఆరుగురు సభ్యులతో నూతన కమిటీని నియమించినట్లు ఏపీసీసీ మేధావుల విభాగం రాష్ట్ర ఛైర్మన్ మద్ది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం విజయవాడ నగరంలోని ఏపీసీసీ కార్యాలయంలో కాపు సాధికారిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఆకుల భాగ్యలక్ష్మి (రాజమండ్రి), కో ఆర్డినేటర్లుగా జిల్లెలమూడి నరసింహారావు (ఏలూరు), ఎ.వెంకటరెడ్డి (కర్నూలు), బోనుల మురళీకృష్ణ (విజయనగరం), టి.ఎన్.మారుతీభూపాల్ (గుంటూరు), కార్యదర్శిగా డాక్టర్ జూపల్లి ప్రేమ్‌చంద్ (అనంతపూర్)లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మద్ది శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కమిటీ సభ్యులు కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. కాపు సాధికారిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 2019లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి వి.గురునాధం, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌కుమార్, పి.శ్రీనివాసరెడ్డి, మారుతీభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమ

## నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

**చిట్టినగర్ :** చిట్టినగర్ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సింహాచలం తెలిపారు. చిట్టినగర్, లంబాడీపేట, కలరా ఆసుపత్రి, టేనర్‌పేట, చిట్టినగర్ అమ్మవారిగుడి ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

## దోమల నివారణపై దృష్టి

**భవానీపురం, న్యూస్‌టుడే :** దోమల నివారణకు భవానీపురం ప్రాంతంలో ఫాగింగ్ చేస్తున్నారు. నగరపాలక సంస్థ సిబ్బంది 27, 28 డివిజన్ల పరిధిలో పర్యటిస్తూ ఫాగింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా మురికివాడలు, పేద ప్రజలు ఎక్కువగా నివాసం ఉండే ప్రాంతాలపై దృష్టి పెట్టారు. రోజూ సాయంత్రం సమయంలో ఒక్కో ప్రాంతంలో ఫాగింగ్ చేస్తున్నారు.

# ఇదేనా మానవత్వం?

### రోడ్డు మీద మృతదేహాలను ఉంచరాదని బోర్డుల ఏర్పాటు

### దిక్కుతోచని స్థితిలో అద్దె ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు



మర్రిచెట్టు సెంటరులో రోడ్డు మీద మృతదేహాలు వద్దంటూ పెట్టిన బోర్డులు

**విద్యాధరపురం, న్యూస్‌టుడే :** సొంత ఇల్లు లేని కుటుంబాలు పెద్దను కోల్పోతే ఆ కష్టం వర్ణనాతీతం. అద్దె ఇంట్లోకి మృతదేహాన్ని తీసుకురాకుండా గృహ యజమానుల సవాలక్ష నిబంధనలు పెడుతుండడంతో పేద వర్గాలు నానా అవస్థలు పడుతున్నాయి. రాజధాని నగరంలో అత్యధికులు అద్దె ఇళ్లలోనే జీవనం సాగించాల్సిన పరిస్థితి ఉంది. అనారోగ్యం, రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కుటుంబం పెద్ద దిక్కును కోల్పోతే వారి బాధలు హృదయ విదారకంగా మారుతున్నాయి. ఇటీవల మర్రిచెట్టు సెంటరులో అద్దె ఇంట్లో ఉన్న ఓ మహిళ తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందిన ఘటనే ఇందుకు తార్కాణం. ఆమె భర్త ఏనిమిదేళ్ల క్రితమే అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని ఇంట్లో ఉంచడానికి వీల్లేదని, తక్షణం ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఇంటి యజమానురాలు వారు ఉంటున్న ఇంటి గదికి తాళాలు వేయడంతో మృతురాలి కుమారుడు, కుమార్తె అర్ధరాత్రి రోడ్డు మీద ఉన్న మర్రిచెట్టు వద్ద తల్లి మృతదేహాన్ని పెట్టుకొని సాయం కోసం ఎదురు చూపులు చూసిన సంగతి తెలిసిందే. ఆమరుసటి రోజు పోలీసుల జోక్యంతో సమస్య పరిష్కారమైనా ఇప్పుడు అదే చెట్టు కింద మృతదేహాలను ఉంచరాదని కొందరు బోర్డులు పెట్టడం చర్చనీయాంశంగా మారింది.



ఇంటి బయట మృతదేహం(పాతచిత్రం)

### కర్మల సత్రాలు లేకపోవడం వల్లే!

పేదవర్గాలు మృతి చెందినప్పుడు వారికి అవసరమైన కర్మకాండ చేసే వరకు ప్రతి డివిజనులో కర్మల సత్రాలు నిర్మించాల్సిన అవసరాన్ని ఈ పరిస్థితి తెలియజేస్తోంది. రాజధాని నగరంగా మార్పులు చెందుతున్న క్రమంలో ఇంటి యజమానులు పెట్టే నిబంధనలు పలు వివాదాలకు దారితీసిన ఘటనలో తెరమీదకు వస్తున్నాయి. ప్రతి డివిజనులో కర్మల భవనం ఉంటే ఇల్లు లేనివారు మృతదేహాన్ని అక్కడ ఉంచి అంత్యక్రియలు చేయించుకునే అవకాశం లభిస్తుంది.

### ప్రతి డివిజనులో ఏర్పాటు చేయాలి

రెండు లక్షలకు పైగా జనాభా ఉన్న గట్టు వెనక ప్రాంతంలో మృతదేహాలు రోడ్డు మీద పెట్టరాదని బోర్డులు పెట్టిన విషయంపై ఫ్లోర్ లీడరు హరిబాబును వివరణ కోరగా ఇల్లు లేని పేదలకు ఇటువంటి కష్టం వచ్చినప్పుడు పడే బాధలు తన వద్దకు వచ్చాయన్నారు. ప్రతి డివిజనులో కర్మల సత్రాన్ని నిర్మించాల్సిన అవసరం ఇటీవల మర్రిచెట్టు వద్ద తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులను చూస్తే స్పష్టమవుతుందన్నారు. ఈ విషయాన్ని పార్టీ పెద్దలు, కార్పొరేషను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాజధాని నగరంలో స్థలం సమస్యగా ఉన్నదని తెలిపారు. కామకోటి నగర్ వాసులు కొందరు దాతల కర్మల సత్రానికి స్థలం కేటాయిస్తే నిర్మాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

**- ఫ్లోరు లీడరు హరిబాబు**

## విద్యార్థుల ప్రదర్శన

**మాచవరం (సీతారాంపురం):** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు చేపట్టిన ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం మాచవరంలోని ఎస్సార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆత్మగౌరవ దీక్ష స్ఫూర్తిగా ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మల విసర్జన వలదని, పర్యావరణ పరిరక్షణ చేపట్టాలని, స్వచ్ఛ పరిసరాలను ఏర్పాటుచేయాలని, పరిశుభ్రత పాటించాలని నినదిస్తూ ప్లకార్డులు చేతబూని కళాశాల నుంచి చుట్టుగుంట వరకు తిరిగి కళాశాల వరకు ప్రదర్శన చేపట్టారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు



గొల్లపూడిలో పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాసరావు, సిబ్బంది

**భవానీపురం, న్యూస్‌టుడే:** కోడిపందేలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భవానీపురం సీఐ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. భవానీపురం, గొల్లపూడి ప్రాంతాల్లో కోడిపందేలు నిర్వహించేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీసు, రెవెన్యూ సిబ్బంది గురువారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పందేలను నిర్వహిస్తే జంతువుల చట్టం-1960 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వీటి నియంత్రణకు పోలీసులతో పాటు ప్రభుత్వ శాఖల వారితో కమిటీలను ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. పర్యటనలో ఎస్ఐ స్వామి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### పోలీసుల అదుపులో నిర్వాహకుడు

**భవానీపురం, న్యూస్‌టుడే:** కోడిపందేలు నిర్వహించేదుకు సన్నాహాలు చేస్తున్నాడనే కారణంతో గుర్రం అప్పారావును భవానీపురం స్టేషన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కబేళా ప్రాంతంలో నివాసం ఉండే అతడిపై కోడి పందేలు నిర్వహించిన కేసులున్నాయి. ఈ ఏడాది కూడా పందేలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుండగా ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అతడిపై బైండోవర్ కేసు నమోదు చేశారు.

## సాంకేతికతను అందిపుచ్చుకోవాలి



విశ్వనాథ్‌ను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

**సత్యనారాయణపురం (విజయవాడ), న్యూస్‌టుడే:** విద్యార్థులు లక్ష్యం ఏర్పర్చుకుని దానిని సాధించేందుకు కృషి చేస్తే తప్పక విజయం సాధిస్తారని దాదాసాహెబ్ ఫాల్కే పురస్కార గ్రహీత, ప్రముఖ సినీదర్శకులు కె.విశ్వనాథ్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం శారద కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పోటీపడాలన్నారు. సరైన లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకోవాలని, అప్పుడే వారు అనుకున్న స్థాయికి చేరుకొంటారని ఆయన తెలిపారు. అనంతరం ఇటీవల కళాశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఆయన్ని అడిగిన ప్రశ్నలకు చాలా సరదాగా సమాధానాలిచ్చి వారిని ఆనందపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు మీరు దర్శకత్వం వహించిన చిత్రాలలో ఏ చిత్రం అంటే బాగా ఇష్టమని ప్రశ్నించగా అందుకు ఆయన నవ్వుతూ తల్లికి బిడ్డలందరూ సమానమేనని అదే విధంగా తనకి అన్ని సినిమాలు ఇష్టమైనవే అని తెలిపారు. విద్యార్థులు అడిగిన మరొక ప్రశ్న మీరు దర్శకత్వం వహించిన చిత్రాలలో చాలా వరకు 'ఎస్'తో మొదలవుతాయెందుకు అడగగా అందులోనే సమాధానం ఉందని ఎస్ అంటే విజయం(సక్సెస్)ని అదే విజయ రహస్యమన్నారు. విశ్వనాథ్ చిత్రాలలోని కొన్ని పాటలను విద్యార్థిని వైష్ణవి ఆలపించారు. భవ్యశ్రీ నమశివాయ నృత్యంతో, కరుణశ్రీ భరతనాట్యంతో అలరించారు. ఈ సందర్భంగా శారద కళాశాల పాలకవర్గ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆయన్ని సత్కరించారు.

## తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** పాత రాజరాజేశ్వరీపేటలోని జయలక్ష్మినగర్ ప్రాంతవాసులకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. బిందెలు పట్టుకొని బయటకు వెళ్లాల్సిన పరిస్థితి. కొందరు మినరల్ వాటర్‌పై ఆధారపడుతున్నారు. అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్నప్పటికీ తమ గోడు ఆలకించడం లేదనే వాదన స్థానికుల నుంచి వినిపిస్తుంది. రోడ్డు నిర్మిస్తేనే పైపులైన్లు వేస్తామన్న అధికారులు రోడ్డు పూర్తి అయినా తాగునీటి పైపులైన్లు వేయకపోవడంతో తాగునీటి వెతలు తప్పడం లేదు. ఆయా ప్రాంతంలోని ప్రజల తాగునీటి కోసం తక్షణమే పైపులైన్లు వేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఇళ్లల్లో వాడిన మురుగునీరంతా రోడ్డుమీదకు రావడంతో అసౌకర్యంగా ఉంటుంది. పక్కా డ్రెయినేజీ నిర్మించాలని కోరుతున్నారు.

## ముగిసిన అయ్యప్పల అన్నదానం

**పటమట, న్యూస్‌టుడే:** చేయూత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షాధారులకు 60 రోజులుగా పటమటలంకలోని అవధూత ఆశ్రమం స్థలంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం గురువారంతో ముగిసింది. చివరి రోజు పడిపూజ, అయ్యప్ప భజన, అన్నదాన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అఖిల విశ్వ గాయత్రి పరివార్ యూత్ కో-ఆర్డినేటర్ ఎంవీఎస్ రాజు, ప్రేమ్‌సరస్వత్ అతిథులుగా విచ్చేశారు. సిటీకేబుల్ ఎండీ పొట్లూరి సాయిబాబు మాట్లాడుతూ చేయూత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇంత భారీ వ్యయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నగర మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ చేయూత చారిటబుల్ ట్రస్టు సేవలను కొనియాడారు. చేయూత చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ కోనేరు మురళీకృష్ణ, అధ్యక్షుడు త్రిపురనేని నాగేంద్రకుమార్, కార్యదర్శి మైనేని సుబ్బారావు చౌదరి, సభ్యులు గంపా వెంకట్రావు, సగ్గుర్తి రమేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, గొర్రెపాటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

## రహదారులు, కాల్వలకు ప్రాధాన్యం



శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే జలీల్‌ఖాన్

**విద్యాధరపురం, న్యూస్‌టుడే:** రాజధాని నేపథ్యంలో ఏర్పడుతున్న నూతన కాలనీల్లో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నామని పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ అన్నారు. గురువారం బ్రహ్మయ్య నగర్‌లోని శ్రీనిధి కాలనీలో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్లు, కాల్వల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. జలీల్‌ఖాన్ మాట్లాడుతూ చిన్నపాటి వర్షం కురిస్తే రోడ్డు మీద నడవడం కష్టంగా ఉండే శ్రీనిధి కాలనీలో రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సమస్యలపై ఏడాది క్రితం స్థానికులు తమను కలిసి వినతి పత్రం ఇచ్చారన్నారు. కార్పొరేషను కూడా ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. స్థానిక కార్పొరేటరు సంధ్యారాణి, సర్కిల్ వన్ ఈఈ కోటేశ్వరరావు, స్థానిక తెదేపా నాయకులు కృష్ణ, శివ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపాధికి గండి



ఉపకలెక్టరు కార్యాలయ ఆవరణలో చర్చించుకుంటున్న దివ్యాంగులు

**విజయవాడ సబ్‌కలెక్టరేట్:** రైతుబజార్లలో అద్దె దుకాణాలను నిర్వహించుకుంటూ ఉపాధి పొందుతున్న దివ్యాంగులు ప్రస్తుతం రోడ్డున పడి అవస్థలు పడుతున్నారు. మూడేళ్ల కాలపరిమితి తీరిన అద్దె దుకాణాలను ఖాళీ చేయించాలంటూ జిల్లా యంత్రాంగం ఆదేశాలివ్వడంతో జిల్లాలోని రైతుబజార్లలో సుమారు 70 మంది దివ్యాంగులు తమ దుకాణాలను ఖాళీ చేసిన పరిస్థితి ఏర్పడింది. తమ దుకాణాలను పునరుద్ధరించాలని కోరుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఆఖరి ప్రయత్నంగా సీఎం చంద్రబాబుకు కూడా విన్నవించారు. ప్రస్తుతం జన్మభూమిలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటూ వీరిక లేకుండా ఉన్నారు, జన్మభూమి ముగిసాక అయినా తమ సమస్యను పరిష్కరిస్తారన్న ఆశతో దివ్యాంగులున్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**పటమట:** పటమట రైతుబజార్‌లో పదకొండు దుకాణాల నిర్వహణకు అర్హత గల డ్వాక్రా గ్రూపులు, సీఎంఈవై గ్రూపుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించారు. దరఖాస్తులను వారం రోజుల్లో రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్‌కు సమర్పించాలని అధికారులు కోరారు.



# ముంపు నివారణకు చర్యలు: మంత్రి దేవినేని

**విద్యాధరపురం, న్యూస్‌టుడే:** డ్రెయినేజీ వ్యవస్థను పటిష్ఠం చేస్తేనే ముంపు నివారణ సాధ్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంతి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం లేబరు కాలనీలోని జీఎన్ఆర్ మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన 29వ డివిజనుకు సంబంధించిన 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. మంత్రితోపాటు పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్.. ఈ డివిజనులోని 46 డ్వాక్రా సంఘాలకు మంజూరైన రూ.2.01 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. డివిజనులో దీర్ఘకాలంగా పరిష్కారం లభించని ఊర్మిళా నగర్ కల్యాణ మండపం, కొండ ప్రాంతంలో ఇళ్ల రిజిస్ట్రేషను సౌకర్యం, పార్కులు అభివృద్ధి చేయాలని కోరుతూ స్థానిక నాయకులు డి.రాము, గోపి, ఆత్మారామ్ ఎమ్మెల్యే జలీల్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. మంత్రి మాట్లాడుతూ రాజధాని నగరానికి ముఖద్వారమైన గట్టువెనక ప్రాంతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. కృష్ణా పుష్కరాల సందర్భంగా రూ.కోట్లాది వ్యయంతో డ్రెయిన్లు, రోడ్లు, స్నానఘట్టాలను అభివృద్ధి చేసిందన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు ఎమ్మెల్యేలు డ్రెయినేజీ వ్యవస్థను పట్టించుకోకపోవడం వల్లనే ఈ డివిజను ఏమాత్రం అభివృద్ధి చెందలేదన్నారు. డివిజనులో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయరు గోగుల రమణారావు, కార్పొరేటరు సంధ్యారాణి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజా స్థానిక నాయకులు మల్లికార్జునరావు, కృష్ణ పాల్గొన్నారు.



డ్వాక్రా సభ్యులకు చెక్కును అందజేస్తున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

## కోడి పందేలు వేస్తే కఠిన చర్యలు

**చిట్టినగర్, న్యూస్‌టుడే :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా కోడి పందేలు వేస్తే చర్యలు తీసుకుంటామని, వీటిని నియంత్రణకు మండస్థాయిలో కమిటీలను వేసినట్లు టూటౌన్ సీఐ దుర్గారావు తెలిపారు. అర్బన్ తహసీల్దార్ రవీంద్ర ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. సీఐతోపాటు ఎస్.ఐ.సుబ్బారావు, రెవెన్యూ అధికారులు కోడి పందేలు వేసే ప్రాంతాలను గురువారం పరిశీలించారు. ముందస్తుగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. కోళ్లకు కత్తులు కట్టే వారికి హెచ్చరికలు జారీ చేశామని తెలిపారు.



పందేలు వేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ రవీంద్ర, సీఐ దుర్గారావు, ఎస్.ఐ.సుబ్బారావు

## పొంచి ఉన్న ప్రమాదం

**పంజాసెంటర్(చిట్టినగర్), న్యూస్‌టుడే :** వించిపేట, నైజాం గేటు సెంటర్ శానిటరీ కార్యాలయం ఎదురుగా రోడ్డు మధ్యలో ఉన్న మ్యాన్‌హోల్ వాహనచోదకులను భయపెడుతోంది. నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు మధ్యలో ఉండడంతో రాత్రి సమయంలో దాని మీదకు ఎక్కిన వాహనాలు జారిపడిన ఘటనలు ఉన్నాయి. ఇది నిత్యం లీకై మురుగునీరు రోడ్డు మీదకు వస్తోంది. అధికారులు ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రమాద భరితంగా మ్యాన్‌హోల్

## మరుగుదొడ్లను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ బృందం

**విజయవాడ నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే:** స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగరంలో కొత్తగా నిర్మించిన పలు మరుగుదొడ్లతోపాటు తాజాగా పునరుద్ధరించిన మరిన్ని సామాజిక మరుగుదొడ్లను క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇంజినీరింగ్ (న్యూఢిల్లీ)కి చెందిన ప్రతినిధుల బృందం గురువారం పరిశీలించింది. నగర స్వచ్ఛతలో భాగంగా బహిరంగ మల,మూత్ర విసర్జనను నిర్మూలించేందుకు నగరపాలక సంస్థ అధికారులు అనేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా కొత్తగా అనేక మరుగుదొడ్లను ఆధునిక పద్ధతిలో నిర్మించారు. నగరానికి మంచి ర్యాంకు సాధనకు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు లక్ష్మణరావు నేతృత్వంలోని బృందం మూడు నియోజకవర్గాల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ప్రధానంగా సూర్యారావుపేట, మొగల్రాజపురం, పాతబస్తీ, దుర్గాపురం, బీసెంట్‌రోడ్డు, బెంజిసర్కిల్, బ్రాహ్మణవీధి వంటి అనేక ప్రాంతాల్లో వారు పర్యటించి వాస్తవికతపై ఆధారాలు సేకరించారు. బృందం వెంట ప్రజారోగ్య విభాగం అధికారులు బాబూ శ్రీనివాస్, ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు.



మరుగుదొడ్లు పరిశీలిస్తున్న అధికారులు

## చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చాలి

**విజయవాడనగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** నగరంలో ఇంటింటి చెత్తసేకరణ ద్వారా ఉత్పత్తి అయ్యే తడి చెత్త సమస్య పరిష్కారానికి వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ అధికారులకు సూచించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం పర్యటించిన ఆయన ప్లాంట్లను పరిశీలించారు. ప్రధానంగా నగరంలోని ఏపీఐఐసీ కాలనీ, ఊర్మిళాసుబ్బారావు నగర్, కేదారేశ్వరీపేట, పటమట, పలు ప్రాంతాల్లోని ఆయా ప్లాంట్లను, అక్కడి సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయా ఆన్‌సైట్ ప్లాంట్ల ద్వారా నిత్యం నిర్దేశిత తడి చెత్తను యంత్రాల సాయంతో ముక్కలు చేసి సేంద్రియ ఎరువుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తడి చెత్తను పూర్తిస్థాయిలో యంత్ర సహాయంతో షెడ్డింగ్ చేయాలని, ఆపై బయోకం మిక్సర్ ప్రక్రియను, బ్యాక్టీరియా కలుపే విధానాన్ని కొనసాగించాలని తెలిపారు. మరోవైపు సంబంధిత యంత్రాలు, యూనిట్ పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యాధరపురం కబేళా, స్వరాజ్య మైదానం, సింగ్‌నగర్, కాళేశ్వరావు మార్కెట్లలో ఏర్పాటు చేసిన ఆన్‌సైట్ ప్లాంట్లను సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా కేదారేశ్వరపేట, పటమట ప్రాంతాల రైతు బజార్లల్లోని ఆన్‌సైట్ యంత్రాలు ఇంకా అందుబాటులోకి తేకపోవడంపై అధికారుల నుంచి తగిన వివరణ తీసుకున్నారు. వెంటనే వాటిని అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఏపీఐఐసీ కాలనీలో కొబ్బరి బొండాలను కత్తిరించే యంత్రాన్ని పరిశీలించి, పూర్తిస్థాయిలో ఆయా యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు అనువుగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.



కేంద్రాలను పరిశీలించి వివరాలు సేకరిస్తున్న కమిషనర్ జె.నివాస్

# ముంచెత్తుతోంది!

- ☛ అవుట్‌ఫాల్ డ్రెయిన్‌కు కుదరని మోక్షం
- ☛ శివారు ప్రాంతాల్లో ప్రజలకు శాపం

**భవానీపురం:** గట్టువెనక ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. ముఖ్యంగా ప్రధాన, అంతర్గత రహదారుల్లో కాలువల నిర్మాణం చేపడుతున్నప్పటికీ శివారు ప్రాంతాల్లో మాత్రం పరిస్థితి దారుణంగా ఉంటోంది. కనీసం అవుట్‌ఫాల్ కాలువల నిర్మాణం కూడా సక్రమంగా జరగని పరిస్థితి నెలకొంది. దీంతో మురుగునీరంతా నిలిచిపోయే పరిస్థితి నెలకొంటోంది. భవానీపురం ప్రాంతంలోని అనేక కాలనీల నుంచి వచ్చే మురుగునీరంతా ఊర్మిళానగర్‌లోని అవుట్‌ఫాల్ డ్రెయిన్ ద్వారా బుడమేరులోకి వెళ్తుంది. అవుట్‌ఫాల్ డ్రెయిన్ కుంచించుకుపోవడం, ఆక్రమణలతో చెత్త భారీ ఎత్తున పేరుకుపోతోంది. ఫలితంగా మురుగునీరు కదలని పరిస్థితి నెలకొంది. చిన్నపాటి వర్షం వచ్చిందంటే చాలు కాలనీలు ముంపుకు గురవుతున్నాయి. ప్రధానంగా రామరాజ్యనగర్ ప్రాంతంలోని కాలువ గత కొన్నేళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదు. తరచుగా చెత్త తొలగించటమే పనిగా మారుతుంది. భారీ ఎత్తున ఉండే ఆ కాలువ చిన్నపాటి చెరువును తలపిస్తోంది. గొల్లపూడి ప్రాంతం నుంచి వచ్చే మురుగు నీరు కూడా ఆ కాలువలోకే వెళ్తుంది. అధికారులు స్పందించి కాలువల నిర్మాణం చేపడితే మురుగునీరు సజావుగా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది.



ఊర్మిళానగర్ కాలువలో చెత్త



మురుగు కాలువ

# నత్తనడక..!

**పంజాసెంటర్(చిట్టినగర్), న్యూస్‌టుడే:** పశ్చిమ రైల్వే బుకింగ్ వద్ద ముసాఫిర్‌ఖానా బహుళ అంతస్తుల నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. 2016 జులై 27న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతల మీదుగా రూ.12 కోట్ల వ్యయంతో దీనికి శంకుస్థాపన చేశారు. నిధులు కొరత లేకుండా చూస్తామని ఏడాదిలో పనులు పూర్తి చేసి తన చేతుల మీదుగానే ప్రారంభిస్తానని, ముస్లిం సోదరులకు అంకితం చేస్తానని సీఎం అప్పట్లో చెప్పారు. శంకుస్థాపన చేసి ఏడాదిన్నర కాలం గడిచింది. ఇప్పటికే ఐదు అంతస్తుల భవనం నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాల్సి ఉండగా కనీసం మూడు అంతస్తుల వరకు శ్లాబుల స్థాయిలో ఉంది. వాస్తవానికి 2017 జులైలో పూర్తి చేయాల్సి ఉండగా మరో 6 నెలలకు పైగానే సమయం పట్టే పరిస్థితి కనిపిస్తోంది. నిర్మాణ జాప్యం వల్ల ముస్లిం మహిళలకు ఉచితంగా ఇచ్చే కుట్టుశిక్షణ, వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకునే అవకాశం లేకుండా, ఇతర కార్యకలాపాలకు ఇబ్బందిగా ఉంది. త్వరిత గతిన భవన నిర్మాణం పూర్తి చేయాలని పలువురు ముస్లిం పెద్దలు కోరుతున్నారు.



ముందుకు సాగని ముసాఫిర్‌ఖానా నిర్మాణ పనులు